22-3Pg1exHMNWJQE.qxd:22-3Pg1exHMNWJQE.qxd 1/1/02 6:57 AM Page 1

సాహిత్యం
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
విశాఖపట్నం : fb.com/vaartha
Published from Visakhapatnam Vijayawada, Hyderabad, , Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem,Srikakulam
22-3-2024 శుక్రవారం సంపుటి: 30 సంచిక: 51 పేజీలు: 16 వెల: 6.50

తమిళ గవర్నర్ రవిపై సుప్రీంకోర్టు తీవ్ర ఆగ్రహం
ఈసారి అమర్‌నాథ్ యాత్ర 45 రోజులే
5లో


గురువారం చంద్రబాబుతో భేటీ అయిన పవన్

## చంద్రబాబుతో పవన్ భేటీ

### అభ్యర్థుల ఎంపికపై కసరత్తు

### ఉమ్మడి ప్రచార వ్యూహంపై చర్చ

**అమరావతి, మార్చి 21, ప్రభాతవార్త ప్రతినిధి:** రానున్న సార్వత్రిక ఎన్నికలకు సంబంధించి గురువారం టిడిపి అధినేత చంద్రనాయుడుతో జనసేన అధ్యక్షుడు పవన్ కల్యాణ్ భేటీ అయ్యారు. హైదరాబాద్‌లోని చంద్రబాబు నివాసంలో జరిగిన సమావేశంలో ఉమ్మడి కూటమికి సంబంధించి మిగిలిఉన్న అసెంబ్లీ, పార్లమెంట్ స్థానాలపై అగ్రనేతల మధ్య చర్చలు సాగాయి.. ఎన్నికల్లో అనుసరించాల్సిన ఉమ్మడి వ్యూహంపై గంటపాటు సమావేశమయ్యారు. ఇప్పటికే టిడిపి 128 శాసన సభ స్థానాలకు సంబంధించి అభ్యర్థులను ప్రకటిం >>2

## లిక్కర్ స్కాం.. ఢిల్లీ సిఎం కేజ్రివాల్ అరెస్టు

### రాజధానిలో టెన్షన్..టెన్షన్

రెండున్నర గంటల పాటు విచారణ అనంతరం అదుపులోకి తీసుకున్న ఇడి

రేపు కోర్టులో హాజరుపరచనున్న అధికారులు

లిక్కర్ వ్యాపారాలకు అనుగుణమైన పాలసీ తయారుచేసినట్లు కేజ్రీవాల్‌పై ఆరోపణ

కేసులో ఇప్పటికే సిసోడియా, కవిత సహ పలువురి అరెస్టు



**న్యూఢిల్లీ, మార్చి 21:** మద్యంపాలసీ కేసులో ఇప్పటివరకూ తొమ్మిదిసార్లు సమన్లు అందుకున్న ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్‌ను ఎట్టకేలకు ఇడి అధికారులు అరెస్టుచేసారు. గురువారం మధ్యాహ్నామే సెర్చివారంట్‌తో కేజ్రీవాల్ నివాసానికి చేరుకున్న ఇడి అధికారులు కేజ్రీవాల్ ఆయన సతీమణి ఫోన్లను స్వాధీనంచేసుకుని మొత్తం సోదాలు నిర్వహించారు. రెండున్నర గంటలపాటు విచారించిన తర్వాత కేజ్రీవాల్‌ను అరెస్టుచేస్తున్నట్లుప్రకటించారు. దేశ చరిత్రలో తొలిసారి ఒక ముఖ్యమంత్రిని అరెస్టుచేసారు. అయితే ఆమ్ ఆద్మీపార్టీ మాత్రం కేజ్రీవాల్ ముఖ్యమంత్రిగా కొనసాగుతారని ప్రకటించింది. అంతకుముందు ఢిల్లీ హైకోర్టులో దాఖలుచేసిన పిటిషన్‌ను హైకోర్టు కొట్టివేసింది. కేసు పురోగతిలో ఉన్నందున ఈదశలో రక్షణ ఇవ్వడం వీలుపడదని పేర్కొంటూ కేజ్రీవాల్‌పిటిషన్‌ను తిరస్కరించింది. వెంటనే సుప్రీంకోర్టులో హైకోర్టు ఉత్తర్వులను సవాల్‌చేసినప్పటికీ కేజ్రీవాల్‌కు ఊరటలభించలేదు. ఈలోపే సెర్చివారంట్‌తో సిఎం నివాసానికి చేరుకున్న ఇడి అధికారులు పటిష్టమైన బందోబస్తు >>2

## శాంతి భద్రతల్లో రాజీ పడొద్దు

### బాధ్యతలు విస్మరిస్తే కఠిన చర్యలు

### గిద్దలూరు, ఆళ్లగడ్డ, మాచర్ల ఘటనలపై సిఇఒ అసహనం

### ముగ్గురు ఎస్పీలకు క్లాస్ తీసుకున్న ముఖేష్ కుమార్ మీనా

**విజయవాడ,మార్చి21, ప్రభాతవార్త:** సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో శాంతి భద్రతల బాధ్యతలను విస్మరిస్తే తీవ్రంగా పరిగణిస్తామని ఎన్నికల ప్రధాన అధికారి(సిఇఒ) ముఖేశ్‌కుమార్ మీనా హెచ్చరించారు. పల్నాడు,ప్రకాశం,నంద్యాల జిల్లాల ఎస్పీలు పరమేశ్వర్‌రెడ్డి, రవిశంకర్‌రెడ్డి,కె,రఘువీరారెడ్డిలను ఏపీ ఎన్నికల ప్రధాన అధికారి (సిఇఒ) ముఖేష్ కుమార్ మీనా ఆదేశాల మేరకు ఆయన ఎదుట హాజరయ్యారు. గిద్దలూరు, ఆళ్లగడ్డ నియోజక వర్గాల్లో జరిగిన రాజకీయ హత్యలు, మాచర్లలో వాహనం తగలబెట్టిన ఘటనలపై ముఖేశ్‌కుమార్ మీనా తీవ్ర అసహనం వ్యక్తం చేసారు. ముగ్గురు ఎస్పీలతో ఆయన గురువారం >>2


ఎన్నికల ప్రధాన అధికారి ముఖేశ్‌కుమార్ మీనా

# అసంతృప్తులతో భేటీలు

### నియోజకవర్గాల వారీగా పార్టీ నేతలతో చర్చలు జరుపుతున్న సిఎం జగన్

### పిఠాపురం ఎమ్మెల్యే దొరబాబుతో ప్రత్యేకంగా భేటీ

**విజయవాడ,మార్చి21,ప్రభాతవార్త:** రాష్ట్రంలో అనుకున్న లక్ష్యాలకు అనుగుణంగా తిరిగి మంచి మేజార్టీతో అధికారంలోకి వస్తామని సిఎం వైఎస్ జగన్మోహనరెడ్డి స్పష్టం చేసారు.ప్రతి నియోజక వర్గంలోను క్షేత్ర స్థాయి నుంచి పార్టీ శ్రేణులు వీలైనన్ని ఎక్కువ సార్లు ఇంటింటికి వెళ్లి ప్రభుత్వం చేసిన మంచి పనులు వివరించి ఓట్లు అభ్యర్థించాలని కోరారు.ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థుల జాబితాను ప్రకటించామన్నారు. వారంతా ప్రచారంలో నిమగ్నం కావాలన్నారు. ప్రజలతో మమేకమై పార్టీ విజయానికి కృషి చేయాలన్నారు. అధికారపార్టీ వైకాంగ్రెస్ రాష్ట్రంలోని 175 అసెంబ్లీ నియోజకవర్గాలకు అభ్యర్దులను ప్రకటించింది. ఎస్సీ,ఎస్టీ,బీసీ,మైనార్టీ,మహిళా అభ్యర్దులకు 50 శాతం వరకు టిక్కెట్లు కేటాయించింది.అగ్రవర్ణ సామాజిక వర్గాల ప్రభావం అధికంగా ఉండే చోట్ల బీసీ,మైనార్టీ అభ్యర్థులను పోటీకి నిలిపింది. ఫలితంగా అధికార పార్టీ ఎంపీలు,ఎంఎల్ఎలు పార్టీ రాజీనామా చేసి టిడిపి,కాంగ్రెస్,జనసేనల్లో చేరిన పరిస్థితులు ఏర్పడ్డాయి.70కిపైగా సీట్లులో సిఎం జగన్ అభ్యర్థులు, మార్పు స్థాన చలనం వంటి నిర్ణయాలు తీసుకున్నారు.ఫలితంగా ఆయా నియోజకవర్గాల్లో వచ్చిన అసంతృప్తిని సిఎం జగన్ క్రమంగా పరిష్కరిస్తూ వస్తున్నారు. వారికి ప్రత్యామ్నాయ అవకాశాలు కల్పిస్తామన్నారు. ఈ నెల 27 నుంచి "మేమంతా సిద్ధం" పేరిట బస్సుయాత్రను ఆయన చేపడుతున్నారు. ఇందులో భాగంగా ఆయన పలు జిల్లాల్లో పర్యటించడంతో పాటు జనంతో ఇంట్రాక్ట్ అవుతారు.ఈ నేపథ్యంలో సిఎం జగన్ రాష్ట్రంలో అభ్యర్దుల మార్పులు,చేర్పులు ఇతర అంశాలపై సాధ్యమైనంత వరకు ప్రతి రోజు పార్టీ శ్రేణులతో అక్కడి అసంతృప్తివాదులతో ఇంటార్ట్ అవుతున్నారు.ప్రతి నియోజకవర్గం నుంచి నాయకులను తన కార్యాలయానికి రప్పించి,వారితో మౌఖికంగా మాట్లాడుతున్నారు.ఆయా నియోజక వర్గాల నుంచి వచ్చే నాయకులతో ఆయన బిజీ, బిజీగా ఉంటున్నారు.ఈ క్రమంలో సిఎం గురువారం పిఠాపురం ఎంఎల్ఎ దొరబాబును తన కార్యాలయానికి పిలిపించారు. నిన్న ఎపి రాధా, రంగా మిత్రమండలి రాష్ట్ర అధ్యక్షుడు, కాపు నాయకుడు వంగవీటి నరేంద్ర వైకాంగ్రెస్ పార్టీలో సిఎం జగన్ సమక్షంలో చేరారు.ఇంచుమించు ఇదే



సమయంలో పిఠాపురం వైఎస్సార్సీ అభ్యర్థిని వంగా గీతా,ఎంపీ మిధున్‌రెడ్డిల వెంట జనసేన పిఠాపురం ఇన్‌చార్జ్ మాకినీడి శేషుకుమారి వైఎస్సార్సీలో చేరారు.ఈ పరిణామంపై దొరబాబు కొంత మనస్తాపం చెందినట్లు పార్టీ వర్గాల ద్వారా తెలుసుకున్న సిఎం జగన్ వెంటనే ఆయనను తన దగ్గరకు పిలిపించారు.ఈ అంశంతో సహా పలు అంశాలపై ఆయనకు స్పష్టతను >>2


## విశాఖలో 25వేల కిలోల డ్రగ్స్ పట్టివేత



### ఇంటర్‌పోల్ సాయంతో షిప్‌యార్డ్‌పై దాడులు చేసిన సిబిఐ

### డ్రగ్స్ విలువ వేలకోట్ల పైనే, బ్రెజిల్‌నుంచి వచ్చినట్లు గుర్తింపు

**విశాఖ క్రైం- ప్రభాతవార్త:** విశాఖ నగరంలో ఆపరేషన్ గరుడ పేరిట ఇంటర్ పోల్ సహాయంతో సిబిఐ అండ్ కస్టమ్స్ అధికారులు దాడులు నిర్వహించి భారీఎత్తున డ్రగ్స్‌ను పట్టుకున్నారు. విశాఖ షిప్ యార్డులో జరిపిన దాడుల్లో ఇరవై ఐదు వేల కిలోల డ్రగ్స్‌ను అధికారులు స్వాధీనం చేసుకున్నారు. ఇంటర్ పోల్ సాయంతో ఈ డ్రగ్స్‌ను సిబిఐ దాడులు చేసి మరీ డ్రగ్స్‌ను స్వాధీనంచేసుకుంది. ఇంత భారీ మొత్తంలో డ్రగ్స్ పట్టుబడటం ఇదే మొదటిసారి అని అధికారులు అంటున్నారు. వెయ్యి బ్యాగుల్లో >>2






### గ్రూప్-1 మెయిన్స్ వివాదం

## సింగిల్‌బెంచి తీర్పుపై తాత్కాలిక స్టే

### హైకోర్టు కీలక ఆదేశాలు జారీ

**విజయవాడ,మార్చి21,ప్రభాతవార్త:** ఎపిపిఎస్సీ గ్రూప్-1 పరీక్ష రద్దుపై గురువారం ఎపి హైకోర్టు కీలక ఆదేశాలు జారీ చేసింది. గతంలో సింగిల్ బెంచ్ ఇచ్చిన తీర్పుపై తాత్కాలిక స్టేవిధిస్తూ ఆదేశాలు జారీ చేసింది. ప్రస్తుతం ఉద్యోగాల్లో ఉన్న వాళ్లు యధావిధిగా కొనసాగుతారని డివిజన్ బెంచ్ ఊరట ఇచ్చింది. ఎపిపిఎస్సీ దాఖలు చేసిన పిటిషన్‌పై తదుపరి విచారణ 27కి వాయిదా వేసింది. 2018 గ్రూప్-1 సర్వీసు 167 పోస్టులకి ఎపిపిఎస్సీ ప్రభుత్వం నోటిఫికేషన్ ఇచ్చింది. హైకోర్టు ఆదేశాలతో డిజిటల్ ముల్యాంకన రద్దు చేసి, ఒకసారి మాత్రమే మాన్యువల్‌గా మూల్యాంకన చేసామని ప్రభుత్వం,ఎపిపిఎస్సీ హైకోర్టులో వాదనలు విన్పించింది. ఎపిపిఎస్సీ బోర్డు,ఇరువర్గాల వాదనలు విన్న సింగిల్ జడ్జి బెంచ్ మెయిన్స్ పరీక్షను రద్దు చేస్తూ తీర్పును ఇచ్చింది. 2022న మే 26న ఎపిపిఎస్సీ ప్రకటించిన ఉద్యోగుల జాబితాను తిరస్కరించింది.ఆ నోటిఫికేషన్ కింద >>2

## ప్రచారం చేయకుండా ఖాతాలు ఫ్రీజ్!

### కాంగ్రెస్ బ్యాంకు ఖాతాల స్తంభనపై అగ్రనేతల ఆగ్రహం

**న్యూఢిల్లీ, మార్చి 21:** లోక్‌సభ ఎన్నికలకు ముందు కాంగ్రెస్ పార్టీకి వరుస షాకులు తగులుతున్నాయి. ఓవైపు సీనియర్లు, జూనియర్లు పార్టీని వీడిపోతుంటే మరికొందరు కూటమిలో సీట్లపంపకాలు సక్రమంగా సజావుగా సాగడంలేదని చెపుతున్నారు. ఇటు అధికారంలో ఉన్న నరేంద్రమోడీ ఎన్డీయే కూటమి ప్రచారంలో దూసుకుపోతుంటే కాంగ్రెస్ పార్టీ మాత్రం ఆమేరకు దూకుడు ప్రదర్శించలేక పోతోంది. ఈ క్రమంలోనే కాంగ్రెస్ పార్టీకి చెందిన బ్యాంకు ఖాతాలను ఫ్రీజ్‌చేస్తూ కేంద్రనప్రభుత్వం ఆంక్షలు విధించడంతో మూలిగే నక్కపై తాటి



పండు పడ్డచందంగా హస్తం పార్టీ పరిస్థితి ఉంది. ఈ క్రమంలోనే ఎన్నికల ప్రచారంచేసుకునేందుకు తమ వద్ద డబ్బులు కూడా లేకుండా పోయాయని సోనియా, రాహుల్, ఖర్గే సహా కాంగ్రెస్ పార్టీ అగ్రనేతలు ఆవేదన వ్యక్తం చేస్తు >>2

## చంద్రబాబుకు మళ్లీ గత ఫలితాలే: సజ్జల

**విజయవాడ,మార్చి21,ప్రభాతవార్త:** అధికారంలోకి రావడానికి విపక్షనేత చంద్రబాబు ఆఖరి ప్రయత్నం చేస్తున్నారని ఎపి ప్రభుత్వ సలహాదారు, వైఎస్సార్సీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సజ్జల రామ కృష్ణారెడ్డి వ్యాఖ్యానించారు. అందుకోసం ఆయన పలు అబద్దాలు, కట్టుకథాలు, వింత ప్రచారాలు చేస్తున్నారన్నారు. ఆయన ప్రయత్నాలు సాగవన్నారు. 2019లోనే చంద్రబాబు చేసిన మోసాలను ప్రజలు గ్రహించినందున ఆయనను ఓడించారన్నారు. మళ్లీ ఆయన ఆ ఫలితాలే చూడబోతున్నారన్నారు.దేశానికి అవినీతిని పరిచయం చేసిన వ్యక్తి చంద్రబాబు అన్నారు.సీనియర్ పాత్రికేయుడు పి,విజయబాబు రచించిన "మహాదోపిడి" పుస్తకాన్ని సజ్జల ఆవిష్కరించారు. ఈ >>2

22-3pg2exHNWMJQE.qxd:22-3pg2exHNWMJQE.qxd 1/1/02 6:53 AM Page 1





గురువారం రాత్రి ఢిల్లీలోని కేజ్రీవాల్ నివాసం వద్దనభారీ బందోబస్తు దృశ్యం

# కేజ్రీవాల్ అరెస్టు

>> మధ్య సోదాలు నిర్వహించారు. ఆ తర్వాత కేజ్రీవాల్‌ను విచారించిన అధికారులు అరెస్టుచేస్తున్నట్లు ప్రకటించారు. అరెస్టుకు ఉన్న ఆధారాలతో ఉన్న అభియోగపత్రాన్ని కేజ్రీవాల్‌కు అందచేసారు. మద్యంకేసులో మనీలాండరింగ్ నిరోధక చట్టం కింద అరెస్టుచేస్తున్నట్లు ఇడి వెల్లడించింది. రద్దుచేసిన ఎక్సైజ్‌పాలసీ కేసుకు సంబంధించి ఇడి అధికారులు ఆధారాలతోసహా వచ్చి కేజ్రీవాల్‌ను విచారించారు. మనీలాండరింగ్ నిరోధక చట్టంసెక్షన్ 50 కింద కేజ్రీవాల్‌ను విచారిస్తున్నట్లు కరెప్పారు. కేజ్రీవాల్ నివాసంలో రెండు ట్యాబ్లెట్లు, నాలుగు ఫోన్లను ఇడి అధికారులు స్వాధీనంచేసుకున్నారు. మొత్తం 12 మందికిపైగా సీనియర్ అధికారులు జాయింట్ డైరెక్టర్ నేతృత్వంలో కేజ్రీవాల్ నివాసానికి చేరుకుంది. మద్యంకేసులో 100 కోట్లు వరకూ సేకరించిన సొమ్ము ఎవరికి వెళ్లింది? ఎక్కడికి వెళ్లింది? ఏంచేసారన్న అంశాలపైనే కేజ్రీవాల్‌ను విచారణలో పదేపదే ప్రశ్నించినట్లు తెలిసింది. ఈకేసుకు సంబంధించి విచారణకు రావాలని ఇడి ఇప్పటికే తొమ్మిదిసార్లు సమన్లు ఇచ్చినా కేజ్రీవాల్ హాజరయ్యేందుకు నిరాకరించారు. మరోవైపు ఈకేసులో కేజ్రీవాల్‌కు ఢిల్లీ హైకోర్టులో ఊరట కూడా లభించక పోవడంతో అరెస్టునుంచి మినహాయింపు లభించలేదు. పైగా ఈకేసులో విచారణ ఇవ్వాలని ఇడి అధికారులకు నోటీసు ఇచ్చిన హైకోర్టు వచ్చేనెల 22నాటికి నివేదిక ఇవ్వాలని కోరింది.

హైకోర్టు చెప్పిన కొన్ని గంటల వ్యవధిలోనే ఇడి అధికారులు ఇంటికి చేరుకుని ఆయన్ను అదుపులోకి తీసుకున్నారు. అరెస్టుచేసిన కేజ్రీవాల్‌ను ఇడి కార్యాలయానికి తరలించేందుకు ఏర్పాట్లు జరుగుతున్నాయి. సార్వత్రిక ఎన్నికల వేళ కేజ్రీవాల్ అరెస్టు ఆపార్టీకి ఢిల్లీ, పంజాబ్‌పరంగా భారీ షాక్ అనే చెప్పాలి. ఇప్పటికే ఈకేసులో తెలంగాణ ఎమ్మెల్యే కల్వకుంట్ల కవిత, ఢిల్లీ ఉపముఖ్యమంత్రి మనీష్ సిసోడియా ఇతర ప్రముఖులందరినీ అరెస్టులు చేసారు. కొందరు అప్రూవర్లుగా మారి బెయిల్‌పై ఉన్నారు.

కేజ్రీవాల్ నివాసంలో సోదాలు జరుగుతున్న సందర్భంగా సిఎం నివాసం వద్ద 144వ సెక్షన్ విధించారు. ఆప్ మంత్రులు ఎవ్వరినీ కూడా లోనికి అనుమతించలేదు. ఆప్ నేతలు కార్యకర్తలు పెద్ద ఎత్తున అక్కడకు చేరుకుని నిరసనప్రదర్శనలు నిర్వహించారు. ఢిల్లీపోలీసులతోపాటు సిఆర్‌పిఎఫ్ వంటి కేంద్ర బలగాలను కూడా రప్పించారు. వందలాది మంది ఢిల్లీపోలీసులు, ర్యాపిడ్ యాక్షన్‌ఫోర్స్ బృందాలు సిఎం కేజ్రీవాల్ నివాసం వద్ద బందోబస్తు విధులకు మొహరించారు. ఢిల్లీ ఉత్తర డిసిపి స్థాయిలో మొత్తం కట్టుదిట్టమైన బందోబస్తు ఏర్పాట్లుజరిగాయి. ఇదిలా ఉంటే ఆప్ మంత్రి అతిషి మాట్లాడుతూ తమ నాయకుడు జైలునుంచే పాలన సాగిస్తారని, ఇప్పటివరకూ ఈకేసులో ఒక్కరూపాయికూడా రికవరీచేయలేకపోయారని వాదించారు.

ఈ పోరాటం ఆగదని, సుప్రీంకోర్టులో సైతం సవాల్‌చేస్తున్నట్లు వెల్లడించారు. అత్యవసర విచారణకింద మా న్యాయవాదులబృందం విచారణచేస్తోందని ప్రకటించిన అతిషి తమ నాయకుడిని ఏచట్టం కూడా ప్రభుత్వం నడపకుండా అడ్డుకోలేదని తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ఎన్నికల సమయంలో ఇదంతా ఓటుబ్యాంకు రాజకీయాలకోసమేనని, ప్రతిపక్షాలను అణగదొక్కేందుకే ఇడి, సిబిఐ వంటి దర్యాప్తుసంస్థలను ఎన్డీయే బిజెపిలుప్రయోగిస్తున్నాయని మోడీ, అమిత్‌షాలే ఇందుకు బాధ్యత వహించాలని అతిషి పేర్కొన్నారు.

# అసంతృప్తులతో భేటీలు

>> ఇచ్చారు. దొరబాబు సేవలను ఎలా వినియోగించుకుంటాం,ఆయనకు ఎటువంటి ప్రాధాన్యత ఉండబోతుంది వివరించారు. దొరబాబు సిఎం జగన్‌తో మాట్లాడిన తరువాత సంతృప్తికరంగా వెళ్లారని పార్టీ నాయకులు చెబుతున్నారు. ఈ సందర్భంలో సిఎం జగన్ పిఠాపురంలో పవన్ పోటీ చేస్తున్నందున నాయకులందరు ప్రతిష్టాత్మకంగా తీసుకుని గెలుపును సాధించాలని ఆదేశించారు. ఇక్కడ మనం గెలవడం ఖాయం,మేజార్టీ చరిత్రలో నిలిచిపోవాలని సిఎం జగన్ వ్యాఖ్యానించినట్లు చెబుతున్నారు. కుప్పం నియోజకవర్గంలోను గెలుపు లక్ష్యంగా కార్యకర్తలంతా పనిచేయాలని సిఎం జగన్ ఆదేశించారు. కార్యకర్తలతో ఆయా అంశాలపైన ప్రభుత్వం సాధించిన విజయాలపైన వివరిస్తున్నారు.ఇప్పటికే పార్టీ శ్రేణులకు ఇచ్చిన ఆదేశాల్లో పలు మార్గదర్శకాలు జారీ చేసారు సిఎం జగన్. మేలో జరిగే సార్వత్రిక ఎన్నికలకు మన పార్టీ సర్వసన్నద్దంగా ఉందన్న విషయంపై కార్యకర్తలు,ఇతర శ్రేణులు ఒకస్పష్టతతో ప్రజల మధ్యకు వెళ్లాలన్నారు.ఎన్నికలకు సంబంధించి పార్లమెంటు, అసెంబ్లీకి అభ్యర్థుల జాబితాను వెల్లడించామన్నారు. తాము వైనాట్ 175 లక్ష్య సమర నినాదంతో ముందుకు వెళ్తుతున్నామన్నారు. సామాజిక న్యాయం దిశలో అభ్యర్దుల ఎన్నిక జరిగిందన్నారు. తాము తమ అయిదేళ్ల పాలన కాలంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మహిళలు, మైనార్టీ, అగ్రవర్ణ పేదలకు పూర్తి స్థాయిలో సంక్షేమాన్ని అందించామన్నారు. గత ఎన్నికల సందర్భంలో ఎన్నికల ప్రణాళికను అనుసరించి నవరత్నాలు పథకాలు అమలుచేసామన్నారు.త్వరలోనే ప్రజల మనోభావాలు,వారి అవసరాలకు అనుగుణంగా తాజా ఎన్నికల మేనిఫెస్టో రూపొందిస్తున్నామన్నారు.ఇప్పుడు అమలవుతున్న సంక్షేమ పథకాలన్ని కొనసాగిస్తూ మరింత ప్రయోజనాత్మకంగా, పేదరికాన్ని తగ్గించే దిశలో పథకాలు అమలు చేస్తామన్నారు.ప్రజలు తమపై అత్యంత నమ్మకంతో తమకు అండగా నిలిచారన్నారు.వారి కలలను నేరవేర్చడం తమ బాధ్యత అన్నారు.ప్రజల పట్ల తనకు అత్యంత విశ్వాసం ఉందన్నారు.తమ ప్రభుత్వం పోత్తు నేరుగా ప్రజలతోనే అన్నారు. చేయగలిగిందే చేస్తామని చెబుతామన్నారు.మాట ఇచ్చాక అమలు చేస్తామన్నారు.

రాష్ట్రంలో మళ్లీ గెలుపుపై తనకు అత్యంత విశ్వాసం ఉందన్నారు. సిఎం జగన్ తనను కలుసుకున్న పార్టీ శ్రేణులకు, కార్యకర్తలకు గెలుపును ఎలా అందిపుచ్చు కోవాలనే దిశలో గైడ్ చేస్తున్నారు.ప్రభుత్వ సంక్షేమ పథకాలపై విపక్షాల విమర్శలు,వాటికి ఆటంకం కలిగించడానికి చేసిన ప్రయత్నాలు తదితరంశాలపై ప్రజలకు వివరించాలని పార్టీ శ్రేణులకు వివరిస్తున్నారు.

# గత ఫలితాలే: సజ్జల

సందర్భంగా ఆయన మాట్లాడుతూ జన్మభూమి కమిటీలు ఏర్పాటు చేసి చంద్రబాబు ఏ విధంగా దోపిడీ సాగించారో అందరికి తెలుసునన్నారు. చంద్రబాబు వ్యవస్థలను ఎలా మేనేజ్ చేస్తాడన్న విషయాన్ని "మహాదోపిడి" పుస్తకంలో రచయిత విజయబాబు చక్కగా వివరించారన్నారు. కేంద్ర, రాష్ట్ర నిధులను చంద్రబాబు దోచుకున్న విధానాన్ని కుడా ఈ పుస్తకంలో స్పష్టంగా తెలియజేసారని వివరించారు. రాజకీయం అంటే దోపిడీ అన్నట్లుగా చంద్రబాబు పాలన సాగిందన్నారు.దేశానికి అవినీతిని పరిచయం చేసిన వ్యక్తి చంద్రబాబు తప్ప మరొకరు కాదన్నారు. ప్రస్తుతం చంద్రబాబు దృష్టంతా మళ్లీ అధికారం చేజిక్కించుకోవడంపైనే ఉందన్నారు. అందుకోసం పవన్ కల్యాణ్‌ను, బిజెపీని వాడుకుంటున్నారని ఆరోపించారు. సిఎం జగన్ ప్రజల సంక్షేమం కోసం గత అయిదేళ్లుగా కష్టపడుతున్నారని ఎపి ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి వ్యాఖ్యానించారు.గత అయిదేళ్లల్లో ఎన్నికల ప్రణాళికలో ఇచ్చిన హామీలు 99శాతం వరకు అమలు చేసారన్నారు.ప్రజలతో మమేకమై,ఎన్నికల్లో మరోకసారి వారి ఆశ్శీస్సులను కోరేందుకు సిఎం జగన్ "మేమంతా సిద్దం" పేరిట బస్సుయాత్రను చేపట్టారన్నారు. సిఎం జగన్ బస్సు యాత్ర చేపడుతున్నారంటే చంద్రబాబు భయపడుతున్నాడన్నారు.

యాత్ర ఎందుకో చెప్పాలంటున్నారు.ఆయన బుది ఉంటే మేముచేసిన వాగ్దానాలను అమలు చేసామంటున్నాం, ఏమిచేయలేదో చంద్రబాబు చెప్పాలన్నారు. చంద్రబాబు వచ్చే ఎన్నికల తరువాత రాజకీయంగా కనుమరుగుకావడం తప్పదన్నారు.



గురువారం వారణాసిలోని మణికర్ణిక ఘాట్‌లో హోలీ వేడుకల దృశ్యం

# ఖాతాలు ఫ్రీజ్!

>> న్నారు. లోక్‌సభ ఎన్నికలముందు తమ పార్టీ బ్యాంకు అకౌంట్లను ఫ్రీజ్‌చేసి కేంద్ర ప్రభుత్వం దెబ్బతీస్తున్నదని కాంగ్రెస్ ఆరోపించింది. కాంగ్రెస్ బ్యాంకు ఖాతాలను స్తంభింపచేయడం, ఎన్నికల బాండ్ల అంశంపై కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లిఖార్జున్‌ఖర్గే, అగ్రనేతలు సోనియా, రాహుల్‌గాంధీలు గురువారంమ ఆట్లాడుతూ మోడీ సర్కారుపై తీవ్ర విమర్శలుచేసారు. కాంగ్రెస్ పార్టీ ఆర్థికమూలాలను దెబ్బతీయడంద్వారా పార్టీని ఎన్నికల్లో మరింత దెబ్బతీయాలని మోడీ కుట్రచేస్తున్నారని ఆరోపించారు. అకౌంట్లు స్తంభింపచేయడంతో ప్రచారం చేయలేకపోతున్నామని ఆవేదన వ్యక్తంచేసారు. ప్రచారంకోసం తమ పార్టీ నాయకులను ఎక్కడికీ పంపించలేకపోతున్నామని, విమానాలసంగతి అటుంచితే కనీసం నేతలకు రైలు టికెట్లు కొనడానికికూడా తమ పార్టీవద్ద డబ్బులు లేవని రాహుల్‌గాంధీ అన్నారు. దేశవ్యాప్తంగా ఉన్న ఓటర్లలో 20శాతం ఓటర్లు కాంగ్రెస్ పార్టీకి మద్దతు ఇస్తున్నారని, కానీ ప్రస్తుతం కేంద్రం తీసుకున్న చర్యలతో తాము రెండురూపాయలుకూడా ఖర్చుచేయలేని దీనస్థితిలో ఉన్నామని రాహుల్ ఆవేదన వ్యక్తంచేసారు. తమ బ్యాంకు ఖాతాలు స్తంభింపచేస్తోందని ఎన్నికల సంఘానికి ఫిర్యాదుచేసినా ఎలాంటి చర్యలు చేపట్టడంలేదని రాహుల్ వివరించారు. కేంద్రం చేస్తున్న పనులు కేవలం కాంగ్రెస్ పార్టీఖాతాలను స్తంభింపచేయడం కాదని, భారత దేశప్రజాస్వామ్యాన్ని అడ్డుకోవడమేనని ప్రస్తుతం దేశంలో అదెక్కడా లేదని మండిపడ్డారు.

ఎన్నికల్లో పోటీలేకుండా చేసుకోవాలనే కాంగ్రెస్ పార్టీనికుట్రలతో అడ్డుకుంటున్నారన్నారు. అంతే కాకుండా పార్టీ ఖాతాలోని డబ్బులను కేంద్రం బలవంతంగా లాగేసుకుంటున్నదని సోనియా గాంధీ ఆరోపించారు. ఆర్థికంగా దెబ్బతీసేందుకు ప్రధానిమోడీ కేంద్ర ప్రభుత్వ వ్యవస్థలను ఉపయోగించుకుని నిస్సిగ్గుగా వ్యవహరిస్తున్నారన్నారు. ఎన్నిక అడ్డంకులు సృష్టించినా ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ సమర్థవంతంగా ప్రచారంచేస్తుందని సోనియా అన్నారు. ఎన్నికల ప్రక్రియ పారదర్శకంగా జరగాలంటే స్తంభింపచేసిన పార్టీ ఖాతాలను పునరుద్ధరించాలని మల్లిఖార్జున్‌ఖర్గే కోరారు. ఎన్నికల సమయాన్ని చూసి కావాలనే ఇలా వ్యవహరించారని ఖర్గే మండిపడ్డారు.

# పవన్ భేటీ

>> చిన సంగతి విదితమే.. అయితే పెండింగులో ఉన్న అసెంబ్లీ స్థానాలు, పార్లమెంట్ స్థానాలకు అభ్యర్థుల జాబితాను ఇవాళో, రేపో విడుదల చేసే అవకాశం ఉందని తెలిసింది.. ఇదిలా ఉండగా ఈనెల 26 నుంచి టిడిపి జాతీయ అధ్యక్షుడు చంద్రబాబునాయుడు ఎన్నికల ప్రచారం ప్రారంభించనున్నారు. అందుకు గానూ ఎన్నికల ప్రచారానికి సంబంధించి జనసేన అధినేత పవన్ ప్రణాళికలు చేస్తున్నారని సమాచారం.. అంతే కాకుండా ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహం , ఎంపికైన అభ్యర్థుల జాబితాపై తుది కసరత్తు, ఉమ్మడి ప్రచార వ్యూహంపై ఇరు పార్టీల అధినేతల మధ్య కీలకంగా చర్చసాగింది.

## లిక్కర్ కేసులో ఇప్పటివరకూ 14 మంది అరెస్టు

**న్యూఢిల్లీ, మార్చి 21:** ఢిల్లీప్రభుత్వం రద్దుచేసిన వివాదాస్పద ఎక్సైజ్ పాలసీ కేసుకు సంబంధించి ఇప్పటివరకూ ఇడి, సిబిఐ అధికారులు 14 మందిని అరెస్టుచేసారు. వీరిలో మొట్టమొదటిసారిగా ఆప్ కమ్యూనికేషన్స్ ప్రతినిధి విజయ్‌నాయర్‌ను సిబిఐ అరెస్టుచేసింది. తర్వాత ఢిల్లీ ఉపముఖ్యమంత్రి మనీష్ సిసోడియాను అరెస్టుచేసింది. అంతకుముందు ఆప్ నేతలు సంజయ్‌సింగ్; బిఆర్ఎస్ ఎమ్మెల్సీ కవితలు ఇదే కేసులో అరెస్టు అయిన సంగతి తెలిసిందే. ఈడీ నలుగురిని అరెస్టుచేస్తే సిబిఐ బిజినెస్‌మాన్ అమిత్ అరోరాను అరెస్టుచేసింది.

SINGAM KUIL VIOLET THURSDAY
DrawDate on:21/03/24

DAY - SINGAM SERIES Dr No:231
1st Prize Rs.100000/- 225321
2nd Prize Rs.7000/- 78166
3rd Prize Rs.3500/-
10849 21335 25728 29146 38628
45791 57627 69323 71826 78394
4th Prize Rs.200/-
1175 1208 2373 5475 6069 6442 6530
7769 8306 9753
5th Prize Rs.100/-
0136 0374 2050 2134 3912 5356 6262
8881 9878 9939
6th Prize Rs.50/-
0065 1266 2271 3377 4410 5460 8602
0183 1330 2426 3384 4516 5720 8615
0299 1431 2461 3400 4578 5873 8646
0594 1476 2493 3772 4585 6543 8750
0650 1566 2594 3824 4604 6671 9015
0657 1665 2635 3828 4632 7013 9235
0740 1705 2865 3832 4688 7274 9277
0886 1776 2915 4029 4845 7383 9281
0924 1876 3006 4153 4886 7461 9492
0937 1973 3066 4179 4984 7557 9700
0942 1996 3178 4208 5101 7577
1067 2053 3184 4211 5112 7613
1089 2062 3221 4215 5140 7740
1125 2095 3233 4253 5166 8030
1228 2259 3245 4352 5264 8109

DAY - KUIL SERIES Dr No:231
1st Prize Rs.100000/- 766467
2nd Prize Rs.7000/- 88412
3rd Prize Rs.3500/-
30212 37102 56248 61420 73007
79430 80882 85108 91514 96855
4th Prize Rs.200/-
0987 1003 1127 1692 1770 5440 6636
7011 7562 9646
5th Prize Rs.100/-
0440 0502 5592 6650 6712 7033 7470
8109 9101 9773
6th Prize Rs.50/-
0086 1346 2768 4351 6540 7990 9322
0239 1549 2771 4400 6576 8031 9332
0256 1582 2930 4519 6594 8184 9476
0371 1584 2933 4620 6875 8206 9662
0465 1629 3123 4786 6904 8217 9781
0514 1741 3237 4854 6917 8339 9817
0600 1782 3272 4873 7058 8495 9823
0762 1845 3290 5147 7209 8552 9828
0847 2311 3520 5215 7442 8577 9960
0879 2334 3527 5235 7495 8816 9989
0923 2432 3787 5661 7585 8838
1043 2485 3801 5769 7590 8907
1081 2590 3846 6010 7707 9019
1200 2609 4059 6059 7908 9189
1269 2744 4198 6224 7955 9236

ROSA DEAR PLATINUM THURSDAY
DrawDate on:21/03/24

DAY - ROSA SERIES Dr No:231
1st Prize Rs.100000/- 984882
2nd Prize Rs.7000/- 84247
3rd Prize Rs.3500/-
15817 15877 22069 27311 28112
41270 47104 50484 62293 74328
4th Prize Rs.200/-
0392 0800 1312 1629 2846 5789 6225
6420 7877 8244
5th Prize Rs.100/-
0518 1116 2490 2960 3223 4951 6118
6941 9277 9761
6th Prize Rs.50/-
0120 1393 2799 4729 5855 7943 9245
0136 1520 2870 4801 5947 7968 9401
0500 1638 3007 4810 6104 7990 9519
0764 1778 3059 4839 6117 8007 9583
0782 1789 3390 4841 6187 8226 9628
0789 1813 3572 4842 6504 8265 9629
0839 1846 3728 5035 6583 8271 9644
0922 2026 3735 5194 6752 8578 9735
0975 2044 3754 5222 6969 8587 9859
1083 2057 4103 5318 7057 8598 9891
1178 2170 4237 5366 7320 8744
1191 2239 4332 5523 7474 8821
1235 2484 4408 5573 7530 8842
1303 2546 4615 5628 7561 8914
1368 2558 4673 5689 7903 9033

DAY - DEAR SERIES Dr No:231
1st Prize Rs.100000/- 542902
2nd Prize Rs.7000/- 69913
3rd Prize Rs.3500/-
09970 22426 23309 25212 31321
60336 62438 64176 65243 92344
4th Prize Rs.200/-
0003 0836 3777 4080 6342 6591 8110
8589 8711 8779
5th Prize Rs.100/-
0340 1930 4377 5131 5644 5656 5757
6316 6692 7636
6th Prize Rs.50/-
0064 1453 2642 3805 5682 7015 8635
0076 1674 2643 3814 5795 7036 8663
0291 1738 2774 4100 5903 7325 8682
0379 1756 2816 4195 5922 7327 8723
0547 1816 2908 4475 5923 7581 8729
0567 1934 2930 4486 5963 7612 8814
0625 1957 2985 4648 6049 7645 9051
0893 2048 3027 4676 6102 7719 9133
1040 2105 3096 4860 6165 7846 9167
1181 2140 3177 5181 6177 8111 9669
1231 2215 3245 5275 6257 8176
1294 2330 3306 5290 6404 8254
1326 2348 3648 5317 6815 8267
1397 2530 3712 5372 6819 8304
1430 2582 3717 5619 6873 8605

THANGAM VAIRAM GAME THURSDAY
DrawDate on:21/03/24

DAY - THANGAM SERIES Dr No:231
1st Prize Rs.100000/- 176736
2nd Prize Rs.7000/- 34060
3rd Prize Rs.3500/-
00468 07401 10147 17782 28363
54284 60938 86057 88173 98925
4th Prize Rs.200/-
1880 2390 2624 2787 3657 3845 6989
7482 8563 8792
5th Prize Rs.100/-
0007 1537 2037 4480 4582 4600 5471
6064 8592 9622
6th Prize Rs.50/-
0171 1102 2806 4270 5998 7618 8734
0206 1135 2834 4275 6136 7633 8863
0236 1161 2922 4355 6148 7680 9011
0283 1457 2992 4609 6198 7768 9019
0378 1752 3021 4825 6421 7771 9027
0399 1835 3269 4899 6550 7926 9193
0435 1961 3420 5016 6565 8087 9319
0437 1972 3464 5235 6600 8200 9392
0539 2075 3494 5273 6694 8203 9781
0606 2209 3501 5374 6752 8284 9963
0626 2398 3627 5382 6796 8405
0748 2466 3676 5420 7204 8584
0777 2529 3685 5470 7272 8613
0800 2570 3688 5668 7343 8642
0850 2597 4144 5851 7499 8695

DAY - VAIRAM SERIES Dr No:90
1st Prize Rs.50000/- 831693
2nd Prize Rs.7000/- 69740
3rd Prize Rs.3500/-
18118 30950 39416 52610 59408
61661 74163 81940 87577 95059
4th Prize Rs.200/-
1041 1064 1504 1928 5592 6690 7437
7948 8222 9350
5th Prize Rs.100/-
0381 1045 1318 1683 2653 2670 5724
7012 7024 8633
6th Prize Rs.50/-
0144 2163 3565 4949 6363 7713 8998
0256 2285 3628 5053 6434 7911 9142
0348 2459 3651 5065 6462 7914 9180
0412 2491 3652 5128 6480 8035 9275
0933 2568 3753 5333 6647 8069 9464
1070 2625 3834 5392 6928 8070 9733
1299 2628 4089 5397 6968 8087 9812
1347 2699 4140 5526 7003 8179 9856
1352 2824 4184 5668 7080 8274 9957
1452 2873 4264 5768 7129 8336 9968
1564 2966 4449 5792 7249 8380
1658 2969 4642 5920 7289 8796
1695 3163 4649 6008 7355 8824
1721 3228 4665 6324 7489 8879
2057 3307 4846 6343 7524 8942

NALLANERAM MANI GAME THURSDAY
DrawDate on:21/03/24

DAY - NALLANERAM SERIES Dr No:231
1st Prize Rs.50000/- 635220
2nd Prize Rs.7000/- 31012
3rd Prize Rs.3500/-
31340 36131 39359 58316 70641
73901 80744 87160 88577 91825
4th Prize Rs.200/-
0386 1283 3615 5752 5805 7518 8277
8892 8970 9105
5th Prize Rs.100/-
2165 2927 3135 3196 3553 5126 6747
7972 8476 9247
6th Prize Rs.50/-
0134 0980 2568 4403 5596 7049 8755
0144 1029 2665 4576 5684 7245 8854
0178 1032 2687 4661 5796 7308 8950
0193 1177 2787 4778 5860 7504 8963
0212 1213 2789 4795 6026 7714 8972
0218 1308 2957 4843 6265 7723 9035
0286 1390 2984 4844 6337 7747 9140
0408 1553 3003 5062 6344 7799 9214
0545 1607 3320 5144 6403 7850 9332
0591 1872 3478 5147 6405 7855 9472
0600 2012 3613 5199 6424 8062
0633 2055 3786 5238 6440 8142
0789 2145 3885 5328 6475 8262
0842 2310 4005 5416 6894 8457
0898 2555 4100 5451 6895 8551

DAY - MANI SERIES Dr No:90
1st Prize Rs.50000/- 475272
2nd Prize Rs.7000/- 16602
3rd Prize Rs.3500/-
21469 22045 25593 29513 33312
35715 67191 74240 79959 80151
4th Prize Rs.200/-
0647 2039 2334 3269 4021 4713 5308
6557 7452 9487
5th Prize Rs.100/-
0004 0030 1543 2720 3434 4920 6675
6874 9736 9892
6th Prize Rs.50/-
0001 1743 3797 4899 6122 7485 8654
0008 1848 3815 4938 6151 7620 8677
0066 1873 3887 5018 6187 7671 8781
0344 1986 4018 5049 6391 7678 8857
0467 2361 4063 5146 6537 7798 9012
0826 2462 4113 5327 6579 7909 9380
0922 2570 4137 5331 6720 8033 9434
1008 2594 4423 5398 7050 8057 9919
1085 3108 4476 5427 7057 8087 9979
1111 3207 4494 5506 7076 8107 9980
1375 3237 4657 5660 7124 8200
1441 3472 4729 5664 7253 8319
1630 3527 4738 5669 7288 8416
1654 3642 4819 5800 7312 8446
1698 3770 4865 5846 7471 8473

KUMARAN VISHNU FIRE THURSDAY
DrawDate on:21/03/24

DAY - KUMARAN SERIES Dr No:231
1st Prize Rs.50000/- 366749
2nd Prize Rs.7000/- 52719
3rd Prize Rs.3500/-
10118 35958 39443 54417 73377
84986 88776 90720 96569 98808
4th Prize Rs.200/-
1833 3372 4343 5148 5590 6159 6229
7184 7610 7755
5th Prize Rs.100/-
1122 2502 2611 4142 8227 8652 9146
9201 9531 9798
6th Prize Rs.50/-
0182 2133 3397 5322 6860 8119 9389
0183 2215 3603 5692 6903 8156 9497
0318 2346 3640 5841 6993 8228 9504
0637 2471 3641 5844 7150 8235 9559
0762 2645 3683 5862 7183 8324 9682
0797 2666 3831 5865 7360 8355 9694
0956 2680 3848 6007 7402 8531 9758
0994 2892 4010 6065 7521 8540 9903
1082 2913 4248 6178 7682 8688 9910
1108 2938 4302 6182 7812 8703 9998
1480 2951 4392 6280 7824 8731
1667 2997 4629 6550 7923 8734
1721 3044 4840 6689 7967 9137
1731 3153 5200 6739 8083 9226
1766 3348 5214 6776 8116 9270

DAY - VISHNU SERIES Dr No:231
1st Prize Rs.50000/- 742328
2nd Prize Rs.7000/- 83878
3rd Prize Rs.3500/-
06757 07803 24119 25831 28915
30557 74386 88905 97409 98900
4th Prize Rs.200/-
0716 1071 2487 4374 7059 7699 7758
8244 8700 9676
5th Prize Rs.100/-
0687 2341 3434 3873 4365 4465 5710
5758 7173 9702
6th Prize Rs.50/-
0102 1295 2629 4074 5213 6537 9104
0121 1394 2910 4178 5231 6584 9167
0128 1435 2964 4355 5409 6664 9376
0199 1558 2976 4521 5430 6993 9427
0213 1785 3202 4551 5621 7029 9449
0261 1814 3226 4646 5896 7181 9456
0339 1831 3252 4699 5903 7602 9556
0443 2029 3267 4730 6035 8068 9779
0472 2069 3387 4789 6041 8128 9965
0578 2098 3772 4967 6120 8361 9990
0670 2304 3806 5034 6126 8582
0762 2312 3915 5064 6142 8595
0807 2433 3930 5128 6376 8684
1168 2488 3970 5134 6384 8989
1273 2539 4066 5169 6502 9094

SWARNALAXMI LION SILVER THURSDAY
DrawDate on:21/03/24

SWARNALAXMI SERIES Dr No:231
1st Prize Rs.50000/- 321930
2nd Prize Rs.7000/- 65929
3rd Prize Rs.3500/-
19578 21671 32406 43260 43944
54427 65268 76939 87554 98406
4th Prize Rs.200/-
2933 4016 4119 5164 5788 6956 8844
9797 9932 9987
5th Prize Rs.100/-
0364 1265 2631 5692 5810 6584 7584
7791 8561 9493
6th Prize Rs.50/-
0028 1348 3160 4437 5948 7198 9320
0108 1649 3405 4450 5968 7255 9411
0835 1657 3411 4680 6027 7304 9480
0854 1658 3457 4875 6277 7519 9540
0898 1695 3474 4903 6363 7525 9684
0993 1811 3652 4915 6487 7563 9824
1009 1888 3666 5022 6499 7756 9837
1096 1925 3713 5095 6573 7853 9928
1122 2426 3752 5186 6594 7874 9937
1142 2515 3902 5327 6770 8213 9972
1192 2542 4128 5491 6891 8222
1205 3049 4296 5632 6918 8489
1257 3066 4334 5645 6931 8715
1267 3127 4354 5752 7061 8978
1326 3148 4392 5794 7147 8998

DAY - LION SERIES Dr No:90
1st Prize Rs.50000/- 153853
2nd Prize Rs.7000/- 31331
3rd Prize Rs.3500/-
18317 29490 42546 53300 64115
64971 75597 86141 86642 97126
4th Prize Rs.200/-
0908 1533 2467 3061 3105 4794 5617
6570 6600 9605
5th Prize Rs.100/-
2035 2654 3698 5311 5880 6288 7108
7154 8499 9805
6th Prize Rs.50/-
0075 1301 2412 3903 5566 7493 8979
0127 1408 2425 3999 5770 7718 9044
0128 1431 2463 4085 5794 7753 9240
0181 1440 2611 4088 5874 7777 9295
0182 1518 2705 4176 5933 7806 9628
0292 1626 2732 4333 5937 8114 9635
0344 1660 2768 4484 6220 8143 9744
0388 1661 2814 4658 6225 8213 9880
0394 1751 2935 4718 6296 8229 9907
0473 1865 3080 4785 6607 8234 9983
0474 1921 3792 4899 7033 8236
0515 2184 3807 5006 7115 8436
0532 2227 3814 5174 7272 8486
0852 2332 3839 5287 7303 8703
1187 2366 3874 5376 7339 8936

# లిక్కర్‌పాలసీలో కుట్రదారు కేజ్రీవాల్: ఇడి

**న్యూఢిల్లీ,మార్చి 21:** ఢిల్లీ లిక్కర్‌పాలసీలో అవకతవకలు, అవినీతికి కుట్రదారు ఢిల్లీ ముఖ్యమంత్రి, ఆమ్ ఆద్మీపార్టీ జాతీయ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్ అని ఇడి అధికారులు ప్రకటించారు. బిఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత, ఆప్ నాయకులు మనీష్ సిసోడియా, సంజయమ్‌సింగ్ వంటివారితో కేజ్రీవాల్ పథకం ప్రకారం అక్రమాలు, అవినీతికి పాల్పడ్డారని, ఈకేసులో కేజ్రీవాల్ కుట్రదారుడుగా ఇడి అధికారులు ఆరోపించారు. దక్షిణాది లిక్కర్ లాబీకి ప్రయోజనాలు కలిగించేవిధంగా మద్యం పాలసీని రూపొందించారని, ఇడి అధికారులు ఈకేసును సౌత్ లాబీగా వర్ణించారు. అందుకు ప్రతిగా దక్షిణాది లాబీ ఆప్‌కు 100 కోట్లు ముడుపులు ఇచ్చేటట్లు ఒప్పందం జరిగిందని ఆరోపించింది. సాక్షులుగా వచ్చిన వారి కొందరినోట కేజ్రీవాల్‌పేరు కూడా వచ్చిందని, ఇడి తన రిమాండ్ నోట్‌లోను, ఛార్జిషీట్లలో కూడా నప్రకటించింది. ఈకేసులో ప్రధానంగా విజయ్ నాయర్ అనే నిందితుడు పదేపదే ఎక్కువసార్లు కేజ్రీవాల్ కార్యాలయంలోనే తిష్టవేసారని, లిక్కర్ వ్యాపారులకు ఢిల్లీ లిక్కర్‌పాలసీ గురించి ఎప్పటికప్పుడు సమాచారం ఇచ్చారని ఆరోపించారు. ఇండోస్పిరిట్ ఓనర్ సమీర్ మహేంద్రుకూడా కేజ్రీవాల్‌ను కలిసారని ఇడి తన ఛార్జిషీటులో వెల్లడించింది. దక్షిణాది లాబీలో మాగుంట రాఘవ మొదటి నిందితుడని, ఇపుడు సాక్షిగా ఉన్నారని, లిక్కర్‌పాలసీ గురించి మరింతగా తెలుసుకునేందుకు ఆయన తండ్రి వైఎస్ఆర్‌పార్టీ నేత కేజ్రీవాల్‌ను కూడా కలిసారని ఇడి ఆరోపణలుచేసింది. ఈకేసులో సిసోడియా మాజీ కార్యదర్శి సి అరవింద్‌తన సాక్ష్యం ఇస్తూ ఒక మంత్రుల బృందం ముసాయిదాను తనకు ఇచ్చిందని సిసోడియానుంచి తనకు వచ్చినట్లు చెప్పారు. తనకు ఇచ్చిన పత్రాల ఆధారంగా తనను గ్రూప్‌ఆఫ్ మినిస్టర్స్ నివేదికగా రూపొందించి ఇవ్వాలని కోరారని ఈడీ అధికారులు తమ అభియోగపత్రంలో వివరించారు.

## డ్రగ్స్ పట్టివేత

>> డ్రగ్స్‌ను నింపి విశాఖ పోర్టుకు కన్సింగ్ కంపెనీకి తీసుకువచ్చినట్లు సిబిఐ అధికారులు ప్రాథమికంగా గుర్తించారు. ఇంటర్ పోల్ నుంచి వచ్చిన సమాచారంతో విశాఖ షిప్ యార్డులో సిబిఐ దాడులు నిర్వహించింది. ఈ డ్రగ్స్‌ను బ్రెజిల్ నుంచి తెచ్చినట్లు తెలుస్తోంది. అయితే ఎవరు ఈ డ్రగ్స్‌ను ఎక్కడకు తీసుకెళ్లడానికి విశాఖ పోర్టుకు తీసుకు వచ్చారన్న దానిపై అధికారులు విచారణ జరుపుతున్నారు. సీజ్ చేసిన డ్రగ్స్ విలువ వేల కోట్ల రూపాయలు ఉంటుందని తెలిసింది.

# రాజీ పడొద్దు

>> విడివిడిగా మాట్లాడి,ఆయా ఘటనలకు దారి తీసిన అంశాలపై వివరణ తీసుకున్నారు.శాంతి భద్రతలు కాపాడే విషయంలో పోలీసు యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని ఎస్పీలను ఆయన ఆదేశించారు.జరిగిన ఘటనలను బట్టి గమనిస్తే పోలీసు నిర్లక్ష్యం స్పష్టంగా కన్పిస్తుందన్నారు.ఆయా అంశాల మూలలను ఎందుకు గుర్తించలేదు, రాజకీయ హత్యల దాకా పరిస్థితులు దిగజారే వరకు ఎందుకు వేచి చూడాల్సి వచ్చిందని ఎస్పీలను ప్రశ్నించారు.మాచర్ల నియోజకవర్గం సుదీర్ఘకాలం నుంచి సున్నిత ప్రాంతాల జాబితాలో ఉన్న విషయాన్ని తీవ్రంగా ఎందుకు పరిగణించలేదని ప్రశ్నించారు.ఎన్నికల కోడ్ వచ్చిన తరువాత హెచ్చరికలు జారీ చేసినా ఎందుకు నిర్లక్ష్యం చేసారని ప్రశ్నించారు. రాష్ట్రంలో శాంతిభద్రతల విషయంలో నేరుగా ఇసి నిఘా పెట్టిందన్నారు. ముగ్గురు ఎస్పీలు ఆయా ఘటనలపై ఇచ్చిన వివరణల నివేదికలను సిఇఒ కేంద్ర ఎన్నికల సంఘానికి పంపుతామని తెలిపారు.రాష్ట్రంలో ఎన్నికల కోడ్ అమలులోకి వచ్చిన తరువాత నిబంధనల ఉల్లంఘన,వివిధ స్వాధీనాలకు సంబంధించి మొత్తం 385 కేసులు నమోదు చేసామన్నారు.రూ. 1,60కోట్లు విలువైన మద్యం, రూ.80లక్షల నగదు, రూ.కోట్ల విలువైన మాదక ద్రవ్యాలు, ఉచితంగా పంపిణీ చేస్తున్న సామాగ్రి స్వాధీనం చేసుకున్నామన్నారు.

మద్యం ఉత్పత్తి, విక్రయాలపై రోజు పర్యవేక్షణ నిర్వహిస్తున్నామన్నారు.గత ఏడాది ఇదే రోజుకు ఉన్న ఉత్పత్తి నిల్వల కంటే మించకుండా చూస్తున్నామన్నారు.ఎన్నికల కోడ్ ఉల్లంఘనపై సి-విజిల్ యాప్‌లో ఫిర్యాదు చేస్తే 100 నిమిషాల్లో చర్యలు తీసుకుంటామన్నారు.దీని కోసం రాష్ట్ర వ్యాప్తంగా 1173 ప్లయింగ్ స్క్వాడ్లు పనిచేస్తున్నాయన్నారు.

మొత్తం 1307 ఫిర్యాదులు అందగా,వాటిలో 40 మినహా అన్ని పరిష్కరించా మన్నారు. రాష్ట్రంలో ప్రస్తుతం 144 సెక్షన్ అమలులో ఉన్నందు ఏ కార్యక్రమానికైనా అనుమతి తప్పనిసరి అన్నారు. సువిధ యాప్ ద్వార అనుమతులను పొందొచ్చు అన్నారు.ఇప్పటికే ఇందుకు సంబంధించి 392 దరఖాస్తులు అందాయన్నారు.

# సింగిల్‌బెంచి తీర్పుపై తాత్కాలిక స్టే

>> ఎంపికై ఉద్యోగాలు చేసుకుంటున్న వాళ్లలో ఆందోళన మొదలైంది.ఈ విషయంలో ఎటువంటి ఆందోళన అవసరంలేదని,అభ్యర్దుల ప్రయోజనాలు కాపాడి తీరతామని ఎపి ప్రభుత్వం ప్రకటించింది.ఈ క్రమంలో సింగిల్ బెంచి తీర్పును ఎపిపిఎస్సీ డివిజన్ బెంచి ఎదుట సవాల్ చేసింది. ధర్మాసనం సింగిల్ బెంచి ఇచ్చిన తీర్పుపై స్టే విధించాలని కోరింది.మాన్యువల్‌గా ఒక్కసారే మూల్యాంకన చేసిన సిసి కెమెరా పుటేజీని బెంచికీ సమర్పించింది.సింగిల్ బెంచి ఇచ్చిన ఉత్తర్వులపై హైకోర్టు ధర్మాసనం న్యాయమూర్తులు జస్టిస్ రవినాథ్ తిల్హారి, జస్టిస్ హరినాథ్ క్షణంగా విచారణ జరిపారు.ఈ కేసులో ఇరుపక్షాల వాదనలను సమగ్రంగా విన్నారు.అన్ని పరిశీలించిన మీదట సింగిల్ బెంచి ఇచ్చిన తీర్పుపై స్టే విధిస్తూ ఉత్తర్వులు జారీ చేసారు.

## వారం - వర్జ్యం

**తేది: 22-03-2024,శుక్రవారం,**
**శ్రీ శోభకృత్ నామ సంవత్సరం,**
**ఫాల్గుణ మాసం, ఉత్తరాయనం**
**శిశిర ఋతువు, శుక్ల పక్షం**
త్రయోదశి పూర్తి , మఖ తె 4:27
వ,మ 02:56 -4:45,
దు:ఉ 08:45 - 09:34,2) మ 12:47-1:36
శుభసమయం ఉ.6:00-7:00,
రాహుకాలం - ఉ. 10:30-12:00 వరకు

## వార్తాఫలం

**మేషం**: వృత్తి, వ్యాపారాలలో పురోగతి సాధిస్తారు. ఆకస్మిక ధన లాభం పొందుతారు.

**వృషభ**:గృహనిర్మాణ ఆలోచనలు కలిసివస్తాయి.పాత వ్యాపారాలు బాగుంటాయి.

**మిథునం**: పెట్టుబడులకు తగిన లాభాలు పొందుతారు.శుభకార్యాలు ఘనంగా నిర్వహిస్తారు.

**కర్కాటకం**: కొత్త మిత్రులు పరిచయమై నూతన వ్యాపారాలు ప్రారంభిస్తారు.

**సింహం**: సంఘంలో గౌరవం పెరుగుతుంది.దైవదర్శనాలు చేసుకుంటారు.

**కన్య**: నూతన వస్తువులు, వస్త్రాలు విలువైన ఆభరణాలు, కొనుగోలు చేస్తారు.

**తుల** : చేపట్టిన పనుల్లో విజయం సాధిస్తారు.జీవితభాగస్వామి సలహాలు తీసుకుంటారు.

**వృశ్చికం**:ఆరోగ్య సమస్యలు ఎదురైనా అధిగమించి ముందుకు సాగుతారు.

**ధనుస్సు**: శ్రమాధిక్యం. పనులలో తొందరపాటు వద్దు.కొత్త స్నేహాలు చిగురిస్తాయి.

**మకరం** : కుటుంబ సమస్యలు తీరి ఊరట చెందుతారు.రాజకీయ పైరవీలు లాభిస్తాయి.

**కుంభం**:దూరప్రాంతాల నుంచి అరుదైన ఆహ్వానాలు అందుతాయి.

**మీనం**: సన్నిహితుల సహాయంతో వ్యవహారాలు సకాలంలో పూర్తి చేస్తారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

## హోలీ పండుగకు 540 ప్రత్యేక రైళ్లు

**గుంతకల్లు రైల్వే, మార్చి 21 ప్రభాతవార్త** ప్రస్తుత హోలీ పండుగ సీజన్‌లో ప్రయాణికుల రద్దీని దృష్టిలో ఉంచుకుని, దేశ వ్యాప్తంగా వివిధ ప్రాంతాలకు వెళ్లే ప్రజల సౌకర్యార్థం కేంద్ర రైల్వే మంత్రిత్వ శాఖ 540 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలు సర్వీసులను నడుపుతున్నట్లు రైల్వే వర్గాలు తెలిపాయి. గత ఏడాదిలో 321 హోలీ పండుగ సందర్భంగా ప్రత్యేక రైళ్లను నడిపిన రైల్వే శాఖ, ఈ ఎడారిలో ప్రయాణికుల రద్దీని దృష్టిలో ఉంచుకుని అదనంగా మరో 219 ప్రత్యేక రైలు సర్వీసులను కలిపి మొత్తం 540 పండుగా ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలు సర్వీసులను నడుపుతున్నట్లు తెలిపారు. జోన్‌ల వారీగా నడుపుతున్న రైళ్ల వివరాలు ఇలా ఉ న్నాయి. సెంట్రల్ రైల్వే జోన్ లో 88, ఈస్ట్ సెంట్రల్ రైల్వే -79, ఈస్టర్న్ రైల్వే-17, తూర్పు తీర రైల్వే-12, నార్త్ సెంట్రల్ రైల్వే-16, నార్త్ ఈస్టర్న్ రైల్వే-39, ఈశాన్య రైల్వే-14, నార్థన్ రైల్వే అత్యధికంగా-93, నార్త్ వెస్టర్న్ రైల్వే-25, దక్షిణ మధ్య రైల్వే-19, సౌత్ ఈస్టర్న్ రైల్వే 34, సౌత్ ఈస్ట్ సెంట్రల్ రైల్వే-04, సదరన్ రైల్వే-19, నైరుతి రైల్వే-06, వెస్ట్ సెంట్రల్ రైల్వే-13, పశ్చిమ మధ్య రైల్వే-62 చొప్పున దేశ వ్యాప్తంగా మొత్తం 540 హోలీ పండుగ ప్రత్యేక రైలు సర్వీసులను నడుపుతున్నామన్నారు.



## జగన్ నిర్లక్ష్యంతో రాష్ట్రంలో ఆరోగ్యవిపత్తు

**- పేదల ఆరోగ్యంతో చెలగాటం - పెండింగ్‌లో 'ఆరోగ్యశ్రీ' బిల్లులు రూ.1,500 కోట్లు - బినామీ కాంట్రాక్టర్లకు బిల్లులు చెల్లించి కమీషన్లు దోచుకున్న సర్కార్ - మాజీ మంత్రి ఆలపాటి రాజా**

**అమరావతి, మార్చి 21, ప్రభాతవార్త ప్రతినిధి:** వైద్యో నారాయణలో. హరి. అనే నానుడిని పూర్తిగా నిర్వీర్యంచేసిన సిఎం దేశం మొత్తం మీద జగన్‌రెడ్డి ఒక్కరే అని ఆయన మాటలు కోటలు దాటతాయని, చేతలు మాత్రం చేతులు కూడా దాటవని టిడిపి సీనియర్ నేత, మాజీ మంత్రి ఆలపాటిరాజేంద్రప్రసాద్ ధ్వజమెత్తారు.. జగన్‌రెడ్డి నిర్లక్ష్యతో రాష్ట్రంలో వైద్యవిపత్తు తలెత్తిందని అన్నారు. దేవుని దయ, పేదల కోసమే నేను వచ్చాఅంటూ. కల్లబొల్లి మాటలతో ప్రజలను మోసం చేస్తున్నారని అన్నారు. ఆరోగ్య సురక్ష కింద ఇంటింటికీ వైద్యం కేవలం ఎన్నికల స్టంట్‌గానే మిగిలిపోయిందని అన్నారు. పిహెచ్‌సిల్లో కనీసం సిబ్బంది లేరని, వైద్యులు లేరని అన్నారు. జ్వరం బిళ్లలు కూడ దొరకని పరిస్థితి నెలకొందని అన్నారు. టిడిపి హయాంలో నెలకొల్పిన దయాలసిస్ కేంద్రాలను కూడ మూసివేశారంటే,, వైద్యఆరోగ్యశాఖ ఎలా పనిచేస్తుందోఅర్థం చేసుకోవచ్చని అన్నారు. ఆరోగ్యశ్రీతో పేదలకు ఆరోగ్యం అంటూ భారీ ప్రకటనలకు కోట్లు ఖర్చుచేసిన జగన్‌రెడ్డి పథకం ద్వారా ఒక్క పేదవాడికైనా ఉచిత వైద్యం అందించారా? అని ప్రశ్నించారు.. పేదల ఆరోగ్యంపై జగన్‌రెడ్డికి చిత్తశుద్ధి ఉంటే ఆరోగ్యశ్రీ నెట్‌వర్క్ ఆసుపత్రులకు రూ.1500 కోట్లు ఎందుకు చెల్లించలేదని నిలదీశారు.. బిల్లులు రాక వైద్యంచేసేందుకు ఆసుపత్రులు ముందుకు రాకపోవటంతోపేదల ప్రాణాలు పోతున్నాయని అన్నారు. ఆరోగ్యశ్రీ బిల్లులు చెల్లించటానికి మనసురాని జగన్‌రెడ్డి తన బినామీ కాంట్రాక్టర్లకు మాత్రం అప్పులు తెచ్చి, మరీ కోట్ల రూపాయల బిల్లులు చెల్లించి కమీషన్లు దండుకుంటున్నారని ధ్వజమెత్తారు.. ఎలక్షన్ కోడ్‌కు 10 రోజుల ముందు తన అస్మదీయ కాంట్రాక్టర్లకు జగన్‌రెడ్డి అక్షరాలా రూ.6,500 కోట్లు చెల్లించి కమీషన్లు అందుకున్నారని దుయ్యబట్టారు.. బిల్లుల చెల్లింపు కోసం ఏకంగా రూ.4,700 కోట్లు అప్పు తెచ్చింది వాస్తవం కాదా? అని ప్రశ్నించారు. ప్రభుత్వాసుపత్రుల్లో మౌలిక సదుపాయాల కల్పనకు 15వ ఆర్థిక సంఘం 2023-24 కింద రూ.514 కోట్లు నిధులిస్తే, కేవలం రూ.25 కోట్లుమాత్రమే విడుదల చేసి మిగిలిన సొమ్ము దారి మళ్లించేశారన్నారు. అభయహస్తం నిధులు రూ.21.18 కోట్లు జగన్‌రెడ్డి దారిమళ్లించింది నిజం కాదా? అని ప్రశినంచారు.. గతంలో చంద్రబాబు , ఎన్టీఆర్ వైద్యసేవ ద్వారా మెరుగైన వైద్యం అందిస్తే, జగన్‌రెడ్డి ఆరోగ్యశ్రీ పేరుతో ప్రచారమే తప్ప చేసిందేమీ లేదన్నారు. ఈ ఐదేళ్లలో పేదలకు చేసిన ఒక్క మంచి పనైనా చేశానని జగన్‌రెడ్డి చెప్పగలరా? అని అన్నారు.

## తిరుమల సమాచారం

## తెప్పపై మూడు ప్రదక్షిణలు చేసిన శ్రీకృష్ణుడు



**తిరుమల,మార్చి 21ప్రభాతవార్తప్రతినిధి:** సాలకట్ల తెప్పోత్సవాల్లో భాగంగా రెండవరోజు గురువారం సాయంత్రం రుక్మిణీసమేత శ్రీకృష్ణ స్వామి ఉత్సవమూర్తులు తెప్పపై పుష్కరిణిలో మూడుప్రదక్షణలు చేశారు. పుష్కరిణిలో విహరించి భక్తులకు దర్శనమిచ్చారు. భక్తుల గోవిందనామస్మరణల మధ్య తెప్ప ముందుకు కదిలింది. ఈ సందర్భంగా అన్నమాచార్య కళాకారులు స్వామివారిపై భక్తిసంగీతాలను ఆలపించారు. ఈ తెప్పోత్సవంలో టిటిడి పెద్ద జీయర్‌స్వామి, చిన్నజీయర్‌స్వామి, టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి, ఆలయ డిప్యూటీ ఇఒ లోక నాథం, విఎస్ఒ నందకిశోర్, గిరిధర్, ఆలయ అర్చకులు, భక్తులు పాల్గొన్నారు.

కాగా నేటి నుండి మూడురోజులు శ్రీదేవిభూదేవిసమేత మలయప్పస్వామివారు తెప్పపై పుష్కరిణిలో ప్రదక్షణలు చేయనున్నారు.

## తిరుపతి టిక్కెట్‌పై తేల్చేసిన లోకేష్ !

- జనసేన అభ్యర్థి పోటీ చేస్తారని నిర్ధేశం



**తిరుమల,మార్చి 21ప్రభాతవార్తప్రతినిధి:** సార్వత్రిక ఎన్నికల్లో తిరుపతి అసెంబ్లీ నియోజకవర్గం ఉమ్మడి పార్టీల జనసేన ప్రతిపాదించిన అభ్యర్థి పోటీ చేస్తారని తెలుగుదేశం యువనేత ,జాతీయ ప్రధాన కార్యదర్శి నారాలోకేష్ పార్టీ శ్రేణులకు స్పష్టమైన సంకేతాలిచ్చారు. ఎన్నికల పొత్తులో భాగంగా తిరుపతి స్థానాన్ని జనసేన పార్టీకి కేటాయించిన విషయం విదితమే. ఈ మేరకు తిరుపతిలో జరుగుతున్న పరిణామాలపై ఆయన ఒకింత అసహనం వ్యక్తం చేసినట్లు తెలుస్తోంది. కుమారుడు దేవాన్ష్ పుట్టినరోజు వేడుకలు తిరుమలలోని అతిధి గృహంలో జరుపుకున్న లోకేష్ అనంతరం జనసేన పార్టీ బలపరిచిన అభ్యర్థి ఆరణి శ్రీనివాసులును పిలిపించుకుని మాట్లాడారు. తిరుపతి స్థానం ఎంతో ప్రతిష్టాత్మకమని, అందరినీ కలుపుకుని పనిచేయాలని, సీటు గెలవాలని స్పష్టం చేశారు. టిడిపి శ్రేణులు కూడా కలసి పనిచేసి, జనసేన అభ్యర్థిని గెలిపించుకోవాలని సూచించారు. అనంతరం ప్రత్యేకంగా ఆరణితో మాట్లాడి బెస్టాఫ్ లక్ అంటూ కరచాలనం చేశారు. అయితే తిరుపతి విమానాశ్రయంలో లోకేష్‌ను తిరపతి ఇన్‌చార్జి సుగుణమ్మ కలసి తనకు టిక్కెట్ అంశంపై ,జనసేనలో చేరికపై చర్చించారు. రాజకీయాల్లో ఇలాంటివి సహజమేనని, అందరూ కలసి గెలిపించాలని, అధికారంలోకి రాగానే కష్టపడిపనిచేసిన అందరికీ సముచితన్యాయంచేస్తామని హామీ ఇచ్చారు.

## ఎస్వీ ప్రాణదాన ట్రస్టుకు రూ.20లక్షలు విరాళం



**తిరుమల,మార్చి 21ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమల తిరుపతిదేవస్థానాలు నిర్వహిస్తున్న పలు ట్రస్టులు, పథకాలకు దాతలు విరాళాలిస్తున్నారు. గురువారం ఎస్వీప్రాణదానట్రస్ట్‌కు బెంగుళూరుకు చెందిన అగర్వాల్ ఇండెక్స్ ఫర్నస్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ 20లక్షలు రూపాయలు డిడిని విరాళంగా టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డికి అందజేశారు. ఆ సంస్థ ప్రతినిధి రాఘవేంద్ర ఈ డిడిని అందించారు.

## శ్రీవారి సేవలో నారా లోకేష్ కుటుంబం

- దేవాన్ష్ పేరున ఒకరోజు అన్నదానం



**తిరుమల, మార్చి 21ప్ర భాత వార్త ప్రతి నిధి:** తెలుగు దేశం పార్టీ జాతీయ ప్రధా న కార్య దర్శి, మాజీ మంత్రి నారా లోకేష్ కుటుంబంతో కలసి గురువారం ఉదయం ఇలవేల్పు తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామిని దర్శించుకున్నారు. కుమారుడు నారా దేవాన్ష్ పుట్టినరోజు సందర్భంగా లోకేష్, తల్లి నారా భువనేశ్వరి, సతీమణి నారా బ్రాహ్మణి ఇతర కుటుంబసభ్యులతో ఇష్టదైవమ్ తిరుమలేశుని సేవలో పాల్గొన్నారు. ఉదయం విఐపి బ్రేక్ దర్శనంలో సాంప్రదాయదుస్తులు ధరించి ఆలయంలోనికి ప్రవేశించారు. సార్వత్రిక ఎన్నికల కోడ్ అమలుతో సాదాసీదాగా వీరంతా ఈ దఫా స్వామివారిని దర్శించుకోవడం ప్రత్యేకత. ఎక్కడా ఎలాంటి హంగు ఆర్భాటం లేకుండా పరిమిత సంఖ్యలో వచ్చారు. తొలుత ద్వజస్తంభం మొక్కిన లోకేష్ ,బ్రాహ్మణి, దేవాన్ష్ అనంతరం ఆనందనిలయంలోనికి చేరుకున్నారు. ఏడుకొండల వేంకటేశ్వరస్వామిని దర్శించుకున్నారు. కానుకలు సమర్పించారు. రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. స్వామివారి తీర్థప్రసాదాలు అందుకున్నారు. ప్రతి ఏడాది దేవాన్ష్ పుట్టిన రోజున తిరుమలేశుని దర్శించుకోవడం ఆనవాయితీగా వస్తోంది. ఈ ఏడాది ఎన్నికల కోడ్‌తో కేవలం పార్టీ శ్రేణులకే పరిమితమయ్యారు.

లోకేష్ వెంట ఎంఎల్‌సి కంచర్ల శ్రీకాంత్, తిరుపతి నాయకులు నరసింహయాదవ్, సుగుణమ్మ, రవినాయుడు, హేమాంబరదరనాయుడు తదితరులు ఉన్నారు. కుమారుడు నారా దేవాన్ష్ పుట్టినరోజు సందర్భంగా తిరుమలలోని మాతృశ్రీ తరిగొండ వెంగమాంబ అన్నప్రసాదం వితరణకు 38లక్షలు రూపాయలు విరాళమిచ్చారు. ఒకరోజు పూర్తిగా దేవాన్ష్‌పేరున అన్నప్రసాదం వితరణ జురుగుతుంది.

ఉదయం వేళ భక్తులకు స్వయంగా నారా లోకేష్, బ్రాహ్మణి,కుమారుడు కలసి అన్నప్రసాదాలు వడ్డించారు. భక్తులతో కలసి అన్నప్రసాదం స్వీకరించారు. అనంతరం వంటశాలను సందర్శించి అన్నదాన వివరాలను తెలుసుకున్నారు. తిరుమల ఆలయ క్షేత్రసాంప్రదాయాన్ని పాటిస్తూ తొలుత భూవరాహస్వామిని దర్శించుకున్నారు. అక్కడ ఆలయ అర్చకులు లోకేష్, బ్రాహ్మణి, దేవాన్ష్ పేరున పూజలు చేసి, తీర్థప్రసాదాలు, శఠారితో ఆశీర్వదించారు.

## టెన్త్ పరీక్ష రాస్తున్న నకిలీ విద్యార్థి అరెస్ట్

**విజయవాడ,మార్చి21,ప్రభాతవార్త:** విజయవాడ అజిత్ సింగ్ నగర్ పరిధిలోని ఓ విద్యాసంస్థలో నిర్వహిస్తున్న ఓపెన్ టెన్త్ పరీక్షను రాస్తున్న నకిలీ విద్యార్థిని ఆ ఎగ్జామ్ సెంటర్ ఇన్విజి లెటరు పట్టుకున్నారు. పట్టుబడిన విద్యార్థి వేరొ కరిని పరీక్షను తాను రాస్తుండగా హాల్‌టిక్కెట్‌పై ఫోటోను,అతన్ని పరిశీలించిన ఇన్విజిలెటరు గమనించారు.అతని నుంచి ప్రశ్నా పత్రం, అన్సర్‌షీట్‌ను, హాల్‌టిక్కెట్ స్వాధీనం చేసు కున్నారు. పరీక్షా కేంద్రం సూపరింటెండెంట్ విజయలక్ష్మికి అతన్ని అప్పగించారు.అతను తన స్నేహితుని కోసం అతని బదులుగా పరీక్ష రాస్తున్నట్లు అంగీకరించాడు.ఈ వ్యవహారంపై అజిత్‌సింగ్ నగర్ పోలీసులకు ఫిర్యాదు చేస్తున్నట్లు పరీక్షా కేంద్రం సూపరింటెండెంట్ విజయలక్ష్మి తెలిపారు. సార్వత్రిక పాఠశాల టెన్త్, ఇంటర్ పరీక్షల్లో ఈ రకమైన తప్పిదాలు నగరంలో అధికంగా జరుగుతున్నాయి.

## ప్రైవేటు లాంచ్ ప్యాడ్ నుంచి అగ్నిబాణ్ ప్రయోగం మళ్లీ వాయిదా

**శ్రీహరికోట (తడ), మార్చి 21 ప్రభాతవార్త** భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ ప్రైవేటు వారితో భాగస్వామ్యం చేసుకొని ఇటీవల రాకెట్లు, ఉపగ్రహాల నిర్మాణం చేపడుతోంది. అయితే ఏకంగా ఒక లాంచ్‌ప్యాడ్‌నే వారు నిర్మించుకునేందుకు అవకాశం కల్పించింది. తిరుపతి జిల్లా శ్రీహరికోటలోని సతీష్‌ధవన్ అంతరిక్ష కేంద్రంలో సముద్ర తీరం ఒడ్డున తమిళనాడుకు చెందిన అగ్నికుల్ కాస్మోస్ స్టార్టప్ సంస్థ 2022 నవంబర్‌లోనే ఈ మినీ లాంచ్ ప్యాడ్‌ను నిర్మించింది. ఇస్రో ఛైర్మన్ ఎస్.సోమనాథ్ స్వయంగా దీన్ని ప్రారంభించారు. అంతకుముందే హైదరాబాద్‌కు చెందిన స్కైరూట్ వారు శ్రీహరికోట నుంచి వారి ప్రైవేటు రాకెట్‌ను ప్రయోగించారు. అది విజయవంతమైంది. అయితే స్కైరూట్ వారి రాకెట్ ప్రైవేటుదే అయినప్పటికీ షార్‌లో ఇస్రో వారి లాంచ్‌ప్యాడ్ నుంచి దాన్ని ప్రయోగించారు. అగ్నికుల్ వారు రూపొందించిన అగ్నిబాణ్ ప్రయోగం మాత్రం ప్రైవేటు లాంచ్ ప్యాడ్ నుంచే ప్రయోగించ తలపెట్టారు. దాదాపు ఒకటిన్నర ఏడాదిగా ఈ అగ్నిబాణ్ ప్రయోగం జరగలేదు. మధ్యలో జరిగిన ప్రతి రాకెట్ ప్రయోగ సమయంలోను ఇస్రో ఛైర్మన్‌ను మీడియా వారు ఈ ప్రయోగం గురించి ప్రశ్నిస్తుండేవారు. అయితే ఇంత కాలానికి శుక్రవారం ఉదయం దీన్ని ప్రయోగించాలని తలపెట్టారు. ఇస్రో ఛైర్మన్ ఎస్.సోమనాథ్ ఆధ్వర్యంలో ఇస్రో శాస్త్రవేత్తలు కూడా ఇందుకు తమవంతు సాయాన్ని అందించడానికి ముందుకొచ్చారు. ఛైర్మన్ బెంగళూరులోని ఇస్రో ప్రధాన కార్యాలయం నుంచి గురువారమే షార్‌కు వస్తున్నట్లు ముందుగా సమాచారం అందింది. అయితే ఏమయిందో కాని అగ్నిబాణ్ ప్రయోగం మరోసారి వాయిదా పడింది. మరో నాలుగు రోజుల్లో దీనికి సంబంధించిన ఖచ్చితమైన సమయాన్ని ప్రకటిస్తామని ఇస్రో వర్గాలు అంటున్నాయి. అగ్నికుల్ సంస్థ వారు మాత్రం అప్పట్లో విడుదల చేసిన రెండు మూడు ఫొటోలు తప్ప మళ్లీ ఈ ప్రయోగానికి సంబంధించిన వివరాలు అందించలేదు. తమిళనాడు మీడియా వారు ఇటీవల కులశేఖరపట్టణం కొత్త రాకెట్ ప్రయోగ వేదిక గురించి ఆ రాష్ట్రానికే చెందిన అగ్నికుల్ వంటి ప్రైవేటు స్టార్టప్‌ల గురించి కథనాలు వేస్తున్నారు కాని వారు కూడా అగ్నిబాణ్ గురించిన పూర్తి సమాచారం ఇవ్వలేకపోతున్నారు. మొత్తంమీద ఈ ప్రయోగం షార్ నుంచి జరిగిన తర్వాత ప్రైవేటు వారి వల్ల మరింత వాణిజ్య లాభాలు ఆర్జించే అవకాశం లేకపోలేదు. మొత్తంమీద ఈ సింగిల్ స్టేజ్ రాకెట్ సెమీ క్రయో దశతో నింగికి ఎగురుతుందని, త్రీడీ ప్రింటెడ్ సింగిల్ పీస్ 6కెఎన్ సెమీ క్రయోదశ సాయంతో అగ్నిబాణ్ రాకెట్ భూమి నుంచి నిట్టనిలువుగా నింగి వైపు దూసుకెళుతుందని అప్పట్లో శాస్త్రవేత్తలు పేర్కొన్నారు. గతంలో సింగిల్ స్టేజ్ రాకెట్లు భూమి నుంచి ఏటవాలుగా ప్రయోగించే వారు. ఈ సారి అలాకాకుండా నిట్టనిలువుగా రాకెట్ వెళ్లడం కూడా ఒక కొత్త అనుభూతిగా పేర్కొంటున్నారు. ఈ అగ్నిబాణ్ రాకెట్ 18 మీటర్ల పొడవు, 1.3 మీటర్ల వెడల్పుతో రూపొందించారు. 700 కిలోమీటర్ల ఎత్తుదాకా వెళ్లి అక్కడ శాస్త్రవేత్తలు నిర్ధారించిన పరిశోధనలు ముగించే సామర్థ్యం కలిగి ఉంది. ప్రైవేటు సంస్థ వారికి ఇస్రో శాస్త్రవేత్తలు కూడా ఈ పరిశోధనల్లో తమ వంతు సాయం అందించనున్నారు.




శ్రీహరికోటలో ప్రయోగానికి కొంతకాలంగా సిద్ధంగా ఉంచిన అగ్నిబాణ్ రాకెట్

## 99శాతం హామీల అమలంటున్న జగన్ మాటలు బూటకం

**గత హామీలపై బదులిచ్చాకే బస్సెక్కాలి: చంద్రబాబు ట్వీట్**

**అమరావతి, మార్చి 21, ప్రభాతవార్త ప్రతినిధి:** అయిదేళ్ల పదవీ కాలాన్ని విధ్వంసాలకు, కక్షా రాజకీయాలకు, దోపిడీకి వెచ్చించిన ఏకైక సిఎం జగన్‌రెడ్డి అని టిడిపి జాతీయ అధ్యక్షుడు చంద్రబాబునాయుడు వ్యాఖ్యానించారు.. ప్రతిపక్షనేతగా జగన్ నాడు ఇచ్చిన 99 హామీలను ప్రస్తావిస్తూ చంద్రబాబు ప్రశినంచారు. మళ్లీ ఓట్లుఅడగటానికి వసునతన్న జగన్‌రెడ్డి తన గత హామీలపై బదులిచ్చాకే బస్సెక్కాలి అంటూ

చంద్రబాబు విమర్శలు గుప్పించారు. 99 శాతం హామీల అమలు అనే జగన్ మాట బూటకం అని అన్నారు.

విశ్వసనీయతపై అతని కబుర్లు అతిపెద్ద నాటకం అని పేర్కొన్నారు. మళ్లీ ప్రజలను మోసం చేయటానికి వస్తున్న నువ్వు.. ముందు నీ గత హామీలపై బదులిచ్చాకే బస్సెక్కు.. అంటూ చంద్రబాబు ట్వీట్ చేశారు. బాబు చేసిన ట్వీట్ ఇపుడు వైరల్ అవుతోంది.

## విజయవాడలో పాస్‌పోర్టుసేవలకు అంతరాయం

**- సుమారు రెండు గంటల పాటు కార్యాలయంలో సేవలు నిలిపివేత**

**విజయవాడ,మార్చి21,ప్రభాతవార్త:** విజయవాడలో పాస్‌పోర్టుసేవలకు తీవ్ర అంతరాయం కలిగింది.విజయవాడ అంబేద్కర్ స్మృతి వనం దగ్గరలో పాస్‌పోర్టు సేవా కేంద్రం ఉంది.ఈ కేంద్రంలో గురువారం రెండుగంటల వరకు సేవలు నిలిచిపోయాయి,టెక్నికల్ ఇబ్బందులతో సర్వర్లు పనిచేయలేదు.దేశవ్యాప్తంగా ఇదే రకమైన సాంకేతిక సమస్యలు తలెత్తినట్లు అధికారు తెలిపారు.దీంతో స్లాట్ బుక్‌చేసుకున్న పలువురు దరఖాస్తుదారులు ఆందోళనకు గురయ్యారు.విజయవాడ పాస్‌పోర్టు కేంద్రంలో రోజుకు 550 నుంచి 600 అభ్యర్థులకు స్లాట్లు ఇస్తున్నారు.ఆ రోజు నిర్దేశిత స్లాట్లును అనుసరించి అభ్యర్దుల దరఖాస్తులను పరిష్కరిస్తున్నారు.టెక్నికల్ సమస్యలతో ఈ రోజు నమోదు కావాల్సిన పాస్‌పోర్టు మంజూరు వివరాల పరిశీలన,నమోదుకు అవకాశం చిక్కలేదు.వందల సంఖ్యలో స్లాటు బుక్‌చేసుకుని పాస్‌పోర్టుకు వివరాల నమోదుకు వచ్చిన అభ్యర్దుల ఆందోళనకు గురయ్యారు.ఈ క్రమంలో ప్రాంతీయ పాస్‌పోర్టు కార్యాలయ అధికారి వారు ఆందోళనకు గురి కావొద్దని తెలిపారు.

## ప్రత్తిపాడు టిడిపి అభ్యర్థిపై దాడిచేసిన వారిపై చర్యలు తీసుకోండి

**- సిట్టింగ్ ఎమ్మెల్యేకాకపోయినా వైఎస్సార్సీ అభ్యర్థిచే లబ్దిదారులకు చెక్కుల పంపిణీ - రాష్ట ఎన్నికల సంఘానికి అచ్చెన్నాయుడు లేఖ**



**అమరావతి, మార్చి 21, ప్రభాతవార్త ప్రతినిధి:** గుంటూరు జిల్లా పత్తిపాడు అసెంబ్లీ టిడిపి అభ్యర్థి, మాజీ ఐఎఎస్ అధికారి పి.రామాంజనేయులుపై దాడి దుర్మార్గమని పేర్కొంటూ ఈ ఘటనపై రాష్ట్ర ఎన్నికల సంఘానికి రాష్ట్ర టిడిపి అధ్యక్షుడు కె.అచ్చెన్నాయుడు లేఖ రాశారు.. ప్రత్తిపాడు వైకాపా అభ్యర్థి బాలసాని కిరణ్‌కుమార్ వలంటీర్లతో సమావేశాలు పెడుతూ ఎన్నికల నియమావళిని యదేచ్ఛగా ఉల్లంఘిస్తున్నారని పేర్కొన్నారు. ఆయన సిట్టింగ్ఎమ్మెల్యేకాకపోయినా, పోలీసులు ఆయనకు ఎక్కడా లేని వినయవిధేయతలు ప్రదర్శిస్తున్నారని లేఖలోపేర్కొన్నారు.. ఎమ్మెల్యే అభ్యర్థిగా వైసిపి ప్రకటించిన రోజుకొంతమంది పోలీసులు వెళ్లి ఆయనకు పూలబొకేలతో శుభాకాంక్షలుతెలిపారన్నారు. ఎమ్పీడిఓ కార్యాలయంలో సైతం లబ్దిదారులకు ఆయనచేత చెక్కులు ఇప్పించారని తెలిపారు. అటు తర్వాత స్వయం సహాయక బృందాల మహిళలకు చీరలు , బహుమతులు పంపిణీచేశారన్నారు. ఈనెల21న కిరణ్‌కుమార్ తన ఇంట్లో ప్రత్తిపాడు, వట్టిచెరుకూరు మండలాలకు చెందిన వలంటీర్లత ోసమావేశం జరిపారని, సమాచారంతెలుసుకున్న టిడిపి అభ్యర్థి రామాంజనేయులు అక్కడకు వెళ్లారని, వలంటీర్లను ప్రలోభపెట్టి ఎన్నికల కోడ్ ఉల్లంఘించవద్దని హితబోధ చేసిన రామాం జనేయులుపై కిరణ్‌కుమార్ తన మనుషులతో దాడిచేయించారన్నారు.

## తప్పిపోయిన భక్తుడి ఆచూకీ తెలపండి

**తిరుమల,మార్చి 21ప్రభాతవార్తప్రతినిధి:** శ్రీవారి దర్శనార్థం వచ్చి తిరుమలలో తప్పిపోయిన పశ్చిమబెంగాల్ మేదినపూర్ జిల్లా భక్తుడు మాలేరాయ్(35)ఆచూకీ తెలియజేయాలని తిరు మల 1టౌన్ పోలీసులకు ఫిర్యాదు అందింది. గత ఏడాది నవంబర్5న స్కానింగ్ పాయింట్ వద్ద తప్పి పోయాడు. దీనిపై గురువారం మాలేరాయ్ కుటుంబసభ్యులు తిరుమల 1టౌన్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. తిరుమల సిఐ విజయకుమార్ కేసు నమోదు చేశారు. అతని ఆచూకీ తెలిస్తే 0877-2289027, 9440 796769, 9440796771 నంబర్లకు సమాచారం అందించాలని కోరారు.



## గురువుకు విశేషాభిషేకాలు: శనగపూలదండతో ఆకట్టుకున్న అలంకరణ

**శ్రీకాళహస్తి,మార్చి 21 ప్రభాతవార్త** శ్రీకాళహస్తీశ్వ రాలయంలో వెలసిన గురుదక్షిణామూర్తికి గురువారం విశేష పూజలు,హోమాలు, అభిషేకాలు ఆలయ ప్రదానార్చకులు కరుణాకర్ గురుకుల్ పర్యవేక్షణలో భక్తి శ్రద్దలతో నిర్వహించారు.ఈ సేవల్లో పాల్గొన్న భక్తులు భక్తి పారవశ్యంతో పునీతులయ్యామని భావించారు. గురువారం దక్షిణామూర్తి అభిషేకానికి ఆదరణ పెరుగుతుంది. స్థానిక భక్తులే కాకుండా తమిళనాడు నుంచి వచ్చే భక్తులు కూడా విశేషంగా వస్తున్నారు. దక్షిణ కైలాసంగా ప్రఖ్యాతి చెందిన పంచభూత లింగాల్లో వాయులింగేశ్వరుడు స్వయంభువుగా వెలసిన దివ్యక్షేత్రంలో కాలుమోపిన వారికి తెలియని అనుభూతి కల్గిస్తుంది. ఆలయంలో ప్రవేశించిన వెంటనే బాహ్య ప్రపంచాన్ని మరచి పోతారు. శివయ్య సేవలో తరిస్తారు. అంతటి మహిమాన్విత దివ్యక్షేత్రంలో వెలసిన గురువు దక్షిణామూర్తికి గురువారం పండగలా పూజలు నిర్వహించటం ఈ దివ్యక్షేత్రంలో ఆచారంగా వస్తుంది. శ్రీకాళహస్తీశ్వరాలయంలో కంచుగడప నుంచి ప్రవేశిస్తూనే మొట్టమొదట దర్శన మిచ్చేది. గురుదక్షిణామూర్తి. ఇక్కడ దక్షిణా మూర్తి క్షేత్రపాలకుడుగా విరాలజిల్లుతున్నారు.

## టిడిపి అభ్యర్థులపై వైఎస్సార్సీ దాడులను నియంత్రించండి

**- ఎన్నికలు సక్రమంగా జరిగేలా చూడాలి - గుంటూరుజిల్లా ఎస్పీకి టిడిపి, జనసేన, బిజెపి నేతల వినతి**

**అమరావతి, మార్చి 21, ప్రభాతవార్త ప్రతినిధి:** టిడిపి నాయకులపై అధికార పార్టీనాయకుల దాడులను నియంత్రించాలి, ఎన్నికలు సజావుగా సాగేలా నియమ,నిబంధనలను అమలుచేయాలని కోరుతూ గురువారం గుంటూరు జిల్లా ఎస్పీ తుషార్ డూడికి టిడిపి,జనసేన, బిజెపి నాయకులు వినతిపత్రం అందజేశారు. అనంతరం గుంటూరు పార్లమెంట్ టిడిపి నేత డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ మాట్లాడుతూ, మా అభ్యర్థిపై దాడిచేసి మాపైనే కేసులు పెడుతున్నారని అన్నారు. దాడులు పునరావృతం కాకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు. అరాచకాలకు అడ్డుకట్ట వేయకపోతే టిడిపి సొంత బలంతోనే ఎన్నికలకు వెళ్లాల్సిన పరిస్థితి వస్తుందన్నారు. ప్రత్తిపాడు నియోజకవర్గ టిడిపి అభ్యర్థి బూర్ల రామాంజనేయులుపై బుధవారం జరిగిన వైసిపి నేతల దాడిని ఖండిస్తున్నామని అన్నారు.. ఎన్నికల నిబం ధనలపై స్పష్టమైన వైఖరిని అవలంభించాలని కోరారు. అధికార పార్టీ నాయకులు ఇదే తీరున దాడులకు తెగబడితే చూస్తూఊరుకోమని, తమదైన పద్ధతిలో సమాధానం చెప్పేందుకు సిద్ధంగా ఉన్నామని అన్నారు. వైసిపి నాయకులు టిడిపినేత వాహనంపై దాడిచేసిన ఆధారాలు చూపిస్తున్నా..అధికారులు స్పందించకపోవటం ఏంటని ప్రశ్నించారు. ప్రత్తిపాడు టిడిపి అభ్యర్థి బూర్ల రామాంజనేయులు మాట్లాడుతూ, తనపై దాడులకు తెగబడి, వాహనాలను ధ్వంసం చేసిన వారిపై చర్యలు తీసుకోకపోవటం విడ్డూరమని ధ్వజమెత్తారు. చివరకు పోలీసు స్టేషన్‌కు వెళ్లినా తమకు రక్షణ లేనివిధంగా, పోలీసుల ముందే వైసిపి నాయకులు దాడులకు తెగబడ్డారని అన్నారు. కార్యక్రమంలో టిడిపి సీనియర్‌నేత మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్, తాడికొండ నియోజకవర్గ టిడిపి అభ్యర్థి తెనాలి శ్రావణ్‌కుమార్, గుంటూరు పశ్చిమ టిడిపి అభ్యర్థిని డఆక్టర్ పిడుగురాళ్ల మాధవి, గుంటూరు తూర్పు టిడిపిఅభ్యర్థి మొహమ్మద్ నజీర్, జిల్లా జనసేన అధ్యక్షుడు గాదె వెంకటేశ్వరరావు, జిల్లా బిజెపి అధ్యక్షుడు వనమా నరేంద్ర తదితరులు పాల్గొన్నారు.

**ఇండోస్టార్ హోమ్ ఫైనాన్స్ ప్రైవేట్ లిమిటెడ్**
నమోదిత కార్యాలయం : యూనిట్ నం.305, 3వ అంతస్తు, వింగ్ 2/E కార్పొరేట్ ఎవెన్యూ, అంధేరి-ఘట్‌కోపర్ లింక్ రోడ్, ఛాకల, అంధేరీ (ఈస్ట్), ముంబై-400093
INDOSTAR

**స్వాధీనతా ప్రకటన (నిబంధన 8(1) మరియు (2))**

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రెస్టు (యాక్ట్) 2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నిబంధనలు 2002 యొక్క (నిబంధన 3) తో చదువబడే సెక్షన్ 13(2) క్రింద సంక్రమించిన అధికారాలను నెరవేర్చే నిమిత్తం ఇందుతో పేర్కొన్న సెక్యూర్డ్ క్రెడిటార్ యొక్క అధీకృత అధికారి రుణగ్రహీత(లు) నోటీస్‌లో పేర్కొన్న మొత్తాన్ని సదరు నోటీస్ స్వీకరించిన తేదీ నుండి 60 రోజులలోగా బకాయి మొత్తాన్ని తిరిగి చెల్లించవలసినదిగా పిలుపునిస్తూ డిమాండ్ నోటీస్ జారీ చేసారు.
రుణగ్రహీత(లు) ఇట్టి మొత్తాన్ని తిరిగి చెల్లించుటలో విఫలమైనందున రుణగ్రహీత(లు) మరియు సాధారణ ప్రజానీకానికి, దిగువ సంతకందారు ఇండోస్టార్ హోమ్ ఫైనాన్స్ ప్రైవేట్ లిమిటెడ్ అధీకృత అధికారి అయినందున సెక్యూరిటీ ఇంట్రస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నిబంధనలు 2002 యొక్క నిబంధన 8తో చదువబడే చట్టం యొక్క సెక్షన్ 13 యొక్క సబ్-సెక్షన్ (4) క్రింద సంక్రమించబడిన అధికారాలను వినియోగిస్తూ ఈ దిగువ తెలిపిన స్థిరాస్తులను క్రింద పేర్కొనబడిన ప్రతీ ఆస్తి ఎదురుగా ఉన్న తేదీన స్వాధీనం చేసుకొన్నారని ఇందుమూలముగా నోటీస్ ఇవ్వడమైనది.
చట్టం యొక్క 13 సెక్షన్ యొక్క సబ్ సెక్షన్ (8) నియమాల ఏర్పాట్లు రుణగ్రహీత దృష్టికి తీసుకురావడం ఏమనగా అందలి నిర్దేశితాలను అనుసరించి రుణగ్రహీత లభ్యంగా గల సమయంలోగా తనఖా పెట్టబడిన ఆస్తులను తిరిగి పొందవచ్చును.
ప్రధానంగా రుణగ్రహీత(లు) మరియు సాధారణ ప్రజానీకానికి ఇందుమూలముగా హెచ్చరించునది ఏమనగా తెలుపబడిన ఆస్తికి సంబంధించి ఎటువంటి లావాదేవీలు జరుపరాదు మరియు ఒకవేళ అలా జరిపిన పక్షంలో ఇండోస్టార్ హోమ్ ఫైనాన్స్ ప్రైవేట్ లిమిటెడ్ వారికి దిగువ తెలిపిన బకాయి మొత్తం మరియు వడ్డీ మరియు ఆపై ఇతర ఛార్జీలు మొత్తాన్ని చెల్లించవలసి ఉంటుంది.

| రుణ ఖాతా నం. | రుణగ్రహీత(లు) & ఆస్తి వివరాలు | మొత్తం మరియు డిమాండ్ నోటీస్ తేదీ | స్వాధీనతా తేదీ | స్వాధీనతా స్టేటస్ |
|---|---|---|---|---|
| LNGJW0HL-11210020242 | 1. సత్తిబాబు గొర్లి 2. నాగలక్ష్మి గొర్లి | రూ.5,89,395/- (రూపాయలు అయిదు లక్షల ఎనభై తొమ్మిది వేల మూడు వందల తొంభై అయిదుమాత్రమే) తేదీ: 26-డిసెంబర్-2023 | 19-03-2024 | భౌతిక స్వాధీనం |

ఆస్తి కలిగివున్నది : ఆంధ్రప్రదేశ్, విశాఖపట్నం జిల్లా, యలమంచిలి సబ్ రిజిస్ట్రార్, యలమంచిలి మండలం, ఏరివరం గ్రామం మరియు పంచాయత్, సర్వే.నం.31 యొక్క 140 చే కవర్డ్, కొత్తAsst నం. 1137006959, పాత Asst నం. 6652, ఇ.నం.3-105, బిల్డింగ్ యొక్క ప్లింత్ 46.0 చ.గ॥ లేదా 42.735 చ.మీటర్లు,RCC బిల్డింగ్‌తో కలిపి 55.55 చ.గజాలు లేదా 46.45చ.మీటర్లు యొక్క విస్తీర్ణం కొలతల స్థలం యొక్క ఆస్తి మొత్తం అదంతా.
ప్రదేశం : విశాఖపట్నం, ఎ.పి.
తేదీ : 22.03.2024
సం/- అధీకృత అధికారి
ఇండోస్టార్ హోమ్ ఫైనాన్స్ ప్రైవేట్ లిమిటెడ్ తరపున

వార్త

ప్రపంచంలో అన్నింటి కన్నా కష్టమైన విషయం ఎదుటి వ్యక్తిని అర్థంచేసుకోవడమే.

-అలివర్ గోల్డ్‌స్మిత్

# ఏదీ పౌష్టికాహారం?

గత ఏడున్నర దశాబ్దాలుగా ఎన్ని పథకాలు ప్రవేశపెట్టినా, మరెన్ని లక్షల కోట్ల రూపాయలు వెచ్చించినా, వెచ్చిస్తున్నా ప్రజలను పౌష్టికాహార లోపం నుండి గట్టెక్కించలేకపోతున్నారు. ఇప్పటికే దేశంలో కోట్లాది మంది పౌష్టికాహార లోపంతో రకరకాల అనారోగ్య సమస్యలతో సతమతమవుతున్నారు. ప్రపంచ జనాభాలో పౌష్టికాహార లోపంతో బాధపడుతున్న బాలల్లో ఇరవై శాతంపైగా భారతావనిలోనే ఉన్నారని ఐక్యరాజ్యసమితి నివేదికలు ఏనాటి నుంచో ఘోషిస్తున్నాయి. ఐదు సంవత్సరాలలోపు పిల్లల్లో దాదాపు నలభైశాతం మంది తక్కువ బరువుతో పుడుతున్నారని, వారిలో ఆరేడు శాతం మంది పుట్టిన ఐదేళ్లలోపలే మరణిస్తున్నారని నివేదికలు వెల్లడిస్తున్నాయి. ఈ భూమ్మీద పుట్టిన ఎవరికైనా జీవించే హక్కు రాజ్యాంగం కల్పించింది. అలాంటిది కన్నులైనా సరిగ్గా తెరవని పసిగుడ్డులకు సరైన ఆహారం అందక చనిపోతే దానికి బాధ్యతవహించాల్సింది పాలక పెద్దలే. తల్లీబిడ్డకు పోషకాహారం అందివ్వలేకపోవడం పాలకుల బాధ్యతారాహిత్యం కిందికే వస్తుంది. అందుకోసం దేశవ్యాప్తంగా కొత్త పథకాలు ప్రవేశపెట్టకపోతే పోయారు. ఉన్న పథకాలు ఏమేరకు అమలు చేస్తున్నారో, అర్హులైన వారిలో ఎంతమందికి అందిస్తున్నారో, దళారుల పాలు ఏ మేరకు అవుతున్నదో అధ్యయనం చేయడమే కాదు పర్యవేక్షణ కూడా అవసరం. పర్యవేక్షణాలోపం కారణంగా తల్లీబిడ్డలకు అందాల్సిన పౌష్టికాహారం పక్కదారి పట్టిన విషయం ఎన్నోసార్లు వెలుగు చూసింది. స్పష్టమైన ఆధారాలతో ఇలా అడ్డదారిలో తరలిపోతున్న పౌష్టికాహారం పట్టుబడినా, నిర్దిష్టమైన చర్యలు తీసుకోలేకపోవడంతో మళ్లీ మళ్లీ జరుగుతున్నాయి. ఇటీవల ప్రపంచ ఆహార నివేదిక వెల్లడించిన సమాచారం ప్రకారం 2020-21లో పౌష్టికాహార లోపంతో బాధపడేవారి సంఖ్య ఎనభై కోట్లకు పైగా ఉంది. 2014లో పోలిస్తే ఇది ముప్పై శాతం అధికం. పాకిస్థాన్‌లో పదిహేడు శాతం ప్రజలు పోషకాహార సమస్యలు ఎదుర్కొంటున్నట్లు సర్వేలు చెబుతున్నాయి. ఇక ప్రపంచవ్యాప్తంగా పోషకాహార లోపంతో బాధపడుతున్నవారిలో దాదాపు మూడోవంతు భారత్‌లోనే ఉన్నారని ప్రపంచ ఆరోగ్య సంస్థ సర్వే వెల్లడిస్తున్నది. దేశంలో పౌష్టికాహార లోపాన్ని అధిగమించేందుకు ఎన్నో పథకాలు ప్రవేశపెట్టారు. లక్షలాది మంది ఉద్యోగులు నిరంతరం కృషి చేస్తున్నారు. 1975లో ఆరేళ్లలోపు పిల్లలు, తల్లులకు, పౌష్టికాహారం అందించేందుకు ఆనాటి కేంద్ర ప్రభుత్వం సమీకృత శిశు అభివృద్ధి పథకాన్ని (ఐసిడిఎ) ప్రవేశపెట్టింది. ప్రధానమంత్రి మాతృవందన యోజన, పాఠశాలల్లో మధ్యాహ్న భోజనం పథకం, తదితర కార్యక్రమాలు ఎన్నో కొనసాగుతున్నాయి. అయినా భారత్‌లో పోషకాహార లోపం ఎందరినో పట్టిపీడిస్తున్నది. 2022 ప్రపంచ ఆకలి సూచిలో భారత్ 121 దేశాల్లో 107స్థానంలో ఉంది. ఆరోగ్యపరంగా ముఖ్యంగా మహిళల్లో, చిన్నారుల్లో అనేక సమస్యలు తలెత్తుతున్నాయి. ఐదేళ్లలోపు పిల్లలు దాదాపు ముప్పైశాతంపైగా వయసుకు తగిన ఎత్తుకుపెరగడం లేదు. మరో 19శాతం ఎత్తుకు తగిన బరువు ఉండడంలేదు. ముప్పైరెండుశాతం పిల్లలు ఎదుగుదల లోపాలను ఎదుర్కొంటున్నారు. జార్ఖండ్, మహారాష్ట్ర, అసోం, గుజరాత్, తదితర రాష్ట్రాల్లో ఈ పౌష్టికాహార సమస్యలు అధికంగా ఉన్నాయి. ఇంకోవైపు పదిహేనేళ్ల బాలికల నుండి యాభైయేళ్లలోపు మహిళలు దాదాపు రక్తహీనతతో బాధపడుతున్నారు. ఎనభైశాతానికి పైగా సూక్ష్మ పోషకాల కొరతను ఎదుర్కొంటున్నట్లు అంతర్జాతీయ అధ్యయనాలు వెల్లడిస్తున్నాయి. పౌష్టికాహార లోపాన్ని అధిగమించేందుకు ప్రజాపంపిణీ వ్యవస్థ ద్వారా పోషకాలు కలిగిన బియ్యాన్ని అందించే కార్యక్రమాన్ని కొనసాగిస్తున్నట్లు ప్రధాని ప్రకటించారు. 2030 నాటికి పిల్లల్లో తీవ్రమైన పౌష్టికాహార లోపాన్ని అధిగమించేందుకు మూడువేల మూడువందల యాభైనాలుగు కోట్ల రూపాయలు వ్యయంతో ప్రత్యేకపథకాన్ని తేవాలని ఒడిశా ప్రభుత్వం నిర్ణయించింది. మరికొన్ని రాష్ట్రాలు కూడా ఆ కోణంలో ఆలోచించి పథకాలు ప్రవేశపెడుతున్నాయి. పథకాలు, ఉద్దేశ్యాలు అన్ని సక్రమంగా ఉన్నా, సంతృప్తి కలిగించే విధంగా కన్పిస్తున్నా ఆచరణకు వచ్చేసరికి కాగితాలకే పరిమితమవుతున్నాయి. మధ్యదళారుల ప్రమేయం పెరిగిపోతున్నది. వాస్తవంగా చూసినా భారత్‌లో గత దశాబ్దకాలంగా ఆహార ధాన్యాల ఉత్పత్తులకు కొరతలేదు. రికార్డు స్థాయిలో దిగుబడులు ఉన్నాయి. గత ఆర్థిక సంవత్సరంలో పరిశీలించినా లక్షలకోట్ల టన్నుల దిగుబడులు వచ్చాయి. ఇలా ఆహారోత్పత్తులు భారీగా పెరుగుతున్నా, అందరికీ రెండుపూటల ఆకలి తీర్చేందుకు తిండి గింజలు అందించలేకపోతున్నాం. మరొకపక్క పాఠశాలల్లో కనీసపారిశుధ్య సౌకర్యాలు లేకపోవడంవల్ల అంటువ్యాధులకు కేంద్రాలుగా మారుతున్నాయి. మరుగుదొడ్లు లేకపోవడం, పరిశుభ్రత పాటించకపోవడం సమస్యలను పెంచుతున్నాయి. సమగ్ర శిశుఅభివృద్ధిపథకం కింద మాతాశిశు సంరక్షణ కోసం పౌష్టికాహారం అందించే అంగన్‌వాడీలు లక్ష్యానికి దూరంగా ఉన్నాయని 'కాగ్' ఏనాటి నుంచో హెచ్చరిస్తూనే ఉంది. ఆ నివేదికలను పట్టించుకునేవారే లేరు. ఇవన్నీ పాలకులకు తెలియందికూడా కాదు. అలాంటి పరిస్థితుల్లో పథకాల గురించి ఆలోచించకపోయినా ప్రస్తుతం ఉన్న పథకాల్లోనే లోపాలను సవరించి పర్యవేక్షణ పెంచితే కొంతమేరకైనా లక్ష్యాన్ని చేరుకోగలుగుతాం.

మనిషి విజయం ఆర్జించిన డబ్బును బట్టికాక సాధించిన మనశ్శాంతిని బట్టి ఉంటుంది.



అరిస్టాటిల్

సాధన లేకుండా విజయాన్ని ఆశించడం ఎడారిలో మంచినీళ్ల కోసం వెతకడం వంటిది.



విశ్వేశ్వరయ్య

# నీటి వనరుల అదృశ్యం ప్రాణికోటికి శాపం

**లోతైన భూ గర్భజలాలు తరిగిపోవడానికి మానవతప్పిదాలే కారణం. మనకు కావలసిన నీటికంటే అధికశాతం నీటిని భూగర్భం నుండి వెలుపలికి తీసేస్తున్నాం. తక్కువ నీటితో ఎక్కువ పం టలు పండేవిధానం ఆచరణ రూపం ధరించాలి. అడవులను నరకడం అరికట్టాలి. వంటపొలాల సరిహద్దుల్లో చెట్లనుపెంచే పాతకాలపు పద్ధతి పురుడుపోసుకోవాలి. వంట భూముల్లో చిన్నచిన్న చెరువులు తవ్వి, నీటి నిల్వలను పెంచుకోవాలి. నీటిపారుదల ప్రాజెక్టులను సత్వరమే పూర్తిచేయాలి. నదుల అనుసంధానం ద్వారా కరవుప్రాంతాలను సైతం సస్యశ్యామ లం చేయవచ్చు. పర్యవేక్షణలేని ఏ రంగమైనా పతనమవుతుంది. జలం విలువ తెలియని జనం మనుగడ దుస్సాధ్యం.**



సుంకవల్లి సత్తిరాజు

ఐక్యరాజ్యసమితి ప్రపంచ మానవాళికి ఉపయోగపడే అనేకకార్యక్రమాలను చేపడుతున్నది. అనేక విషయాలపై మేథోమథనంచేస్తూ, ముంచుకొస్తున్న సమస్యలపై ప్రపంచదేశాలను ఎప్పటికప్పుడు అప్రమత్తం చేస్తున్నది. ఐ.రా.స వంటి అంతర్జాతీయ వేదికలు ప్రజలను వివిధ అంశాలపై భాగస్వామ్యం వహించేవిధంగా కార్యాచరణ ప్రణాళికలను రూపొందించడం ముదావహం. ప్రస్తుత ప్రపంచాన్ని వేధిస్తూ, రాబోయే తరాలకు శాపంగా పరిణమించబోతున్న జలసమస్యపై దృష్టి సారించి, మానవాళిని రాబోయే నీటి సంక్షోభం నుంచి కాపాడవలసిన బాధ్యత ప్రపంచ దేశాల ప్రభుత్వాలపైన, అంతర్జాతీయ సంస్థలపైనా ఎంతైనా ఉంది. అధఃపాతాళానికి అడుగంటుతున్న జలవనరులు మానవ మనుగడకు ప్రమాద సంకేతాలు. ఆకాశ హర్మ్యాలు పెరిగిపోతున్నాయి. జనావాసాలు కాలుష్యంలో కూరుకుపోతున్నాయి. జనావసరాలకు తగిన జలవనరులు లేవు. ప్రపంచంలోని పలుదేశాలతోపాటు మనదేశంలో కూడా జలవనరులు అధఃపాతాళానికి చేరుకుంటున్న పరిస్థితుల నేపథ్యంలో మానవాళి మనుగడ ప్రశ్నార్థకమైపోయింది. ప్రపంచంలో ధనం కంటే విలువైనది జలం. జలాన్ని ధనంతో పోల్చడం హాస్యాస్పదం. ఎంత ధనమున్నా తరిగిపోతున్న జలనిధులను తిరిగి పొందే అవకాశం లేదు. మన విశ్వం ఒక పెద్ద విస్ఫోటనం వలన ఏర్పడిందని, దాని ఫలితంగానే నేల, నీరు ఏర్పడ్డాయని చెబుతుంటారు. బిగ్ బ్యాంగ్ థియరీని దీనికొక ఉదాహరణగా పేర్కొంటారు. ప్రాణికోటి మనుగడకు జలం అత్యంత అవశ్యకం. మానవ శరీరం సుమారు 70 శాతం నీటితో నిండి ఉంటుంది. అలాంటి ప్రాధాన్యత గల ప్రాణాధారమైన నీరే కరవైతే మానవాళి మనుగడ లేనేలేదు. ఇప్పటికే ఈ సుందరమైన భూగ్రహం మానవ తప్పిదాలతో విధ్వంసమైపోయే పరిస్థితులు నెలకొంటున్నాయి. వాతావరణ మార్పులతో, కాలుష్య కారకాలతో మానవ జీవనం అల్లకల్లోల సాగరంలా మారిపోయింది. యుద్ధాలతో, అశాంతితో, ఆకలితో, అధికజనాభాతో రోగాలతో ప్రకృతి బీభత్సాలతో మానవ మనుగడ అత్యంత సంక్లిష్టంగా మారిన నేపథ్యంలో ప్రాణాధారమైన నీరుకూడా సకల దుర్గంధాలతో నిండిపోవడం, భవిష్యత్తులో నీరే కనుమరుగయ్యే పరిస్థితులు దాపురించడం మానవ కల్పితమే. ముమ్మాటికీ మానవ తప్పిదమే అని చెప్పకతప్పదు. ప్రస్తుత 800 కోట్ల ప్రపంచ జనాభా మరింత పెరిగేసూచనలు కనిపిస్తున్నాయి. పెరిగిన జనాభాతోపాటు వారి అవసరాలకు సరిపడా వనరులను పెంచలేం. జనాభా పెరుగుదల ఫలితంగా ప్రకృతిని విధ్వంసం చేయవలసి వస్తున్నది. సహజవనరులు తరిగాయి. నీటి అవసరాలు పెరిగాయి. నీటి శాతం తరిగింది. 2040 నాటికి నీటికోసం దారుణమైన పోరాటాలు జరిగే అవకాశం ఉంది. నీటి లభ్యత మృగ్యమైన మరికొద్ది దశాబ్దాల్లో మానవ మనుగడ కడుదుర్లభంగా మారే అవకాశాలున్నాయి. 2050 నాటికి నీటి లభ్యత లేక స్నానాలు మాని, రసాయన లేపనాలతో జీవించవలసి వస్తుందని ' కెమికల్ బాత్' ప్రత్యామ్నాయంగా రాబోతుందని మన క్షిపణి పితామహుడు అబ్దుల్ కలాం ఏనాడో హెచ్చరించారు. మొత్తం జలసంపదలో ఒకవంతు మాత్రమే నేలపైన, మూడొంతులు సముద్రాల్లో నిండి ఉండడంవలన సముద్రజలాలు ఉప్పుతోకూడుకుని నిరుపయోగంగా మారిన దశలో మనకు లభ్యమయ్యే 2.5 శాతం నీటి వనరులతోనే మన అవసరాలు తీర్చుకోవలసిన పరిస్థితి ఏర్పడింది. మానవాళి ఉపయోగించడానికి ఒక శాతం కంటే తక్కువ నీరు లభ్యమవుతున్నదని కొన్ని నివేదికలు సూచిస్తున్నాయి. ప్రస్తుత నీటికొరత, నీటి కాలుష్యం, పారిశుధ్య లోపాల వలన అనేక అంటువ్యాధులు



ప్రబలుతున్నాయి. ఇప్పటికీ మనదేశంలో 163 మిలియన్ల మందికిపైగా ప్రజలు సరైన నీరు లేక బాధపడుతున్నారని 200 మిలియన్లకుపైగా ప్రజానీకం పారిశుధ్య సమస్యలతో బాధపడుతున్నారని, సురక్షితం కాని నీటిని వినియోగించడం వలన 20 శాతంపైగా వ్యాధులు ప్రబలుతున్నాయని కొన్ని నివేదికలు సూచిస్తున్నాయి. ఇప్పటికీ భారతదేశంలో 50 శాతానికిపైగా ప్రజలు వ్యవసాయం మీదనే ఆధారపడి బతుకుతున్నారు. వ్యవసాయానికి సరిపడా నీరు అందించలేక పంటల విస్తీర్ణం తగ్గి, భవిష్యత్తులో దేశ ఆర్థిక పరిస్థితి మందగించే అవకాశాలను తోసిపుచ్చలేం. ఢిల్లీ, బెంగళూరు, చెన్నై, హైదరాబాద్ వంటి నగరాలు రాబోయే రోజుల్లో తీవ్రమైన నీటికొరతను ఎదుర్కోవలసి ఉంటుంది. నాణ్యతాపరమైన తాగునీటి వినియోగంలో కూడా భారత్ వెనుకబడే ఉంది. అంతర్జాతీయ సంస్థలు జరిపిన సర్వే గణాంకాలను బట్టి నీటినాణ్యతా ప్రమాణాల్లో భారత్ అట్టడుగుస్థాయిలో, ఆందోళనకరమైన స్థితిలోఉందని తెలుస్తున్నది. కలుషితమైన నీటి వినియోగం మానవ ఆరోగ్యంపై తీవ్రప్రభావం చూపుతున్నది. ఆహారం విషతుల్యంగా మారుతున్నది. భారతదేశంలో ప్రజలకు సరఫరా కాబడే నీటిలో 70శాతం ప్రమాదకరమైన కలుషితాలతో నిండి ఉన్నట్లు ఒక అంచనా. ప్రపంచ ఆరోగ్య సంస్థ నివేదిక ప్రకారం ప్రపంచంలో ప్రతీ యేటా 3.5 మిలియన్ల మంది ప్రజలు నీటి నాణ్యతా ప్రమాణాల లోపం వలన తలెత్తుతున్న వ్యాధులకు మృత్యువాత పడుతుండడం గమనార్హం. పురుగుమందుల అవశేషాలతో, లోహలతో తాగునీరు ప్రమాదకరమైన స్థాయికిచేరింది. పరిమితమైన జలవనరుల వలన ప్రపంచంలోని పేద దేశాలు భవిష్యత్తులో నీటి సమస్యతో సతమతమయ్యే సూచనలు కానవస్తున్నాయి. మారిన ప్రమాణాల దృష్ట్యా స్వచ్ఛజలం అనే పదానికి బదులు సురక్షితజలం అనడంసబబు. ఆరోగ్యకరమైన నీరే తాగునీరు. వైరస్, బ్యాక్టీరియాలు ఇతర హానికారకాలు లేని తాగడానికి వీలైననీటిని ఆరోగ్యకరమైన జలం అనవచ్చు. శుద్ధిచేసి ప్రజలకు ఆరోగ్యకరమైన నీటిని అందించడమే ప్రపంచం ముందున్న సమస్య. తాగునీటితోపాటు, సాగునీరు, పరిశ్రమలు, ఫార్మారంగాలే కాకుండా ఇతర రంగాలన్నీ నీటిపై ఆధారపడి ఉన్నాయి. భవిష్యత్తులో నీటి అవసరాలు మరింత పెరగనున్న దృష్ట్యా, నీటి వనరులను పొదుపుగా వాడుకోవాలని ఐక్యరాజ్యసమితి సూచించింది. 1992వ సంవత్సరంలో ఐ.రా.స బ్రెజిల్‌లోని 'రియో డి జెనీరో'లో నిర్వహించిన ఒక సదస్సులో నీటి అవశ్యకత గుర్తించి ఒక తీర్మానం ఆమోదించింది. 1993మార్చి 22వ తేదీన ప్రప్రథమంగా ప్రపంచ జలదినోత్సవం (వరల్డ్ వాటర్ డే)జరిగింది. అప్పటినుండి ప్రతిసంవత్సరం మార్చి 22వ తేదీని ప్రపంచ దేశాలన్నీ జలదినోత్సవంగా పాటిస్తున్నాయి. 2030సంవత్సరం నాటికి అందరికీ పరిశుభ్రమైన నీరు అందించడమే ధ్యేయంగా ప్రారంభమైన ప్రపంచ జలదినోత్సవాలు నీటి విలువను గుర్తిస్తూ ప్రజలకు స్వచ్ఛమైన జలాన్ని అందించడం, నీటి వినియోగాన్ని తగ్గించుకోవడం, వృథాగా కడలిలో కలుస్తున్న నీటిని ప్రాజెక్టులను నిర్మించడం ద్వారా వినియోగంలోకి తీసుకురావడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నాయి. ఆధునిక వ్యవసాయ పద్ధతులతో నీటి వినియోగాన్ని తగ్గించుకోవాలి. ప్రజలు తలచుకుంటే సాధించలేనిదంటూ ఏమీ లేదు. ఎడారి రాష్ట్రమైన రాజస్థాన్‌లో ప్రజలంతా సంఘటితమై వ్యవసాయక్షేత్రాల్లో కుంటలను తవ్వి భూగర్భ సంపదను పెంచినవిషయం అందరికీ ఆదర్శప్రాయంకావాలి. కనుమరుగవుతున్న నాగానది సంరక్షణలో భాగంగా తమిళ ప్రజలు బావులుతవ్వి భూగర్భవర్షపు నీటిని వృధాగాపోకుండాచేసి, భూగర్భజలాలను పెంచి నాగానదిని పునర్జీవింపచేయడం ప్రశంసనీయం. ప్రతి ఒక్కరూ రాబోయే తరాలను దృష్టిలో ఉంచుకుని నీటి అవశ్యకత గురించి వివరించాలి. ఇంకుడు గుంతలు, వాటర్ హార్వెస్టింగ్ వంటి పద్ధతులపై అవగాహన పెంచుకోవాలి. ప్రభుత్వాలు నీటికొరతకు పరిష్కారమార్గాలుచూపాలి. పట్టణీకరణ వలన ఏర్పడుతున్న నీటి కొరతను అధిగమించాలి. పట్టణాలకు వలసలను అరికట్టాలి. వ్యర్థజలాలను శుద్ధిచేసి వినియోగంలోకితేవాలి. లోతైన భూగర్భజలాలు తరిగిపోవడానికి మానవతప్పిదాలే కారణం. మనకు కావలసిన నీటికంటే అధికశాతం నీటిని భూగర్భం నుండి వెలుపలికి తీసేస్తున్నాం. తక్కువ నీటితో ఎక్కువ పంటలు పండేవిధానం ఆచరణ రూపం ధరించాలి. అడవులను నరకడం అరికట్టాలి. పంటపొలాల సరిహద్దుల్లో చెట్లనుపెంచే పాతకాలపు పద్ధతి పురుడుపోసుకోవాలి. పంట భూముల్లో చిన్నచిన్న చెరువులు తవ్వి, నీటి నిల్వలను పెంచుకోవాలి. నీటిపారుదల ప్రాజెక్టులను సత్వరమే పూర్తిచేయాలి. నదుల అనుసంధానం ద్వారా కరవుప్రాంతాలను సైతం సస్యశ్యామలం చేయవచ్చు. పర్యవేక్షణలేని ఏ రంగమైనా పతనమవుతుంది. జలం విలువతెలియని జనంమనుగడ దుస్సాధ్యం. ●

# ఓటుకు నోటు తీసుకుంటున్న ప్రజల మాటేమిటి?

తిప్పినేని రామదాసప్ప నాయుడు

ఇటీవల భారత సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి ఆధ్వర్యంలోని ధర్మపీఠం లంచం, అవినీతి కేసుల్లో ప్రజాప్రతినిధులైన ఎంపిలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, విచారణ ఎదుర్కోవాలి. ఆరోపణలు నిరూపితమైన తరువాత శిక్షార్హులే అంటూ చారిత్రాత్మక తీర్పు చెప్పడం పట్ల సర్వత్రా హర్షం వ్యక్తమవుతుంది. ఈ మధ్యనే గుజరాత్‌లో బాల్కినో కేసు విషయంలో జీవితఖైదు పడిన అత్యాచార నిందితులకు ఆ రాష్ట్ర ప్రభుత్వం క్షమాభిక్ష పెట్టిన విషయాన్ని సుప్రీంకోర్టు తీవ్రంగా గర్హించి ఆ నిర్ణయాన్ని రద్దు చేసింది. ఇలాగే రాజకీయ పార్టీలు సేకరిస్తున్న ఎలక్టోరల్ బాండ్ల పద్ధతిని కూడా సుప్రీంకోర్టు తిరస్కరించింది. ఇటువంటి అసాధారణమైన తీర్పుల ద్వారా మన ప్రజాస్వామ్యాన్ని, రాజ్యాంగాన్ని కాపాడటానికి భారత ఉన్నత న్యాయస్థానం అండగా ఉన్నదని మరోసారి నిరూపితమైంది. అయితే ప్రజాప్రతినిధులు అవినీతిపరులుగా మారడానికి ఓటుకు నోటు తీసుకుంటున్న ప్రజలది అసలైన తప్పు అని సర్వత్రా చర్చజరుగుతున్నది. లంచం ఇవ్వడంనేరం తీసుకోవడం నేరం అనే విధంగా 'ప్రజల ఓట్లకు నోట్లు ఇవ్వడం రాజకీయ నాయకులది తప్పు' ప్రజలు కూడా ఓటుకు నోటు ఆశించడం తప్పు అనే విధంగా కొత్త చట్టాన్ని తీసుకురావాలని అనేకమంది భారత న్యాయవ్యవస్థను, పాలకులను అభ్యర్థిస్తున్నారు. తాజాగా హిమాచల్‌ప్రదేశ్‌లో కర్ణాటకలో రాజ్యసభ సభ్యుల ఎంపికలో తమ పార్టీల అభ్యర్థులను ఓడించడానికి అవతలపార్టీల వ్యక్తుల నుండి డబ్బుతీసుకుని క్రాస్ ఓటింగ్‌కు పాల్పడ్డారు. ఎమ్మెల్యేగా గెలవడానికి 20 కోట్ల నుంచి 30 కోట్ల వరకు, ఎంపిగా గెలవడానికి 50 కోట్ల నుంచి 100 కోట్లు, ప్రధాన నగరాలలో కార్పొరేటర్‌గా పోటీ చేయడానికి కోటి రూపాయలు, చివరకు గ్రామాలలో అతిచిన్న పంచాయతీ సర్పంచ్‌గా పోటీ చేయడానికి 10లక్షల నుంచి 20లక్షల వరకు ఖర్చు వెచ్చిస్తున్న సంస్కృతి నేటిరాజకీయ వ్యవస్థలో వ్రేళ్లానుకుపోయింది. గెలిచిన తరువాత ప్రజాప్రతినిధులు తాము వెచ్చించిన సొమ్ము రాబట్టుకోవడానికి అనేక కోణాలలో అవినీతికి పాల్పడుతున్నారు. ఈ విధంగా బాధ్యతాయుతమైన ప్రజాప్రతినిధులు ప్రభుత్వాల ఏర్పాటుకు, సి.ఎం, పిఎంలను ఆ కుర్చీల నుంచి దించడానికి ఇలా ఓటుకు నోటు అనే సంస్కృతికి అలవాటుపడ్డారు. నాలుగు నెలలక్రిందట తెలంగాణలో జరిగిన అసెంబ్లీ ఎన్నికలలో ఒక రాజకీయ పార్టీ అభ్యర్థి ఒక గ్రామంలో డబ్బు పంచి వెళ్లిన తరువాత మరోపార్టీఅభ్యర్థి అదే గ్రామానికి ప్రచారం కోసం వెళ్లినప్పుడు మీరు కూడా వారిలాగా డబ్బులు ఇవ్వాలని మూకుమ్మడిగా డిమాండ్ చేయడమే కాక కొన్నిచోట్ల ధర్నాలకు సైతం దిగారు. ఈ కోణంలో ఆలోచించినప్పుడు ఓటర్ల మనస్థత్వాన్ని ఏవిధంగాపరిగణించాలో అర్థంకాని దుస్థితి ఏర్పడింది. త్వరలో జరగబోయే సార్వత్రిక పార్లమెంటు ఎన్నికలలో ఎంపిలుగా పోటీ చేసేవారికోసం ఆగర్భశ్రీమంతులను అన్ని పార్టీల అధినేతలు వెతుకుతున్నారు. ఆంధ్రప్రదేశ్‌లో అయితే జరగబోయే ఈ అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికలలో ఒక ఓటుకు 10వేల నుంచి 20 వేలవరకు ఇవ్వడానికి ప్రణాళిక రూపొందించినట్లుగా వార్తలు వస్తున్నాయి. ఓటుకు నోటు సంస్కృతి పోవాలి అంటే ప్రజలలో మానసిక చైతన్యం రావాలి. ఇలాగే పాలకులు, ఉన్నత న్యాయస్థానాలు కూడా పటిష్టమైన చట్టాలను తీసుకురావాలి. వాటిని అమలు చేసేవిధంగా కార్యాచరణ ఉండాలి. ఇలాగే ఎన్నికల కమిషనర్లు కూడా ఆనాటి శేషన్‌లాగా కఠినంగా వ్యవహరించాలి. ●

# ప్రజావాక్కు



## బడుల్లో బాలికలకు నోఎంట్రీ!

**తాలిబన్ల** పాలనలో ఉన్న అఫ్ఘానిస్థాన్ దేశంలో పాఠశాలలు తిరిగి తెరుచుకున్నాయి. బడిగంట మోగింది. విద్యార్థులు కూడా పాఠశాలలకు హాజరు కావడం మొదలైంది. అఫ్ఘాన్ క్యాలెండర్ ప్రకారం కొత్త సంవత్సరానికి ఒక రోజు ముందు విద్యాసంవత్సరం ప్రారంభమవడం ఆనవాయితీగా వస్తుంది. ఇదే క్రమంలో మార్చి 20న అన్ని విద్యాలయాలు తెరుచుకున్నాయి. తాలిబన్ పాలకులు 2022 నుంచి సెకండరీ పాఠశాలల్లో బాలికలు చదువుకునేందుకు ఆంక్షలు విధించారు. వరుసగా మూడవ విద్యాసంవత్సరంకూడా ఈనిషేధం కొనసాగుతుందని విద్యా మంత్రితెలిపారు. విద్యలో లింగవివక్ష తగదు. ప్రతి చిన్నారి విద్యకు అర్హులే. నాగరికత ఇంత అభివృద్ధి చెందిన ఈ కాలంలో ఇటువంటి వింత నిబంధనలు ఏమిటో అర్థం కావట్లేదు. ఐక్యరాజ్యసమితి అనుబంధ సంస్థ యునెస్కో ఈ విషయంలో ప్రత్యేక చొరవ చూపాలి. బాలికలు పాఠశాలలకు వెళ్లేందుకు మార్గం సుగమం చేయాలి.

-చల్లా చంద్రశేఖర్‌రెడ్డి, కలువాయి, నెల్లూరుజిల్లా

## కులవృత్తులను ఆదుకోవాలి

ప్రాచీన కులవృత్తి అయిన బొంతలు కట్టేవారిని ప్రభుత్వం సముచిత రీతిలో ఆదుకోవాలి. బొంతలు కుడుతూ జీవనం సాగించే వారి జీవనం చాలా దయనీయంగా ఉంది. ఎంతో వ్యయ, ప్రయాసలతో బొంతలు కుడితే వీరికి వంద రూపాయల వరకు ఆదాయం వస్తుంది. బొంతలు కుట్టుటకు శారీరక శ్రమ చాలా అధికంగా ఉంటుంది. ప్రాచీన చేతి వృత్తుల వారిని ప్రభుత్వం ఆదుకోవాలి.

-బి.అరుణ, గద్వాలజిల్లా

## పెద్దలను గౌరవించాలి

**ఇటీవల** కాలంలో మనదేశంలో కొంత మంది వ్యక్తులు మహాత్మాగాంధీ విగ్రహాలను అవమానపరచడం బాధాకరం. మహాత్మాగాంధీ తన జీవితం అంతా దేశానికి ధారపోశాడు. ఆయన ఆర్యవైశ్య సామాజిక వర్గం అయినా దేశంలో ఉన్న అందరూ కులస్థులు, మతస్థుల గురించి ఆలోచించాడు. దేశ ప్రజలందరి కొరకు స్వాతంత్ర్య పోరాటం చేశాడు. ఆయనను గౌరవించడం ప్రతి భారతీయుని కర్తవ్యం. ప్రతి ఒక్కరూ ఆలోచించాలి.

-ఎస్.రాజు, సూర్యాపేటజిల్లా

## యాంటి బయాటిక్స్‌తో ప్రమాదం

**వ్యాధుల** పరిరక్షణలో కీలక పాత్ర పోషించే యాంటీ బయోటిక్స్ విచ్చలవిడి వాడకంపై భారతీయ ఆరోగ్య సమాఖ్య ఆందోళన వ్యక్తం చేసింది. అధిక జనాభా, నిరక్షరాస్యత, పేదరికం, అవగాహనలోపం కారణంగా యేడాదికి యేడాది వీటి విచ్చలవిడి వినియోగం దేశంలో పెరుగుతూనేఉంది. గత దశాబ్దకాలంలో 30 శాతం వినియోగం పెరిగినట్లు 2021లో విడుదలైన ప్రపంచ యాంటిబయాటిక్స్ నివేదిక నిర్ధారించింది. నిపుణుల అంచనా ప్రకారం యాంటిమైక్రో బియల్ రెసిస్టెన్స్ కారణంగా 2050 నాటికి యేటా కోటి మంది మరణిస్తారని అంచనాలు వెలువడ్డాయి. 2019లో ది లానెసట్ పత్రిక ప్రచురించిన అధ్యయన నివేదిక ప్రకారం ప్రపంచంలోనే అత్యధికంగా యాంటి బయాటిక్స్ వాడేదేశాల్లో మనదేశానిదే మొదటిస్థానం. ప్రాణాలు కాపాడే ఈమందులను ఇష్టానుసారంగా వినియోగించడంలో కూడా మనమేఅగ్రస్థానంలో ఉన్నాం.

-సి.హెచ్.ప్రతాప్, శ్రీకాకుళం

## రాజకీయం తీరు మారాలి

నేటి రాజకీయాలలోఆశయాలు కాస్తఆవిరైపోతున్నాయి. సిద్ధాంతాలను పరిశీలిస్తే అడుగంటిపోతున్నాయి. పార్టీ మారైనా సరే ఏదో ఒక ఎన్నికల్లో పోటీ చేసి సీటు సాధించాలి. ఇకపోటీకి పార్టీ ఏదైతేనేమి పదవి రాబట్టుకోవాల్సిన తీరు, మారిన రాజకీయాలు ప్రజలలో విరక్తిని కలిగిస్తున్నాయి. ఈ పరిస్థితికి ఎవరినీ నిందించి ప్రయోజనం లేదు. ప్రజలే రాజకీయ చైతన్యంతో వ్యవహరించిన రోజున ఈ కుహనా రాజకీయాలకు తెరపడుతుంది. మళ్లీ రాజకీయాల్లో పూర్వపు నైతిక విలువలకు కొత్త పునాది ఏర్పడుతుంది.

-తాతినేని తులసీమోహన్, గుంటూరుజిల్లా

## ఉద్యోగుల రెగ్యులరైజేషన్


**ఉపాధి హామీ** పథకంలో పనిచేస్తున్న వివిధ స్థాయి ఉద్యోగుల రెగ్యులరైజేషన్ గురించి ప్రభుత్వం గత ఫిబ్రవరిలోనే హామీ ఇచ్చినప్పటికీ ఇంకా రెగులర్ స్కెల్ రాకపోవడం బాధాకరం. ప్రతి ఊరిలో కూరగాయల పందిళ్లు, గొర్ల షెడ్స్, కోళ్ల షెడ్స్ అలాగే భూములను చదును చేసి వ్యవసాయానికి యోగ్యంగా మార్చుకోవడంలో ఆ శాఖ సిబ్బంది పెంచే అవగాహన చాలా కీలకం. ముఖ్యంగా తెలంగాణ రాష్ట్రంలో ఉండే ఎర్రనెలలు లో వివిధ రకాల పండ్ల తోటలు పెట్టిస్తూ రైతుల ఆర్థిక అభివృద్ధిలో వీరి పాత్ర వేల కట్టలేనిది.

-భారత అవినాష్, జనగామ

# నిధుల కొరతతో ప్రగతిలేని విద్యారంగం

జి.వెంకటేశ్వర రావు

రెండువేల పద్నాలుగులో కేంద్రం ఎన్నికల సందర్భంగా కేంద్ర పాలకులు విద్యపై పెట్టుబడి అనేది ఉత్తమ ఫలితాలను ఇస్తుందని విద్యారంగానికి జిడిపిలో కొఠారి కమిషన్ సూచించిన విధంగా 6% నిధులు కేటాయిస్తామని హామీ ఇచ్చారు. అధికారంలోకి వచ్చిన తర్వాత ఈ దశాబ్దకాలంలో 2014 నుండి 2024 మధ్య సరాసరి జిడిపిలో 0.44 శాతం నిధులు మాత్రమే ప్రతి సంవత్సరం కేటాయించడం జరిగింది. కానీ ఇదేకాలంలో కార్పొరేట్ పన్నును 30 శాతం నుండి 22 శాతంకు తగ్గించారు. 14.5 లక్షల కోట్ల రూపాయల రుణాలను రద్దుచేశారు. కార్పొరేట్ పన్నుల మినహాయింపులు, విద్యపై ఖర్చుతో పోల్చినట్లయితే ఈ నూతన సంస్కరణలయుగంలో పాలకుల ప్రాధాన్యత దేనికో అర్థమవుతుంది. ఈ పాలకులు కార్పొరేట్‌పట్ల చాలా పెద్ద మనసుతో వ్యవహరిస్తున్నారు. అది పేదల చదువుల విషయంలో సబ్సిడీలను అభివృద్ధి నిరోధకాలు అని ప్రచారం చేస్తున్నారు. ప్రజలు కడుతున్న పన్నులన్నీ ఎక్కడికి వెళ్తున్నాయి. అంటే అవి కార్పొరేట్ల జేబుల్లోకి వెళ్తున్నాయి. ఎవరికి సబ్సిడీ ఇవ్వాలి అంటే ప్రస్తుత పాలకులు కార్పొరేట్లను సబ్సిడీలు ఇవ్వడానికి ఎన్నుకున్నారు. ఈ కార్పొరేట్లకు ఇస్తున్న సబ్సిడీల వలన దేశానికి ఈ కాలంలో ఉద్యోగాల సంఖ్య ఏమైనా పెరిగిందాఅంటే పెరగలేదని సమాధానం వస్తుంది. కార్పొరేట్లకు ఇచ్చే సబ్సిడీలు ఉద్యోగాలను పెంచుతాయని ప్రభుత్వం సమర్థించుకుంటుంది. కానీ వాస్తవంలో పెట్టుబడి నిర్ణయాలు అనేవి భవిష్యత్తు డిమాండ్‌పై ఆధారపడి ఉంటుంది. డిమాండ్‌ను పెంచకుండా కార్పొరేట్ సబ్సిడీలను ఇవ్వడం ద్వారా పెట్టుబడులు ఎలా పెరుగుతాయి. ఒక వేళ పెట్టుబడుల ద్వారా డిమాండ్ పెరిగితే ఉద్యోగుల సంఖ్య పెరగాలి. కానీ 2012లో 2.1%గా ఉన్న నిరుద్యోగితస్థాయి 2024 నాటికి 6.6 శాతానికి ఎందుకు పెరిగింది. నైపుణ్యాలు లేకపోవడం అనే ప్రభుత్వవాదన తీసుకున్నానైపుణ్యాలు పెంచడానికి కార్పొరేట్లకు సబ్సిడీలు ఇవ్వడం కన్నా విద్యపై అధికంగా ఖర్చుపెట్టడం ఒకటే మార్గం కదా. ఒక్కకార్పొరేట్ టాక్స్ మినహాయింపులను తొలగిస్తేనే ప్రస్తుతం విద్యపై పెడుతున్న ఖర్చు కన్నా పది రెట్లు ఖర్చును పెంచవచ్చు. కానీ పాలకుల కార్పొరేట్ల వైపే నిలబడ్డారు. నూతన జాతీయ విద్యావిధానం 2020 అనేది పాఠశాల స్థాయి నుండే వృత్తి విద్యకోర్సులను ప్రోత్సహించడం ద్వారా విద్యార్థులను కుల వృత్తుల వైపు ప్రోత్సహించేలాగా పాతకాలపు కులవ్యవస్థను పునర్ నిర్మించడానికి భూమిక ఏర్పాటుచేస్తుంది. అంతేకాకుండా ఉన్నతవిద్యలో సైతం ఏఏ దశలోనైనా సర్టిఫికేషన్‌ను గ్యారెంటీ చేయడం ద్వారా వారిని చదువుల నుండి మానివేసేలా ప్రోత్సహిస్తుంది. అంటే దీనిప్రభావం పేదవర్గాలపై ప్రతికూలంగా ఉంటుంది. ఈ విధానంలో పదేపదే స్వచ్ఛంద సంస్థల సహకారంతో పూర్వ ప్రాథమిక విద్యనిర్వ



హించాలి అని వల్లించడం చూస్తుంటే ప్రస్తుతం ప్రభుత్వ సైద్ధాంతిక నేపథ్యంలో ఉన్న సంస్థల చేతుల్లోకి వీటిని అప్పగించే ఆలోచన ఏమైనా ఉందా అనే అనుమానాలు వస్తున్నాయి. ప్రస్తుతం ఉమ్మడి జాబితాలో ఉన్న విద్యను కేంద్ర పెత్తనం కిందకి తీసుకుపోయేలాగా నిబంధనలను రూపొందించారు. అందువలన మొత్తంగా ఈ విద్యావిధానం భారతదేశాన్ని తిరోగమనంలో నడిపిస్తుంది. దేశ వ్యాప్తంగా తక్కువ నమోదు పేరుతో లక్షల సంఖ్యలో పాఠశాలలను ఈ దశాబ్ద కాలంలో మూసివేశారు. డైస్ లెక్కల ప్రకారం 2014లో 15,18,160 పాఠశాలలో ఉంటే 2022 లెక్కల ప్రకారం 14,08,115 పాఠశాలలు మాత్రమే ఉన్నాయి. అంటే 1,10,045పాఠశాలలను ఈ దశాబ్దకాలంలో మూసేశారు. ఈ పాఠశాలల్లో చదువుతున్న బడుగు బలహీన వర్గాల పిల్లలు, గిరిజన ప్రాంతాల్లో పిల్లల పరిస్థితి ఏమిటి? దేశంలో ప్రస్తుతం ప్రతి ఏడుపాఠశాల ఏకోపాధ్యాయ పాఠశాలలుగా ఉన్నాయి. అంటే ఆయా పాఠశాలల్లో అందుతున్న విద్యనాణ్యత ఏమిటో మనకు అర్థమవుతుంది. అవగాహనతో కూడిన కనీస అభ్యసన, సంఖ్యాత్మక జ్ఞానం 2025 నాటికి సాధించడం లక్ష్యంగా ప్రకటించింది. కానీ 2022 అసర్ నివేదిక ప్రకారం మూడో తరగతి విద్యార్థులలో 25శాతం మంది మాత్రమే సంబంధిత తరగతి పఠనా సామర్థ్యాలను కలిగి ఉన్నారని 20 శాతం మంది మాత్రమే ఆ తరగతికి చెందిన గణితసామర్థ్యం కలిగి ఉన్నారని తెలియజేస్తుంది. ఈ నివేదిక దేశంలోనే భవిష్యత్‌తరాలకు అందిస్తున్న విద్యానాణ్యతలో డొల్లతనాన్ని బట్టబయలు చేస్తుంది. డిసెంబర్ 31, 2022 నాటికి దేశవ్యాప్తంగా 10లక్షల ఉపాధ్యాయ పోస్టులు ప్రభుత్వ పాఠశాలలో ఖాళీగా ఉన్నాయని స్వయంగా కేంద్ర విద్యాశాఖ మంత్రి పార్లమెంటుసాక్షిగా ప్రకటించారు. ఖాళీలు అన్నింటిని భర్తీచేయడానికి కావలసిన నిధులను కేటాయించకుండా ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న పేదవర్గాల విద్యానాణ్యతను పెంచుతాము అనేమాటలతో ఉపయోగం ఏముంటుంది? ఏ దేశమైనా విశ్వవిద్యాలయాలలో పెట్టుబడులు పెట్టకుండా అభివృద్ధి సాధించడం సాధ్యం కాదు. పెట్టుబడి దారీ దేశాలైన అమెరికా ఇంగ్లాండ్ వంటి దేశాలు కూడా చాలా సంవత్సరాల పాటు ఉన్నత విద్యకు సబ్సిడీలు ఇవ్వడం జరిగింది. ఇప్పటికీ ఇస్తూనే ఉన్నాయి. అమెరికా 1960 నుండి జిడిపిలో 5 శాతంపైన విద్యకు కేటాయింపులు చేస్తుంది. ఉన్నత విద్యలోఒకశాతం తగ్గ కుండా ఖర్చు చేస్తుంది. కానీ మనదేశంలో ఉన్నత విద్యపైఖర్చు యునెస్కోనివేదిక ప్రకారం కన్నాతక్కు వుంది. 2024 మధ్యంతర బడ్జెట్లో యూజీసీ నిధులను 61శాతానికి పైగా తగ్గించారు. ఉన్నత విద్య నగదు ఏజెన్సీ (హెచ్ఇఎఫ్ఎ)2017లో ప్రారంభించి విశ్వవిద్యాలయాలకు నిధుల కేటాయింపు పద్ధతిని గ్రాంట్స్ నుండి లోన్స్‌కి మార్చారు. దీనితో యు.జీ.సిలో జీ (గ్రాంట్స్)కి ప్రాధాన్యత లేకుండా పోయింది. దీనితో ఉన్నత విద్యాసంస్థలు మౌలిక సదుపాయాలకొరకు హెచ్ఇఎఫ్ఎఫ్ఏ నుండి పది సంవత్సరాల్లో తిరిగి చెల్లించే లోన్లపై ఆధారపడవలసి వస్తుంది. ఈ లోన్లు తిరిగి చెల్లించడం విశ్వవిద్యాలయాలకు భారంగా మారింది. దీనితో ఈ భారాలను విద్యార్థులపై ఫీజుల పెంపు మరి ఇతర మార్గాల ద్వారా వేయవలసి వస్తుంది. ఇది పేద విద్యార్థులను ఉన్నత విద్యకు దూరం చేస్తుంది. ●

ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు e-mail: editpage@vaartha.com

22-3pg5.qxd:22-3pg5.qxd 1/1/02 6:00 AM Page 1



# ముగ్గురు ఎంపిలు, 44 మంది బిజెపి కేడర్‌పై ఎఫ్ఐఆర్!



## కేంద్ర మంత్రి శోభ కరాండ్లజె పైనా కేసునమోదు


**బెంగళూరు, మార్చి 21:** విద్వేషప్రసంగాలు చేసారని రాజకీయ పార్టీలనాయకులు ఇచ్చిన ఫిర్యాదులను పరిశీలించిన ఎన్నికల అధికారులు బెంగళూరు ఎంపి తేజస్విసూర్య, కేంద్రమంత్రి శోభా కరాండ్లజేలపై కేసులునమోదుచేయాలని కోరడంతో పోలీసులు వీరిపై ఎఫ్ఐఆర్ నమోదు చేసారు. బెంగళూరులోని కాటన్‌పేట్ పోలీసులు వీరిద్దరిపైనే కేసునమోదుచేసినట్లు తెలిపారు. బెంగళూరు సౌత్ ఎంపి తేజస్విసూర్యకూడా విద్వేష ప్రసంగంచేసారన్న అభియోగాలపై హలసూరు గేట్‌పోలీసులు కేసు నమోదుచేసారు. కేంద్ర ఎన్నికలసంఘం కర్ణాటక సిఇఒను వెంటనే సరైన చర్యలు తీసుకోవాలని డిఎంకె చేసిన ఫిర్యాదును పరిశీలించి తక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశించింది. బిజెపి బెంగళూరు నార్త్ నియోజకవర్గ ఎంపి శోభా కరాండ్లజే, సౌత్ ఎంపి తేజస్విసూర్యలపై తీసుకున్న చర్యల నివేదికను వెంటనే ఇవ్వాలని కూడా ఆదేశించింది. కరాండ్లజే తాను చేసిన వ్యాఖ్యలకు క్షమాపణలు కూడా చెప్పారు. అయితే ఎన్నికల సంఘంప్రతినిధుల ఫిర్యాదుల మేరకు కాటన్‌పేట్‌పోలీసులు కేంద్ర మంత్రిపై 123(3ఎ), 123(3), 125 ఆర్‌పి చట్టంపరిధిలో కేసునమోదుచేసారు. డిఎంకె తన ఫిర్యాదులో తమిళనాడు ప్రజలందరినీ ఉగ్రవాదులన్నట్లుగా మాట్లాడారని ఆరోపించింది. బెంగళూరులో జరిగిన నిరసనలో కరాండ్లజే మాట్లాడుతూ కర్ణాటకలో శాంతిభద్రతలు క్షీణించాయని, తమిళనాడు నుంచి వచ్చినవారు బాంబులు తెచ్చారని, ఢిల్లీనుంచి వచ్చినవారు పాకిస్థాన్ జిందాబాద్ అంటూ నినాదాలుచేస్తున్నారని, కేరళనుంచి వచ్చినవారు యాసిడ్ దాడులకు దిగుతున్నారని ఆరోపించారు. అలాగే మదురై పోలీసులు కూడా కేంద్ర మంత్రి రెండు గ్రూపులను రెచ్చగొట్టే వ్యాఖ్యలుచేసారని పేర్కొంటూ కేసునమోదు చేసారు. తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకె స్టాలిన్ మరికొందరు డిఎంకెనేతలు కేంద్రమంత్రి వ్యాఖ్యలను తప్పుపట్టారు. ఇక సౌత్ ఎంపి తేజస్విసూర్య కూడా వివాదాస్పద వ్యాఖ్యలుచేసారు. రంజాన్‌మాసం ఆజాన్ వేళల్లో హనుమాన్ చాలీసా పఠించాలని ప్రజలను రెచ్చగొట్టారని పోలీసులకు ఫిర్యాదు అందింది. హసలూరు గేట్‌పోలీసులు మరో 44 మంది బిజెపి కార్యకర్తలపైనా కేసులునమోదుచేసారు. బెంగళూరు సెంట్రల్ ఎంపి పిసిమోహన్‌పైనా పోలీసులు ఎఫ్ఐఆర్ నమోదుచేసారు.



### ఎన్నికల బరినుంచి
## తప్పుకుంటున్న కాంగ్రెస్ నేతలు
### గుజరాత్‌లో ఖాళీ అవుతున్న కాంగ్రెస్

**అహ్మదాబాద్, మార్చి 21:** ఎన్నికలు సమీపిస్తున్న వేళ గుజరాత్ కాంగ్రెస్‌లో అభ్యర్థులకు గుబులు పెరిగింది. వరుసగా ఐదారు నియోజకవర్గాల్లో పోటీచేస్తున్న అభ్యర్థులు తమ నామినేషన్లు ఉపసంహరించుకుంటామనికూడా చెపుతున్నారు. గుజరాత్ కాంగ్రెస్‌లో కొనసాగుతున్న అంతర్గత సంక్షోభాన్ని చూస్తుంటే రానున్న ఎన్నికల్లో బిజెపి మొత్తం 26 లోక్‌సభ స్థానాల్లో గెలిచినా ఆశ్చర్యం లేదు. మొత్తం స్థానాల్లో 17 స్థానాలకు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను ప్రకటించింది. పోటీచేసే సత్తా ఉన్న అభ్యర్థులు కూడా ఇపుడు విత్‌డ్రా సమయానికి తమ నామినేషన్లు ఉపసంహరించుకుంటామని బాహాటంగానే చెపుతున్నారు. కాంగ్రెస్ నాయకుడు రోహన్ గుప్తా తాను పోటీచేయదలిచిన అహ్మదాబాద్ ఈస్ట్ స్థానంలో విత్‌డ్రా చేసుకుంటున్నట్లు ప్రకటించారు. తన తండ్రి ఒత్తిడిమేరకు తాను విత్‌డ్రా చేసుకోవాల్సి వచ్చిందని వివరణ ఇచ్చాడు. రోహన్ తండ్రి రాజ్‌కుమార్ గుప్తా గతంలో 2004 లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్ టికెట్‌పైనే పోటీచేసారు. ఆ తర్వాత అహ్మదాబాద్‌ను ఈస్ట్ వెస్ట్‌గా విభజించారు. తన అభ్యర్థిత్వానికి తండ్రి ఒప్పుకోవడం లేదని, అంతేకాకుండా విత్‌డ్రా చేసుకుంటేనే తాను ఆసుపత్రిలో చికిత్సలు చేయించుకుంటానని షరతు విధించినందున తనకు విత్‌డ్రాచేసుకోక తప్పదని ఆయన ప్రకటించారు. రెండుదశాబ్దాలక్రితం తనకు ఎదురయిన అనుభవాలను ఆయన ఈసందర్భంగా గుర్తుచేసారని చెపుతున్నారు. రాష్ట్ర పార్టీ యూనిట్‌ను సంప్రదించకుండా రోహన్ ఈనిర్ణయం ప్రకటించారని కాంగ్రెస్‌ప్రతినిధి మనిష్ దోషి చెప్పారు. కేవలం రోహన్ ఒక్కడే కాకఉండా మరో ఐదారుగురు నేతలు తమ నామినేషన్లను విత్‌డ్రా చేసుకుంటామని చెపుతున్నారు. ఇలాంటి చర్యలు పార్టీ ప్రతిష్టను దెబ్బతీసేవిధంగా ఉన్నాయని కాంగ్రెస్‌ప్రతినిధి విమర్శించారు. ఈ విత్‌డ్రాల పర్వంచూస్తుంటే గుజరాత్‌లోబిజెపి మొత్తం అన్నిస్థానాల్లో కూడా గెలుస్తుందన్న ధీమా వ్యక్తం అవుతోంది.

## రూ.2.8 కోట్ల విరాళాలు నిలిపివేసిన బైడెన్ పార్టీ



**వాషింగ్టన్, మార్చి 21:** అమెరికా అధ్యక్షుడు జో బైడెన్‌కు చెందిన డెమోక్రటిక్ పార్టీ ఇండో అమెరికన్ వ్యాపారవేత్త ఇచ్చినమొత్తం సుమారు 3.4 లక్షల డాలర్ల విరాళాలను నిలిపివేసినట్లు మీడియా కథనాల ద్వారా తెలిసింది. పొలిటికో కథనం ప్రకారం బిడెన్ విక్టరీ ఫండ్ కోసం తాజాగా ఇండో అమెరికన్ వ్యాపారవేత్త గౌరవ్ శ్రీవాస్తవ 50,000 డాలర్ల విరాళాన్ని అందించాలని నిర్ణయించుకున్నారు. అయితే అమెరికా చట్టాల ప్రకారం అది సాధ్యంకాదని, ఆ విరాళాన్ని నిలిపివేస్తున్నట్లు జో బైడెన్ ప్రచార అధికారి తెలిపారు. గతంలోనూ డెమొక్రాటిక్ కాంగ్రెస్ ప్రచార కమిటీకి తాను ఇచ్చిన 2.9 లక్షల డాలర్లను హోల్డ్‌లో పెడుతున్నట్లు చెప్పారు. లాస్‌ఏంజిల్స్‌కు చెందిన శ్రీవాస్తవ తన భార్య గౌరవ్ షారన్ పేరుతో, శ్రీవాస్తవ ఫ్యామిలీ ఫౌండేషన్ పేరుతో ఒక స్వచ్ఛంద సంస్థను నడుపుతున్నారు. తనకు ఇతర కంపెనీలు ఉన్నాయి. అయితే ఆ సంస్థలు నిత్యం చట్టపరమైన వివాదాల్లో చిక్కుకుంటాయి. అవి ఎలాంటి వివాదాలో మాత్రం తెలియరాలేదు. 2022లో బాలిలో జరిగిన ప్రపంచ ఆహార భద్రతా ఫోరంకు తన ఫ్యామిలీ 1 మిలియన్ డాలర్ల విరాళం ప్రకటించిందిన అనంతరం అతడి సంస్థల్లో వివాదాలు నెలకొన్నాయి. ఆ అంశాలు కోర్టు వరకు వెళ్లడంతో థింక్ ట్యాంక్ అట్లాంటిక్ కౌన్సిల్ అతనితో సంబంధాలు తెంచుకుంది. అమెరికా ఎన్నికల చట్టాల ప్రకారం ఎన్నికల్లో పోటీచేసే అభ్యర్థికి ఒక వ్యక్తి 3,300 డాలర్లకు మించి విరాళం ఇవ్వకూడదనే నిబంధన ఉంది. అయితే నిర్దిష్ట అవసరాలను తీర్చే ప్రచార కమిటీలకుమాత్రం విరాళాలు ఇవ్వడానికి అనుమతులున్నాయి. దాంతో డిసిసిసికి శ్రీవాస్తవ భారీగా విరాళంఇచ్చారు. ఆ విరాళాలను బివిఎఫ్ బైడెన్ ప్రచారానికి, డెమొక్రటిక్ నేషనల్ కమిటీకి, స్టేట్ పార్టీ యూనిట్లకు విభజించింది. ప్రస్తుతం తెరపైకి వస్తున్న వివాదాలతో ఆ విరాళాలను స్వచ్ఛంద సంస్థలకు బదిలీచేస్తున్నట్లు డెమోక్రట్‌ల ప్రతినిధి చెప్పారు. డిసిసిసికి విరాళం ఇచ్చిన సమయంలో గౌరవ్ తాను యూనిటీ రిసోర్స్ గ్రూప్ ఛైర్మన్‌ను అంటూ చెప్పుకున్నారని కథనం ద్వారా తెలిసింది. ప్రతికూల వాతావరణంలో విజయాన్ని సాధించే వ్యాపారాలు, ప్రభుత్వాలు, సంస్థల సమస్యలకు సమర్థవంతమైన పరిష్కారాలను అందించే ప్రముఖ సంస్థ యూఆర్‌జి అంటూ తన వెబ్‌సైట్‌లో పేర్కొంది.

బైడెన్ సెనేటర్‌గా ఉన్న సమయంలో అతడికి సహాయకుడిగా పనిచేసిన అంకిత్ దేశాయ్ నిర్వహించిన లాబీయింగ్ సంస్థఏర్పాటులో యూనిటీ రిసోర్స్ గ్రూప్ భాగమైందని పొలిటికో నివేదించింది. నాటో మిత్రపక్ష కమాండర్‌గా పనిచేసి, డెమొక్రటిక్ పార్టీ అధ్యక్ష అభ్యర్థిత్వాన్ని చేజార్చుకున్న రిటైర్డ్ జనరల్ వెస్లీ క్లార్క్‌ను గౌరవ్ శ్రీవాస్తవ కన్సల్టెంట్‌గా నియమించుకున్నారు. కొన్ని కారణాల వల్ల విడిపోయారని పొలిటికో తెలిపింది. గౌరవ్ శ్రీవాస్తవకు వ్యక్తిగతంగా ఒక వెబ్‌సైట్ ఉంది. అందులోకి 'హాయ్, నేనో ఫిలాంథ్రోఫిస్ట్' అంటూ రావడం విశేషం.

# అరుణాచల్‌ప్రదేశ్ భారత్‌దే

### చైనాకు స్పష్టం చేసిన అమెరికా

**వాషింగ్టన్, మార్చి 21:** భారత్ భూభాగమైన అరుణాచల్‌ప్రదేశ్‌పై చైనా అసంబద్ధ వైఖరిని అగ్రరాజ్యం అమెరికా తీవ్రంగా తప్పుబట్టింది. ఆ భూభాగం ఎప్పటికీ.. భారత్‌దేనని తేల్చి చెప్పింది. దాన్ని మార్చడానికి చేసే ప్రయత్నాలను తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని అమెరికా విదేశాంగ శాఖ ప్రిన్సిపల్ డిప్యూటీ అధికార ప్రతినిధి వేదాంత్ పటేల్ బుధవారం వెల్లడించారు. వాస్తవాధీన రేఖ వెంట చేసే ఆక్రమణ యత్నాలను తిప్పికొడుతున్నట్లు స్పష్టం చేశారు. అరుణాచల్‌ప్రదేశ్‌పై గతకొన్నేళ్లుగా చైనా మొండి వాదనలు వినిపిస్తున్న విషయం తెలిసిందే. ఆ ప్రాంతం తమ భూభాగంలోనిదేనని ఇటీవల ఆ దేశ రక్షణ శాఖ అధికార ప్రతినిధి సీనియర్ కర్నల్ ఝాంగ్ షియాంగాంగ్ అసంబద్ధ వాదనలకు దిగారు. దీని భారత్ దీటుగా తిప్పికొట్టింది. అరుణాచల్‌ప్రదేశ్ తమ దేశంలో విడదీయరాని భాగమని, నిరాధార వాదనలను వల్లెవేయడం ద్వారా వాస్తవాలు మారిపోవని డ్రాగన్‌కు మరోసారి స్పష్టం చేసింది. అభివృద్ధి కార్యక్రమాలు, మౌలిక సదుపాయాల ప్రాజెక్టులతో అక్కడి పౌరులు ప్రయోజనం పొందుతూనే ఉంటారని విదేశాంగ శాఖ అధికార ప్రతినిధి రణ్‌ధీర్ జైశ్వాల్ మంగళవారం ఓ ప్రకటన విడుదల చేశారు.

అరుణాచల్‌ప్రదేశ్‌లో ఇటీవల ప్రధాని మోడీ పర్యటన చేపట్టిన విషయం తెలిసిందే. చైనా-భారత్ సరిహద్దులోని తవాంగ్‌కు సైనిక బలగాలను, సాయుధ సంపత్తిని తరలించేందుకు ఉపయోగపడే 'సేలా' సొరంగ మార్గాన్ని ఆయన ప్రారంభించారు. అయితే, ఈ రాష్ట్రాన్ని చైనా 'జాంగ్‌నన్ (దక్షిణ టిబెట్)'గా పేర్కొంటోంది. ఈ క్రమంలోనే మోడీ పర్యటనపై అక్కసు వెళ్లగక్కింది. అది తమ భూభాగమంటూ మళ్లీ పాత పాటే పాడడం మొదలుపెట్టింది.

## మోడీకీ పరివార్, మోడీకీ గ్యారంటీలను తొలగించాలి
### ప్రచురణ కర్తలు, రూపకర్తలపై చర్యలకు కాంగ్రెస్ డిమాండ్




**న్యూఢిల్లీ, మార్చి 21:** ప్రభుత్వ వనరులను దుర్వినియోగంచేస్తూ కేంద్రం ఎన్నికల ప్రచారంచేస్తోందని కాంగ్రెస్ పార్టీ ఆరోపించింది. మోడీకి గ్యారంటీ, మోడీపరివార్ పేరిట ప్రచార ప్రకటనలు జోరుగా ఇస్తోందని, ఎన్నికల నియమావళిని ఉల్లంఘించిందని, తక్షణమే వీటిని నిరోధించాలని కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సంఘానికి ఫిర్యాదుచేసింది. కాంగ్రెస్ నాయకులు ముకుల్ వాస్నిక్, సల్మాన్ కుర్షీద్, సుప్రియా శ్రీనాతేలు ఎన్నికలసంఘాన్ని కలిసారు. అలాగే ప్రధానిమోడీ ప్రభుత్వం ఎన్నికల నియమావళిని ఉల్లంఘించిందని ఫిర్యాదులను అందచేసారు. తక్షణమే చర్యలు తీసుకోవాలని అలాగే బిజెపి చేస్తున్న అబద్ధపు ప్రకటనలపైనా చర్యలు తీసుకోవాలని, 2జి కేటాయింపుల అంశాన్ని పార్టీ కావాలనే ప్రచారంచేస్తోందని, దశాబ్దకాలంనాటి ఈకేసు ఎప్పుడో ముగిసిపోయిందని కేసులు కూడా నడిచిన అంశాన్ని గుర్తుచేసారు. ఈ ప్రచార ప్రకటనలను తొలగించడంతోపాటు అందుకు కారకులపై తక్షణ చర్యలుతీసుకోవాలని, ప్రచురణ కర్తలపైనా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసారు. మోడీ పరివార్‌ప్రకటనలతో ప్రభుత్వ నిధులను దుర్వినియోగం చేస్తున్నారని, ఎన్నికల్లో ప్రచారానికి ప్రభుత్వ నిధులు వినియోగించకూడదని వారు గుర్తుచేసారు. అలాగేప్రధాని పేరిట విడుదలయిన లేఖపైనా దర్యాప్తుచేయాలని డిమాండ్‌చేసారు. ఢిల్లీ మెట్రోపైనా మోడీకీ గ్యారంటీ పేరిట చేసిన ప్రకటనలపై చర్యలు తీసుకోవాలని తక్షణమే ఈ ప్రకటనలు తొలగించాలని డిమాండ్‌చేసారు. సీనియర్ కాంగ్రెస్ నాయకులనుద్దేశించి అసభ్యకర పోస్టులుచేయడాన్ని కూడా మరో ఫిర్యాదుచేసింది. బిజెపి సోషల్ మీడియా హ్యాండిల్‌పై జరుగుతున్న ఈ అసభ్యకర ప్రచారాన్ని తక్షణమే నిలిపివేయడంతోపాటు కారకులపై తక్షణ చర్యలు తీసుకోవాలని, ఐపిసి 1860, ప్రజాప్రతినిధ్య చట్టం 1951 ప్రకారం చర్యలు చేపట్టాలని కాంగ్రెస్ ప్రతినిధి బృందం డిమాండ్‌చేసింది.

## తమిళనాడు గవర్నర్‌పై సుప్రీం కోర్టు తీవ్ర ఆగ్రహం



**న్యూఢిల్లీ, మార్చి 21:** తమిళనాడు గవర్నర్ ఆర్ఎన్ రవిపై సుప్రీం కోర్టు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. నిర్దోషిగా తేలిన డిఎంకె నాయకుడిని తిరిగి మంత్రివర్గంలో చేర్చుకోవడానికి ఆర్ఎన్ రవి నిరాకరించడంపై సర్వోన్నత న్యాయస్థానం అసహనం వ్యక్తం చేసింది. గవర్నర్ రాజ్యాంగాన్ని అనుసరించకపోతే ప్రభుత్వం ఏం చేస్తుందని కేంద్రాన్ని ప్రశ్నించింది. ఈ మేరకు అటు కేంద్రం, ఇటు ఆర్ఎన్ రవిపై సుప్రీం మండిపడింది. కాగా, జైలు శిక్ష నిలుపుదలతో ఎమ్మెల్యే పదవిని మళ్లీ దక్కించుకున్న డిఎంకె సీనియర్ నేతకే పొన్ముడిని రాష్ట్ర మంత్రి వర్గంలోకి తిరిగి చేర్చుకోవడానికి గవర్నర్ రవి నిరాకరించడంపై సిఎం స్టాలిన్ ప్రభుత్వం సుప్రీం కోర్టును ఆశ్రయించింది. గవర్నర్ చర్య రాజ్యాంగ నైతికతకు విరుద్ధమని పేర్కొంది. ఈ పిటిషన్‌పై సీజేఐ చంద్రచూడ్, జస్టిస్‌లు బీవీ పార్థివా, మనోజ్ కుమార్‌లతో కూడిన త్రిసభ్య ధర్మాసనం గురువారం విచారణ చేపట్టింది. డీఎంకే నేత కే పొన్ముడిని మంత్రిగా నియమించేందుకు గవర్నర్‌కు ఒక రోజు సమయం ఇచ్చింది అత్యున్నత న్యాయస్థానం. కాగా అక్రమాస్తుల కేసులో మద్రాసు హైకోర్టు గత ఏడాది డిసెంబర్‌లో మూడేళ్ల జైలు శిక్ష విధించడంతో ఎమ్మెల్యే, మంత్రి పదవికి పొన్ముడి అనర్హుడైన విషయం తెలిసిందే.

ఆయన ప్రాతినిధ్యం వహించిన తిరుక్కోవూరు అసెంబ్లీ నియోజకవర్గం ఖాళీగా ఉన్నట్లు గెజిట్‌లో కూడా ప్రకటించారు. ఈ పరిస్థితులలో జైలు శిక్షను నిలుపుదల చేస్తూ సుప్రీం కోర్టు గతవారం తీర్పు వెలువరించింది. ఈ పరిణామాల్లో పొన్ముడి మళ్లీ ఎమ్మెల్యే పదవి దక్కింది. అదే సమయంలో ఆయనకు మరోసారి మంత్రి పదవి అప్పగిస్తూ సిఎం స్టాలిన్ నిర్ణయం తీసుకున్నారు. ఇందుకు సంబంధించిన సిఫారసును రాజ్‌భవన్‌కు పంపించారు. అయితే గవర్నర్ ఆర్ఎన్‌రవి ఆమోదం తెలియజేయలేదు. ప్రమాణ స్వీకారం చేయించేందుకు నిరాకరించారు. రాష్ట్ర ప్రభుత్వం సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి బెంచ్‌లో పిటిషన్ దాఖలైంది. గవర్నర్ తీరును అందులో వివరించారు. కోర్టు ఉత్తర్వులను గవర్నర్ తీరును అందులో వివరించారు. కోర్టు ఉత్తర్వులను గవర్నర్ గౌరవించడం లేదని పేర్కొంటూ, పొన్ముడి మంత్రిగా ప్రమాణం స్వీకారం చేయించాలని గవర్నర్‌ను ఆదేశించాలని కోరారు. ఈ పిటిషన్ గురువారం వాయిదా వేయిగా.. గవర్నర్ తీరుపై కోర్టు తీవ్రంగా స్పందించింది.

## సమగ్రసమాచారంతో ఎన్నికల బాండ్ల వివరాలు
### సిఇసికి ఇచ్చామన్న ఎస్బీఐ

**న్యూఢిల్లీ, మార్చి 21:** ఎన్నికల బాండ్ల పూర్తి వివరాలను మొత్తంఎన్నికల సంఘానికి నివేదించినట్లు దిగ్గజబ్యాంకు ఎస్బీఐ సుప్రీం కోర్టులో అఫిడవిట్ దాఖలుచేసింది. బాండ్ కొనుగోలు దారుపేరు, బాండ్‌పై ఉన్న ప్రత్యేక నెంబరు, ఏపార్టీ ఈ బాండ్‌ను సొమ్ముచేసుకున్నదీ, రాజకీయ పార్టీల ఖాతాల చివరి నాలుగు అంకెలు కూడా అందచేసినట్లు తెలిపింది. అలాగే ఎంతమొత్తంమేర బాండ్‌కొనుగోలు చేసారు. బాండ్‌పై ఉన్న నిర్దిష్టమైన విశిష్ట గుర్తింపు సంఖ్యతో సహా వివరాలిచ్చామనిఎస్బీఐ వివరించింది. ఈ వివరాలను ఎన్నికలసంఘం వెంటనే తన వెబ్‌సైట్‌లో అప్‌లోడ్‌చేయాలని కూడా సుప్రీం ధర్మాసనం ఆదేశించింది. బాండ్ల వివరాలపై చీఫ్‌జస్టిస్ చంద్రచూడ్ మాట్లాడుతూ మీకేంకావాలో అడిగితే అది మేం ఇస్తాం అన్నట్లుగా ఉందని, అందువల్ల మీకు ఏమేమికావాలో వివరాలిస్తే బ్యాంకు ఆ వివరాలు అందచేస్తుందని, ఎలాంటి సమాచారాన్ని తొక్కిపెట్టకూడదన్న లక్ష్యంతోనే ఈ పిటిషన్ విచారిస్తున్నట్లు సుప్రీం చీఫ్‌జస్టిస్ డివై చంద్రచూడ్ అన్నారు. అంతకుముందు సోమవారమే సుప్రీంకోర్టు ఎస్బీఐను అన్ని వివరాలను అందచేయాలని గురువారం సాయంత్రం ఐదు గంటల్లోపు ఇవ్వాలని ఆదేశాలు జారీచేసింది. మొదటిసారి ఎస్బీఐ రెండు జాబితాలను ఎన్నికల సంఘానికి నివేదించింది. ఇప్పటికే వాటిని ఎన్నికల సంఘం తన వెబ్‌సైట్‌లో ఉంచింది. మొదటి జాబితాలో దాతల వివరాలు, బాండ్ల డినామినేషన్లు, తేదీలు వంటివి ఇచ్చారు. మరో జాబితాలో రాజకీయపార్టీలు వివరాలు, బాండ్ల డినామినేషన్లు కూడా ఉన్నాయి.



## ఈసారి అమర్‌నాథ్ యాత్ర 45 రోజులే

**న్యూఢిల్లీ, మార్చి 21:** అమర్‌నాథ్ యాత్రకు ప్రభుత్వం తాజాగా టైంటేబుల్ విడుదల చేసింది. మీడియాకు అందిన సమాచారం ప్రకారం ఈసారి భక్తులు సహజసిద్ధంగా ఏర్పడిన మంచు లింగాన్ని 45 రోజులు మాత్రమే దర్శనం చేసుకోగలుగుతారు. అమర్‌నాథ్ యాత్రకు రిజిస్ట్రేషన్ ఏప్రిల్ 15 నుంచి ప్రారంభం కానుంది. ఈ యాత్రలో పాల్గొనేందుకు ప్రభుత్వం పలు షరతులు విధించింది. యాత్ర చేయబోయే ప్రతి ఒక్కరూ శారీరకంగా దృఢంగా ఉండటం తప్పనిసరి, వారు మెడికల్ సర్టిఫికెట్ తీసుకోవడంతో పాటు పలు మార్గదర్శకాలను అనుసరించాల్సి ఉంటుంది. పలు భద్రతా ఏర్పాట్లు చేసిన తరువాతనే ప్రభుత్వం అమర్‌నాథ్ యాత్ర టైంటేబుల్‌ను విడుదల చేసింది.

2024 అమర్‌నాథ్ యాత్ర ఆషాఢ మాసంలోని కృష్ణపక్ష అష్టమి తిథినాడు ప్రారంభం కానుంది. అంటే జూన్ 29వ తేదీ అష్టమి తిథి మధ్యాహ్నం 2.19 గంటలకు ఈ యాత్ర ప్రారంభం కానుంది. ఈ యేడాది అమర్ నాథ్ యాత్ర ఆగస్టు 19తో ముగియనుంది. ప్రతి యేటా లక్షలాది మంది భక్తులు అమర్‌నాథ్ యాత్రకు వెళుతుంటారు.

## భర్తతో కలిసి రైతు బజారుకు కేట్‌మిడిల్టన్
### రూమర్లకు చెక్



**లండన్, మార్చి 21:** మూడు నెలలుగా బ్రిటన్ యువరాణి కేట్‌మిడిల్టన్ బయట ప్రపంచానికి కనిపించకపోవడంతో అనేక ఊహాగానాలు, వదంతులు వ్యాపిస్తున్నాయి. ఈ నేపథ్యంలో రూమర్లకు చెక్‌పెడుతూ తన భర్త, వేల్ యువరాజు విలియమ్‌తో కలిసి కేట్ రైతు బజారుకు వచ్చారు. ఇందుకు సంబంధించిన విడియో ప్రస్తుతం నెట్టింట చక్కర్లు కొడుతోంది. అయితే, ఆమె కేట్ కాదని, అచ్చం ఆమెను పోలిన హైడీ అగన్‌అనే మహిళఅని చాలా మంది అంటున్నారు. కానీ, ఈ వాదనను ఆమె అభిమానులు కొట్టిపారేస్తున్నారు. పక్కాగా ఆవిడ యువరాణేనని, ఈ విషయంలో సందేహం లేదని చెబుతున్నారు. దీంతో ఎవరీ హైడీ అగన్ అనే కొత్త చర్చ మొదలైంది. అగన్ ప్రొఫెషనల్ వెబ్‌సైట్ ప్రకారం.. అచ్చం కేట్ మిడిల్టన్ పోలికలతోఉండే ఆమె యుకెలో ఉంది. కేట్ రూపంలో ఉండటంవల్ల మీడియా ఈవెంట్‌లతో సహా వివిధ మాధ్య మాల్లో కనిపించింది. ఇక, యువరాజు విలియమ్‌తో ఉన్న మహిళ అగన్ అంటూ జరుగుతోన్న ప్రచారంపై ఆమె స్పందిం చారు. ఈ విడియోలో ఉన్నది తాను కాదని, తాను అప్పటికి తరగతి గదిలో పిల్లలకు పాఠాలు బోధిస్తూ ఉన్నానని అన్నారు. ఆ విడియోలో విలియమ్ పక్కన కేట్ ఉన్నారా? అనే దానిపై కొన్ని ఊహాగానాలు. సోషల్ మీడియాలో నా ఫాలోవర్లు అందులో ఉన్నది నేను అనుకుంటున్నారు.. కానీ అదివాస్తవం కాదని నాకుతెలుసు. ఆ సమయంలో నేను క్లాసులో ఉన్నారు.. కాబట్టి అది నేను కాదు.. ఆ విడియో ఉన్నది కేట్ మిడిల్టన్, విలియం అని నేను 100 శాతం నమ్ముతున్నాను' అని అగన్ స్పష్టం చేశారు.

## 'ఎన్నికల తర్వాత మా దేశాలకు రండి'
### మోడీని ఆహ్వానించిన పుతిన్, జెలెన్‌స్కీ

**మాస్కో, మార్చి 21:** రష్యా-ఉక్రెయిన్ వివాదం వీలైనంత త్వరగా, శాంతియుతంగా పరిష్కారం అయ్యేలా జరిగే ప్రయత్నాలకు భారత్ పూర్తి మద్దతునిస్తుందని ప్రధాని నరేంద్రమోడీ పునరుద్ఘాటించారు. ఆ దేశాల అధినేతలు వ్లాదిమిర్ పుతిన్, జెలెన్‌స్కీతో ఫోన్‌లో మాట్లాడారు. ఈ సందర్భంగా మోడీని వారిద్దరూ తమ దేశాలకు ఆహ్వానించినట్లు తెలుస్తోంది. భారత్‌లో లోక్‌సభ ఎన్నికలు పూర్తయిన తర్వాత ప్రధాని మోడీ రష్యా, ఉక్రెయిన్ పర్యటనలు చేపట్టాలని పుతిన్, జెలెన్‌స్కీ కోరినట్లు విశ్వసనీయ వర్గాలు వెల్లడించాయి. ప్రస్తుతం నెలకొన్న యుద్ధ పరిస్థితుల్లో భారత్‌తోనే శాంతిస్థాపన జరుగుతుందని అధినేతలిద్దరూ భావిస్తున్నట్లు పేర్కొన్నాయి. అయితే వారి ఆహ్వానాన్ని మోడీ అంగీకరించారా? లేదా అన్నదానిపై స్పష్టత లేదు. ప్రధాని చివరి సారిగా 2018లో రష్యాలో పర్యటించారు. పుతిన్‌తో మాట్లాడిన మోడీ, వివాద పరిష్కారానికి చర్చలు. దౌత్యపరమైన చర్యలే శరణ్యమని సూచించారు. ఆ తర్వాత జెలెన్‌స్కీతో చర్చించిన ప్రధాని, ఆ దేశానికి మానవతా సహాయాన్ని కొనసాగిస్తుందని భరోసా ఇచ్చారు.



మోడీ ఫోన్‌కాల్‌పై ఉక్రెయిన్ అధ్యక్షుడు స్పందిస్తూ భారత్‌కు ధన్యవాదాలు తెలిపారు. 'మా సార్వభౌమత్వం, ప్రాదేశిక సమగ్రతకు మద్దతిస్తూ శాంతికోసం ప్రయత్నిస్తున్న భారత్‌కు ఎల్లప్పుడూ కృతజ్ఞతతో ఉంటాం. త్వరలో స్విట్జర్లాండ్‌లో జరగబోయే శాంతి సదస్సులో న్యూఢిల్లీ, పాల్గొనడం చాలా ముఖ్యం' అని అన్నారు. గత రెండేళ్లుగా రష్యా, ఉక్రెయిన్ మధ్య యుద్ధం కొనసాగుతున్న విషయం విదితమే. ఈ దాడులు మొదలైన నాటి నుంచి ప్రధాని మోడీ పలుమార్లు ఆ దేశాధినేతలిద్దరితో ఫోన్‌లో మాట్లాడారు. శాంతియుతంగా, దౌత్య పరంగా సమస్యను పరిష్కరించుకోవాలని తెలిపారు. ఆ తర్వాత పుతిన్‌తో భేటీ అయిన మోడీ, ఇది యుద్ధాల శకం కాదని సూచించారు.

## 'ఇప్పుడు చట్టాన్ని ఆపితే గందరగోళమే'
### ఇసిల నియామకంపై స్టేకు 'సుప్రీం' నిరాకరణ

**న్యూఢిల్లీ, మార్చి 21:** లోక్‌సభ ఎన్నికల ముందు ఇసిల నియామకం అంశం చర్చనీయాంశమైన విషయం విదితమే. ఎన్నికల కమిషనర్ల నియామకం కోసం నూతనంగా తీసుకొచ్చిన చట్టాన్ని నిలిపివేయాలని కోరుతూ సుప్రీంకోర్టు పిటిషన్‌లు దాఖలయ్యాయి. దీనిపై విచారణ జరిపిన అత్యున్నత న్యాయస్థానం గురువారం కీలక తీర్పు వెలువరించింది. చట్టంపై స్టే ఇచ్చేందుకు నిరాకరించింది. ఈ దశలో నిలిపివేస్తే అది తీవ్ర గందరగోళానికి దారితీస్తుందని ధర్మాసనం అభిప్రాయపడింది. ఈ సందర్భంగా ఇటీవల ఇసిలుగా బాధ్యతు చేపట్టిన మాజీ ఐఎఎస్ అధికారులు జ్ఞానేశ్ కుమార్, సుఖ్బీర్ సింగ్ నియామకాలను కూడా ధర్మాసనం ప్రస్తావించింది. కొత్తగా నియమితులైన వారిపై ఎలాంటి ఆరోపణలు లేవని పేర్కొంది. 'ఎన్నికల సంఘం స్వతంత్ర సంస్థ. అది పాలనాయంత్రాంగం కింద పనిచేస్తుందని చెప్పకూడదు. ఇసిల నియామకాల కోసం కేంద్రం తీసుకొచ్చిన కొత్త చట్టం తప్పు అని భావించలేం. ఎన్నికలు దగ్గర పడుతున్నాయి. ఈ సమయంలో సమతుల్యత పాటించాల్సిన అవసరం చాలా ముఖ్యం' అని ధర్మాసనం అభిప్రాయపడింది. 2023 చట్టం రూపొందించక ముందు ఎన్నికల కమిషనర్ల నియామక తాత్కాలిక కమిటీలో ప్రధాని, సిజెఐ, లోక్‌సభలో విపక్షనేత సభ్యులుగా ఉన్నారు. కొత్త చట్టం ప్రకారం ఏర్పడిన కమిటీలో సిజెఐ స్థానంలో కేంద్రమంత్రికి చోటు కల్పించారు. దీన్ని సవాల్ చేస్తూ పిటిషన్లు దాఖలయ్యాయి. వీటిపై కేంద్రం అఫిడవిట్ దాఖలు చేసింది. కొత్త చట్టంలో సిజెఐకు చోటు కల్పించకపోవడాన్ని సమర్థించుకుంది. కమిటీలో న్యాయ సభ్యుడు ఉంటేనే ఎన్నికల సంఘం స్వతంత్రంగా వ్యవహరిస్తుందన్న వాదన సరికాదని తెలిపింది.

## మా నేతలను ప్రచారానికి పంపించలేకపోతున్నాం
### రైలు టిక్కెట్‌కు కూడా డబ్బుల్లేవ్: రాహుల్

**న్యూఢిల్లీ, మార్చి 21:** ఎన్నికల ప్రచార సమయంలో మా నేతలను ఎక్కడకూ పంపించలేకపోతున్నాం. విమాన ప్రయాణాలను పక్కన పెట్టాం. కనీసం రైలు టిక్కెట్లు కొనడానికి కూడా తమ వద్ద డబ్బులు లేవని కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ అన్నారు. కాంగ్రెస్ బ్యాంకు ఖాతాల ఫ్రీజ్, ఎన్నికల బాండ్ల అంశాలపై ఆయన మాట్లాడుతూ, తమ పార్టీని దెబ్బతీసేందుకు ప్రధాని మోడీ తీవ్ర చర్యలకు పాల్పడుతున్నారని ఆరోపించారు. ఎన్నికల సమయంలో డబ్బులు లేకపోవడంతో ప్రచారం కూడా చేయలేకపోతున్నట్లు తెలిపారు. తమ పార్టీపై ప్రధాని మోడీ, కేంద్ర హోంమంత్రిత్వ శాఖ నేరపూరిత చర్యకు పాల్పడుతున్నారన్నారు. మా బ్యాంకు ఖాతాలను ఫ్రీజ్ చేశారని ఆగ్రహం వ్యక్తంచేశారు.

ఈ రోజుల్లో బ్యాంకు ఖాతాలు పనిచేయకుంటే పరిస్థితి ఎలా ఉంటుందో అందరికీ తెలిసిందే అన్నారు. తాము ఎలాంటి ట్రాన్సాక్షన్స్ చేయలేని పరిస్థితి ఏర్పడిందన్నారు. తమపార్టీ ఖాతాలను ఫ్రీజ్ చేయడమంటే భారత ప్రజాస్వామ్యాన్ని అడ్డుకోవడమే అన్నారు. దేశంలో 20శాతం మంది ఓటర్లు తమకు మద్దతుగా ఉన్నారని పేర్కొన్నారు. కానీ తాము రెండు రూపాయలు కూడా చెల్లించలేని పరిస్థితుల్లో ఉన్నామని ఆవేదన వ్యక్తం చేశారు.

22-3pg6exHMNWJQE.qxd:22-3pg6exHMNWJQE.qxd 1/1/02 6:11 AM Page 1



# బంగారం కొనాలంటే తస్మాత్ జాగ్రత్త

## పలు దొంగతనాల్లోని ముద్దాయిలు అరెస్టు : కావలి డిఎస్పీ వెంకటరమణ



**కావలి మార్చి 21 ప్రభాతవార్త** నెల్లూరులోని అట్టిక గోల్డ్‌లో బంగారం కొనాలంటే తస్మాత్ జాగ్రత్త అని కావలి డిఎస్పీ వెంకటరమణ తెలిపారు. పలు దొంగతనాల్లోని ముద్దాయిలను కావలి పోలీసులు అరెస్టు చేశారు. ఈ సందర్భంగా కావలి డిఎస్పీ కార్యాలయంలో గురువారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో డిఎస్పీ వెంకటరమణ వివరాలు వెల్లడించారు. కావలికి చెందిన దాడి వెంకటరామన్, కందుకూరి వెంకట తిరుమల నాగరాజు, కొప్పోలు రవిబాబు ఫిర్యాదులను పురస్కరించుకుని దొంగలకోసం పోలీసులు గాలింపు చర్యలు చేపట్టారని తెలిపారు. ఫిర్యాదుదారుల ఇళ్లల్లో దొంగలు దొంగతనాలు చేసి బంగారం దొంగిలించారన్నారు. ఈ దొంగలను 2020 సంవత్సరంలో అరెస్టుచేసి రిమాండ్‌కు పంపడం జరిగిందన్నారు. ఈ దొంగలు దొంగిలించిన బంగారాన్ని ముత్తూట్ గోల్డ్‌లో పెట్టారన్నారు. ఆ నాడు పేపర్‌లో వచ్చిన అట్టిక గోల్డ్ యాడ్ చూసిన దొంగలు నెల్లూరులోని అట్టిక గోల్డ్ మేనేజర్ ఎస్‌కె సల్మాన్ ఖాన్‌ను సంప్రదించారన్నారు. ఎలాంటి బంగారాన్నయినా కొంటామని మా ఓనర్ బాబు ఎలాంటి కోర్టు వివాదాలైనా చూసుకుంటారని అట్టిక గోల్డ్ మేనేజర్ దొంగలకు చెప్పారన్నారు. దీంతో నాయుడుపేట ముత్తూట్‌లో పెట్టిన నగలను అట్టిక గోల్డ్ మేనేజర్ సల్మాన్‌ఖాన్ తొమ్మిది లక్షల యాభైవేలు కట్టి బంగారు నగలను విడిపించారన్నారు. ఆ బంగారాన్ని అట్టిక గోల్డ్‌లో అమ్మి దొంగలకు ఐదలక్షల అరవై తొమ్మిది వేలు ఇచ్చారన్నారు. అట్టిక గోల్డ్ సల్మాన్‌ఖాన్ నిబంధనలకు విరుద్ధంగా బంగారాన్ని అమ్మినందున అతనిని అదుపులోకి తీసుకోవడం జరిగిందని డిఎస్పీ వెంకటరమణ తెలిపారు. అందువల్ల ఈ షాపులో బంగారం కొనాలంటే ప్రజలు జాగ్రత్తలు పాటించాలని డిఎస్పీ తెలిపారు. పలు ఇళ్లల్లో చోరీలకు పాల్పడి బంగారు నగలు దొంగిలించిన వారిని ఆరుమందిని అరెస్టుచేసి కోర్టుకు పంపగా రిమాండ్ ఇచ్చారని డిఎస్పీ తెలిపారు. చిత్తూరు జిల్లా చంద్రగిరి పట్టణానికి చెందిన గుత్తికొండ పవన్‌కుమార్, గోదావరి జిల్లాకు చెందిన జక్కంశెట్టి నాగరాజు, విశాఖపట్నం గాజువాకకు చెందిన గుల్లా నాగశశి, హైదరాబాద్ జీడిమెట్లకు చెందిన మంచం శ్రీనివాసరావు, అనంతపురం జిల్లా ధర్మవరానికి చెందిన మంజుల చంద్రశేఖర్, నెల్లూరు అట్టిక గోల్డ్ కంపెనీ మేనేజర్ సల్మాన్ ఖాన్, బెంగుళూరు అట్టిక గోల్డ్ కంపెనీ మేనేజింగ్ డైరక్టర్‌లను అరెస్టు చేసినట్లు కావలి డిఎస్పీ తెలిపారు. ఈ సమావేశంలో వన్‌టౌన్ సిఐ రాజేష్, కానిస్టేబుళ్లు శ్రీనివాసులురెడ్డి, రవి, శంకర్‌లు పాల్గొన్నారు.

# బౌద్ధమతంలో నైతిక విలువలకు ప్రాధాన్యత

## - తైవాన్‌కు చెందిన ప్రొఫెసర్ క్రిస్టిచాంగ్



**ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం, మార్చి 21,ప్రభాతవార్త :** బౌద్ధమతంలో మానవ జీవన గమనం ఇమిడి ఉంటుందని నైతిక విలువలకు అధిక ప్రాధాన్యత లభిస్తుందని తైవాన్ దేశానికి చెందిన ఆచార్య క్రిస్టీ చాంగ్ అన్నారు. రెండోరోజు జరిగిన అంతర్జాతీయ సదస్సులో ప్రత్యేక పరిశోధనా పత్రాన్ని సమర్పించారు. ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలో బుద్ధిజం విభాగం మూడురోజుల గ్లోబల్ సెమినార్‌లో రెండో రోజు బౌద్ధానికి, విజ్ఞానశాస్త్రం మనో విజ్ఞానశాస్త్రానికి సంబంధించిన అంశాలను వివరించారు .రెండోరోజు 8సెషన్లలో 40కి పైగా పరిశోధనా పత్రాల సమర్పణ జరిగినట్లు సదసు ్స డైరెక్టర్ ఆచార్య ఎల్.ఉదయ్‌కుమార్ తెలిపారు. లావోస్‌లో సంస్కృతి సాంప్రదాయాలకు సంబంధించిన అంశాలను లావోస్ నుంచి వచ్చిన ప్రొఫెసర్ భౌశ్రీ పుటవోయింగ్ వివరించారు. ఐఐటి ముంబై నుంచి వచ్చిన ప్రొఫెసర్ సిడి సెబాస్టియన్ మాట్లాడుతూ మానవ ఆలోచన విధానాలు, భావోద్వేగాలు మొదలైన అంశాలను వివరించి బౌద్ధంలో అన్ని రకాల సమస్యలకు పరిష్కార మార్గాలు ఉంటాయన్నారు. శ్రీలంక నుంచి పాల్గొన్న ఆచార్య అశోక్ ప్రియదర్శన మాట్లాడుతూ శాంతియుత, స్వేచ్ఛాయుత సమాజానికి బౌద్ధం ఏ విధంగా దోహద పడుతుందో అనే విషయాలను వివరించారు. ప్రొఫెసర్ ముక్కామల్ హెచ్ భోగ్య మానవ ఆలోచన విధానాల దృక్పథం, క్షణికాలోచన విధానాల గురించి మాట్లాడారు. ఈ సదస్సులో పలువురు బౌద్ధ పరిశోధకులు, మాంక్స్, నన్‌లు వారి పరిశోధనా వ్యాసాలను విపులంగా వివరించారు.

రెండోరోజు సమావేశంలో రిజిస్ట్రార్ ఆచార్య బి.కరుణ, ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య స్వరూపరాణి, సిడిసి డీన్ ఆచార్య కె.మధుబాబు, సిడిఈ డైరెక్టర్ డాక్టర్ బట్టు నాగరాజు, టూరిజం విభాగాధిపతి ఆచార్య పూర్ణచంద్రరావు, తదతరులు పర్యవేక్షించారు.

# నేడు ఏపి లాసెట్, పిజీ లాసెట్ 2024నోటిఫికేషన్ విడుదల



ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం, మార్చి 21,ప్రభాతవార్త : ఆంధ్రప్రదేశ్‌లో న్యాయశాస్త్ర కోరు ్సల్లో ప్రవేశాలకు రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించనున్న ఏపి లా కామన్ ఎంట్రన్ ్స టెస్ట్, ఏపి పోస్టు గ్రాడ్యుయేషన్ లా కామన్ ఎంట్రన్స్ టెస్ట్ 2024 నోటిఫికేషన్ శుక్రవారం విడుదల చేస్తున్నట్లు లాసెట్ - 2024చైర్మన్ ,ఏఎన్‌యు వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ పి.రాజశేఖర్, కన్వీనర్ ప్రొఫెసర్ బి. సత్య నారాయణ తెలిపారు. గురువారం ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలోని లాసెట్ కార్యాలయంలో జరిగిన మీడియా సమావేశంలో ఈ మేరకు కన్వీనర్ సత్యనారాయణ నోటిఫికేషన్ వివరాలను వెల్లడించారు. 3ఏళ్ళ ఎల్‌ఎల్‌బి కోర్సు, 5ఏళ్ళ ఎల్‌ఎల్‌బి కోర్సు, 2ఏళ్ళ పోస్టు గ్రాడ్యుయేషన్ కోర్సుకు సంబంధించిన నోటిఫికేషన్ ద్వారా ఈనెల 26నుంచి ఆన్‌లైన్ దా ్వరా దరఖాస్తు చేసుకోవచ్చు. ఏప్రిల్ 25వ తేదీలోగా ఎటువంటి అపరాధ రుసుము లేకుండా అభ్యర్థులు దరఖాస్తులు సమర్పించేందుకు అవకాశం కల్పించారు. రూ.500ల అపరాధ రుసుముతో ఏప్రిల్ 26నుంచి మే 3వ తేది వరకు, రూ.1000ల అపరాధ రుసుముతో మే 4నుంచి 11వ తేది వరకు, రూ.2000లు అపరాధ రుసుముతో మే 12 నుంచి 20వ తేది వరకు, రూ.3000లు అపరాధ రుసుముతో మే 21నుంచి 29వ తేది వరకు దరఖాస్తులు సమర్పించుకునే వీలును కలి ్పంచినట్లు పేర్కొన్నారు. సమర్పించిన దరఖాస్తులలో మారు ్పలు చేసుకునేందుకు మే 30నుంచి జూన్ 1వ తేది వరకు అవకాశం ఇస్తున ్నట్లు పేర్కొన్నారు. జూన్ 3వ తేది నుంచి హాల్ టిక్కెట్లు అభ్యర్థులు డౌన్‌లోడ్ చేసుకోవచ్చన్నారు. జూన్ 9న మధ్యాహ్నం 2.30 నుండి సాయంత్రం 4.00 గంటల వరకు రాష్ట్రవ్యాప ్తంగా ఆన్‌లైన్‌లో లాసెట్ పరీక్ష నిర్వహిస్తామని పేర్కొన్నారు. అనంతరం 10వ తేదిన ప్రిలిమినరీకి విడుదల చేస్తామని, 11,12తేదీల్లో ఏదైనా అబ్జెక్షన్స్ ఉంటే సమరి ్పంచేందుకు వీలు కల్పిస్తున్నట్లు పేర్కొ న్నారు. 3ఏళ్ళ ఎల్‌ఎల్‌బి కోర్సుకు 10+2+3, యూజీ కోర్సులు ఉత్తీర్ణత సాధించినవారు, 5ఏళ్ళ ఎల్‌ఎల్‌బి కోర్సుకు ఇంటర్మీడియట్ 10+2కోరు ్స పూర్తిచేసిన వారు అర్హులుగా ఉంటారని పేర్కొన్నారు. అలాగే 2ఏళ్ళ ఎల్‌ఎల్‌ఎమ్ కోర్సుకు, 3ఏళ్ళ ఎల్‌ఎల్‌బి కోర్సుగాని 5ఏళ్ళ ఎల్‌ఎల్‌బి కోరు ్సగాని పూర్తిచేసిన వారు అర్హులుగా పేర్కొన్నారు. లాసెట్ పరీక్షను 120మారు ్కలకు నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. ఎంట్రన్స్ టెస్ట్‌లో 35శాతం మారు ్కలు సాధించిన వారిని అర్హులుగా నిర్ణయించినట్లు పేర్కొన్నారు. లాసెట్ దరఖాస్తులకు సంబందించిన పూర్తి వివరాలను cets.apsche.ap.gov.in వెబ్‌సైట్‌ను సందర్శించాలని, ఏమైనా సందేహాలుంటే లాసెట్ కారా ్యలయంలో ఉదయం 10నుంచి సాయంత్రం 5గంటల వరకు 7993788813., 0863-2346171 నంబర్లలో సంప్రదించవచ్చని కన్వీనర్

# టిడిపి జాతీయ కార్యాలయంలో నారా దేవాన్ష్ పుట్టినరోజు వేడుక

**అమరావతి, మార్చి 21, ప్రభాతవార్త ప్రతినిధి:** టిడిపి జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబునాయుడు మనుమడు, నారా దేవాన్ష్ పుట్టినరోజు వేడుకలను గురువారం టిడిపి జాతీయ కార్యాలయంలో నేతలు ఘనంగా నిర్వ హించారు.. ఈసందర్భంగా బర్త్‌డే కేక్‌ను కట్‌చేశారు. అనంతరం నేతలు మాట్లాడుతూ, దేవాన్ష్ భవిష్యత్‌లో ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. దేవాన్ష్ అంటే చంద్రబాబు నాయుడుకి, బాలకృష్ణకు ఎంతో ఇష్టమన్నారు. ఏటా దేవాన్ష్ పుట్టినరోజు సందర్భంగా నారా లోకేష్ దంపతులు తిరుమలలో అన్నదానం చేయటం అభినందనీయమని పేర్కొన్నారు. కార్యక్రమంలో మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్,

టిడిపి జాతీయ అధికార ప్రతినిది గురజాల మాల్యాద్రి, మాజీ ఎమ్మెల్సీ ఎఎస్ రామకృష్ణ, రాష్ర పార్టీ అధికారప్రతినిధులు నాగూల్ మీరా, పిల్లి మాణిక్యరావు, పాతర్ల రమేష్, టిటిడి బోర్డు మాజీ సభ్యుడు ఏవి రమణ, పార్టీ కేంద్ర కార్యాలయ రెసెప్షన్ ఇన్‌చార్జి హాసన్ బాషా, ఏప రావు, మునిరత్నం నాయుడు, ఉయ్యూరు వెంకటేశ్వరరావు, బొల్లా పిచ్చయ్య, షేక్ సిద్ధా, నాని పాల్గొన్నారు.



# వైఎస్సార్సీ చివరి గడియల్లో డ్రగ్స్‌మాఫియా జాక్ పాట్

## - టిడిపి అధికార ప్రతినిధి నారా లోకేష్ ధ్వజం

**అమరావతి , మార్చి 21, ప్రభాతవార్త ప్రతినిధి:** ఎన్నికలు సమీపిస్తున్న కొద్దీ జగన్ మాఫియా పాపాల పుట్ట ఒక్కొక్కటిగా బద్దలవుతోంది. ఎలాగూ అధికారంలోకి రావటం అసాధ్యమని తేలిపోవటంతో అఖారి గడియల్లో వైసిపి చీకటి మాఫియా జాక్‌పాట్ కొట్టే పనిలో నిమగ్న మయ్యారని టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ పేర్కొన్నారు. విశాఖతీరంలో బ్రెజిల్ నుంచి తరలిస్తున్న 25 వేల కిలోల డ్రగ్స్ పట్టుబడ్డాయన్న సంగతి తనను కలవరానికి గురిచేసిందని లోకేష్ వెల్లడించారు. విశాఖలోని ఓ ప్రైవేట్ కంపెనీ పేరుతో ఈ డ్రగ్స్ దిగుమతి చేసుకున్నాయంటే.. జె.గ్యాంగ్ ఎంత బరితెగిస్తుందో అర్థం చేసుకోవచ్చని తెలిపారు.. ఈ భారీ డ్రగ్స్ మాఫియాకు కేరాఫ్ అడ్రస్ నూటికి నూరుపాళ్లు తాడేపల్లి ప్యాలెస్ అని అన్నారు. గతంలో కాకినాడ పోర్టులో స్వాధీనం చేసుకోగా, దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన విషయం తెలిసిందే అన్నారు.. తాడేపల్లి ప్యాలెస్ కను సన్నల్లోనే డ్రగ్స్, గంజాయి మాఫియాలు చెలరేగిపోతున్నాయని పేర్కొన్నారు. టిడిపి ఎప్పటి నుంచో ఆందోళన చేస్తూ వస్తోందని తెలిపారు.. ఈ చీకటి వ్యవహారాలను బయట పెట్టామన్న అక్కసుతోనే గతంలో వైసిపి మూకలు టిడిపి కేంద్ర కార్యాలయంపై కూడ దాడికి తెగబడ్డాయన్నారు.

# వైభవంగా పల్లకీ ఉత్సవం



స్వామి అమ్మవార్ల పల్లకీసేవలో పాల్గొన్న ఇఒ

**ఇంద్రకీలాద్రి, మార్చి 21, ప్రభాత'వార్త' :** అమ్మలగన్న అమ్మ బెజవాడ దుర్గమ్మను దర్శించుకోటానికి వచ్చే భక్తులకు వేసవి కాలంలో నడకమార్గంలో వేడికి ఇబ్బంది పడకుండా కూలింగ్ పెయింట్ వేశారు. ఆలయ ఇఓ కెఎస్ రామారావు ఆదేశాల మేరకు ఆలయంలో ఈ వేసవికి కావాల్సిన సౌకర్యాల కల్పనను చేశారు. అలాగే కార్పెట్లు కూడా వేశారు. దుర్గమ్మ ఆలయంలో శ్రీ గంగాభవానీ సమేత స్వామి అమ్మవార్లను ముందుగా ముస్తాబు చేసిన పల్లకీలో వైభవంగా మాడ వీధుల్లో ఊరేగించారు. ఇఓ కెఎస్ రామారావు కార్యక్రమంలో పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ఆర్థిక మూలాలపై బిజెపి కుట్రపూరిత దాడి

## భారత ప్రజాస్వామిక వాతావరణం కలుషితంచేస్తున్న పిఎం మోడీ

## రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు మొగిలి సునీతారావు



గురువారం గాంధీభవన్‌లో అఖిల భారత కాంగ్రెస్ పార్టీ బ్యాంకు అకౌంట్లు సీజ్ చేసినందుకు నిరసన వ్యక్తం చేస్తున్న మహిళా కాంగ్రెస్ నాయకులు

**హైదరాబాద్, మార్చి 21,ప్రభాతవార్త:** లోక్‌సభ ఎన్ని కలలో కాంగ్రెస్ ప్రభంజనం సృష్టించ బోతుందని గుర్తించిన భారతీయ జనతా పార్టీ కాంగ్రెస్ బ్యాంకు ఖాతాలను స్తంభింపచేసి ఆర్థిక మూలాలపై కుట్రపూరిత దాడి చేస్తున్నదని రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అధ్యక్షు రాలు మొగిలి సునీతారావు ఆరోపించారు. గురువారం గాంధీభవన్‌లో అఖిల భారత కాంగ్రెస్ బ్యాంకు అకౌంట్లు సీజ్ చేసినందుకు మహిళా కాంగ్రెస్ నాయకులు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మొగిలి సునీత మాట్లాడుతూ నరేంద్రమోడీ రాహుల్‌గాంధీ ప్రధాన మంత్రి కాకుండా అడ్డుకునేందుకు కుట్ర చేస్తున్నారని ఆరోపించారు. భారత్ జోడోయాత్ర, న్యాయ యాత్ర తో ప్రజల్లో వచ్చిన స్పందనచూసి ఓర్వలేక ప్రజలనుంచి వచ్చి విరాళాలను స్థంబింప చేశారని ఆమె ఆరోపించారు.

మా డబ్బులను బలవంతంగా బిజెపి లాక్ చేసిందని ఆమె ఆరోపిం చారు. రాబోయే లోక్‌సభ ఎన్నికలలో ప్రజలలే బిజెపి కి బుద్ధిచెబుతారు. దేశంలో ఎక్కు సీట్లు గెలిపించి రాహుల్‌ను ప్రధాన మంత్రి చేయాలని ప్రజలు కంకణం కట్టుకున్నారని ఆమె అన్నారు. బిజెపి ప్రభుత్వం చిల్లర రాజకీయాలు మాని ఎన్నికలలో నిష్పక్షపాతంగా ప్రచారం చేసుకొని విధానాలు వ్యక్తికరించి ప్రజల నుంచి ఓటు పొందాలని ఆమె సవాల్ చేశారు. ఎలక్టోరోల్ బాండ్ బిజెపి ఎన్నో అక్రమాలు చేసి విదేశాలలో భారత దేశ సమగ్రత దెబ్బతీసేవారి నుంచి కూడా విరాళాలు స్వీకరించిందని ఆమె ఆరోపించారు. తెలంగాణలో రాహుల్ గాంధీ సోనియాగాంధీ ఆశయాలకు అనుగుణంగా ఆపాలన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చేస్తున్నారని మహాలక్ష్మి పథంక ఉచితబస్సుప్రయాణం, అంగన్‌వాడీలకు జీతాలు పెంపు, ఆర్టీసికి జీతాలు పెంపు, ఆశావర్కర్‌ల జీతాల పెంపు , 500 రూపాయల కుసిలెండర్‌లు యువతకుఉద్యోగాలు ఇచ్చారనిఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో శంబుల ఉషాశ్రీ, కవిత, అధిత స్వప్న తదితరలు పాల్గొన్నారు.

# గాడ్‌ఫాదర్‌లు లేకనే మాదిగలకు సీట్లు, పదవులు దక్కడం లేదు

## కాంగ్రెస్, బిఆర్ఎస్ సీట్ల కేటాయింపులో తీవ్ర అన్యాయం

## ఎంఆర్‌పిఎస్ వ్యవస్థాపకుడు మందకృష్ణ మాదిగ



గురువారం ప్రెస్‌క్లబ్‌లో మాట్లాడుతున్న మందకృష్ణ మాదిగ తదితరులు

**హైదరాబాద్, మార్చి 21,ప్రభాతవార్త:** కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీలు మాదిగలకు సీట్లు కేటాయింపులో అన్యాయం చేశాయని ఎంఆర్‌పిఎస్ వ్యవస్థాపకులు మందకృష్ణ మాదిగ అన్నారు. ఈమేరకు గురువారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికల్లో రాజకీయ పార్టీలు మాదిగల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాయన్నారు. కాంగ్రెస్ పార్టీలో మాదిగలకు గాఢ్‌ఫాదర్ లేకనే పదవులు,సీట్లు దక్కడం లేదన్నారు. రాష్ట్రంలో రెడ్డి ముఖ్యమంత్రి ఉంటే ..మాల సామాజిక వర్గం నుంచి డిప్యూటీ సిఎం ఉన్నారు. అలాగే భట్టివిక్రమార్క సోదరుడు మల్లురవి క్యాబినేట్ హోదాలో ఢిల్లీలో ప్రభుత్వ అధికార ప్రతినిధిగా ఉండగా స్పీకర్ గడ్డం ప్రసాద్‌కూడా మాల సామాజికవర్గమేనన్నారు. కానీ 30ఏళ్లుగా పార్టీకి సేవలందిస్తున్న మాదిగ సామాజిక వర్గానికి చెందిన సంపత్‌కుమార్‌కు మాత్రం అవకాశం ఇవ్వడం లేదన్నారు. ఎందుకంటే వారికి గాడ్‌ఫాదర్లు ఉండటం వల్ల సీట్లు ,పదవులు దక్కుతున్నాయన్నారు. కాంగ్రెస్ జాతీయ అధ్యక్షులు, అంతకుమందు పనిచేసిన దామోదర సంజీవయ్య, బి.శంకరానంద్ కూడా మాల సామాజిక వర్గానికి చెందినవారేన్నారు. కావున తెలంగాణలో మాదిగ జనాభా చూడరు తమ నాయకుల సేవలు పరిగణలోకి తీసుకోరన్నారు. నాగర్‌కర్నూల్ పార్లమెంట్ పరిధిలో 85శాతం మాదిగల ఉంటే జాతీయ కార్యదర్శిగా సొంతజిల్లాలో పోటీ చేస్తానంటే సపంత్‌కుమార్‌కు ప్రాధాన్యత ఇవ్వడం లేదని మండిపడ్డారు. ఇదే సమయంలో బిజెపి మాదిగలకు 2సీట్లు కేటాయించిందని ఎడిసిడి వర్గీకరణకు సైతం అనుకూలంగా ఉందన్నారు. కావున తాము బిజెపికి మద్దతిస్తూ గెలిపించడానికి సర్వశక్తుల ప్రయత్నిస్తామన్నారు. బిజెపికి పార్లమెంట్ ఎన్నికల్లో ఓట్లువేసి ,ప్రధాని వమోదదీ, బిజెపి స్టేట్ ఛీఫ్ కిషన్‌రెడ్డి అండగా నిలబడతామని ఆయన పేర్కొన్నారు.

# తెలుగు రాష్ట్రాల్లో 96 శాతం మంది మాంసాహారులే

## స్టాటిక్స్ ఆఫ్ ఇండియా నివేదిక వెల్లడి

**హైదరాబాద్, మార్చి 21, ప్రభాతవార్త:** తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లో 96 శాతం మంది మాంసాహారులు ఉన్నారు. జాతీయ సగటు కంటే 20 శాతం అధికంగా ఉన్నట్లు తేలింది. దేశవ్యాప్తంగా ప్రతీ వంద మందిలో 70 శాతం మంది మాంసాహారంపై మొగ్గు చూపారు. దేశంలోనే లక్షద్వీప్‌లో 100 శాతం మంది మాంసాహారులు కాగా, తర్వాత స్థానంలో కేరళ 98 శాతం, పుదుచ్చేరి 97 శాతం, తమిళనాడు 96.4 శాతం, తెలంగాణ 96 శాతం, ఆంధ్రప్రదేశ్ 96 శాతం మంది మాంసాహారులు ఉండగా, అత్యల్పంగా రాజస్థాన్‌లో 32.4 శాతం మంది ఉన్నారు. స్టాటిక్స్ ఆఫ్ ఇండియా మాంసాహార వినియోగంపై తాజా నివేదికలో వెల్లడించింది. తెలంగాణలో గత ఏడాది కంటే ప్రస్తుత ఏడాది 5 శాతం మాంసాహార వినియోగం పెరిగింది.

కాగా పురుషులతో పోల్చితే మాంసం తినే మహిళల సంఖ్య గణనీయంగా తగ్గుతోందని పేర్కొంది. వారానికి ఒకసారి కూడా తినని మహిళలు 39 శాతం మేర ఉన్నట్లు తేలింది. అదే పురుషులైతే వారానికి ఒకసారైనా తినేవారు 49 శాతం మంది ఉన్నారు.

# సిఎం రేవంత్‌కు కార్పొరేషన్ చైర్మన్‌ల ధన్యవాదాలు

**హైదరాబాద్, మార్చి 21, ప్రభాతవార్త:** కొత్తగా నియామకమైన కార్పొరేషన్ చైర్మన్‌లు గురువారం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని నివాసంలో కలుసుకొని ధన్యవాదాలు తెలిపారు. కార్పొరేషన్ చైర్మన్‌ల జాబితా విడుదల చేసిన తరువాత ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి రాహుల్ న్యాయయాత్ర ముగింపు కోసం ముంబాయికి వెళ్ళి అటునుంచి అటు ఢిల్లీకి వెళ్ళిపోవడంతో కొత్తగా నామినేటెడ్ పదవులు పొందిన వారికి ఆయన అందుబాటులో లేకుండా పోయారు.

గురువారం రాష్ట్రముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని నివాసంలో బిసి ఆర్థిసహకారసంస్థ చైర్మన్ టిపిసిసి ఒబిసి సెల్ చైర్మన్ నూతి శ్రీకాంత్ కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ఆర్‌అండ్‌బి మంత్రి కొమటిరెడ్డి వెంకటరెడ్డి, ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్‌రెడ్డి కూడా అక్కడ ఉన్నారు.

వికలాంగుల పెరిక కుల సంక్షేమం కోసం ముత్తీనేని వీరయ్య కృషిచేయాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కోరారు.

దివ్యాంగుల ఫైనాన్స్ కోఆపరేషన్ చైర్మన్‌గా నియమించినందుకు రేవంత్‌రెడ్డిని ముత్తినేని వీరయ్యకలుసుకొని కృతజ్ఞతలు తెలిపారు. పురగిరి క్షత్రియ పెరిక సామాజిక కార్పొరేషన్ ఏర్పాటు చేయడం గొప్ప అంశమనిఅన్నారు.

కాంగ్రెస్ కార్యకర్తనైన నన్ను అతి చిన్న వయస్సులోనే ఫిషరీస్ కో ఆపరేటివ్ సొసైటీకి చైర్మన్‌గా అవకాశం కల్పించారని మీకు ఎప్పటికి రుణపడి వుంటానని ఫిషరీష్ కోఆపరేటివ్ సొసైటీ ఫెడరేషన్ చైర్మన్ మెట్టుసాయికుమార్ అన్నారు.

ముఖ్యమంత్రిరేవంత్‌రెడ్డిని కలిసి శాలువా కప్పి పుష్పగుచ్ఛం ఇచ్చి ధన్యవాధాలు తెలిపారు.

# సోయం బాపూరావుకు నామినేటెడ్ పోస్టు?

## త్వరలో కేంద్రమంత్రి కిషన్‌రెడ్డితో కలిసి ఢిల్లీకి..

**హైదరాబాద్, మార్చి 21, ప్రభాతవార్త:** బిజెపి సీనియర్ నేత, ఆదిలా బాద్ ఎంపి సోయం బాపూరావు జాతీయ స్థాయిలో నామినేటెడ్ పోస్టు ఇచ్చేందుకు పార్టీ హైకమాండ్ ఆఫర్ ఇచ్చినట్లు సమాచారం. ఈ క్రమంలో సోయం బాపూరావు పార్టీ మారడం విరమిం చుకున్నట్లు సమాచారం. ఈ నేపథ్యంలో కేంద్రమంత్రి కిషన్ రెడ్డితో కలిసి సోయం బాపూరావు ఢిల్లీకి వెళ్లనున్నట్లు సమాచారం. వచ్చే పార్లమెంటు ఎన్నికల్లో ఎంపి సీటును సోయం బాపూరావుకు కాకుండా బిఆర్ఎస్ నుంచి బిజెపిలో చేరిన నగేష్‌కు కేటాయిం చారు. ఈ సందర్భంగా సోయం తీవ్ర అసంతృప్తికి లోనయ్యారు. కాంగ్రెస్ పార్టీలోకి మారుతారన్న ఊహాగానాలు వినిపించాయి. కానీ బిజెపి నేతలు సోయం బుజ్జగించి పార్టీ మారకుండా ఉండేందుకు నామినేటెడ్ పోస్టును ఆఫర్ చేసినట్లు తెలిసింది. ఈ నేపథ్యంలో త్వరలో కిషన్‌రెడ్డితో కలిసి ఢిల్లీ వెళ్లనున్నారు. బిజెపి జాతీయ అధ్యక్షులు నడ్డా, జాతీయ ఆర్గనైజింగ్ సెక్రటరీ సంతో ష్‌ను కలిపిస్తానని కిషన్‌రెడ్డి హామి ఇవ్వడంతో పార్టీ మారే ఆలో చనను విరమించుకున్నట్లు తెలిసింది.

# ఆర్యవైశ్యులకు రాజకీయ ప్రాతినిధ్యం కల్పిస్తాం

గాజువాక ఆర్యవైశ్య ప్రతినిధుల ఆత్మీయ సమావేశంలో మంత్రి అమర్నాథ్ వెల్లడి



11లో



ముఖ్యమంత్రి, పార్టీ అధ్యక్షులు వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు విశాఖపట్నం జిల్లా వైఎస్ఆర్సిపీ పశ్చిమ నియోజకవర్గం పరిశీలకులుగా డా. బి ఆర్ అంబేద్కర్ విశ్వవిద్యాలయం పాలకమండలి సభ్యులు, రాష్ట్ర మహిళా విభాగం ఉపాధ్యక్షురాలు పేడాడ రమణికుమారి నియమితులయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డికి ఉత్తరాంధ్ర రీజనల్ కోఆర్డినేటర్ రాజ్యసభ సభ్యులు వై వి సుబ్బారెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు (విశాఖపట్నం, ప్రభాతవార్త)

# విశాఖలో ఆపరేషన్ గరుడ

షిప్ యార్డ్‌లో భారీగా డ్రగ్స్ పట్టవేత - ఇంటర్ పోల్ సహాయంతో సిబిఐ అండ్ కస్టమ్స్ అధికారుల దాడులు - 25 వేల కిలోల డ్రగ్స్ స్వాధీనం - బ్రెజిల్ నుంచి విశాఖపట్నం పోర్టుకు చేరిన డ్రగ్స్



11లో

# వైసీపీ అసెంబ్లీ నియోజకవర్గ పరిశీలకులు వీరే



8లో

# గెలుపుబాటలో అంతర్గత సమన్వయమే ముఖ్యం

కార్యకర్తలకు అండగా ఉంటానని భరోసా ఇచ్చిన శ్రీభరత్



8లో

# ప్రజాదరణతో కొత్తపల్లి గీతకు అరకు ఎంపీ సీటు అవకాశం?



అరకులోయ, మార్చి 21, ప్రభాతవార్త

ప్రజా సేవ చేపడుతూ, గిరిజన గ్రామాల్లో విస్తృత సేవా కార్యక్రమాలు చేపడుతున్న గీత సొసైటీ వ్యవస్థాపకురాలు కొత్తపల్లి గీతకు భారతీయ జనతా పార్టీ నుంచి అరకు ఎంపీగా పోటీ చేసే అవకాశం లభించనున్నట్లు తెలుస్తోంది. ప్రజా దరణతో అరకు పార్లమెంట్ అభ్యర్థిగా బీజేపీ తరపున పోటీ చేసేందుకు దాదాపుగా మార్గం సుగమం అయినట్లు సమాచారం. 2007లో గీత సొసైటీ ద్వారా సేవా కార్యక్రమాలు చేపట్టిన కొత్తపల్లి గీత ఏజెన్సీ ప్రాంతంలోని గిరిజన గ్రామాల్లో వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి ఉచిత వైద్యమును అందించారు. అలాగే ప్రతి యాడాది సుమారు 100 మంది విద్యార్థులకు విద్యను అందిస్తూ వారి ఉన్నతికి సహకరించారు. అదే విధంగా గిరిజన ప్రాంతంలో సుమారు మిగతా 8లో

ఎన్నికల ప్రచారంపై ఉత్తరాంధ్ర నాయకులతో

# రీజనల్ కో-ఆర్డినేటర్ సుబ్బారెడ్డి కీలక సమావేశం

ఎన్నికల ప్రచారంగా భాగంగా మరోసారి గడపగడపనకు విస్తృతంగా చేపట్టాలని నిర్దేశం



10లో

# ముఖ్యనాయకులు, కార్పొరేటర్లతో వైవీ కీలక సమావేశం



8లో

# కెకె రాజుకి అభినందన వెల్లువ..

అభివృద్ధి ప్రదాత కెకె రాజు గెలుపు తథ్యం



8లో

# 90వ వార్డులో ఇంటింటా ప్రచార కార్యక్రమం నిర్వహించిన ఆడారి





8లో

# తెలుగుదేశం పార్టీ నుంచి వైఎస్సార్సీపీలోకి భారీ చేరికలు

నాయకులు, కార్యకర్తలు 25 కుటుంబాలు సుమారు వంద మంది -సాదరంగా ఆహ్వానించిన ఎమ్మెల్యే కన్నబాబురాజు



8లో

# ఆర్డీవోను కలిసిన మాజీ మంత్రి అయ్యన్నపాత్రుడు



8లో

# జోరుగా కొనసాగుతున్న టీడీపీ నుంచి వైసీపీ పార్టీలోకి చేరికలు

18,19వ వార్డుల నుంచి వంద మంది టీడీపీ మత్స్యకార మహిళలు-పార్టీ కండువ వేసి పార్టీలోకి ఆహ్వానించిన ఎంవివి, జీవీలు



8లో

# వైకాపా నేత దాడి శెట్టి రాజా కార్లపై సిద్ధం స్టిక్కర్లు

గాజువాక ఫ్లయింగ్ స్క్వాడ్ అదుపులో వాహనాలతో పాటు ఇద్దరు వ్యక్తులు



11లో

# అభివృద్ధిపై చర్చకు సిద్ధమా..!

8లో

# పోలింగ్ బూత్‌లకు 200 మీటర్ల దూరంలో పార్టీ కార్యాలయాలు ఉండాలి

ప్రచారాలకు రిటర్నింగ్ ఆఫీసర్ అనుమతులిస్తారు -రౌడీ షీటర్‌ల నుండి ఓటర్లకు బెదిరింపులు వచ్చే అవకాశం ఉందని అదుపు చేస్తున్నాం - సోషల్ మీడియాలో వచ్చే వార్తలపైనా వాచింగ్ ఉంది -పోలీస్ కమిషనర్ డా.రవిశంకర్ అయ్యన్నార్




11లో

# పొట్టి పైడమ్మ దినకర్మలో పాల్గొన్న ఎంవీవీ

నడిరోడ్డుపై గ్రామస్తులతో సహపంక్తి భోజనం.. -కుటుంబ సభ్యులకు రూ.10వేల ఆర్థిక సహాయం -తూర్పు నియోజవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి ఎంవీవీ సత్యనారాయణ



8లో

11లో

వైభవంగా

# ఉపమాక వెంకటేశ్వర స్వామి కళ్యాణం



# ప్రజా ప్రభుత్వం టీడీపీతోనే సాధ్యం : చింతకాయల విజయ్




8లో

## ముఖ్యనాయకులు,కార్పొరేటర్లుతో సమావేశం నిర్వహణ

విశాఖపట్నం, మార్చి 21, ప్రభాతవార్త

విశాఖపట్నం జిల్లా పార్టీ కార్యాలయంలో రాజ్యసభ సభ్యులు ఉత్తరాంధ్ర రీజనల్ కోఆర్డినేటర్ వై వి సుబ్బారెడ్డి అధ్యక్షతలో విశాఖ పార్లమెంట్ పరిధిలోని కార్పొరేటర్లు, ముఖ్యనాయకులతో సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. మంత్రులు బొత్స సత్యనారాయణ, గుడివాడ అమర్నాథ్ పార్లమెంట్ అభ్యర్థి బొత్స ఝాన్సీ లక్ష్మీ, డిప్యూటీ రీజనల్ కోఆర్డినేటర్, ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి, విశాఖ జిల్లా పార్టీ అధ్యక్షులు కోల గురువులు, విశాఖ నగర మేయర్ గొలగాని హరివెంకటకుమారి, శ్రీనివాస్, నియోజకవర్గ సమన్వయకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## తెలుగుదేశం పార్టీ నుంచి వైఎస్సార్సీపీలోకి భారీ చేరికలు

విశాఖపట్నం, మార్చి 21, ప్రభాతవార్త

రాంబిల్లి ఎమ్మెల్యే ఇంటివద్ద కొత్తపట్నం గ్రామం నుంచి తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు 25కుటుంబాలు సుమారు 100మంది శాసనసభ్యులు యు వి రమణమూర్తిరాజు (కన్నబాబు), మాజీ డిసిసిబి చైర్మన్ యు సుకుమార్వర్మ (ఈజ) సమక్షంలో వైసీపీలో చేరారు. సురాడ సూరన్న, సురాడ తాతాలు, ఏకిపల్లి దేవుడు, చెల్లూరి రాజు, పుక్కళ్ళ అప్పారావు, కారే అప్పారావు, వొడిపల్లి సత్యారావు, తదితరులు వోడిపల్లి నాగేష్, వోడిపల్లి గంగరాజు, వోడిపల్లి సత్యారావు, ఇల్లపు, అప్పలరాజు, గణేష్, కదిరి వెంకట్రావు, మేరెడి జగ్గ వోడిపల్లి తాతారావు, శ్రీను గోవిందు, రమణ, ఎలిపల్లి దుర్గయ్య వోడిపల్లి శ్రీనుసరావు తదితరులను వీరందరికీ ఎమ్మెల్యే కండువాలు కప్పి సాదారణంగా పార్టీలోకి ఆహ్వానించారు. మా మత్స్యకార అభివృద్ధి జగనన్నకే సాధ్యమని, నావి ప్యాకేజీల సమస్యపై పూర్తి స్థాయి సహకారాలు అందించి మాపై ఎంటువంటి కేసులో లేకుండా న్యాయబద్ధంగా మాకు రావలసిన ప్యాకేజీలు మాకు ఇప్పించిన ఎమ్మెల్యే కన్నబాబురాజు రానున్న సార్వత్రిక ఎన్నికలలో కష్టపడి పనిచేసి అఖండ మెజార్టీతో గెలిపిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో రాంబిల్లి మండలం ప్రజాప్రతి నిధులు, నాయకులు, కార్యకర్తలు కొత్తపట్నం వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

## గెలుపుబాటలో అంతర్గత సమన్వయమే ముఖ్యం

విశాఖపట్నం, మార్చి 21, ప్రభాతవార్త

సార్వత్రిక ఎన్నికల్లో పార్టీ బావుటా ఎగరేయాలంటే పార్లమెంట్ నియోజకవర్గంలో కార్యకర్తలు మధ్య అంతర్గత సమన్వయం అతిముఖ్యమని తెలుగుదేశం పార్టీ విశాఖ పార్లమెంట్ నియోజకవర్గం ఇన్చార్జి శ్రీభరత్ స్థానిక నాయకులు కార్యకర్తలకు స్పష్టం చేశారు. అన్నిరకాల విషయాలపై కార్యకర్తలకు భరోసా ఇస్తూ ముందుకు సాగుతున్న ఆయను విశాఖ జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయం ఎన్టీఆర్భవన్లో ఉత్తర నియోజకవర్గ పరిధిలోని 24, 25, 26, 42 వార్డుల అధ్యక్షులతో బూత్ బాధ్యులతో గురువారం సమావేశమయ్యారు. వార్డులో పరిస్థితులపై సమీక్షించారు. స్థానికంగా కార్యకర్తలు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకున్నారు. ఈసందర్భంగా కార్యకర్తలు తాము వార్డుల్లో ఎదుర్కొంటున్న సమస్యలను శ్రీభరత్ దృష్టికి తీసుకురాగా వాటి పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. గతంలో మాదిరిగా పరిస్థితులు ఉండవని ఏదైనా సమస్య ఎదురైతే నేరుగా తనను సంప్రదించాలని కార్యకర్తలను కోరారు. పొత్తులో భాగంగా మిత్రపక్షాలకు టికెట్ కేటాయించినా, భాజపా, జనసేన నేతలతో సమన్వయంలోపాలు లేకుండా కూటమి అభ్యర్థిని గెలిపించాలని కోరారు. వార్డులో నేతల పనితీరు ఆధారంగా ప్రాధాన్యత ఉంటుందని తెలిపారు. గతంలో మాదిరి మిత్రపక్ష అభ్యర్థికి పార్టీ స్థానిక నేతల మధ్య విభేదాలు తలెత్తకుండా ఇద్దారు. పార్టీ కార్యక్రమంలో భాగంగా బాబు ష్యూరిటీ భవిష్యత్ గ్యారంటీ పథకాలను ప్రజల్లోకి మరింతగా తీసుకెళ్లాలన్నారు. అధికారం నిలబడకుండా వ్యతిరేకంగా అధికారపార్టీకి సహకరిస్తే తన దృష్టికి తీసుకొస్తే ముందస్తు చర్యలు తీసుకుంటానని చెప్పారు. ఇలాంటి సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని కార్యకర్తలకు దిశ్యానిర్దేశం చేశారు. వార్డుల్లో పోలింగ్ శాతం మరింత పెంచడానికి బలహీనంగా ఉన్నచోట ఓటర్లకు మరింత చేరువ కావాలని విశ్లేషించారు. ఈసమావేశంలో 26వ వార్డు కార్పొరేటర్ ముక్క శ్రావణితో పాటు, వార్డు తెలుగుదేశంపార్టీ అధ్యక్షుడు ముక్కా కిషోర్, 24, 25, 42 వార్డుల అధ్యక్షులు బల్ల బాలకృష్ణ, ఇమ్మడి రమణ, ఎల్లి వెంకటరమణారావు, అక్కిరెడ్డి, జగదీష్, పాటు ఈ వార్డుల్లోకి బోలింగ్ బూత్ ఇన్చార్జిలు పాల్గొన్నారు.

## ప్రజాదరణతో కొత్తపల్లి గీతకు అరకు ఎంపీ సీటు అవకాశం?

7వ పేజీ తరువాయి..

50 వేల బోర్లను ఏర్పాటు చేసి మంచినీటి సదుపాయం కూడా కల్పించారు. ఇలా ప్రజా సేవలో ముందుంటూ, గతంలో పార్లమెంటు ఎంపీగా పనిచేసి అందరి మన్ననలు అందుకున్నారు. వీటన్నింటినీ పరిగణలోకి తీసుకున్న భారతీయ జనతా పార్టీ తమ పార్టీ తరుపున అరకు పార్లమెంట్ అభ్యర్థిగా కొత్తపల్లి గీత పేరును ప్రకటించనున్నట్లు ఆ పార్టీ నాయకులు మాటల ద్వారా తెలుస్తోంది. ఏజెన్సీ ప్రాంతంలో ఆమె చేసిన సేవా కార్యక్రమాలు నేడు టికెట్ ఖరారుకు దోహదపడుతున్నట్లు విశ్వసనీయ సమాచారం. కొత్తపల్లి గీత అరకు ఎంపీ అభ్యర్థిగా బీజేపీ తరఫున పోటీ చేస్తే టీడీపీ, జనసేన మద్దతు దారుల సహకారంతో గెలిచే అవకాశాలు ఉన్నాయని స్థానికులు చెప్పుకుంటున్నారు.

## జోరుగా కొనసాగుతున్న టీడీపీ నుంచి వైసీపీ పార్టీలోకి చేరికలు

విశాఖపట్నం, మార్చి 21, ప్రభాతవార్త

విశాఖ తూర్పు నియోజకవర్గం స్థానిక జీవీఎంసీ 18, 19 వ వార్డుల్లో టీడీపీ మత్స్యకార మహిళా నాయకులు గురువారం లాసన్సబే కాలనీ, విశాఖ తూర్పు నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి ఎంవీవీసత్య నారాయణ, గోపాలపురం పరిశీలకులు గన్నమనేని వెంకటేశ్వరరావులు పాల్గొన్నారు. ఎంవివి సత్యనా రాయణ క్యాంపు కార్యాలయంలో వైసీపీ నాయకులు గంపల వెంకట రామచంద్రరావు, సమక్షంలో సుమారు 100మంది పైగా మహిళలు విశాఖ వైసీపీ పార్టీలో చేరారు. వీరికి పార్లమెంటు సభ్యులు తూర్పు నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి పార్టీ కండువవేసి పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారిని ఎంవివి అభినందించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్రెడ్డి చేస్తున్న సంక్షేమం, అభివృద్ధి చూసి వార్డులో ఉన్న స్థానికులు వైసీపీ పార్టీలోకి రావడం హర్షణీయమని అన్నారు. వైఎస్ జగన్మోహన్రెడ్డిని స్ఫూర్తిగా తీసుకుని మహిళా నాయకులు ఇలా వైసీపీ పార్టీలోకి ముందుకు రావడం చాలా సంతోషం అని అన్నారు. కుల మతాలకు అతీతంగా పార్టీలకు అతీతంగా ఏపీ సీఎం వైఎస్ జగన్మోహన్రెడ్డి అర్హులకు సంక్షేమ పథకాలు అందించారని ఇప్పటికే 18, 19వ వార్డుల్లో కోట్ల రూపాయలు వ్యయంతో ఆలయాలు, అభివృద్ధి సామాజిక భవనాలు అభివృద్ధి చేపట్టామన్నారు. ఈకార్యక్రమంలో గోపాలపురం పరిశీలకులు గన్నమనేని వెంకటేశ్వరరావు, సూరాడ దాసు, వాడమోదుల గణేష్, బెహరా వసంత అధిక సంఖ్యలో పార్టీ శ్రేణులు వివిధ అనుభంద సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## పొట్టి పైడమ్మ దినకర్మలో పాల్గొన్న ఎంవివి

విశాఖపట్నం, మార్చి 21, ప్రభాతవార్త

విశాఖ స్థానిక జీవీఎంసీ 19వ వార్డు పెద్ద జాలరిపేటలో ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన పొట్టి పైడమ్మ (50) ఇటీవల అనారోగ్యంతో మృతి చెందింది. ఈమేరకు పైడమ్మ కుటుంబ సభ్యులను మంగళవారం పార్లమెంటు సభ్యులు తూర్పు నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి ఎంవివి సత్యనారాయణ పరామర్శించి మృతురాలి కుటుంబ సభ్యులకు 10వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. అనంతరం గ్రామస్తులతో కలిసి రోడ్డుపై కూర్చొని సహపంక్తి భోజనం చేశారు. తదనంతరం వారి కుటుంబ సభ్యులకు అండగా ఉంటామని ధైర్యం చెప్పి ఎంవివి సత్యనారాయణ భరోసా ఇచ్చారు. ఈకార్యక్రమంలో వార్డు వైసీపీ ఇన్చార్జి సూరాడ వెంకటలక్ష్మీదాస్ వాడ మోదుల గణేష్, బెహరా వసంత, గ్రామపెద్దలు, వరసన్న, అధిక సంఖ్యలో వైసీపీ పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

## 90వ వార్డులో ఇంటింటా ప్రచార కార్యక్రమం నిర్వహించిన ఆడారి

విశాఖపట్నం, మార్చి 21, ప్రభాతవార్త

విశాఖ పశ్చిమ నియోజకవర్గంలో 90వ వార్డులో రాబోవు ఎన్నికల నేపధ్యంలో ప్రచారకార్యక్రమం నిర్వహించారు. ఈకార్యక్రమంలో పశ్చిమ నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి ఆడారి ఆనంద్కుమార్ గురువారం ఇంటింటా ప్రచార కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన ప్రచారంలో ప్రజలను ఎంపీ అభ్యర్థిగా బొత్స ఝాన్సీకి ఒక ఓటు వేయాలని, తనకు పశ్చిమ ఎమ్మెల్యే అభ్యర్థిగా ఒక ఓటు వేయాలని ఇంటింటా ప్రభుత్వ పథకాలను వివరించారు. తిరిగి మరల రాష్ట్రంలో ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్మోహన్రెడ్డిని తిరిగి ఎన్నుకోవాలని కోరుతూ ముఖ్యమంత్రి చేసిన సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనులు పరిగణలోకి తీసుకోని ఫ్యాన్ గుర్తు పై ఓటు వేసి గెలిపించాలని వినయ పూర్వకంగా ప్రజలను అభ్యర్ధించారు.

## కె కె రాజుకి అభినందన వెల్లువ...

విశాఖపట్నం, మార్చి 21, ప్రభాతవార్త

రాబోవు ఎన్నికల్లో విశాఖ ఉత్తర నియోజకవర్గం నుంచి కె కె రాజు విజయం తధ్యమని పలు సంస్థలు నుంచి, ముస్లిం సంఘము సభ్యులు నుంచి స్థానికుల నుంచి నాయకుల నుంచి అభినందనలు వెలువెత్తుతున్నాయి. ఈ మేరకు వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థిగా కె కె రాజు పేరును ప్రకటించడంతో వివిధ సామాజిక వర్గానికి చెందిన నాయకులు గురువారం విశాఖ ఉత్తర నియోజకవర్గం అభివృద్ధికి కృషి చేసిన కె కె రాజు గెలుపుకి పూర్తిస్థాయిలో శ్రమించి భారీ మెజార్టీతో గెలిపిస్తామని వార్డు కార్పొరేటర్లు డైరెక్టర్స్ సీనియర్ నాయకులు, ముస్లిం గ్రామ కమిటీ సభ్యులు పార్టీ శ్రేణులు అభిమానులు హామీ ఇచ్చారు.

## వైసిపి అసెంబ్లీ నియోజకవర్గ పరిశీలకులు వీరే

జగదాంబ, మార్చి 21, ప్రభాతవార్త

రాష్ట్ర ముఖ్యమంత్రి, పార్టీ అధ్యక్షులు వైయస్.జగన్మోహనరెడ్డి ఆదేశాల మేరకు విశాఖ పట్నం జిల్లాపార్టీ అసెంబ్లీ నియోజకవర్గం పరిశీలకులను నియమించింది. విశాఖ దక్షిణ నియోజకవర్గంకు ద్రోణంరాజు శ్రీవాత్సవ్, విశాఖ ఉత్తరం నియోజకవర్గం చొక్కాకుల వెంకట్రావు, బాణాల శ్రీనివాస్రావు, విశాఖ పశ్చిమ నియోజకవర్గం ఎస్.ఎ.రెహ్మాన్తోపాటు పీలా ఉమారాణి, పేడాదరమణికుమారి, గాజువాక నియోజకవర్గం ఐహెచ్.ఫరూఖీలను నియమించారు, దీంతోపాటు అల్లూరిసీతారామరాజు జిల్లా పార్టీ 'అసెంబ్లీ నియోజకవర్గ పరిశీలకులను నియమించారు. దీనిలో భాగంగా పాడేరుని యోజకవర్గం కె.శ్రీకాంత్రాజు, పీలా వెంకటలక్ష్మి, అరకు నియోజకవర్గం శోభా హైమావతి, జల్లిపల్లి సుభద్రలను అసెంబ్లీ నియోజకవర్గ పరిశీలకులుగా నియమించినట్టు పార్టీ కేంద్ర కార్యాలయం తెలిపింది.

## ఢిల్లీ నుండి కేంద్ర వ్యాధి నిరోధక టీకాల బృందం

పీఎం పాలెం, మార్చి 21, ప్రభాతవార్త



డా.మోనా చోప్రా ఆధ్వర్యంలో 5గురు సభ్యుల బృందం విశాఖపట్నం జిల్లాలో పట్టణ,ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో వ్యాధి నిరోధక టీకాల అమలు తీరు, ఏ విధంగా జరుగుతుందో పర్యవేక్షించి తగు సలహాలు, సూచనలు చేశారు. ఈ బృందం 18న డా.పి.జగదీశ్వరరావు, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి, విశాఖపట్నం వారిని కలిసి తమ పర్యటన వివరాలు తెలిపారు. 21 వరకు కొన్ని పట్టణ, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో ఎఎన్ఎం ఆశా కార్యకర్త వారి, వాక్సినేషన్ అమలు చేయుతీరు, రిపోర్టు, రికార్డులు ఐఈసి మెటీరియల్ మీద అడిగి తెలుసుకుని పలు సలహాలు, సూచనలు చేసిరి. చివరిలో డా.పి.జగదీశ్వర రావు, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి, విశాఖపట్నం వారితో, జిల్లా వ్యాధి నిరోధక టీకాల అధికారి డా.ఎస్.జీవనరాణి వారితో పలు విషయాలపై చర్చించి సలహాలు, సూచనలు చేశారు. జిల్లాలో వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమంపై సంతృప్తి వ్యక్తం చేశారు. డా.పి.జగదీశ్వరరావు వారు మాట్లాడుతూ టీం ఫీడ్ బ్యాక్ పాయింట్స్ తీసుకుని దానిపై వివరణ ఇచ్చారు. బి.నాగేశ్వరరావు, డెమో, మురళీకృష్ణ, ఎస్ఓ, శశిభూషణం, బి.రమేష్, అకౌంట్స్ అధికారి నాగభూషణం, పాల్గొన్నారు.

## ఉపమాక వెంకటేశ్వర స్వామిని దర్శించుకున్న దెందుకూరి

నక్కపల్లి, మార్చి 21, ప్రభాతవార్త



మండలంలోని ఉపమాక వెంకటేశ్వర స్వామి కళ్యాణోత్సవంలో భాగంగా గురువారం మండల పరిషత్ కార్య నిర్వహణ అధికారి పంచాయతీరాజ్ మినిస్ట్రీ రియల్ ఉద్యోగుల సంఘం ఉమ్మడి జిల్లా ప్రధాన కార్యదర్శి దెందుకూరు సీతారామరాజు దర్శించుకున్నారు. ఆలయంలో ప్రధాన అర్చకులు గొట్టుముక్కల ప్రసాద్ ఆచార్యులు ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రసాదాల అందజేశారు. ఆయనతో పాటు దర్శించుకున్న వారిలో నక్కపల్లి పంచాయితీ ఈవో పిఓపి రాజశేఖర్ ఉన్నారు.

## కృష్ణాదేవిపేట గ్రామ ప్రజలకు ఎస్సై సూచనలు

గొలుగొండ, మార్చి 21, ప్రభాతవార్త



కృష్ణాదేవిపేట పోలీసు స్టేషన్ పరిధిలో ఉన్న గ్రామాలు ప్రజలకు ఎస్సైలు కృష్ణారావు, ఉపేంద్ర పలు సూచనలు చేశారు. ఎన్నికల నియమావళి ప్రతి ఒక్కరూ పాటించాలని అన్ని రాజకీయ పార్టీలు ఇందుకు సహకరించాలని కోరారు. ప్రస్తుతం 144 సెక్షన్ అమలులో ఉన్నందున గ్రామాల్లో నాయకులు ప్రజలు విషయాన్ని గమనించి పరస్పర అవగాహనతో మెలగాలన్నారు. అందురు సహకరించాలని గుంపులు గుంపులుగా ప్రదేశంలో ఉండకూడదన్నారు. ఏ రాజకీయ పార్టీ తరుపున ప్రస్తుత నిబంధనల ప్రకారం ప్రచారం చేయకూడదని గొలుగొండ ఎస్ఐ కృష్ణారావు, ఉపేంద్ర హెచ్చరించారు. ఇప్పటికే కొంతమందిపై బైండోవర్ కేసులు నమోదు చేశామని ఎస్ఐలు తెలిపారు. గ్రామాల్లో వివాదాస్పద వ్యాఖ్యలు చేసిన గొడవలకు, రెచ్చగొట్టే మాటలు మాట్లాడిన వెంటనే పోలీసు స్టేషన్కు సమాచారం అందించాలన్నారు. కావున ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున వరకు రాజకీయ నాయకులు ప్రజలు పోలీసులకు సహకరించాలని ఎస్ఐలు అన్నారు. ఎన్నికల కోడ్ ఎవరు అతిక్రమించిన చట్ట ప్రకారం కేసు నమోదు చేస్తామని హెచ్చరించారు.

## ప్రజా ప్రభుత్వం టీడీపీతోనే సాధ్యం : చింతకాయల విజయ్

గొలుగొండ, మార్చి 21, ప్రభాతవార్త

వేధింపుల ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డిని ఇంటికి సాగనంపేందుకు టిడిపి జనసేన కూటమి కృషి చేయాలని రాష్ట్ర టిడిపి ప్రధాన కార్యదర్శి చింతకాయల విజయ్ పిలుపునిచ్చారు. శంఖారావం కార్యక్రమంలో భాగంగా పాకలపాడు పంచాయితీలో పర్యటించారు. అధికారమే లక్ష్యంగా పాటుపడాలన్నారు. ఇంతటి దౌర్భాగ్యమైన పాలనను ప్రజలు ఎప్పుడు చూసి ఉండరని... అభివృద్ధి సంక్షేమానికి పట్టం కట్టేందుకు ప్రజల సిద్ధంగా ఉన్నారని అన్నారు. పాకలపాడు పంచాయతీలో టిడిపి ప్రభుత్వం హయాంలో 12 కోట్ల అభివృద్ధి పనులు చేసినట్లు వివరించారు. అన్ని రంగాల్లోని రాష్ట్రాన్ని అధోగతి పాలు చేశారని, అభివృద్ధి అయితే కానరాకుండా పోయిందని, అప్పులు అయితే కొండలా పెరిగాయని విజయ్ అన్నారు. తెలుగుదేశం పార్టీతో జతకట్టిన జనసైనికులు కూడా కలిసికట్టుగా కృషిచేసి ప్రభుత్వం ఏర్పాటుకు పాటుపడాలన్నారు. జనసేన పార్టీ కన్వీనర్ రాజ్యాంగ సూర్యచంద్రతో కలిసి పంచాయతీల్లో కలియ తిరిగారు. ఇంటింటికి వెళ్లి మద్దతు ఇవ్వాలంటూ ప్రజలను అర్జించారు. కోటమదే విజయం అని చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి ఆయిన వెంటనే సుస్థిరమైన పాలనతో పాటు అభివృద్ధి సంక్షేమం కూడా చెమజోడిగా పరుగులు పెట్టిస్తారని అన్నారు. బీసీలకు ఇచ్చిన మాట ప్రకారం 50 ఏళ్లకే రూ.4వేలు పెన్షన్ ఎప్పటిలాగే, అన్ని వర్గాలకు ఒకటో తారీకున పెన్షన్ ఇచ్చే బాధ్యత ప్రభుత్వానిదే అన్నారు. వైసిపి ప్రభుత్వంలో దోపిడీతోపాటు బెదిరింపు రాజకీయాలు, అక్రమ అరెస్టులు అధికమై ప్రశ్నించే గొంతుపై కత్తి పెట్టే విధంగా పాలను తరిమేద్దాం అన్నారు. మండల పార్టీ అధ్యక్షుడు అడిగేర్ల అప్పలనాయుడు, కొల్లు సత్యనారాయణ, కొల్లు రాంబాబు, మాజీ సర్పంచ్ కామిరెడ్డి రామన్న, గ్రామ పార్టీ అధ్యక్షుడు బొడ్డు సత్యనారాయణతో పాటు స్థానిక పార్టీ ముఖ్య నాయకులతోపాటు ముఖ్య నాయకులు, ఆయా గ్రామాల కార్యకర్తలు, అభిమానులు ప్రజలు పాల్గొన్నారు.

## వైసిపి అభ్యర్థి కంబాల జోగులు విజయానికి కృషి చేయాలి

### భీమ్ సేన ఉత్తరాంధ్ర జిల్లాల ప్రధాన కార్యదర్శి నెలపర్తికి వైసిపి నేత దగ్గుపల్లి వినతి

పాయకరావుపేట, మార్చి 21, ప్రభాతవార్త



త్వరలో జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో పేట అసెంబ్లీ నియోజకవర్గం వైసీపీ అభ్యర్థి కంబాల జోగులు విజయానికి కృషి చేయాలని జిల్లా ప్రచార పబ్లిక్ వింగ్ అధ్యక్షులు దగ్గుపల్లి సాయి బాబా భీమసేన ఉత్తరాంధ్ర జిల్లాల ప్రధాన కార్యదర్శి నెలపర్తి అర్జున్ సహా భీమ్ సేన్ నేతలకు విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు గురు వారం ఆయన వైసీపీ శ్రేణులతో ఉత్తరాంధ్ర జిల్లాల భీమ్ సేన్ ప్రధాన కార్యదర్శి నెలపర్తి అర్జున్ను తన స్వగృహం వద్ద మర్యాదపూర్వకంగా కలిశారు. త్వరలో జరగనున్న జమిలి ఎన్నికల్లో భాగంగా పాయకరావుపేట అసెంబ్లీ నియోజకవర్గ వైఎస్ఆర్సిపి అభ్యర్థి కంబాల జోగులు గెలుపునకు కృషి చేయాలని దళిత నాయకులు, భీమ్ సేన్ ఉత్తరాంధ్ర జిల్లాల ప్రధాన కార్యదర్శి నెలపర్తి అర్జున్ను దగ్గుపల్లి సాయిబాబా కోరారు. వైకాపా నాయకులు కూడా అయిన భీమ్ సేన్ నేత అర్జున్కు దళిత వర్గాల్లో మంచి మద్దతు కలిగి ఉండడంతో పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత పార్టీలో సముచిత స్థానం కల్పిస్తామని జిల్లా ప్రచార పబ్లిక్ వింగ్ అధ్యక్షులు దగ్గుపల్లి సాయిబాబా భరోసా ఇచ్చారు. వైకాపా ఎంఎల్ఎ అభ్యర్థి కంబాల జోగులతో పాటు పార్టీ ముఖ్య నాయకులతో మళ్లీ కలుస్తామని భీమ్ సేన్ నేత నెలపర్తి అర్జున్కు ఈ సందర్భంగా దగ్గుపల్లి సాయిబాబా తెలిపారు. ఈ కార్యక్రమంలో భీమ్ సేన్ నాయకులు అపోస్తులు దానియేలు, బిషప్ దయారత్నం, బండి అనిల్, సువార్తరాజు, పిల్లి ప్రకాష్, రక్షణ ప్రసాదు, పాస్టర్లతో పాటు దళిత శ్రేణులు గారా చంటి, జొన్నకూటి సూరిబాబు, అచ్చియ్య, వేమగిరి లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## పదో తరగతి విద్యార్థులకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించాలి

### గిరిజన విద్యార్థి సంఘం జిల్లా కార్యదర్శి బూడిద మాధవరావు డిమాండ్



పాడేరు, మార్చి21, ప్రభాతవార్త

పదో తరగతి పరీక్షలు రాసేందుకు దూరప్రాంతాలకు వెళ్లే విద్యార్థిని విద్యార్థులకు ఉచితంగా బస్సు సౌకర్యం కల్పించాలని గిరిజన విద్యార్థి సంఘం జిల్లా కార్యదర్శి బూడిద మాధవరావు డిమాండ్ చేశారు. విద్యార్థులకు ఇతర ప్రాంతాలకు వెళ్లడానికి బస్సు ఏర్పాటు చేశారు. కానీ ప్రయాణించడానికి విద్యార్థులు చేతనే డబ్బులు వసూలు చేయడం జరుగుతుందన్నారు. దీనివల్ల విద్యార్థులు తల్లిదండ్రులు డబ్బులు కట్టలేక సతమతమవుతున్నారన్నారు. దీనిని పరిగణలోకి తీసుకొని అధికారులు ఇతర ప్రాంతాలకు వెళ్లే పాడేరు మండలంలో కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం, శ్రీకృష్ణాపురం, రాయ గడ్డ, కందమామిడి, గుత్తుల పొట్టు, పెదబయలు మండలం తురకలవలస, ఆశ్రమ పాఠశాలల నుంచి ప్రయాణిస్తున్న విద్యార్థులకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించాలని గిరిజన విద్యార్థి సంఘం డిమాండ్ చేసింది. లేని యెడల దీనిని తీవ్రత స్థాయిలో ఉద్యమిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో గిరిజన విద్యార్థి సంఘ నాయకులు, అనిల్, కృష్ణ, రామకృష్ణ పాల్గొన్నారు.

## చట్టాలు, హక్కులపై అవగాహన కలిగి ఉండాలి : జడ్జి పి.ప్రదీప

పాడేరు, మార్చి21, ప్రభాతవార్త





పాడేరు ప్రధమ శ్రేణి జ్యూడిషల్ కోర్ట్ జడ్జి పి.ప్రదీప పాడేరు ఏపిటిడబ్ల్యుఆర్ స్కూల్ నందు న్యాయ అవగాహన సదస్సు గురువారం నిర్వహించారు. ముందుగా పాఠశాల ఆవరానని పూర్తిగా పరిశీలించి, ప్రహరీ గోడ నిర్మాణం అసంపూర్తిగా ఉన్నందున, బాలికల పాఠశాల అవడం వలన తగిన టాయిలెట్స్ లేనందున అసహనం వ్యక్తం చేశారు. అలాగే సంబంధిత అధికారులకు మండల న్యాయసేవధికార సంస్థ ద్వారా తెలియ పరిచి తగుచర్యలు తీసుకుంటానని ఆమె అన్నారు. విద్యార్థినులను ఉద్దేశించి చట్టాలు, హక్కులపై అవగాహనా కలిగి ఉండాలని, అలాగే మంచిగా చదువుకుని ఉన్నత మైన స్థానాలకు చేరుకోవాలని తెలుపుతూ, తల్లిదండ్రులు ఆశయాలు నెరవేర్చే దిశగా అడుగులు వెయ్యాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల న్యాయ సేవధికార సంస్థ సభ్యులు తమర్భ ప్రసాద్ నాయుడు, కోర్ట్ సిబ్బంది, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, పాఠశాల సిబ్బంది, విద్యార్థినులు పాల్గొన్నారు.

## ఎన్నికల ప్రక్రియ పూర్తయ్యే వరకు స్పందన రద్దు : జిల్లా కలెక్టర్ ఎం.విజయ సునీత



పాడేరు, మార్చి21, ప్రభాతవార్త

ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలులో ఉన్నందున స్పందన కార్యక్రమాన్ని రద్దు చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ సునీత గురువారం ఒక ప్రకటనలో వెల్లడించారు. ఎన్నికల ప్రక్రియ పూర్తయ్యే వరకు స్పందన కార్యక్రమాన్ని నిర్వహించడం జరగదని చెప్పారు. కాబట్టి అర్జీదారులు శుక్రవారం వినతులు సమర్పించడానికి ఐటిడిఏ కార్యాలయానికి రావద్దని కోరారు. ఎన్నికల ప్రక్రియ పూర్తయిన తర్వాత తిరిగి స్పందన కార్యక్రమాన్ని నిర్వహిస్తామని చెప్పారు. ఈ మార్పును అందరు గమనించాలని కలెక్టర్ కోరారు.

## మాజీ ఎమ్మెల్యే తైనాల ఇంట్లో దొంగతనం

### తైనాల భార్య మెడపై కత్తి పెట్టి బెదిరించి నగదు దోచుకెళ్లిన దుండగులు

విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త

మాజీ ఎమ్మెల్యే,విశాఖ వైసీపీ నేత తైనాల విజయ్ కుమార్ ఇంట్లో గురువారం దొంగతనం జరిగింది. ఎస్.కోట క్యాంపులో ఉన్న తైనాల విజయకుమార్ లేని సమయంలో ఆయన భార్య ఇంట్లోనే ఒక్కరే ఉండడంతో దొంగలు చొరబడ్డారు. ఇంట్లోకి ప్రవేశించి ఆమె మెడపై కత్తి పెట్టి బెదిరించి బీరువాలో నగదును దోచుకువెళ్లారు. దీంతో పాటు కొంత బంగారాన్ని కూడా పట్టుకెళ్ళినట్టు సమాచారం. దీంతో పోలీసులకు ఫిర్యాదు చేశారు. డీసీపీ క్రైమ్స్ నాగరత్నం, డీసీపీ-1 మణికంఠ ఘటనా స్థలానికి చేరుకొన్నారు. నేరం జరిగిన తీరును తెలుసుకున్నారు. ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేసి రంగంలోకి దించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలుకు సహకరించండి

### సభలు, సమావేశాలు, ర్యాలీలు, వాహనాలకు అనుమతులు పొందండి

### -రాజకీయ పార్టీల ప్రతినిధుల సమావేశంలో కలెక్టర్ విజయ సునీత

పాడేరు,మార్చి21,ప్రభాతవార్త



ఈ నెల 16వ తేదీ నుండి ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలులోకి వచ్చినందున ఎన్నికల ప్రవర్తనా నియామావళి అమలుకు అన్ని రాజకీయ పార్టీలు సహకరించాలని జిల్లా కలెక్టర్ ఎం. విజయ సునీత రాజకీయ పార్టీల ప్రతినిధులకు విజ్ఞప్తి చేశారు. గురువారం కలెక్టరేట్ మినీ కాన్ఫరెన్స్ హాలులో జరిగిన సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ, ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలులోకి వచ్చిన 24గం.లు, 48గం.లు, 72గం.లో తొలగించవలసినవి తొలగించి ఎన్నికల కమిషన్కు నివేదించటం జరిగిందన్నారు. వ్యక్తిగత దూషణలకు, మతపరమైన కార్యకలాపాలకు దూరంగా వుండాలని సూచించారు. బహిరంగ సమావేశాలకు సింగల్ విండో ద్వారా అనుమతులు పొందాలన్నారు. అన్ని ప్రదేశాలలో వీడియో చిత్రీకరణ జరుగుతున్నందున అందరూ జాగ్రత్తగా ఉండాలని సూచించారు. ప్రకృతి వైపరీత్యాలలో పునరావాస చర్యలు చేపట్టవచ్చిని తెలిపారు. బహిరంగ సమావేశాలు, ర్యాలీలు జరిపినప్పుడు స్థానిక పోలీసులకు లొకేషన్, సమయం తెలియజేస్తూ అనుమతులు పొందాలన్నారు. అటువంటి సమయంలో ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా చూడాలన్నారు. ఓటర్లను ప్రభావితం చేసే విధులు నిర్వర్తించ రాదనీ తెలిపారు. ఎన్నికల ప్రచారానికి మతపరమైన కేంద్రాలు వినియోగించరాదన్నారు. ఏప్రిల్ 18 న ఎన్నికల నోటిఫికేషన్ ఫారం-1 ద్వారా జారీ చేయడం జరుగుతుందని, అందులోనే నామినేషన్లు వేసే తేదీలు, సమయం, స్థలం ప్రకటించడం జరుగుతుందన్నారు. నామినేషన్ పత్రాలు దాఖలు చేసే సమయంలో పత్రాలు జాగ్రత్తగా పరిశీలించుకోవాలని, లేకుంటే తిరస్కరణకు గురి అయ్యే అవకాశం ఉందన్నారు. అవసరమైతే అక్కడ ఏర్పాటు చేసిన హెల్ప్ డెస్క్ సహాయం తీసుకోవాలన్నారు. ఎన్నికల కమిషన్ ప్రకటన మేరకు ఏప్రిల్ 18 నుండి 25 వరకు నామినేషన్లు స్వీకరణ, 26న పరిశీలన, 29 వరకు విత్ డ్రాయల్, మే 13 న పోలింగ్, జూన్ 4న కౌంటింగ్ ఉంటాయన్నారు. పార్లమెంటుకు పోటీ చేసే అభ్యర్థులు రూ.25 వేలు, శాశన సభకు పోటీ చేసే అభ్యర్థులు రూ.10 వేలు సెక్యూరిటీ డిపాజిట్ చెల్లించాలని, ఎస్సి, ఎస్టీ అభ్యర్థులు అందులో 50 శాతం చెల్లిస్తే సరిపోతుందని వివరించారు. ఎంపి అభ్యర్థులు ఫారం 2ఎ, ఎంఎల్ఎ అభ్యర్థులు ఫారం-2బిలలో నామినేషన్ దాఖలు చేయాలన్నారు. ప్రతి అభ్యర్థి కొత్తగా బ్యాంకు ఖాతా తెరవాలన్నారు. నామినేషన్ తేదీలలో పబ్లిక్ హోలీ డేస్ మినహా మిగిలిన తేదీలలో ఉదయం 11 నుండి మధ్యాహ్నం 3గం.ల మధ్య స్వీకరించడం జరుగుతుందన్నారు. గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల అభ్యర్థులకు ఒకరు, గుర్తింపు పొందని అభ్యర్థులకు పది మంది ప్రతిపాదించాలన్నారు. అనంతరం ఎంసిసి, సివిజిల్, ఎంసిఎంసి గురించి, నామినేషన్ గురించి, సువిధ యాప్ గురించి కలెక్టర్, సంబంధిత అధికారులు వివరించారు. ఈ సమావేశంలో డిఆర్ఓ బి.పద్మావతి, ప్రత్యేక ఉప కలెక్టర్ పి.అంబేద్కర్, ట్రాన్స్పోర్ట్ అధికారి లీలా ప్రసాద్, ఆర్ అండ్ బి ఇఇ బాలసుందర బాబు, డ్వామ పిడి ఎం.శివయ్య, మీడియా నోడల్ అధికారి పి.గోవింద రాజులు, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, పాల్గొన్నారు.



## అభివృద్ధిపై చర్చకు సిద్ధమా..!

### జనసేన నాయకులకు వైఎస్సార్సీపీ సవాల్-97వ వార్డులోనే రూ. 13కోట్లతో అభివృద్ధి పనులు-వైఎస్సార్సీపీ వార్డు ఇన్చార్జి మెంటి మహేష్

విశాఖపట్నం, మార్చి 21,ప్రభాతవార్త


వైఎస్సా రసీపీ ప్రభుత్వ హయాంలో పెందుర్తి అర్బన్ ప్రాంతం గతంలో ఎన్నడూ లేని విధంగా అభివృద్ధి చెందిందని వైఎస్సార్సీపీ 97వ వార్డు ఇన్చార్జి మెంటి మహేష్ అన్నారు. అభివృద్ధి గురించి తప్పుడు కూతలు కూస్తున్న జనసేన నాయకులు దీనిపై చర్చకు సిద్ధమా అని సవాల్ విసిరారు. సుజాతనగర్లో ఆయన బుధవారం విలేకరుల సమావేశంలో మాట్లాడారు. దూడేళ్లలోనే 97వ వార్డు పరిధిలో దాదాపురూ. 13కోట్ల నిధులతో 61పనులు జరిగాయన్నారు. ఎన్నో ఏళ్లగా పెండింగ్లో ఉన్న సుజాతనగర్ పులగానిపాలెం రోడ్డును వైఎస్సార్సీపీ ప్రభుత్వమే పూర్తి చేసిందని చెప్పారు. ఇక్కడ జరిగిన అభివృద్ధి జనసేన నాయకులకు కనిపించలేదా అని ప్రశ్నించారు. ఎన్నికల్లో అదీప్రాజ్ అఖండ మెజారిటీతో విజయం సాధిస్తారని మహేష్ పేర్కొన్నారు. పార్టీ నాయకులు కిల్లి దేముడు కిల్లి అప్పారావు నరవ బంగారునాయుడు, రాంబాబు మండా గౌరి, మాధవి, రజని తదితరులు పాల్గొన్నారు.

## ఆర్డీవోను కలిసిన మాజీ మంత్రి అయ్యన్నపాత్రుడు

నర్సీపట్నం, మార్చి 21,ప్రభాతవార్త

నర్సీపట్నం నియోజవర్గ రిటర్నింగ్ అధికారి, ఆర్డీవో హెచ్ వీ.జయరాంను మాజీ మంత్రి చింతకాయల అయ్యన్నపాత్రుడు గురువారం కలిశారు. ఈ సందర్భంగా అయ్యన్న మాట్లాడుతూ ఎన్నికల కమిషన్ నోటిఫికేషన్ విడుదల చేయడం జరిగిందని, అందులో భాగంగా ఎలక్షన్ కమిషన్ కొన్ని కొత్త రూల్స్ ఇచ్చారని, వాటిని అన్ని పార్టీల వారికి ఇవ్వాలన్నారు. టిడ్కో ఇళ్లకు పార్టీ రంగులు వేసారని వాటిని వెంటనే తొలగించాలని ఆయన డిమాండ్ చేశారు. అలాగే ఎలక్షన్ కమిషన్ గతంలోని మైక్ ఫర్మిషన్ 30 రోజులకు ఒకసారి ఇచ్చేవారని, ఇప్పుడు పర్మిషన్ ఏ రోజుకు ఆరోజు తీసుకోవాలంటున్నారని, దాన్ని ఎలక్షన్ కమిషన్ దృష్టికి తీసుకెళ్లి, 30 రోజులకు ఇచ్చే విధంగా చూడాలని కోరారు. అలాగే ప్రతి గ్రామంలోకి వెళ్ళినప్పుడు అక్కడ లోకల్ పోలీస్ వారికి పర్మిషన్ కొరకు అప్లై చేస్తే సరిపోతుందని, దాన్ని నేడు ఆర్డీవోకి, జిల్లా ఎస్పీకి పర్మిషన్ కోసం అప్లై చేయాలంటున్నారని, అది కూడా ఎలక్షన్ కమిషన్ దృష్టికి తీసుకెళ్లి సరి చేయాలని ఆయన కోరారు. వాలంటీర్స్ కొంతమంది ఇంకా ఎలక్షన్ విధులు పాల్గొంటున్నారని, పార్టీకి ఓటేయాలని కోరుతున్నారని, అటువంటి వారు ప్రచారం చేసేటప్పుడు వీడియోలు, ఫోటోలు సంబంధిత అధికారులకు ఇవ్వడం జరుగుతుందని వారిని వెంటనే ఉద్యోగం నుండి సస్పెండ్ చేయాలని ఆయన కోరారు.

## నర్సీపట్నం నియోజకవర్గం రిటైనింగ్ అధికారి ఆర్డిఓ జయరాం సమీక్ష సమావేశం




నర్సీపట్నం, మార్చి 21, ప్రభాతవార్త

అనకాపల్లి జిల్లా నర్సీపట్నం నియోజవర్గం నర్సీపట్నం రెవెన్యూ డివిజనల్ అధికారి కార్యాలయంలో ఈరోజు నర్సీపట్నం నియోజకవర్గం 4 మండలాల ఎంపీడీవోలు పోలీసు వారు వీడియోగ్రఫీ ఫోటోగ్రఫీ ఎలక్షన్ మోడ్ ఆఫ్ కాంటాక్ట్ కమిటీతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రవి పఠాన్ శెట్టి ఆదేశాల మేరకు సమావేశం ఏర్పాటు చేసి మోడల్ ఆఫ్ కండక్టర్ పక్కాగా అమలు చేసే విధంగా ఏ విధమైన చర్యలు తీసుకోవాలన్న దానిపై ఆర్డిఓ వివరించడం జరిగింది. అంతేకాకుండా ఫ్లయింగ్ స్వెడ్లు 9 నియోజకవర్గంలో పని చేస్తాయని ఈ సందర్భంగా అన్నారు.

## పాఠశాలల్లో ఎనర్జీ క్లబ్లు ఏర్పాటు : మండల విద్యాశాఖాధికారి కె.నరేష్

నక్కపల్లి, మార్చి 21, ప్రభాతవార్త



మండలంలో పలు ఉన్నతపాఠశాలల్లో ఎనర్జీ క్లబ్లు ఏర్పాటు చేయడం జరిగిందని స్థానిక మండల విద్యాశాఖాధికారి కె.నరేష్ అన్నారు. మందుగా ఈ క్లబ్ల వలన కలిగే ఉపయోగాలను ఉపాధ్యాయులు విద్యార్థులకు అవగాహన కలిగించారు. అనంతరం విద్యార్థులకు వ్యాసరచన, వక్తృత్వం, చిత్రలేఖనం వంటి పోటీలను నిర్వహించారు. మండల విద్యాశాఖాధికారి కె.నరేష్ మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ కోసం కృషిచేయాలని, శక్తి, పొదుపుపై అవగాహన కలిగి ఉండాలని అన్నారు. నూతనంగా ఏర్పడిన క్లబ్ ద్వారా క్విజ్, శక్తి పొదుపుపై పోస్టర్లను తయారు చేయడం, నినాదాలను తయారు చేసి ప్రదర్శించడం, చిత్రాలను గీయడం, సృజ నాత్మకతను జోడిస్తూ తమ జ్ఞానాన్ని మరింత విస్తృత పరచుకోవడం వంటివి ఈ క్లబ్ ప్రధాన ఉద్దేశ్యాలని ఆయన అన్నారు. శక్తి పొదుపు ఆవశ్యకతను గురించి వారి జ్ఞానం, సమాచారాన్ని స్నేహితులు ద్వారా సమాజానికి అందించబడేలా ప్రోత్సహించబడాలని అన్నారు. సమాజంలో నీటిసంరక్షణ తదితర సమ కాలీన అంశాలపై దృష్టి సారించి నీటిని పొదుపుచేయడంపై అవగాహన కల్పించడం, విద్యుత్ను ఆదా చేయడంపై అవగాహన కల్పించడం, వాతావరణంలో మార్పులు, గ్లోబల్ వార్మింగ్ కారణంగా కరువు సంభవించడం వంటి సమస్యలకు పరిష్కారాలను అన్వేషించడం ఈ ఎనర్జీ క్లబ్ ముఖ్య ఉద్దేశ్యంగా ఆయన పేర్కొన్నారు.

# గీతంలో సాంకేతిక యువజనోత్సవం ప్రారంభం



విశాఖపట్నం, మార్చి 21, ప్రభాతవార్త

గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం స్కూల్ ఆఫ్ టెక్నాలజీ ఎలక్ట్రికల్ ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజనీర్సి (ఐఈటీఇ) సంయుక్త నిర్వహణలో జాతీయ స్థాయి సాంకేతిక యువజనోత్సవం ఐస్వేర్ ఆర్-2024 గురువారం ప్రారంభమైంది. ప్రముఖ సైటిఫ్ట్ ఎఫ్ ఎన్ఎస్‌టిఎల్ వివేక్‌శర్మ ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులకు దిశా నిర్దేశం చేశారు. ఇంజనీరింగ్ విద్యార్థులు సమకాలీన సాంకేతిక మార్పులపై అవగాహన పెంచుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఎమ్ రాఘవచేతన్, గీతం స్కూల్ ఆఫ్ టెన్నాలజీ డైరెక్టర్ ప్రొఫెసర్ కె నాగేంద్రప్రసాద్, ఇఇసిఇ విభాగం అధిపతి ప్రొఫెసర్ పి భరణిచంద్రకుమార్ ఐ స్క్వేర్ ఆర్ కన్వీనర్ సెవెన్త్ లైన్, ఫ్యాకల్టీ సలహాదారులు డాక్టర్ పి రాజు, ఎన్ వి ఎస్ వి విజయకుమార్,డాక్టర ఎస్ శారదారాణి, తదితరులు పాల్గొన్నారు. సాంకేతిక యువజన్సోతవలో భాగంగా విద్యార్థులు రూపొందించిన పలు ఇంజనీరింగ్ ప్రాజెక్టులను ప్రదర్శించారు,నూతన సాంకేతిక అంశాలపై వర్క్‌షాప్‌లతో పాటు నిపుణులు ప్రసంగాలు పేపర్ ప్రెజింటేషన్ టెక్‌ఎక్స్‌పో అర్ట్‌ఎక్స్‌పో, రోబోరేస్ నిర్వహిస్తున్నట్లు కార్యక్రమం కోఆర్డినేటర్లు తెలిపారు.

# ఓటు యువత చేతిలో ఉన్న ఏకైక ఆయుధం

## గీతం అధ్యక్షుడు ఎమ్ శ్రీభరత్




విశాఖపట్నం, మార్చి 21, ప్రభాతవార్త

యువతరం తమ భవిష్యత్తును దేశ ప్రగతికి సంబంధించిన ఆకాంక్షలను నిర్దేశించాలంటే ఓటు హక్కును ఉపయోగించుకోవాలని ముఖ్యంగా ఓటు అనే ఆయుధాన్ని బాధ్యతతో రానున్న ఎన్నికలలో ఓటింగ్‌లో పాల్గొనడం ద్వారా వినియోగించుకోవాలని గీతం అధ్యక్షుడు ఎమ్ శ్రీభరత్ పిలుపునిచ్చారు భారత పరిశ్రమల సమాఖ్య అనుబంధ విభాగం యంగ్ ఇండియన్స్ గురువారం గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయంలో నిర్వహించిన యువ ఓటర్ల అవగాహన కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. 18సంవత్సరాలు పూర్తి చేసిన ప్రతి ఒక్కరు ఓటరుగా పేరు నమోదు చేసుకోవాలని విధిగా ఎన్నికల ప్రక్రియ లో పాల్గొనాలని ఆయన సూచించారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటరుగా యువత తమ వంతు భాధ్యతను గుర్తెరిగి తమ అకాంక్షలను నెరవేర్చే నాయకులను అధికారంలోకి తీసుకురావవచ్చునని ఆయన పేర్కొన్నారు. వివిధ కారణాలను చూపి ఓటు హక్కును వినియోగించుకోకపోవడం ఓటింగ్‌కు దూరంగా ఉండటం సరికాదన్నారు. ఈసందర్బంగా ఆయన రాష్ట్రంలో కేంద్రంలో చట్టసభలు వాటికి గల అధికారులను కొత్త ఓటర్లకు వివరించారు. 2024 సంవత్సరంలో యువత భాగస్వామ్యంతో ఎన్నికలు స్వేచ్ఛగా నిష్పక్షపాతంగా జరగగలవన్న ఆకాంక్షను వ్యక్తం చేశారు. యంగ్ ఇండియన్స్ప్రతినిధి ఉప్పల పాటి రాణా మాట్లాడుతూ దేశంలో అధిక శాతం మంది ఓటింగ్ కు దూరంగా ఉండటం ఆందోళన కలిగిసోత ఒదన్నారు. ఎన్నికల ప్రక్రియలో పాల్గొనే ఆధికారులు వందలాది కిలోమీటర్లు ప్రయాణించి ఉదయం నుంచి సాయంత్రం వరకు పోలింగ్ బూత్‌లలో ఉంటున్నారని పక్కనే ఉండే వారికి మాత్రం ఓటు వేసే తీరిక లేకపోవడం విచారకరం అన్నారు. రానున్న సంవత్సరాలలో తమ భవిష్యత్తును ఎలా నడిపించాలో యువతరం నిర్దేశించాలని అందుకు ఓటరుగా నమోదు చేసుకొని రాజ్యాంగం కల్పించిన హక్కును ఉపయోగించుకోవాలని కోరారు. ఈకార్యక్రమంలో సిఐఐ యంగ్ ఇండియన్స్ ప్రతినిధులు సంజన, సుమీధ్, నివేధిత అదర్వ రోహిత్ గీతం ప్రొవైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ వై. గౌతమ్‌రావు విద్యార్థి వ్యవహారాల డీన్ ప్రొఫెసర్ బాలాకుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఈఎస్ఏఎఫ్ఎస్ ఎఫ్ బ్యాంక్ కేర్ హెల్త్ ఇన్సూరెన్స్ ఎంఓయు

విశాఖపట్నం, మార్చి 21, ప్రభాతవార్త




ఈఎస్ఏఎఫ్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ కేర్ హెల ఇన్సూరెన్స్ ఈరోజు కార్పొరేట్ ఏజెన్సీ ఒప్పందాన్ని కుదుర్చుకోవడం ద్వారా వినియోగదారులకు విస్తృత శ్రేణిలో ఆర్థిక పరిష్కారాలను అందించాలనే లక్ష్యం దిశగా ఒక ముఖ్యమైన ముందడుగు వేశా యి ఈ ఒప్పందం తమ ఉత్పత్తిశ్రేణిని విస్తరించడానికి బ్యాంకింగ్ లేని తగినం తగా సేవలు అందుబాటులో లేని వారికి ఆర్థిక స్థిరత్వాన్ని నిర్ధారించాలనే నిబద్ధతను ఈఎస్ఏఎఫ్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ నొక్కి చెబుతుందని స్మాల్ బ్యాంక్ ఎండి కె పాల్ థామస్, కేర్ హెల్త్ ఇన్సూరెన్స్ ఎండి అనూజ్ గులాటి అన్నారు.ఈ భాగస్వామ్యం ద్వారా ఈఎస్ఏఎఫ్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ కేర్ హెల్త్ ఇన్సూరెన్స్ యొక్క ప్రత్యేకమైన వినూతన్నమైన ఆరోగ్య బీమా పరిష్కారాలను తమ విస్తృత కస్టమర్ నెట్‌వర్క్‌కు అందుబాటులో కి తీసికువస్తుందన్నారు. ఈ ఉత్పత్తులు ఫైనాన్స్ బ్యాంక్ ఖాతాదారులకు చెందిన రిటైల్ ,గ్రూప్ విభాగాల అవసరాలు రెండింటిని తీరుస్తాయి ఈ భాగస్వామ్యం బ్యాంక్ కస్టమర్ లకు వారి ఆరోగ్య భీమా అవసరాల కోసం సమగ్ర పరిష్కారాన్ని అందిస్తుందన్నారు.

# డిఎస్‌సి పరీక్షలను వాయిదా వేసేందుకు తగు చర్యలు తీసుకోవాలి

## ఉత్తరాంధ్ర రాష్ట్రీయి సమితి డిమాండ్

విశాఖపట్నం, మార్చి 21, ప్రభాతవార్త



గత అయిదేళ్లలో డిఎస్‌సి నిర్వహించని ప్రభుత్వం ఎన్నికలు సమీపిస్తున్నందున అర్థాంతరంగా డిఎస్‌సి నియామక పరీక్షలు నిర్వహించేందుకు సిద్ధమైంది దాదాపు 10లక్షల మంది అభ్యర్ధులు డిఎస్‌సి కి దరఖాస్తులు చేసియున్నారని ఉత్తరాంధ్ర రాష్ట్రీయ సమితి సభ్యులు,అధ్యక్షులు రాజుగౌడ్ యాత అన్నారు. గురువారం ఒకసమావేశంలో ఆయ న మాట్లాడుతూ రాష్ట్రంలో వేలాది మంది సెకండరీ గ్రేడ్ టీచర్స్ కూడా డిఎస్‌సి దరఖాస్తు చేసియున్నారు.పరీక్షలను మార్చి 31వ తేదీ నుంచి ఏప్రియల్ 30వ తేదీ వరకు ఆన్‌లైన్‌లో జరపాలని పాఠ శాల విద్యాశాఖ నిర్ణయించింది. ప్రస్తుతం రాష్ట్రంలో సార్వత్రిక ఎన్నికలు వాతావరణం నెలకొంది దీని కితోడు 10వ తరగతి స్పాట్ వ్యాల్యుయేషన్ ప్రక్రియ కూడా జరగనుంది.ఈ పరిస్థితుల్లో ఉపాధ్యాయ అభ్యర్ధులు డిఎస్‌సి పరీక్షలకుస్దిమయ్యేందుకు తగు సమయం లేకపోయింది ఈనేపథ్యంలో ఉపాధ్యా యులు ఎన్నికల విధులతోపాటు 10వ తరగతి స్పాట్ వ్యాల్యుషయేషన్ లో కూడా పాల్గొనాల్సి రావ దం,అదే సమ యంలో పాఠశాల విద్యాశాఖ డిఎస్‌సి పరీక్షలు నిర్వహిస్తుండడంతో ఒత్తిడి ఎక్కువైంద న్నారు.అందువల్ల సార్వత్రిక ఎన్నికల ప్రక్రియ పూర్తయ్యేవరకు డిఎస్‌సి పరీక్షలను వాయిదా వేసి సార్వ త్రిక ఎన్నికలు ప్రక్రియ పూర్తయిన తదుపరి నిర్వహించేలా తక్షణ చర్యలు చేపట్టవలసిందింగా ఉత్తరాంధ్ర రాష్ట్రీయ సమితి కార్యాలయంలో ఉత్తరాంధ్ర రాష్ట్రీయ సమితి అధ్యక్షుడు రాజుగౌడ్ యాత తెలిపారు.

# అభివృద్ధి జరగాలంటే పాల్‌ను గెలిపించుకోవాలి

జగదాంబ, మార్చి 21, ప్రభాతవార్త




అభివృద్ధి జరగాలంటే ప్రజాశాంతి పార్టీ జాతీయ అధ్యక్షుడు కెఎ పాల్‌ను ఈ సార్వత్రిక ఎన్నికల్లో గెలిపించుకోవాలని ఆ పార్టీజాతీయ అధికార ప్రతినిధి జిలకర రవికుమార్ అన్నారు. పార్టీ కార్యాల యంలో గురువారం జరిగిన పార్లమెంటరీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లా డుతూ ర్పజల ఆశలు,కలలు నెరవేరాలన్నా, స్టీల్‌పాంట్ పరిరక్షించుకోవాలన్నా కెఎ పాల్‌ను గెలిపించుకోవాలని పిలుపునిచ్చా రు.నిరుద్యోగులకు ఉద్యోగాలు,ఉపాధి,వితంతువులకు ఐదు వేల రూపాయల ఫించను ,ఉచిత విద్య ఉచిత వైద్యంతోపాటు విశాఖపట్నంను ప్రపంచస్థాయిలో నిలపాలన్నా అది కేవలం కెఎ పాల్‌కు సాధ్యమని కొనియాడారు.150 దేశాల్లో సంచారం చేసి అనేక దేశ ప్రధానులతో సమావేశమ య్యారన్నారు. ఆంధ్రప్రదేశ్‌కు 5లక్షలకోట్ల ఆర్థిక సహాయం బీదలకు అందించిన ఏకైక వ్యక్తి డాక్టర్ కె.ఎ.పాల్ అని ఆయన గుర్తుచేసారు. విశాఖ ఎంపిగాఅత్యధికమైన మెజార్టీతో గెలిపించాలని విశాఖ ప్రజలను కోరారు.ఈ కార్యకర్తల సమావేశంలో ఉమ్మడిగా కలసికట్టుగా పనిచేసి విజయాన్ని అందిస్తామని హామీ ఇచ్చారు.ఈకార్యక్రమంలో జాతీయ కో ఆర్డినేటర్ బాబూ జీరావు, రాజుభవాని, స్వాతి సతీష్,అజయ్, ఏడునియోజకవర్గాల ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# భారత్ వికాష్ పరిషత్ మహిళా శాఖ నూతన కార్యవర్గం

జగదాంబ, మార్చి 21, ప్రభాతవార్త



భారత్ వికాష్‌పరిషత్ మహిళాశాఖ నూతన కార్యవర్గం ఎన్నిక గురువారం అక్కయ్యపాలెం వాగ్దేవి స్కూల్ ఆవరణలో జరిగింది. భారత్‌వికాస్‌పరిషత్ ఝాన్సీ లక్ష్మీబాయి మహిళాశాఖకు 2024-25కిగాను నూతన కార్యవర్గానికి జరిగిన ఎన్నికలో బివిపి రాష్ట్ర శాఖ ఆదేశాల మేరకు ఎన్నికల అధికారిగా కొణతాలరమనప్పారావు పాల్గొని ఎన్నికను నిర్వహించారు. అధ్యక్షురాలిగా పి.శర్మిల, కార్యదర్శిగా డాక్టర్ సి.నిర్మలాదేవి, కోశాధికారిగా వి.విభసుందరి ఎన్నికయ్యారు. నూతనంగా ఎన్నికైన వారిని బివిపిప్రాంత్‌స్థాయిరపతినిధి వంకాయల సన్యాసిరాజు,ప్రాంతీయ స్థాయిప్రతినిధి ఎంవివి సత్యనారా యణ,బివిపి విశాఖపట్నంశాఖ మీడియా ఇన్‌చార్జి ఎంవి.రాజశేఖర్ అభినందనలు తెలిపారు. ఈకార్యక్ర మంలో ఝాన్సీలక్ష్మీబాయి మహిళా శాఖ సభ్యులు పాల్గొన్నారు.

# గిరిజన బాలికోన్నత ఆశ్రమ పాఠశాలల్లో సిసి కెమోరాలు

## పాలిటెక్నిక్ ఉచిత శిక్షణ : ఎటిడబ్ల్యుఓ టి.రమేష్




రాజవొమ్మంగి, మార్చి 21, ప్రభాతవార్త

అల్లూరిజిల్లా అడ్డతీగల సబ్‌డివిజన్ పరిధిలో గల నాలుగు మండలాల్లో ఉన్న అన్ని గిరిజన సంక్షేమ బాలికోన్నత ఆశ్రమపాఠశాలల్లో ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి సూరజ్ గనోరో ఆదేశాలుతో సిసి కెమోరాలను ఏర్పాటు చేసినట్లు అడ్డతీగల సబ్‌డివిజన్ ఎటిడబ్ల్యుఓ టి.రమేష్ అన్నారు.గురువారం రాజవొమ్మంగి మండలం తంటికొండ పంచాయతీ సింగంపల్లి గిరిజన సంక్షేమ బాలికోన్నత ఆశ్రమపాఠశాలను ఎటిడబ్ల్యుఓ ఆకస్మిక తనిఖీ చేసారు. రికార్డులను పరిశీలించారు. విద్యార్థినుల మోనూను చూసారు. పదోతరగతి పరీక్షలు వ్రాసిన ప్రతీ విద్యార్థి పాలిటెక్నిక్ పరీక్షలు వ్రాసే ఆశక్తి ఉంటే ఐటిడిఏ పిఓ సూరజ్ గనోరే రంపచోడవరంలో ఉచిత వసతితో బాటు శిక్షణ ఇప్పిస్తున్నారని అన్నారు. శిక్షణకు వచ్చే విద్యార్థినులు20 తేదీన మీతల్లిదండ్రులకు చెప్పి, ప్రధానోపాధ్యాయులు సుబ్రమణ్యేశ్వరికి అర్జీని ఇచ్చి శిక్షణకు రావాలన్నారు.




అనంతరం ప్రభాతవార్తతో మాట్లాడుతూ అడ్డతీగల, గంగవరం, వై.రామవరం లోయర్‌పార్టు, రాజవొమ్మంగి మండలాల్లో తొమ్మిది బాలికోన్నత ఆశ్రమ పాఠశాలలు, తొమ్మిది బాలురుఆశ్రమోన్నత పాఠశాలలకు చెందిన 667 మంది విద్యార్ధినీ, విద్యార్థులు పదోతరగతి పరీక్షలను వ్రాస్తున్నారని అన్నారు. ఐదు కళాశాల వసతి గృహాలు ఉన్నాయన్నారు. నాలుగు మండలాల్లో అన్ని 33 గిరిజన విద్యాలయాల్లో 5,722 మంది విద్యార్ధినీ, విద్యార్ధులు విద్యాభ్యాసాన్ని కొనసాగిస్తున్నట్లు వెల్లడించారు. విద్యార్ధులు నిద్రించడానికి బంకర్‌బెడ్స్‌ను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. 1,083 బంకర్ బెడ్స్ వస్తే వాటిలో 832 బెడ్స్‌ను ఏర్పాటు పూర్తి అయ్యిందన్నారు. ఇంకా 251 బెడ్స్ బిగించాల్సి ఉందన్నారు. ప్రశాంత వాతావరణంలో భద్రతతో పోషక విలువలతో కూడిన బోజనాలు, వసతులు, నాణ్యమైన విద్య, ప్రత్యేక గదుల్లో బంకర్ బెడ్స్ ఏర్పాటు, క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలను చేయించడానికి పిఓ సూరజ్ గనోరే, గిరిజన సంక్షేమ డిప్యూటీ డైరెక్టర్ అబ్బులేమ్ విశేషకృషి చేస్తున్నారని ఎటిడబ్ల్యుఓ టి.రమేష్ అన్నారు. ఉన్నతస్థాయి ఉద్యోగాల్లో గిరిజన విద్యార్ధినీ, విద్యార్ధులు ఉండాలన్నదే ఐటిడిఏ లక్ష్యమన్నారు. ఈకార్యక్రమంలో ఎటిడబ్ల్యుఓ టి.రమేష్, ప్రధానోపాధ్యాయులు సుబ్రమణ్యేశ్వరి, వార్డెన్ కె.భవాని, ఉపాధ్యాయులువరలక్ష్మి, శాంతిపాప, ఫ్లోరెన్స్‌మణి, లక్ష్మి, గౌతమి, కుమారి, లక్ష్మి, విక్టోరియారాణి, స్రవంతి, నూకరాజు, ఎఎన్ఎమ్ నాగదేవి, అటెండర్లు లక్ష్మి, శర్మ, ఎటిడబ్ల్యు కార్యాలయ సిబ్బంది చోడి బాబు సుధాకర్, విద్యార్థినులు పాల్గొన్నారు.

# దూసరపాములో వైద్యశిబిరంలో 102 మందికి వైద్యసేవలు : డా.సుష్మ

రాజవొమ్మంగి, మార్చి 21, ప్రభాతవార్త



అల్లూరి సీతారామరాజు జిల్లా రాజవొమ్మంగి మండలం దూసర పాములో గురువారం రాజవొమ్మ ంగి పిహెచ్‌సి డా.సుష్మ ఆద్వర్యంలో వైద్యశిబిరాన్ని నిర్వహించారు. 102 మంది రోగులకు డా.సుష్మ వైద్యపరీక్షలను చేసి మందులను ఇచ్చారు. ప్రతీ ఒక్కరూ తమ ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉండేలా చూసుకోవాలన్నారు. దోమలు పెరుగుదలకు అవకాశం లేకుండా జాగ్రత్తలను పాటించి దోమతెరలను వినియోగించాలని డా.సుష్మ అవగాహన కల్పించారు. ఈకార్యక్రమంలో హెచ్‌వి.రమాబాయి, ఎఎన్ఎమ్‌లు సుజాత, కృష్ణకుమారి, హెల్త్‌అసిస్టెంట్ సాగిన లక్ష్మయ్య, 104 పైలెట్ శివకనకరాజు, అంగన్వాడీవర్కర్లు పాల్గొని వైద్యసేవలను అందించారు.

# మా అన్నయ్య ఈ నెల 25న ప్రారంభం

ఆరిలోవ, మార్చి 21, ప్రభాతవార్త

అన్నాచెల్లెళ్ల అనుబంధం, కుటుంబ నేపథ్యంలో సాగే ఆసక్తికరమైన కథ, కథనంతో రూపొందుతున్న సీరియల్ మా అన్నయ్య జీ తెలుగులో ఈనెల 25న సోమవారం నుంచి శనివారం వరకు ప్రతి రోజు సాయంత్రం 6:30 గంటలకు ప్రారంభం కానున్నదని, ఈ సీనియల్లో అన్నాచెల్లెళ్ల మధ్యనున్న అనుబంధం, ప్రేమ, అనురాగాలను కొత్తకోణంలో చూపించనున్నారని మీడియా ప్రతినిధి తెలిపారు. ఈ సీనియల్ కథాంశం గురించి చీఫ్ కంటెంట్ ఆఫీసర్ అనురాధ గూడూరు మాట్లాడుతూ జీ తెలుగు ప్రేక్షకులను అలరించే లక్ష్యంతో మర్కో విలక్షణమైన కథను తీసుకురావడం మాకు సంతోషంగా ఉందన్నారు. మైత్రీ మూవీ మేకర్స్ నిర్మాతలు మాట్లాడుతూ వెండితెరపైనే కాకుండా బుల్లితెర ప్రేక్షకులకూ వినోదం పంచడంలో భాగమవుతున్నందుకు సంతోషంగా ఉందన్నారు.

# ముంబయిలో జాయ్ టౌన్ రెండవ ఎడిషన్‌ను అందుబాటులోకి తీసుకువస్తున్న బి ఎం డబ్ల్యూ

## ఇతర ప్రముఖ కళాకారుల ట్యూన్‌లను ఆశ్వదించండి

విశాఖపట్నం, మార్చి21, ప్రభాతవార్త

బి ఎం డబ్ల్యూ గ్రూప్ ఇండియా తన మ్యూజిక్ అండ్ డ్రైవింగ్ ఫెస్టివల్ జాయ్ టౌన్ రెండవ ఎడిషన్‌ను అందుబాటులోకి తీసుకువస్తోంది ముంబయిలోని బ్రాండ్ అభిమానులను ఔత్సాహాకులకు రెండవ రోజుల పాటు లీనమయ్యే బ్రాండ్ అనుభవ ఉత్సవాన్ని 12-13 ఏప్రిల్ 2024 న ముంబయి లోని మహాలక్ష్మీ రేస్ కోర్సులో నిర్వహించనున్నారు. ఎక్స్‌పర్ట్ పర్యవేక్షణలో ప్రతే ్యకంగా రూపొం దించిన ట్రాక్‌లో బిఎండబ్ల్యూ ఎక్సడ్రైవ్ శక్తి చురుకుదనం ,పరాక్రమాల ప్రదర్శన సాక్ష్యంగా నిలవండి బిఎండబ్ల్యూ గ్రూప్ ఇండియా ప్రెసిడెంట్ విక్రమ్ పవాహ్ మాట్లాడుతూ డ్రైవింగ్ థ్రిల్ సంగీ తానికి సంబందించే జాయ్ టౌనవ్ రెండువ ఎడిషన్ ను తీసుకురావడం చాలా సంతోషంగా ఉంది. జాయ్ టౌన్ అనేది బిఎండబ్ల్యూమోటోరాడ్‌ల తత్వానికి అద్దం పట్టే వేడుక ఇది ప్రముఖ సంగీతకారుల ఎలక్ట్రిఫ్లైయరగ్ లయలతో మా మార్గదర్శక ఆటోమోటివ్ పురోగతి మిలితం చేస్తుంది.కార్లు, బైక్‌లు సంగీ తం వినోదాల కచ్చితమైన మిక్స్‌తో జాయ్ టౌన్ ఒక వినూత్నమైన అనుభవాన్ని అందించేందుకు బిఎం డబ్ల్యూ మోటోరాడ్‌లను కలిపి అందిస్తుంది. కళాకారుల అద్భుతమైన లైనప్ బుక్ మై షక్ష లైవ్ ద్వారా నిర్వ హిస్తుండగా ఇది బుక్ మై షో ప్రత్యేక్ష వినోద అనుభవ విభాగం ఎంట్రీ టిక్కెట్ లు ప్రత్యేకంగా బుక్‌మై షోలో ఇనర్ 3999 నుంచి అందుబాటులో ఉన్నాయి. ప్రత్యేక ప్రదర్శనల కోసం ఒక ధ్రాన వేదికను సృష్టించారు ఇది ఇంటరాక్షన్ యాక్టివిటీస్ కార్యకలాపాలకు తగినంత స్థలాన్ని అందిస్తుంది.

# ఆటోమోటివ్ జాయింట్ వెంచర్

ఆరిలోవ, మార్చి 21, ప్రభాతవార్త

వ్యూహాత్మక సహకారం కోసం జె ఎస్ డబ్ల్యు ఎం జి మోటర్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ వ్యాపార వ్యూహాన్ని ఆవిష్కరించారని మీడియా ప్రతినిధి తెలిపారు. ఈ జాయింట్ వెంచర్ భారతదేశం యొక్క వేగంగా రూపాంతరం చెందుతున్న ఆటోమోటివ్ ల్యాండ్స్కేప్లో అభివృద్ధి చెందుతున్న సమృద్ధిగా ఉన్న అవకాశాలను ప్రభావితం చేయడం లక్ష్యంగా పెట్టుకుందని జె ఎస్ డబ్ల్యు ఎం జి మోటర్ ఇండియా తన వ్యాపార ప్రయత్నాలలో అత్యాధునిక ఆవిష్కరణలను ఏకీకృతం చేయడం, అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించడం, తయారీ సామర్థ్యాలను మెరుగుపరచడం, గణనీయమైన ఉద్యోగ సృష్టిని ప్రోత్సహించడం కస్టమర్ సంతృప్తిపై బలమైన ప్రాధాన్యతతో తెలివైన, స్థిరమైన ఉత్పత్తులను అందించడం కోసం అంకితం చేయబడిందన్నారు. సంస్థ యొక్క వ్యాపార రోడ్ మ్యాప్ విస్తృతమైన స్థానికీకరణ ప్రయత్నాలకు దేశవ్యాప్తంగా స్థితిస్థాపకమైన ఆటోమోటివ్ పర్యావరణ వ్యవస్థ ఏర్పాటుకు ప్రాధాన్యతనిస్తుందన్నారు. భారత దేశంలో భారీ-స్థాయి తయారీలో జె ఎస్ డబ్ల్యు గ్రూప్ యొక్క విస్తృతమైన అనుభవింతో సైక్ మోటార్ యొక్క ఆటో మోటివ్ నైపుణ్యం సాంకేతిక నైపుణ్యాన్ని కల పడం జాయింట్ వెంచర్ యొక్క బలమన్నారు. కస్టమర్ల విభిన్న అవసరాలను తీర్చడానికి తన వాహన పోర్ట్ఫోలియాను వైవిధ్య పరిచేటప్పుడు స్మార్ట్ సస్టైనబుల్ ఎలక్ట్రిక్ వెహికల్ పర్యావరణ వ్యవస్థను స్థాపించాలని కంపెని లక్ష్యంగా పెట్టుకుందన్నారు. ఈ పండుగ సీజన్ నుండి ప్రతి మూడు నుండి ఆరు నెలలకు ఒక కొత్త లాంచ్ వేగవంతమైన ఉత్పత్తి, న్యూ ఎనర్జీ వెహికల్స్‌పై దృష్టి సారిస్తుందన్నారు.

# బిఎండబ్ల్యు మోటోరాడ్ ఇండియా సఫారీ 2024 ఎడిషన్ ప్రారంభం

## బిఎండబ్ల్యూ మోటోరాడ్ ఓనర్లకోసం ప్రత్యేకంగా రిజిస్ట్రేషన్స్

విశాఖపట్నం, మార్చి 21, ప్రభాతవార్త

అందరూ ఆత్యంత ఆసక్తిగా వేచి చూస్తున్న రైడింగ్ ఎక్స్‌పీరియన్స్ బిఎండబ్ల్యూ మోటోరాడ్ మోటటార్ సైకిల్ యాజమానుల కోసం ప్రత్యేకంగా రూపొందించిన మోటోరాడ్ సఫారి ప్రపంచ వ్యాప్తంగా అల్టిమేట్ రైడింగ్ ఎక్స్‌పీరియన్స్ లను అందిస్తుంది. విక్రమ్ పవాహ్ ప్రెసిడెంట్ మాట్లా డుతూ ప్రయాణానికి అతీతంగా ఉంటూ వ్యక్తిగత అభిరుచులను ఆవిష్కరించుకుని అన్వేషించు కునేందుకు ఎప్పుడూ చూడని భూభాగాలను గుర్తించి వెళ్ళేందుకు అసమానమైన మార్గాన్ని అందిస్తు ంది.వీకెండ్ ఎస్కేప్‌లతో మోటార్ సైకిల్ ఔత్సాహికులకు రైడింగ్ అనుభవాన్ని అందించడానికి సిద్ధంగా ఉంది.ఈప్రత్యేకమైన సఫారి లు భారతదేశం వ్యాప్తంగా విస్తరించి ఉన్న బిఎండబ్ల్యూ డీలర్ నెట్‌వర్క్ ద్వారానిర్వహిస్తుండగా ఇది బిఎండబ్ల్యూ మెటోరాడ్ మోటార్‌సైకిళ్ల యాజమానులకు సాహన యాత్రలలో అసమనామైన అవకాశాలను అందిస్తుంది. 5నుంచి 7 రోజుల ప్రయాణాన్ని ఏకబిగిన ప్రారంభించి ముగిస్తుంది. ప్రతి మలుపులో నిపుణుల మార్గదర్శకత్వాన్ని అందిస్తుందన్నారు.ఒక శక్తివంతమైన కమ్యూనిటీ వాతావరణాన్ని ప్రొత్సహిస్తుంది. మార్గంలో ఎదురయ్యే అద్భుతమైన లా ్యండ్‌స్కేప్‌లు ,విస్టాలను పూర్తిగా ఆస్వాదించి మరుపురాని అనుభవాలను సొంతం చేసుకోనేలా ప్రోత్సహిస్తే ఫ్లెక్సిబిలిటీని దృష్టిలో ఉంచుకుని ఈ కార్యక్రమాన్ని రూపొందించారు.

# పొలంలో భూసార పరీక్షలకు 796 మట్టినమూనాలు సేకరణ లక్ష్యం

## మండల వ్యవసాయాధికారి పెరవలి రమేష్‌నాయుడు

రాజవొమ్మంగి, మార్చి 21, ప్రభాతవార్త



అల్లూరి సీతారామరాజు జిల్లా రాజవొమ్మంగిలో అన్ని గ్రామాల్లో రాబోయే వ్యవసాయసాగులో అధిక దిగుబడికి భూసార పరిరక్షణకు చేపట్టాల్సిన జాగ్రత్తల నిమిత్తం పొలాల్లో మట్టి నమూనాలను సేకరిస్తున్నట్లు మండల వ్యవసాయాధికారి పెరవలి రమేష్‌నాయుడు తెలిపారు. 16 సచివాలయాల్లో గల అన్ని గ్రామాల్లో 13,434.35 ఎకరాల సాగు భూముల్లో 796 మట్టినమూనాల సేకరణ లక్ష్యమని అన్నారు. వివరాలు ఇలా ఉన్నాయి. శరభవరం పంచాయతీల్లో 1187.79 ఎకరాల్లో 85 నమూనాలు, బడదనాంపల్లి సచివాలయంలో 960.99 ఎకరాల్లో 56 నమూనాలు, లోదొడ్డి సచివాలయంలో 252.26 ఎకరాల్లో 15 నమూనాలు, చికిలింత సచివాలయంలో 711.93 ఎకరాల్లో 42 నమూనాలు, దూసరపాము సచివాలయంలో 605.61 ఎకరాల్లో 35 నమూనాలు, కింద్ర సచివాలయంలో 1,208.33 ఎకరాల్లో 70 నమూనాలు, రాజవొమ్మంగి..1 సచివాలయం పరిధిలో 1,444.59 ఎకరాల్లో 81 నమూనాలు, లబ్బర్తి సచివాలయం పరిధిలో 883.58 ఎకరాల్లో 52 నమూనాలు, వాతంగి సచివాలయం పరిధిలో 842.17 ఎకరాల్లో 50 నమూనాలు, రాజవొమ్మంగి.2 సచివాలయం పరిధిలో 563.51 ఎకరాల్లో 34 మట్టినమూనాలను సేకరించడం జరుగుతుందన్నారు. వంచంగి సచివాలయం పరిధిలో 813.86 ఎకరాల్లో 49 నమూనాలు,గడుఒకుర్తి సచివాలయం పరిధిలో 693.67 ఎకరాల్లో 42 మట్టి నమూనాలు, తంటికొండ పరిధిలో 906.56 ఎకరాల్లో 50 నమూనాలు, అమీనాబాద్ పరిధిలో 392.5ఎకరాల్లో 24 నమూనాలు,జెడ్డంగి సచివాలయం పరిధిలో 1,496.06 ఎకరాల్లో 83 మట్టినమూనాలు, చెరుకుంపాలెం పరిధిలో 470.87 ఎకరాల్లో 28 మట్టి నమూనాలను సేకరించి కాకినాడజిల్లా సామర్లకోట మట్టి పరిశోధనా కేంద్రానికి పంపడం జరుగుతుందన్నారు. ఇప్పటికే 50 శాతం మట్టి నమూనా సేకరణ లక్ష్యం పూర్తి అయ్యిందన్నారు. ఒక ఎకరం పొలంలో అడుగులోతు వంతున పది ప్రాంతాల్లో సేకరించిన మట్టిని నాలుగు బాగాలుగా విభజించి అర కిలో మట్టిని పరీక్షలకు పంపుతామన్నారు. భూమిలో నత్రజని, భాస్వరం, పొటాష్, జింక్ సల్ఫేట్ శాతాన్ని పరీక్షల్లో నిర్ధారణ జరుపడం జరుగుతుందన్నారు. ఆనివేదిక ఆధారం సంబందిత రైతుకు తెలిపి వ్యవసాయ సాగులో చేపట్టాల్సిన అంశాలపై అవగాహన కల్పిస్తామని ఏఓ రమేష్‌నాయుడు అన్నారు. ఈకార్యక్రమంలో సచివాలయాల వ్యవసాయ సహాయకులు ఎ.కోటేష్, వి.ప్రవీణ్, కె.ప్రదీప్, పి.రామరాజు, వి.శాంతి, జె.రాజేశ్వరి, కె.భవాని, కె.ప్రసాద్, ఎ.శివకుమార్, కె.భరద్వాజ్, వి.సతీష్, బి.నూకరత్నం, డి,ప్రియదర్శిని పాల్గొన్నారు.

# కార్యకర్తల మనోభావాలు దెబ్బతీసేవారిని తిరిగి పార్టీలోకి ఆహ్వానించరాదు

జగదాంబ, మార్చి 21, ప్రభాతవార్త

స్వప్రయోజనాలకోసం పార్టీకి రాజీనామాచేసి వెళ్ళిపోయిన నాయకులను తిరిగిపార్టీలో చేర్చుకునే విషయంలో కార్యకర్తల మనోభావాలను పరిగణలోనికి తీసుకుంటే మంచిదని విశాఖ దక్షి నియోజకవర్గం కార్యకర్తలు కోరుతున్నారు.ఇప్పటి వరకు తెలుగుదేశంపార్టీ సమన్వయకర్తగా వ్యవహరించిన గండిబాబ్జి పార్టీకిరాజీనామా చేసిన సంగతి విదితమే.. వైస్సార్‌సిపి పార్టీ నాయకులను కలిసి పెందుర్తి శాసనసభ లేదా అనకాపల్లి పార్లమెంట్ స్థానానికి తనకు కేటాయించాల్సిందిగా కోరినట్టు సోషల్ మీడియాలో హల్చల్‌చేసాయి.అలాగే కాంగ్రెస్ నాయకులతోకూడా టచ్‌లో ఉన్నట్టు బోగట్టా.అయితే ఏ పార్టీ నుండి సరైన ఆదరణ లేకపోవడంతో తిరిగి టిడిపిలోకి రావడానికి ప్రయత్నాలు చేస్తున్నట్టు తెలియడంతో ఎప్పటి నుంచో పార్టీలోఉన్న కార్యకర్తలకు అర్థం కావడంలేదు.పార్టీ సిద్ధాంతాలకు విరుద్దంగాను, కార్య కర్తల మనోభావాలు దెబ్బతీసే వారిని దరిదాపులోనికి రానివ్వరాదన్న అభిప్రాయంతో కార్యకర్తలున్నారు.

# పోలీసుశాఖ ఆధ్వర్యంలో నిఘా నేత్రాల ఏర్పాటు

ముంచంగిపుట్టు, మార్చి 21, ప్రభాతవార్త



మండల కేంద్రంలో పోలీసు శాఖ ఆధ్వర్యంలో నిఘా నేత్రాలను ఏర్పాటు చేశారు. గత కొన్ని రోజులు దొంగతనాలు జరుగుతన్న నేపధ్యంలో పోలీసులు అప్రమత్తం అయ్యారు. ముంచంగిపుట్టు పోలీసు స్టేషన్ కూడల ఇసమీ పంలో రెండు సీసీ కెమేరాలను ఏర్పాటు చేశారు. ముంచంగి పుట్టు నుంచి జోలాపుట్టు, పెదబయలు, మార్గాల వైపు ప్రయాణించే వాహనాలు, వ్యక్తులు సీసీ కెమేరాల ద్వారా నిరంతరం తెలుసుకోవచ్చును. సీసీ కెమేరాల ఏర్పాటుపై ఎస్ఐ రవీంద్ర మాట్లాడుతూ నిఘా నేత్రాల ద్వారా మండల కేంద్రంలో జరగుతున్న వ్యవహారాలపై నిఘా ఉంచవచ్చని త్వరలో మండల కేంద్రంలో నాలుగు రోడ్ల కూడలి, జెడ్పి గెస్ట్ హౌస్ కూడలి, సాయిబాబా ఆలయం కూడలి వద్ద సీసీ కెమేరాలను ఏర్పాటు చేస్తామని ఎస్ఐ రవీంద్ర అన్నారు. సీసీ కెమేరాల ఏర్పాటుపై మండల వాసులు సైతం హర్షం వ్యక్తం చేశారు.

వార్త VAARTHA CLASSIFIEDS CLASSIFIEDS వార్త VAARTHA CLASSIFIEDS

CHANGE OF NAME

★ I, Parapati Somesu S/O Parapati Ramamurthy R/O 1-151, Mangalaveedhi, Santhabommali, Srikakulam, changing my name from Parapati Somesu to Parapati Somesh S/O Parapati Ramamurthy henceforth being called as Parapati Somesh for all purposes.
(Ro.No. 55299)

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగినరీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో "వార్త" దినపత్రికకు ఏ విధమైన సంబంధం లేదు.

इंडियन बैंक ఇండియన్ బ్యాంక్ | మధురవాడ శాఖ
డి.నెం.13-36, హెచ్‌ఐజి-9, శారద గ్రాండ్, పోతినమల్లయ్యపాలెం, మధురవాడ, విశాఖపట్నం - 530041. ఫోన్: 0891-2785555

స్వాధీనత ప్రకటన రూలు 8(1) ప్రకారం

APPENDIX - IV (స్థిరాస్తి కొరకు)

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 ప్రకారము **ఇండియన్ బ్యాంక్** యొక్క అధీకృత అధికారి అయిన ఈ దిగువ సంతకందారు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు 2002 నందలి సెక్షన్ 13 (12)కు అనుబంధమైన రూల్స్ 8 మరియు 9 ప్రకారము సంక్రమించిన అధికారములతో **ఋణగ్రహీత: శ్రీ పైలా దేముడు బాబు,** తండ్రి : పైలా రాము నాయుడు, ఫ్లాట్ నెం.101, డి.నెం.39-9-17/7/5, వేణు మాధవ హిల్ వ్యూ, తెన్నేటి నగర్, మురళీ నగర్, విశాఖపట్నం, ఆంధ్రప్రదేశ్ - 530007. **సహ-ఋణగ్రహీత: శ్రీమతి దొగ్గా ఆదిత్య దీప్తి,** భర్త : పైలా దేముడు బాబు, ఫ్లాట్ నెం.101, డి.నెం.39-9-17/7/5, వేణు మాధవ హిల్ వ్యూ, తెన్నేటి నగర్, మురళీ నగర్, విశాఖపట్నం, ఆంధ్రప్రదేశ్ - 530007 వారు **తేది.11.01.2024** నాటికి చెల్లించవలసిన **హోమ్ లోన్ ఖాతా నెం.6693087376** యొక్క బకాయి మొత్తం **రూ.51,34,229/-** (అక్షరాల యాభై ఒక్క లక్షల ముప్పై నాలుగు వేల రెండు వందల ఇరవై తొమ్మిది రూపాయలు మాత్రమే) అంగీకరించిన రేటు ప్రకారం వడ్డీ మరియు డిమాండ్ నోటీసు తేదీ నుండి ఈ తేదీ వరకు ఛార్జీలు నోటీసు తేది నుండి 60 రోజులలోగా చెల్లించవలసినదిగా **తేది.11-01-2024న డిమాండ్ నోటీసు** జారీ చేయబడినది.

ఋణగ్రహీత బకాయి సొమ్మును తిరిగి చెల్లించుటలో విఫలమైనందున ఈ దిగువ సంతకందారు సదరు చట్టములోని సెక్షన్ 13(4)కు అనుబంధమైన సదరు రూల్సు నందలి రూల్సు 8 మరియు 9 ప్రకారము **తేది.20-03-2024న** దిగువ పేర్కొన్న ఆస్థిని **స్వాధీనత** తీసుకోవడమైనదని ప్రత్యేకంగా ఋణగ్రహీత మరియు సాధారణ ప్రజానీకమునకు ఇందుమూలముగా తెలియజేయడమైనది.

ఈ ఆస్థి విషయమై ఎవరు ఎటువంటి లావాదేవిలు జరుపరాదని, ఎటువంటి లావాదేవీలైనా చెల్లించవలసిన బకాయి మొత్తం **తేది.19.03.2024** నాటికి **రూ.52,20,424/-** (అక్షరాల యాభై రెండు లక్షల ఇరవై వేల నాలుగు వందల ఇరవై నాలుగు రూపాయలు మాత్రమే) + **తేది.20.03.2024** నుండి వడ్డీ మరియు ఇతర ఖర్చులు **ఇండియన్ బ్యాంక్** వారి ఛార్జీకి లోబడి వుండునని ఇందుమూలముగా ప్రత్యేకించి ఋణగ్రహీత మరియు సాధారణ ప్రజానీకానికి హెచ్చరించడమైనది.

స్థిరాస్తి వివరములు

**తనఖా ఆస్తులు : శ్రీ పైలా దేముడు బాబు గారి పేరున గల ఆస్తి:** విశాఖపట్నం, మధురవాడ రిజిస్ట్రేషన్ సబ్ డిస్ట్రిక్ట్, గ్రేటర్ విశాఖపట్నం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో, పోతిన మల్లయ్యపాలెం గ్రామం, సర్వే నెం.23/1 లోని 4356 చ॥గ॥ల మొత్తం విస్తీర్ణంలో, 2615.70 చ॥గ॥ల మొత్తంలో 68.50 చ॥గ॥లు లేదా 57.27 చ॥మీ॥ల అవిభాజ్యపు మరియు అనిర్దేశ్యపు వాటా స్థల విస్తీర్ణంలోని "శ్రీత మందార నిలయం" నాల్గవ అంతస్తు నందు 1625 చ॥అ॥లు (కామన్ ఏరియాలు మరియు బాల్కానీలతో సహా) విస్తీర్ణంతో, స్టిల్ట్ ఫ్లోర్ నందు 80 చ॥అ॥ల కార్ పార్కింగ్ ప్రదేశంతో గల ఫ్లాట్ నెం.509 యావత్తు ఆస్తి. **అపార్ట్‌మెంట్ స్థలం మొత్తం హద్దులు : తూర్పు** : 30 అ॥ల వెడల్పు రోడ్డు, **దక్షిణం** : రత్న రెసిడెన్సీ, **పడమర** : ఇతరుల భూమి, **ఉత్తరం** : జాతర (వెనుక వైపు). **నాల్గవ అంతస్తునందు గల ఫ్లాట్ నెం.509 హద్దులు: తూర్పు:** డక్ట్ & కామన్ కారిడార్ కొంతభాగం, **దక్షిణం** : సెట్‌బ్యాక్ ఓపెన్ స్పేస్, **పడమర** : డక్ట్ & కామన్ కారిడార్ కొంతభాగం, **ఉత్తరం** : కామన్ కారిడార్.

తేది : 20-03-2024
ప్రదేశం : విశాఖపట్నం

సం/- అధీకృత అధికారి
ఇండియన్ బ్యాంక్, విశాఖపట్నం

# విశాఖ పోలీస్ శాఖకు 120 బీపీ మిషన్లు అందజేత



(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)
నగర పోలీసు శాఖ సిబ్బంది ఆరోగ్య సంక్షేమం నిమిత్తం జితో ఆర్గనైజేషన్ నగర పోలీస్ శాఖకు రూ.లక్షా 60 వేలు విలువ చేసే 120 బీపీ మిషన్‌లను అందజేశారు. పోలీస్ కమిషనర్ ఏ.రవిశంకర్ ఆధ్వర్యంలో గురువారం నగర పోలీసు కమిషనర్ కాన్ఫరెన్స్ హాల్లో జరిగిన కార్యక్రమంలో సీపీ మాట్లాడుతూ పోలీసు శాఖలోని సిబ్బంది ఎల్లప్పుడూ ఆరోగ్య పరిరక్షణ చేసుకోవాలని తెలిపారు. అదేవిధంగా నిత్యం విధి నిర్వహణలో చాలా మంది సిబ్బంది బిపి సంబంధిత సమస్యలకు గురవ్వడం జరుగుతుందన్నారు. ఈ బిపి మిషన్‌లను వినియోగించడం వలన అటువంటి సమస్యలను ముందుగా గుర్తించి, నివారించడంలో ఎంతో సహాయ పడుతుందని సీపీ రవిశంకర్ అన్నారు. అలాగే ట్రాఫిక్ స్ట్రెచ్ మేనేజ్‌మెంట్‌లో భాగంగా ఈ బిపి మిషన్‌లను అందుబాటులో ఉంచి డ్రైవర్లు వినియోగించుకునేలా ట్రాఫిక్ ఔట్ పోస్ట్‌ల వద్ద ఉంచనున్నారు. జితో సేవా ఆర్గనైజేషన్‌కి సిపి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కమిషనర్ డా.కే. ఫక్కిరప్ప, డీసీపీ-1 వి.ఎన్.మణికంఠ చందోలు, డి.సి.పి-2 ఎం.సత్తిబాబు, ట్రాఫిక్ ఏ.డి.సి.పి, ట్రాఫిక్ ఎసిపి, జితో సేవా ఆర్గనైజేషన్ ఆశిష్ ధరివాల్, చీఫ్ సెక్రటరీ నికేష్ జైన్ ఇతరులు పాల్గొన్నారు.

### ఎన్నికల ప్రచారంపై ఉత్తరాంధ్ర నాయకులతో

# రీజనల్ కో-ఆర్డినేటర్ సుబ్బారెడ్డి కీలక సమావేశం

విశాఖపట్నం, మార్చి 21, ప్రభాతవార్త
ఐదేళ్ల అభివృద్ధి, సంక్షేమాన్ని ప్రజల ముందు చర్చకు పెట్టేందుకు సిద్ధం అని రీజనల్ కో-ఆర్డినేటర్ సుబ్బారెడ్డి తెలిపారు. ఎన్నికల ప్రచారంపై ఉత్తరాంధ్ర నాయకులతో ఏర్పాటు చేసిన కీలక సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎన్నికల ప్రచారాన్ని ఫాలో అయ్యే దుస్థితిలో కూటమి నేతలకు ఏర్పడిందని సిద్ధం సభలు తర్వాత బహిరంగ సభ పెట్టుకునే ధైర్యం టీడీపీ జనసేన చేయలేకపోయాయన్నారు. ఢిల్లీ నుంచి మోదీ వస్తే తప్ప ఎన్నికల ప్రచారం చేయలేని పరిస్థితి టిడిపి జనసేనకు ఏర్పడిందని వారాహి యాత్రను ఎన్నిసార్లు దించుతారని ఎన్నిసార్లు ఎత్తుతారని ఎద్దేవా చేశారు. 2014-19మధ్య ఎదురైన మోసాలు ఇప్పటికీ జనానికి గుర్తున్నాయని కూటమి మరోసారి జనం ముందుకు వస్తోంది కాబట్టి ప్రజలను అప్రమత్తంగా వుండమని కోరుతున్నామని సీఎం జగన్ పాలనలో జరిగిన మంచిని, కూటమి చేసిన మోసాన్ని ప్రజలకు వివరిస్తామన్నారు.

# సీతంలో బ్లడ్ స్టెమ్సెల్ దానం, హెచ్ఎల్ఏ టైపింగ్ డ్రైవ్‌పై ప్రత్యేక కార్యక్రమం

మాధవధార, మార్చి 21, ప్రభాతవార్త




స్థానిక గాజులరేగ పరిధిలో గల సీతం ఇంజనీరింగ్ కళాశాలలో ధాత్రి సంస్థ ఆధ్వర్యంలో బ్లడ్ స్టెమ్సెల్ దానం, హెచ్ఎల్ఏ టైపింగ్ డ్రైవ్‌పై ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రిసోర్స్ పర్సన్‌గా ధాత్రి సంస్థకు చెందిన ఎం.సూర్యనారాయణ విచ్చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రక్తదాత రోగికి వ్యాక్సిన్ లాంటివాడని, లాలాజల దానం మాత్రమే తీసుకోవాలని, ఏ రోగికైనా డి.ఎన్.ఎ పరీక్ష సమయంలో అది ఉపయోగపడుతుందని తెలిపారు. విద్యార్థుల నుండి సుమారుగా 400 నమూనాలను సేకరించారు. ఈ కార్యక్రమం విజయవంతంగా నిర్వహించినందుకు ఆయన సీతం యాజమాన్యానికి ధన్యవాదాలు తెలిపారు. కళాశాల డైరెక్టర్ డా.మజ్జి.శిభూషణ్‌రావు, ప్రిన్సిపాల్ డా.డి.వి. రామమూర్తి, వైస్ ప్రిన్సిపాల్ సి.హెచ్.వెంకటలక్ష్మి, ఎన్.ఎస్.ఎస్ ప్రోగ్రామింగ్ ఆఫీసర్ ఎన్.సతీష్ కుమార్, విద్యార్థులు పాల్గొన్నారు.

# సీతం గర్ల్స్ హస్టల్‌లో ఇంటర్నేషనల్ హ్యాపీనెస్ దినోత్సవ వేడుకలు

మాధవధార, మార్చి 21, ప్రభాతవార్త



స్థానిక సీతం ఇంజనీరింగ్ కళాశాలలో ఇంటర్నేషనల్ హ్యాపీనెస్ దినోత్సవ వేడుకను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా 'పాస్వర్డ్ టు హ్యాపీనెస్' అనే అంశంపై ఒక ప్రత్యేక జమ్(జస్ట్ ఎ మినిట్) కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి కళాశాల డైరక్టర్ మజ్జి శశిభూషణరావును హాస్టల్ విద్యార్థులు వారు తయారు చేసిన ఒరిగామి, జ్యూట్ ఆధారిత వస్తువులతో స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో శశిభూషణరావు మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా ఉన్న ప్రజలు తమ జీవితంలో ఆనందంగా ఉండటం ఎంత ముఖ్యమో గ్రహించి, ఆ దిశగా ఎల్లప్పుడూ చిరునవ్వుతో ఆనందంగా ఉండాలనే ఉద్దేశ్యంతో ఐక్యరాజ్యసమితి మార్చి 20ని ఆనంద దినోత్సవంగా ప్రకటించింది. ఆనందానికి ఒకే మార్గం లేదని, మనలో ప్రతి ఒక్కరూ వివిధ మార్గాల్లో సంతోషంగా ఉండటానికి మార్గాన్ని ఎంచుకావాలన్నారు. అలాగేతమ ఆనందాన్ని ఇతరులతో పంచుకోండి. అది ఎంత చిన్నదైన సరే మీ స్నేహితులు, కుటుంబ సభ్యులతో ఏదైనా సంతోషకర విషయాన్ని తెలియజేయండి. ఒకరికొకరు శుభాకాంక్షలు చెప్పుకోండి, ప్రోత్సహించుకోండి. ఇలా సంతోషకరమైన క్షణాలను ఆస్వాదించండి. ఎవరికైన పుట్టినరోజు, పెళ్లి రోజు ఉంటే వారికి శుభాకాంక్షలు తెలియజేయండి. మీరు చేసే చిన్న ఆత్మీయ పలకరింపు లేదా ఒక మెసేజ్ ఇంకొకరి మొఖంలో చిరునవ్వుని వెలిగించవచ్చు అని పేర్కొన్నారు. జమ్‌లో పాల్గొన్న వారికి లక్కీ డిప్ ద్వారా బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డా.డి.వి.రామమూర్తి, చీఫ్ వార్డెన్ కెప్టెన్ సత్య వేణి, విద్యార్థులు పాల్గొన్నారు.

# కేంద్ర పోలీసు బలగాల కవాతు



యలమంచిలి, మార్చి 21, ప్రభాతవార్త
సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో ప్రశాంత వాతావరణంలో ఓటు హక్కు వినియోగించుకునేలా ప్రజలకు భరోసా కల్పించేందుకు పట్టణంలో వివిధ ప్రాంతాల్లో గురువారం కేంద్రబలగాలు మార్చ్ నిర్వహించాయి. డీఎస్పీ భవ్య స్రూల్ ఇన్‌స్పెక్టర్ గఫూర్ ఆధ్వర్యంలో పట్టణంలోని రూరల్ పోలీస్ స్టేషన్ వద్ద ప్రారంభమైన ఫ్లాగ్ మార్చ్ పట్టణంలోని వివిధ వార్డుల్లో ప్రధాన రహదారి తులసి నగర్ పాతపేట మార్కెట్ మీదుగా రైల్వే స్టేషన్ రోడ్డు ఆర్టీసీ కాంప్లెక్స్ మీదుగా నిర్వహించారు. ఎన్నికల విధులపై వచ్చిన కేంద్ర బలగాలు ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో టౌన్ ఎస్ఐ పాపినాయుడు ఏఎస్ఐలు, కేంద్ర బలగాలు సిబ్బంది పాల్గొన్నారు.

# రైలు ప్రమాదంలో గుర్తు తెలియని వ్యక్తి మృతి



యలమంచిలి, మార్చి 21, ప్రభాతవార్త
యలమంచిలి రైల్వే స్టేషన్ వద్ద రైలు పట్టాలు దాటుతుండగా గుర్తు తెలియని రైలు ఢీకొన్న ప్రమాదంలో సుమారు 56సం.ల వయసు గల గుర్తు తెలియని వ్యక్తి మృతి చెందినట్లు తుని రైల్వే ఎస్సై పేర్ అబ్దుల్ మారూఫ్ తెలిపారు. గురువారం ఉదయం సుమారు 9గం.ల సమయంలో రైలు పట్టాలు దాటుతుండగా తుని వైపు వెళుతున్న రైలు ఢీకొట్టగా తలకు తీవ్రగాయాలు అవ్వగా అక్కడికక్కడే మృతి చెందినట్టు రైల్వే ఎస్సై అబ్దుల్ మారూఫ్ తెలిపారు. పూర్తి వివరాలు కావలసినవారు తుని రైల్వే పోలీసులను సంప్రదించాలని తెలిపారు.

# ఉపాధ్యాయ ఉద్యమ నిర్మాత అప్పారి వెంకట స్వామి చేసిన సేవలు మరువలేనివి..

ముంచంగిపుట్టు, మార్చి 21, ప్రభాతవార్త



ఉపాధ్యాయ ఉద్యమ నిర్మాత అప్పారి వెంకట స్వామి చేసిన సేవలు మరువలేనివని యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి మొశ్యా ధర్మారావు అన్నారు. మండల కేంద్రంలో ఉపాధ్యాయ అప్పారి వెంకట స్వామి 23వ వర్ధంతి యూటీఎఫ్ మండల శాఖ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. ఈ సందర్భంగా ధర్మారావు మాట్లాడుతూ అప్పారి ఉపాధ్యాయ ఉద్యమంలో అహర్నిశలు కృషి చేశారని, ఆయన ఆశయ సాధనకోసం అందరూ కృషి చేయాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో యూటీఎఫ్ మండల అధ్యక్షులు రాజు, కార్యదర్శి గోపి, సభ్యులు శ్రీనివాసమూర్తి, సుబ్బారావు, ధనుపతి, గణేష్, రాజేంద్రప్రసాద్‌లు పాల్గొన్నారు.

# వైసీపీ అక్రమాలపై ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదు చేస్తాం

### తహశీల్దార్‌కు టీడీపీ నేతల వినతి

మునగపాక, మార్చి 21, ప్రభాతవార్త



వైసీపీ అక్రమాలపై ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదు చేస్తామని మండల టీడీపీ అధ్యక్షులు దొడ్డి శ్రీనివాసరావు హెచ్చరించారు. ఈ సందర్భంగా దొడ్డి శ్రీనివాసరావు మాట్లాడుతూ మునగపాక మండలంలో జగనన్న కాలనీలో ఇల్లు కట్టుకోలేని నిరుపేదల స్థలాలలో వైసీపీ నాయకులు ఇళ్ల పట్టాలు తీసుకుని స్థానిక శాసన సభ్యుల సిఫారసుతో మండల తహశీల్దార్ పై ఒత్తిడి చేసి పాత తేదీలతో వైసీపీ కార్యకర్తల పేర్లు మీద పట్టాల పంపిణీ చేసుకుంటున్నారు. అధికారులు కూడా వైసీపీ నాయకులకు పూర్తి సహాయసహకారాలు అందిస్తున్నారని అన్నారు. ఈ విషయంపై జిల్లా కలెక్టర్ కు సిఫారు చేసిన హౌసింగ్ పట్టాలు లిస్ట్ తప్ప, ఇతర ఏ పట్టాలు లిస్టును తహశీల్దార్ పాత తేదీలలో ఇచ్చిన అన్ని రద్దు చేయాలని కోరారు. దీనిపై న్యాయ పరమైన చర్యలు తీసుకోలేని పక్షంలో ఎలక్షన్ కమిషన్ దృష్టికి తీసుకువెళ్తామని అన్నారు. ఈ కార్యక్రమం లో జిల్లా టీడీపీ మహిళా అధ్యక్షులు ఆడారి మంజు, రాష్ట్ర బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి భీమరశెట్టి శ్రీనివాసరావు, రాష్ట్ర టీడీపీ ఎగ్జిక్యూటివ్ సెక్రటరీ దాడి ముసిలినాయుడు, రాష్ట్ర మహిళా అధికార ప్రతినిధి ఆడారి జానకి, క్లస్టర్ ఇంచార్జ్ మొల్లేటి సత్యనారాయణ, అనకాపల్లి పార్లమెంటరీ రైతు ఉపాధ్యక్షుడు మళ్ల వరహా నర్సింగరావు, మండల పార్టీ ఉపాధ్యక్షులు ఆడారి జనార్దన్ రావు,నాగులాపల్లి గ్రామ ఉపసర్పంచ్ గోసల గోవింద్, (గ్రామ శాఖ అధ్యక్షులు, కార్యదర్శులు పొలమరశెట్టి నాగు, కొయ్య రమణ, ఎర్ర రమణ, పల్లా సన్యాసిరావు, మళ్ల అప్పలనాయుడు, ఆడారి అబ్బాయినాయుడు, మళ్ల గోవిందు, సూరిశెట్టి రాము తదితరులు పాల్గొన్నారు.



# గోవాడ శారదా నదిలో దిగిన ఒకని మృతి

### బయటపడ్డ మరొక యువకుడు

చోడవరం/గాజువాక, మార్చి 21, ప్రభాతవార్త
చోడవరం మండలం గోవాడ శారదా నదిలో స్నానానికి దిగి ఒక వ్యక్తి మృతి చెందగా, మరొక వ్యక్తిని స్థానికులు స్థానిక సీఐ బి.శ్రీనివాసరావు అందించిన వివరాల ప్రకారం విశాఖ గాజువాక, దయాల్ నగరానికి చెందిన ఇద్దరు యువకులు అనకాపల్లి జిల్లా మాడుగులలో గల బంధువుల ఇంటికి పరామర్శకు వెళ్లి తిరిగి వస్తుండగా గోవాడ శారదనదిలో స్నానానికి దిగిన ఇద్దరు యువకుల్లో పి.యుగేందర్ (27) మృతి చెందగా, మరొక యువకుడు భీశెట్టి రామకృష్ణను అక్కడే ఉన్న స్థానిక గ్రామస్తులు రక్షించారు. ప్రమాద స్థితిలో ఉన్న అతడిని చోడవరం హాస్పిటల్‌కి తరలించి అనంతరం మెరుగైన వైద్యం కోసం అనకాపల్లి ఎన్టీఆర్ ఆసుపత్రికి తరలించారు. ఘటనా స్థలానికి చేరుకున్న చోడవరం పోలీసులు పరిస్థితి పరిశీలించి మృతుని తల్లి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# ముత్యమాంబ అమ్మవారిని దర్శించుకున్న ధర్మశ్రీ

చోడవరం,మార్చి 21, ప్రభాతవార్త



చోడవరం మండలం గజపతినగరం గ్రామదేవత శ్రీ ముత్య మాంబ అమ్మవారిని స్థానిక ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ గురువారం సమేతంగా దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా రానున్న ఎన్నికల్లో రాష్ట్రంలోనూ త్వరలోనే వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ తిరిగి విజయం సాధించే విధంగా ఆశీర్వదించాలని అమ్మవారిని మొక్కుకున్నారు. ఈ అమ్మవారిని మొక్కుకుంటే కోరికలు ఫలిస్తాయని స్థానికులు ప్రగాఢంగా విశ్వసిస్తారు. ఈ కార్యక్రమంలో మండల వైసీపీ అధ్యక్షుడు డి.వెంకట్రావు, మాజీ సర్పంచ్ ఎం.శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# కూటమిలో ఎవరికి సీటు వరించిన సహకరిద్దాం

### బిజేపీ టీడీపి జనసేన కలయిక రాష్ట్రానికి శుభసూచకం -బిజేపీ నాయకులు బోండ్ల చిరంజీవి

గూడెంకొత్తవీధి, మార్చి 21 ప్రభాతవార్త



సంక్షేమం పేరుతో చీకటి రాజ్యాలను నిర్మించి దోపిడీ వ్యవస్థలకు ప్రోత్సహిస్తున్న భూ బకాసురుల నుండి నరరూపంలో వున్న హంతకుల నుండి ఆంధ్రప్రదేశ్‌ను రక్షించుకోవడానికి బిజేపీతో టీడిపి జనసేన పొత్తు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి శుభపరిణామం అని బిజేపీ పాడేరు నియోజకవర్గ ఆసవాకులు బోండ్ల చిరంజీవి అన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో జరిగే 2024 సార్వతిక ఎన్నికలలో భాగంగా పాడేరు అసెంబ్లీ టికెట్ విషయంలో మూడు పార్టీలు సమలోచనలు చేసుకుని అధిష్టానం మాటకు గౌరవించి పొత్తు ధర్మాన్ని పాటిస్తే విజయం మనదేనని చిరంజీవి సూచించారు. అందరం ఒకటై పనిచేయాల్సిన సమయాన అంతర్గత విభేదాలు తలెత్తకుండా ఏపార్టీకి టికెట్ వచ్చిన సహకరించి గెలిపిస్తే ఉమ్మడి పార్టీలా సిద్ధాంతాలను కాపాడుకోగలుగుతామని ఆయన అన్నారు. భారతీయ జనతాపార్టీ నుండి పాడేరు నియోజక వర్గంలో కూటమి గెలుపే లక్ష్యంగా గెలవాలని తాము కోరుకుంటున్నామని అన్నారు.

### పాడేరు నుండి కూటమి గెలుపు...

కూటమి అభ్యర్థి గెలుపు కోసం కృషి చేస్తూ టీడిపికి వచ్చిన జనసేనకు వచ్చినా పార్టీ నిర్ణయాన్ని కాదన కుండా సహకరించుకోవాలని భారతీయ జనతా పార్టీకి వచ్చిన జనసేన టిడిపి అభ్యర్థులు సహకరించాలని కలిసి పనచేయాల్సిన చోట కల్లోలాలు సృష్టించుకుంటే ప్రత్యర్థులకు పని సులువు చేసినవాళ్ళం అవుతామని అలా కాకుండా సమిష్టి కృషితో ప్రత్యర్థుల గుండెల్లో గుబులు పుట్టేలా రాష్ట్రమంతటా కూటమి అభ్యర్దుల గెలుపు నవతరం అభివృద్ధికి నాంది పలికి అరకు పార్లమెంట్ పాడేరు అసెంబ్లీలో బిజేపీ టీడిపి జనసేన ఉమ్మడి అభ్యర్థిని గెలిపించి విజయ దుందుభి మ్రోగిద్దామని భారతీయ జనతాపార్టీ మిత్రపక్షం అయిన టీడిపి నాయకులకు జనసేన నాయకులకు బోండ్ల చిరంజీవి పిలుపునిచ్చారు.

# రాక్షస పాలన అంతానికి తెదేపాకు మద్దతుగా ప్రజలు నిలవాలి



గాజువాక,మార్చి 21,ప్రభాతవార్త
వైకాపా రాక్షస పాలనకు తెదేపాకు మద్దతుగా నిలవాలని తెదేపా, జనసేన, బీజేపీ ఉమ్మడి గాజువాక అభ్యర్థి పల్లా శ్రీనివాసరావు ప్రజలను కోరారు. గురువారం జీవీఎంసీ 66వ వార్డులో ప్రజలతో బిజెపి నాయకులు డా.గొర్ల సత్యనారాయణ, 66వ వార్డ్ కైలాస్ నగర్ హౌస్ ఓనర్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులను, మాజీ కౌన్సిలర్ పల్లా రామకృష్ణను కలిసి తన గెలుపుకు సహాయ సహకారాలు అందించవలసిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో 66వ వార్డ్ క్లస్టర్ ఇంచార్జ గోమాడ వాసు, 86వ వార్డ్ నల్లూరు సూర్యనారాయణ, హౌస్ ఓనర్ వెల్ఫేర్ అసోసియేషన్ భాష్యం త్రినాథ్, పి.అన్నవరం, ఉరుకుటి కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ బిల్లు బకాయిలు చెల్లించలేదని ప్లాంటును అంధకారంలోకి నెట్టేస్తారా..?

### దశాబ్దాల కలను అపహాస్యం చేస్తున్నారు -1134వ రోజుకు చేరుకున్న స్టీల్‌ప్లాంట్ కార్మికుల దీక్షలు

గాజువాక, మార్చి 21,ప్రభాతవార్త



దశాబ్దాల కలను స్టీల్‌ప్లాంట్ యాజమాన్యంతో పాటు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అపహాస్యం చేస్తున్నాయని కార్మిక నేతలు ఆగ్రహం వ్యక్తం చేశారు. విశాఖ ఉక్కు ప్రైవేటీకరణను నిరసిస్తూ కార్మికులు చేపట్టిన రిలే నిరాహార దీక్షలు గురువారానికి 1134వ రోజుకు చేరుకున్నాయి. ఈ సందర్భంగా దీక్షలో పాల్గొన్న వైర్డ్ మిల్ విభాగం, అడ్మిన్ బిల్డింగ్, టౌన్ అడ్మిన్, ట్రైనింగ్ విభాగ కార్మికులనుద్దేశించి విశాఖ ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ నేతలు వరసాల శ్రీనివాసరావు తదితరులు మాట్లాడారు. ఏపీ గ్రోత్ ఇంజిన్‌గా స్టీల్ ప్లాంట్‌ను పేర్కొంటున్న ఈ ప్రభుత్వం ప్లాంట్‌ను సహజ మరణం దిశగా తీసుకు వెళ్తున్న కేంద్ర ప్రభుత్వాన్ని ఎందుకు అడ్డుకోలేకపోతోందని ప్రశ్నించారు. ప్లాంటును మూసివేసే శక్తులకు అండగా నిలిచి తెలుగు జాతికి ద్రోహం తలపెట్టడం అంటే దేవుడు రాసిన స్క్రిప్ట్ కాక మరి ఏం అనాలి సీఎం జగన్ అంటూ నేతలు ఎద్దేవా చేశారు. విద్యుత్ బిల్లు బకాయిలు చెల్లించలేదని ప్లాంటును అంధకారంలోకి నెట్టేస్తామని రాష్ట్ర ప్రభుత్వం హుకుం జారీ చేయడం ప్రజల ఆకాంక్ష పట్ల వారి చిత్తశుద్ధిని తెలియజేస్తోందని మండిపడ్డారు. కార్మిక సంఘాల నేతలు డి.ఆదినారాయణ, జె.అయోధ్యారం, ఎన్.రామారావు, కామేశ్వర రావు, దేవిడ్, డీసీహెచ్ వెంకటేశ్వరరావు, విల్లా రామ్మోహన్‌కుమార్, గుమ్మడి నరేంద్ర పాల్గొన్నారు.

# గాజువాక ఎంఆర్ఓ వద్ద కంట్రోల్ రూం ఏర్పాటు




గాజువాక, మార్చి 21,ప్రభాతవార్త
గాజువాక నియోజకవర్గం 2024 ఎన్నికలకు సంబంధించి గాజువాక మండల తహశీల్దార్ ఆఫీస్ వద్ద ఎన్నికల రిటర్నింగ్ అధికారి ఆధ్వర్యంలో గురువారం కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయడమైనది. 2024 ఎన్నికల ప్రక్రియలో ఎలక్షన్ కోడ్ ఉల్లంఘనలు ఎక్కడ చూసినా, వాలెంటీర్లు ఎన్నికల ప్రచారంలో భాగస్వామ్యులు ఐనా ఫిర్యాదు చేయుటకు, ఓట్లకు సంబంధించి సందేహాలు, మార్పులు కొరకు 08912760025, 855085615 ఈ నెం.లలో సంప్రదించాలని అధికారులు కోరారు.

# మహిళలు స్వయం ఉపాధిపై దృష్టి పెట్టాలి

గాజువాక, మార్చి 21, ప్రభాతవార్త



మహిళలు చేతివృత్తులకు ప్రాధాన్యతనిస్తూ స్వయం ఉపాధిని సాధించాలని, హస్త కళలను సజీవంగా పోషించాలని జాతీయ సేవా పథకం ప్రోగ్రాం అధికారి ఎ.సంధ్యారాణి అన్నారు. మల్కాపురం సెయింట్ ఆన్స్ జూనియర్ కళాశాల జాతీయ సేవా పథకం యూనిట్ 1,2 ఆధ్వర్యంలో ఇందిరా కాలనీ, బర్మా కాలనీలలో నిర్వహిస్తున్న ప్రత్యేక సేవా శిబిరాలను ఉద్దేశించి ఆమె గురువారం మాట్లాడుతూ ప్రతి మహిళ ఏదో ఒక వృత్తి నైపుణ్యాన్ని అలవర్చుకోవాలని అన్నారు. అనంతరం కాగితాలతో పువ్వులను, బొకేలను తయారు చేయడంలో వాలంటీర్లకు, స్థానిక మహిళలకు శిక్షణ ఇచ్చారు. అంతా కలసి దాదాపు 200 పువ్వులను తయారు చేశారు. ఈ కార్యక్రమంలో తయారుచేసిన బొకేలను, పువ్వులను స్థానిక పాఠశాలలలో పంపిణీ చేశారు. అనంతరం ఆదర్శ గ్రామం అనే అంశంపై వలంటీర్లకు చిత్రలేఖన పోటీలను నిర్వహించారు. సాయంత్రం జరిగిన సమావేశంలో పర్యావరణ పరిరక్షణపై, చెత్త సేకరణ పై ప్రత్యేక చర్చ జరిగింది. కార్యక్రమాన్ని జాతీయ సేవా పథకం జిల్లా ప్రోగ్రాం అధికారి ఇ.పి.ఎస్.భాగ్యలక్ష్మి నడిపించారు. వాలంటీర్లు ఇందిరా కాలనీ మరియు బర్మా కాలనీలలో గల అంగన్వాడీలను, కమ్యూనిటీ హాల్స్‌ను సందర్శించి, స్థానికులతో సామాజిక సమస్యలపై చర్చించారు. మొత్తం కార్యక్రమాలను ప్రోగ్రాం అధికారులు ఎ.సంధ్యారాణి, నదియా పర్యవేక్షించారు. చిత్రలేఖన పోటీలకు సీనియర్ ప్రోగ్రాం అధికారి వై.అనసూయాదేవి న్యాయ నిర్ణేతగా వ్యవహరించారు.

# అగనంపూడి చెక్ పోస్ట్ వద్ద విస్తృతంగా తనిఖీలు

గాజువాక, మార్చి 21,ప్రభాతవార్త



గాజువాక నియోజకవర్గం అగనంపూడి వద్ద ఏర్పాటుచేసిన ఇంటిగ్రేటెడ్ చెక్‌పోస్ట్ వద్ద స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ సూపరింటెండెంట్ సుబ్బారావు ఆధ్వర్యంలో గురువారం పోలీస్ అధికారులు సిబ్బంది వాహనాల తనిఖీలను చేపట్టారు. ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా పరిశీలించి వివరాలు సేకరించారు. ఈ సందర్భంగా సుబ్బారావు మాట్లాడుతూ ఎన్నికల నేపథ్యంలో నగదు మద్యం బంగారం, వెండి వస్తువుల అక్రమ రవాణాను అరికట్టేందుకు తనిఖీలు చేస్తున్నట్లు తెలిపారు. పట్టుబడిన వారిపై చట్టపరమైన చర్యలు తప్పవని అన్నారు.

# సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారాలు, ట్రోలింగ్‌లను తీవ్రంగా పరిగణిస్తాం

### జిల్లా ఎస్పీ కె.వి.మురళీకృష్ణ



అనకాపల్లి, మార్చి 21, ప్రభాతవార్త
ఎన్నికల నేపథ్యంలో కోడ్ అమలులో ఉన్నందున సోషల్ మీడియా ట్రోలింగ్లు, సోషల్ మీడియా ద్వారా తప్పుడు వార్తల ప్రచారాలకు పాల్పడే వారిపై ప్రత్యేక నిఘా ఉంచామని, అట్టి వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ కె.వి.మురళీకృష్ణ హెచ్చరించారు. ఎన్నికల కోడ్ అమలులో ఉన్న నేపథ్యంలో వాట్సప్, ఫేస్ బుక్ గ్రూపుల్లో అడ్మిన్లు ప్రతి పోస్టుకి బాధ్యత తీసుకోవాలి అన్నారు. గ్రూప్‌లో యాడ్ చేసే ప్రతి సభ్యుడు తప్పకుండా అడ్మిన్‌కి తెలిసి ఉండాలని, అభ్యంతకర, తప్పుడు వార్త, వదంతులపై స్థానిక పోలీసులకు సమాచారమివ్వాలన్నారు. ఎవరైనా సభ్యులు అభ్యంతకరంగా ప్రవర్తిస్తే వెంటనే గ్రూప్నుంచి తొలగించాలన్నారు. ఆ వివాదాస్పద పోస్టింగ్ సంబంధించి అడ్మిన్ ఏంచర్యలు తీసుకోకుంటే అతడిపై పోలీసులు చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు. అలాగే విద్వేషాలు రెచ్చగొట్టేవి, తప్పుడు సమాచారం, తెలియని సమాచారం, వర్గపోరుకు దారి తీసేవి, మార్ఫింగ్ చేసిన ఫోటోలు, తప్పుదారి పట్టించే సమాచారం వంటి చర్యలపై నిఘా ఉంటుందని అన్నారు. ఏదైనా వార్త లేదా సమాచారాన్ని పంచుకునే ముందు, విశ్వసనీయ మూలాల నుండి దాని ప్రామాణికతను ధృవీకరించుకోవాలని అన్నారు. నకిలీ వార్తలను మీరు కనుగొన్న ప్లాట్‌ఫారమ్ లేదా సోషల్ మీడియా సైట్‌కు నివేదించాలని అన్నారు. వార్తలను భాగస్వామ్యం చేయడానికి ముందు వాటి ప్రామాణికతను ధృవీకరించడానికి వాస్తవ తనిఖీ వెబ్‌సైట్‌లను ఉపయోగించాలని అన్నారు. మీకు ఫార్వార్డ్ చేయబడిన సందేశాల పట్ల జాగ్రత్తగా ఉండాలని అన్నారు. వార్తా మూలాలు కథనాల విశ్వసనీయతను అంచనా వేయడానికి విమర్శనాత్మక ఆలోచనను ఉపయోగించాలని అన్నారు. సమాచారాన్ని పంచుకునే ముందు దాన్ని ధృవీకరించమని ఇతరులను ప్రోత్సహించాలని అన్నారు. ఏదైనా సమాచారాన్ని పోలీసులకు తెలియజేయడానికి పోలీస్ కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయబడిందన్నారు. పోలీస్ కంట్రోల్ రూమ్ ఫోన్ నెంబర్ 9440904229. (సమాచార అందించిన వారి వివరాలు గోప్యముగా ఉంచడం జరుగుతుంది.) అనకాపల్లి జిల్లా పోలీసు వారిని సోషల్ మీడియా సామాజిక మాధ్యమాలలో సంప్రదించాలన్నారు. రానున్న సార్వత్రిక ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరిగేందుకు అనకాపల్లి జిల్లా పోలీసులకు ప్రతి ఒక్కరూ సహకరించాలని జిల్లా ఎస్పీ కె.వి.మురళీకృష్ణ విజ్ఞప్తి చేశారు.

# వైభవంగా శ్రీ వెంకటేశ్వర స్వామి కళ్యాణం



అనకాపల్లి, మార్చి 21, ప్రభాతవార్త
అనకాపల్లి దేవుని గుమ్మం శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో ఫాల్గుణ శుద్ధ ఏకాదశి సందర్భంగా బుధవారం రాత్రి ఆలయ మండపంలో శ్రీ అలివేలు మంగ శ్రీ వెంకటేశ్వర స్వామి వారి కళ్యాణం ఘనంగా జరిగింది. అధిక సంఖ్యలో భక్తులు శ్రీవారి కళ్యాణంలో పాల్గొని తలంబ్రాలు శిరస్సున ధరించారు. గురువారం ఉదయం స్థాలీపాక హోమాలు వివాహ ప్రవేశ ప్రధాన హోమాలు, విశేష హోమాలు జరిగాయి. ఈ కార్యక్రమంలో ఆలయం ఈవో టి.రాజసులోచన, ఆలయ అర్చకులు పులఖండం విజయ్ బాబు, పులఖండం గిరిబాబు, ప్రసాదబాబు, రాజేష్, భక్తులు పాల్గొన్నారు.

# మరణించిన హోంగార్డు కుటుంబానికి ఆర్థిక సహాయం అందించిన జిల్లా ఎస్పీ

అనకాపల్లి, మార్చి 21, ప్రభాతవార్త



అనకాపల్లి జిల్లా, చోడవరం పీఎస్‌లో హోంగార్డుగా విధులు నిర్వహిస్తూ మృతి చెందిన హెచ్.జి.నెం. 606, సి.హెచ్.సింహా చలం నాయుడు, భార్యలక్ష్మికి ఉమ్మడి విశాఖపట్నం జిల్లాలో విధులు నిర్వహిస్తున్న హోంగార్డులు ఒక రోజు డ్యూటీ అలవెన్స్ రూ.3,91,920 నగదు చెక్‌ను తన కార్యాలయంలో జిల్లా ఎస్పీ కె.వి.మురళీకృష్ణ ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఉమ్మడి విశాఖపట్నం జిల్లాలో పని చేస్తున్న హోంగార్డు ఎవరైనా విధి నిర్వహణలో మరణించిన లేదా పదవీ విరమణ పొందిన వారికి ఆర్థికంగా ఆదుకునేందుకు అనకాపల్లి, అల్లూరి సీతారామరాజు జిల్లాలలో పనిచేస్తున్న హోంగార్డులు అందరూ స్వచ్ఛందంగా వారికి వచ్చే ఒక రోజు డ్యూటీ అలవెన్స్‌ను ఆర్థిక సహాయంగా అందచేశారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ బి.విజయ భాస్కర్, జిల్లా పోలీసు కార్యాలయం పరిపాలనాధికారి బి.శారద పాల్గొన్నారు.

# విజయ్‌కుమార్ సమక్షంలో భారీ చేరికలు

### ఉమ్మలాడ గ్రామంలో వైసీపీ నుంచి జనసేనలో చేరికలు


మునగపాక, మార్చి 21, ప్రభాతవార్త



మండలంలో ఉమ్మలాడ గ్రామంలో గురువారం శ్రీశ్రీశ్రీ దుర్గాలమ్మ అమ్మవారును యలమంచిలి నియోజకవర్గ ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి సుందరపు విజయకుమార్ దర్శించుకున్నారు. అనంతరం ఉమ్మలాడ గ్రామానికి చెందిన మాజీ వార్డ్ మెంబర్ ఉంగ్రు బాల, మొల్లేటి శివ సూర్య నాగేశ్వర రావు, కాపాడ నూకునాయుడు వారితోపాటు మరో 20 మంది కార్యకర్తలు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నుంచి జనసేన పార్టీలో చేరారు. వీరికి యల మంచిలి నియోజకవర్గ ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి సుందరపు విజయ్‌కుమార్ కండువాలు వేసి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రోజురోజుకు జనసేన పార్టీపై జనాల్లో ఆదరణ పెరుగుతుందని ఈ మార్పుకు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీపై ఉన్నటువంటి వ్యతిరేకత స్థానిక ఎమ్మెల్యే కన్నబాబురాజు నియోజకవర్గంలో చేసినటువంటి అన్యాయాలు, అక్రమాలే కారణమని వచ్చే ఎన్నికల్లో సుమారు 30,000 పైచిలుకు ఓట్ల మెజారిటీతో ఉమ్మడి అభ్యర్థిని గెలిపించడానికి నియోజక వర్గం ప్రజలు సిద్ధంగా ఉన్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు పైల రామునాయుడు, మునగపాక మండల అధ్యక్షులు టెక్కలి పరశురాం, ప్రధాన కార్యదర్శి కె.చంద్రమోహన్, మండల ఉపాధ్యక్షులు మొల్లేటి ఆనంద్, ఆడారి వెంకట సత్యనారాయణ, వీర మహిళలు సరోజినీ, సరస్వతి, మండల కమిటీ సభ్యులు గ్రామ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# 23న మునగపాక నందీశ్వర కళా ప్రాంగణం ఆవరణంలో మెగా ఉచిత వైద్య శిబిరం

మునగపాక,మార్చి 21 ప్రభాతవార్త



స్వర్గీయ డా.మళ్ల మురళీకృష్ణ మొదటి వర్ధంతి సందర్భంగా మునగపాక నందీశ్వర కళా ప్రాంగణం నందు శనివారం ఉదయం 9గం.ల నుండి మధ్యాహ్నం 2గం.ల వరకు ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించబడుతుందని మళ్ల జోగారావు తెలిపారు. ఈ వైద్య శిబిరానికి ప్రముఖ వైద్యులు అను హాస్పిటల్లో నుండి ఆర్థోపెడిషన్, ఆర్థోపెడిక్ డాక్టర్లు జనరల్ మెడిసిన్ ఎమర్జెన్సీ మెడిసిన్ క్యాన్సర్ వైద్య నిపుణులు ప్రముఖ దంత వైద్యులు, హోమియో వైద్యులు ఈ శిబిరానికి విచ్చేయుచున్నారనీ తెలిపారు. ఈ శిబిరంలో ఉచిత షుగరు, బిపి, ఈసీజీ వంటి పరీక్షలు ఉచితంగా చేసి అదే విధంగా మందులన్నీ కూడా ఉచితంగా ఇవ్వబడునని తెలిపారు. ప్రముఖ ఎముకల వైద్య నిపుణులు డా.పి.వి సత్యనారాయణ రెడ్డి,డాక్టర్ భరద్వాజ్ జనరల్ మెడిసిన్ డా.నితీష్ కుమార్, ఎమర్జెన్సీ మెడిసిన్ డాక్టర్ శ్రీనివాస్ తేజస్విని, క్యాన్సర్ వైద్య నిపుణులు డా.కె.ఎన్.వి సన్యాసిరావు, హోమియో వైద్యులు కె.జ్ఞానేశ్వరి,దంత వైద్యులు కొణతాల రవికుమార్, జనరల్ మెడిసిన్ పి.రాజేశ్వరి, సివిల్ అసిస్టెంట్ సర్జన్ పెంటకోట విశ్వనాథ్, ప్రముఖ దంత వైద్యులు డా.యశోద లక్ష్మి, డెంటల్ సర్జన్, డా.బొడ్డేడ మంజుష, తదితరులు ఈ క్యాంప్ నందు వైద్య సేవలు అందిస్తారని తెలిపారు.

# ఎన్డీయే కూటమి నర్సీపట్నం నియోజకవర్గ అభ్యర్థి అయ్యన్న గెలుపునకై సమిష్టి కృషి చేద్దాం

నర్సీపట్నం, మార్చి 21, ప్రభాతవార్త



ఎన్డీయే కూటమిలో భాగంగా అనకాపల్లి పార్లమెంట్ పరిధిలోని బీజేపీ జనసేన టీడీపీ ఉమ్మడి అభ్యర్థుల గెలుపుకై బీజేపీ, జనసేన, టీడీపీ నాయకులు, కార్యకర్తలు అందరూ కృషి చెయ్యాలని నూతనంగా ఎన్డిఏలో చేరిన టీడీపీ పార్టీ నాయకులు నర్సీపట్నం నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి చింతకాయల అయ్యన్నపాత్రుడు నివాసంలో బి.జె.పి శ్రేణులు కలిసి శుభాకాంక్షలు తెలిపారు. బి.జె.పి పార్లమెంట్ కన్వీనర్ బి.వి.ఎస్ వర్మ మాట్లాడుతూ వైసీపీ నిరంకుశ పాలనపై ప్రజలు, ఉద్యోగులు, నిరుద్యోగ యువత, మహిళలు తీవ్ర అసహనంతో ఉన్నారని అన్నారు, వైసీపీ విముక్త ఆంధ్రప్రదేశ్‌గా చూడాలని మెజారిటీ ప్రజలు కోరుతున్నారన్నారు. చింతకాయల అయ్యన్నపాత్రుడు మాట్లాడుతూ వైసీపీ ఐదేళ్ళ పాలనలో రాష్ట్ర అభివృద్ధి కుంటుపడిందని, నిరుద్యోగ యువత తీవ్ర నిరాశ నిస్పృహ లకు గురయ్యారని తెలిపారు. వైసీపీ చేసిన అభివృద్ధి శూన్యం అన్నారు. నిధులు కేంద్ర ప్రభుత్వం ఇస్తే వైసీపీ ప్రభుత్వం వాటికీ స్టిక్కర్‌లు వేసుకుందని ధ్వజమెత్తారు. ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి చెందాలంటే కేంద్రంలో మరోసారి బీజేపీ, రాష్ట్రం లో ఉమ్మడి ఎన్డిఏ ప్రభుత్వం ఏర్పాటు జరగాలని అన్నారు. ప్రజలందరిలో ఉన్న వైసీపీ వ్యతిరేకతను బీజేపీ, జనసేన, టీడీపీ పార్టీలు తమ ఉమ్మడి అభ్యర్థులకు అనుకూలంగా మార్చు కోవాలని కోరారు. అనకాపల్లి పార్లమెంట్ సీటు బి.జె.పికి కేటాయించడం శుభ పరిణామం అని కేంద్ర పార్టీ అభ్యర్థిని ఎవరిని ప్రకటించినా అందరూ సమిష్టిగా పనిచేసి వారిని గెలిపించి, రాష్ట్ర, అనకాపల్లి పార్లమెంట్ అభివృద్ధికి కృషి చెయ్యాలని ఆశా భావం వ్యక్తం చేశారు. బి.జె.పి సీనియర్ నాయకులు వి.రామచంద్ర రాజు, కాళ్ల సుబ్బారావు, బి.జె.వై.ఎం.రాష్ట్ర పదాధికారి అడిగర్ల సతీష్, పార్లమెంట్ కన్వీనర్ బి.వి.ఎస్.వర్మ, అసెంబ్లీ కన్వీనర్ యర్రం నాయుడు, కో-కన్వీనర్ వెలగా జగన్నాథ్, నాలుగు మండలాల అధ్యక్షులు భోలెం శివ, చందక గౌరీనాయుడు, లాలం వెంకట రమణారావు, పారుపల్లి శ్రీనివాసు, చిందాడ నుకేశ్వరారావు, యువమోర్చా నాయకులు త్రినాథ్, పల్లా గోవింద్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# మావోయిస్టు ప్రభావిత ప్రాంతాల్లో జిల్లా యస్.పి పర్యటన

## సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల పరిశీలన భద్రతా చర్యలపై సిబ్బందికి దిశానిర్దేశ్యం

చింతూరు డిశంబర్ 21ప్రభాతవార్త



మావోయిస్టు ప్రభావిత ప్రాంతాలతో పాటు ఛత్తీస్‌ఘడ్ సరిహద్దులను ఆనుకోని ఉన్న మారుమూల పోలింగ్ కేంద్రాలను పాడేరు జిల్లా యస్.పి.తుహీన్ సిన్హా గురువారం సందర్శించారు.ఎక్కడెక్కడ సమస్మాత్మక పోలింగ్ కేంద్రాలు ఉన్నాయి,ఎక్కడ పోలింగ్ కేంద్రాలపై మావోయిస్టుల ప్రభావం ఉండే అవకాశం ఉంది అనేది ఆరాతీయటంతో పాటు ఎటువంటి అవాంచనీయ సంఘటనలు చోటుచేసుకుండా ఓటర్లు ప్రశాంతంగా తమ ఓటు హక్కును వినియోగించుకునేలా పోలీసులు చేపట్టవలసిన భద్రతా చర్యలను ఆయన క్రింది స్దాయి సిబ్బందికి దిశానిర్దేశ్యం చేశారు.బలగాల మోహరింపు,నిఘా వ్యవస్ద ,పటిష్టమైన బందోబస్తు వంటి చర్యల గురించి క్షుణ్ణంగా సూచలను చేశారు.చింతూరు మండలంలోని అల్లిగూడెం ఎవోపి పరిధిలో ఉన్న అల్లిగూ డెం,పేగ పోలింగ్ కేంద్రాలతో పాటు తుమ్మల,సింగన్నగూడెం,సరివేల తదితర పోలింగ్ కేంద్రాలను పరిశీలించారు.ఈ పర్యటనలో ఆయన వెంట ఒయస్‌డి రంపచోడవరం మహేశ్వరరెడ్డి,చింతూరు ఎయస్‌పి రాహుల్‌మీనాతో పాటు పోలీస్ సిబ్బంది ఉన్నారు.యస్.పి.పర్యటన నేపథ్యంలో స్దానిక పోలీసులు పటిష్ట బందోబస్తు చర్యలను చేపట్టారు.

# జెడ్‌పిహెచ్‌ఎస్‌లో సిఆర్‌పియఫ్ ఇ/42 బెటాలియన్ సివిక్ యాక్షన్ ప్రోగ్రామ్




చింతూరు డిశంబర్ 21ప్రభాతవార్త

చింతూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల,ఎపిఆర్‌యస్ పాఠశాలల్లో గురువారం సిఆర్‌పియఫ్ ఆధ్వర్యంలో సివిక్‌యాక్షన్ ప్రోగ్రామ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. విద్యార్థులకు ఆటల పోటిలు నిర్వహించి వాలీబాల్ కిట్,నెట్లు ,డ్రెస్సులు పంపిణి చేసి గెలుపొందిన విజేతలకు బహుమతులు అందజేశారు.ఈ కార్యక్రమములో సిఆర్‌పియఫ్ ఇ/42 కమాండెంట్ ధర్మప్రకాష్,అసిస్టెంట్ కమాండెంట్ పి.దివాకర్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమములో జిల్లా పరిషత్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు బాలకృష్ణ,ఎపిఆర్‌యస్ పాఠశాల ప్రధానాచార్యులు కె.సుబ్రమణ్యం,విద్యార్ధిని,విద్యార్ధులు పాల్గోన్నారు.

# షాపు నిమిత్తం డబ్బులు చెల్లించాం.. మరి షాపుల సంగతేమిటి

చోడవరం, మార్చి 21, ప్రభాతవార్త



చోడవరం హోర్డింగ్ రెస్ట్ హౌస్ నందు దేవాదాయ శాఖ వారి ఆధ్వర్యంలో దుకాణాలు పబ్లిక్ వేలం వేయగా షాపు నిమిత్తం డబ్బులు చెల్లించినా షాపులు మాకు అప్పగించడం లేదని ఉప్పల గణనూకరాజు వాపోయారు. ఈ మేరకు ఇందుకు సంబంధించి మరోసారి పంచాయతీ ఈవోకు దరఖాస్తు చేసుకోవడం జరిగిందని ఆయన తెలిపారు. ఈ దుకాణాలకు సంబంధించి పబ్లిక్ వేలం తర్వాత ఒక్కొక్కరు రూ.2.50లక్షల చొప్పుల సొమ్ము చెల్లించారు. కానీ ఇప్పటివరకు చోడవరం ఈవో దీనికి సరియైన సమాధానం ఇవ్వడం లేదని వారు అంటున్నారు. గురువారం తనతోపాటు ఉంకర సత్యనారాయణ, ఉప్పల వెంకటేశం, సిరసపల్లి శ్రీనివాసు నలుగురుం డబ్బులు చెల్లించి మరలా ఆయనకు నలుగురు కలిసి దరఖాస్తు చేసుకోవడం జరిగింది. ఇప్పటికైనా ఈవో స్పందించి వెంటనే మాకు షాపులు అప్పగించాలని వారు డిమాండ్ చేస్తున్నారు.

# అల్లూరి జిల్లా వైసిపి అధ్యక్షురాలు ఎమ్మెల్యే భాగ్యలక్ష్మికి అభినందనలు వెల్లువ



పాడేరు,మార్చి21,ప్రభాతవార్త

అల్లూరిసీతారామరాజు జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురా లుగా పాడేరు ఎమ్మెల్యే కొట్టగుల్లి భాగ్యలక్ష్మిని పార్టీ అధిష్టానం నియమించడం పట్ల పాడేరు నియోజకవర్గ ంలో ఉన్న వైసిపి నాయకులు, కార్యకర్తలు,వైసిపి ప్రజా ప్రతినిధులు హర్షం వ్యక్తం చేస్తూ భాగ్యలక్ష్మికి అభినందనలు వెల్లువెత్తుతున్నాయి.నియోజకవర్గంలో పట్టుసాధించి ఉన్న ఎమ్మెల్యే భాగ్యలక్ష్మికి వైసిపి జిల్లా అధ్యక్షురాలుగా అదనపు బాధ్యతలు పార్టీ అధిష్టానం అప్పగించిందిన విషయం విదితమే.జిల్లా అధ్యక్షురాలుగా నియమితులైన పాడేరు ఎమ్మెల్యే కొట్టగుల్లి భాగ్యలక్ష్మిని చింతపల్లి,జికెవీధి,కొయ్యూరు మండలాల నుంచి పార్టీ శ్రేణులు,ప్రజా ప్రతినిధులు,సర్పంచులు,ఎంపిపి మండల పార్టీలకు చెందిన నాయకులు ప్రజా ప్రతినిధులు గురువారం పాడేరు తలారిసింగిలో ఉన్న ఎమ్మెల్యే భాగ్యలక్ష్మినివాసానికి చేరుకుని పుష్పగుచ్చాలను అందజేసి శాలువాలను కప్పి ఘనంగా సన్మానించారు. ఆయా జిల్లా పరిధిలో ఉన్న పాడేరు,అరకు,రంపచోడవరం అసెంబ్లీ నియోజక వర్గాల్లో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జెండా ఎగురవేసేందుకు తమంతా ఎమ్మెల్యేభాగ్యలక్ష్మి వెంటే నడుస్తామని వారంతా ప్రతిజ్ఞ చేశారు.సమర్ధవంతురాలైన భాగ్యలక్ష్మికి ఆల్లూరి జిల్లా అధ్యక్షులుగా బాధ్యతలు అప్పగించిన రాష్ట్రముఖ్య మంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డికి మూడు మండలాల వైసిపి శ్రేణులు ప్రత్యేక అభినందనలు తెలియజేసారు.ఈ కార్యక్రమంలో చింతపల్లి,జికెవీధి,వైఎస్ ఎంపిపిలు,ఎంపిటిసిలు, సర్పంచులు ,జెసిఎస్ కన్వీనర్లు పిఎసిఎస్ చైర్మన్లు,గృహసారధులు,సచివాలయ కన్వీనర్లు,నాయకులు,కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# వంతాడపల్లి చెక్‌పోస్టు వద్ద వాహనాలను తనిఖీలు చేస్తున్న పోలీస్ బలగాలు

## రూ.లక్షల 70వేల రూపాయలు స్వాధీనం

పాడేరు,మార్చి21,ప్రభాతవార్త:



ఎన్నికల షెడ్యూల్ ప్రకటించడంతో ఎన్నికల్లో డబ్బు ప్రవాహం ,బహుమతులు పంపి ణీలు లేకుండా ఉండేలే ఎన్నికల సంఘం పకడ్బందీగా నిఘా ఏర్పాటు చేసింది.ఇందులో భాగంగా చెక్ పోస్టుల వద్ద తనిఖీలు ముమ్మరంగా చేసా తుంది.అల్లూరి సీతారామ రాజు జిల్లా విశాఖ,అనకాపల్లి,వివిధ మైదాన ప్రాంతాల నుంచి పాడేరు కు వచ్చే వాహనాలను వంతాడపల్లి చెక్‌పోస్టు వద్ద ప్రత్యేక పోలీసు బలగాలతో తనిఖీలు విస్తృతంగా చేపడుతున్నారు. ఉదయం నుంచి రాత్రి వేళల్లో కూడా పోలీసులు చెక్ పోస్టు వద్ద నిఘా పెట్టి బైరాన ప్రాంతాల నుంచి వస్తున్న కార్లు,ద్విచక్రవాహనాలు,ఆటోలను,వివిధ కార్గాను సైతం క్షుణ్ణంగా తనిఖీలు చేస్తూ విచారిస్తున్నారు.ఇదిలా ఉండగా బుధవారం వంతాడపల్లి చెక్ పోస్టు వద్ద మైదాన ప్రాంతం నుంచి రెండు ద్విచక్రవాహనాలను తనిఖీలు చేయగా వారి వద్ద ఉన్న 2లక్షల 70 వేల రూపాయలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఈ నగదును జిల్లా గ్రీవెన్స్ టీంకు అప్పగించినట్లు పాడేరు పోలీస్ ఇన్స్పెక్టర్ డి.నవీన్‌కుమార్ తెలిపారు.ఎన్నికలు ఆయ్యేంత వరకు చెక్‌పోస్టుల వద్ద తనిఖీలు కొనసాగు తుంటాయని ఎవరైనా నగదుతో పయనిస్తే ఆ నగదుకు సంబంధించిన పత్రాలను చూపించాల్సి ఉంటుందని అలా లేని పక్షంలో నగదును సీజ్ చేయడం జరుగుతుందని పోలీస్‌ఇన్స్పెక్టర్ నవీన్‌కుమార్ స్పష్టం చేసారు.వంతాడపల్లి చెక్‌పోస్టు వద్ద పోలీస్ బలగాలతో వాహనతనిఖీలు విస్తృతంగా చేపడుతున్నారు.

# కోడూరుకు శోభన్‌బాబు స్మారక పురస్కారం



జగదాంబ, మార్చి 21, ప్రభాతవార్త

నటభూషణ్ శోభన్‌బాబు 16వ వర్ధంతిని పురస్కరించుకుని ఘంటసాలస్వర లైట్ అండ్ కల్చరల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గురువారం సాయంత్రం ద్వారకానగర్ పౌరగ్రంధాలయంలో శోభన్‌బాబుచిత్రగీతాలతో సినీ సంగీత విభావరి అద్భుతంగా అలరించింది. ఇందులో ఫణిభూషణ్, సుజాత పాడి నన్నువదలి తాకిరి, బొమ్మిడిసత్యనారాయణ,జ్యోతిపాడిన చిలకమ్మ పలికింది, రామసరోజినం, ఇందిరాసోమని పాడిన పిలిచె వారెవరే, బాబ్జి, దేవి మధుప్రియ పాడిన కన్నుల ముందు నీవుంటే..ఎమ్మెస్ మాధవ్, ఇదే పాట ప్రతిపాట వంటి ప్రజాదరణ పొందిన గీతాల శ్రావ్యంగా ఆలపించి ప్రేక్షకులను అలరించారు. ఈసందర్భంగా ముఖ్యఅతిథిగా ఉవకార్ సేవాట్రస్ట్ చైర్మన్, సినీ నిర్మాత డా.కంచర్లఅచ్యుతరావు హాజరైవోభన్‌బాబు అభిమాని 'కోడూరు కనకరాజు'కు శోభన్‌బాబు జీవన పురస్కారాలతో ఘనంగాసత్కరించారు. ఈ కార్యక్రమంలో విజయనిర్మలన్ కంపెనీ చైర్మన్ ఎస్.విజయ్‌కుమార్, మానవహక్కుల కౌన్సిల్‌రాష్ట్ర కార్యదర్శి మంత్రి శ్యామ్‌ప్రసాద్,సంస్థ గౌరవాధ్యక్షులు కొణతాలరాజు, నిర్వాహకుడు చెన్నా తిరుమలరావు తదితరులు పాల్గొన్నారు.

# రసరాగమాధురి కార్యక్రమ పోస్టర్ ఆవిష్కరణ



జగదాంబ, మార్చి 21, ప్రభాతవార్త

రసరాగ మాధురి సంస్థ ఆధ్వర్యంలో ఈనెల 23న డాబాగార్డెన్స్ అల్లూరి విజ్ఞాన కేంద్రంలో నిర్వహించనున్న సినీ సంగీత కార్యక్రమ పోస్టర్‌ను ఆచార్య జీఎస్ఎన్ రాజు వారి స్వగృహంలో ఆవిష్కరించారు. అనంతరం కార్యక్రమ జయప్రదంగా జరగాలని ఆశీస్సులు అందించారు. కార్యక్రమంలో సంస్థ అధినేత ఎంఎస్‌మాధవ్, ప్రోగ్రాం కన్వీనర్ సిహెచ్. సత్యనారాయణ,ప్రముఖ ఆధ్యాత్మికవేత్త ఎంవి.రాజశేఖర్,కొణతాలరాజు పాల్గొన్నారు.

# సప్తగిరి నగర్ తదితర ప్రాంతాల్లో నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

పీఎం పాలెం, మార్చి 21, ప్రభాతవార్త

శుక్రవారం 22న ఉదయం 9గం.ల నుండి సాయంత్రం 3గం.ల వరకు, 11కెవి ఉడా ఫీడర్, నిర్వహణ, చెట్ల నరికివేత పనినిచేపట్టాలని ప్రతిపాదించబడింది. ఈ కింది ప్రాంతాలైన. బి.జోన్, సప్తగిరి నగర్, హస్మినగర్, గ్యాస్ గోడౌన్, గణేష్ నగర్, బ్యాంకు కాలనీ, వుడా కాలనీ, రైలు విహార్, వీరనగర్, అంబెడ్కర్ నగర్, ఏరియా చినముసిడివాడ. మొదలైన ప్రాంతాలకు విద్యుత్ సరఫరా ఉండదని పోలాకి శ్రీనివాసరావు ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ ఆపరేషన్ జోన్-3, విశాఖపట్నం తెలిపారు.

# కన్నులు వైభవంగా ఉపమాక వెంకటేశ్వర స్వామి కళ్యాణం

## కనులారా చూసి పులకించిపోయిన భక్తులు -ఆకట్టుకున్న ఎదురు సన్నాహ మహోత్సవం -గోవింద నామస్మరణతో ముందుకు సాగిన రథోత్సవం

నక్కపల్లి, మార్చి 21, ప్రభాతవార్త



ఉపమాక వెంకన్న వార్షిక కళ్యాణోత్సవ ఘట్టం బుధవారం అర్ధరాత్రి నుంచి గురువారం తెల్లవారే వరకూ ఎంతో ఘనంగా జరిగింది.వేలాది మంది భక్తుల సమక్షంలో స్వామి వారి కళ్యాణం ఆద్యంతం భక్తులకు మరపురాని మధురానుభూతులను మిగిల్చింది. బుధవారం రాత్రి 17గం.ల నుంచి ఆలయంలోనూ గ్రామంలో రద్దీ ఒక్కసారిగా పెరిగిపోయింది. రాత్రి 11గం.కు కళ్యాణోత్సవంలో భాగంగా ఎదురు సన్నాహ మహోత్సవం కన్నుల పండువగా జరిగింది. ఇత్తడి గరుడ వాహనంపై పసిడి ఆభరణాలతో



స్వామివారు, ఇత్తడి గజ వాహనంపై ఉభయదేవేరులను అలంకరించి మాఢవీధుల్లో ఊరేగించారు. స్థానిక సింహాద్రాచార్యులు నివాసం వద్ద ప్రముఖ వేదపండితురాలు డా.గాయత్రీదేవి కన్యావరుణ సంవాదం చేశారు. ఎదుర్కోలు ఉత్సవంలో భాగంగా వధూవరుల గుణ, గణాలు, పెండ్లిచూపులు, పెండ్లి మాటలు వంటి తంతును ఎంతో అద్భుతంగా భక్తులకు ఆమె వివరించారు. ఈ సందర్భంగా మాఢవీధులన్నీ భక్తులతో కిక్కిరిసిపోయాయి. బంగారు ఆభరణాలు, వజ్ర వైఢూర్యాలతో స్వామివారిని, అమ్మవారిని ఊరేగించడంతో డీఎస్పీ మోహన్, సీఐలు విజయ్‌కుమార్, అప్పన్న నేతృత్వంలో పటిష్టబందోబస్తు ఏర్పాటు చేశారు. ఎదురు సన్నాహ మహోత్సవం అనంతరం స్వామివారిని రథంపై అర్చకులు అలంకరించారు. అనంతరం మాఢవీధుల్లో భక్తుల గోవిందనామస్మరణతో రథాన్ని లాగారు. దాదాపు గంట సేపు రథోత్సవం వేడుకగా సాగింది. భక్తులు రథోత్సవ సేవలో పాల్గొని పులకించారు. ప్రతీ ఏటా ఫాల్గుణమాసం ఏకాదశి కళ్యాణోత్సవం రోజున, పౌర్ణమి రోజున రథోత్సవం జరపడం ఆనవాయితీగా వస్తోంది. రథోత్సవం సమయంలో పిల్లలు, వృద్ధులు సమీపంలో లేకుండా పోలీసులు, టీటీడీ విజిలెన్స్ సిబ్బంది చర్యలు చేపట్టారు.

### కళ్యాణశోభ..

రథోత్సవం అనంతరం బుధవారం అర్ధరాత్రి 2గం.ల తరువాత ఆలయ ప్రధాన రాజగోపురం పక్కన నిర్మించిన వేదిక వద్ద శ్రీవారి కళ్యాణోత్సవాన్ని ఆలయ అర్చకులు, వేదపండితుల బృందం నిర్వహించింది. పాంచరాత్ర ఆగమశాస్త్రం ప్రకారం స్వామివారి వార్షిక కళ్యాణోత్సవాన్ని ఆలయ ప్రధానార్చకులు ప్రసాదాచార్యులు, అర్చకులు సంకర్షణపల్లి కృష్ణమాచార్యులు, పీసపాటి శేషాచార్యులు, నర్సింహాచార్యులు, సాయి గోపాలాచార్యులు, నండూరి రాజగోపాలాచార్యులు జరిపించారు. కళ్యాణ ఘట్టంలో ఏ తంతు ఎందుకు జరిపించాలి? వాటి వెనుక వున్న అంతరార్ధం గురించి అర్చ కులు వివరించారు. వివాహ సమయంలో శ్రీదేవి, భూదేవిలిద్దరినీ అలమేలు మంగా స్వరూపంగా భావించాలన్నారు. విశాలమైన కళ్యాణవేదిక నిర్వహించడంతో వేలాది మంది భక్తులు స్వామి కళ్యాణాన్ని కనులారా వీక్షించారు. స్వామివారికి పలు సందర్భాల్లో అర్చకులు హారతులిచ్చినప్పుడు భక్తులు భక్తిపారవశ్యంలో మునిగిపోయారు. గోవింద నామస్మరణతో ఆలయం మారు మ్రోగిపోయింది.

# స్వలాభం కోసం రాజకీయాలు చేసేవాడు శివదత్ కాదు

నక్కపల్లి, మార్చి 21, ప్రభాతవార్త



తాను పవన్ కళ్యాణ్‌ను చూసి రాజకీయాల్లోకి వచ్చాను తప్ప, ఏ నాయకుడిని చూసి రాలేదని, స్వలాభంతో తాను రాజకీయాలు చేయడం లేదని జనసేన పార్టీ రాష్ట్ర కార్యదర్శి బోడపాటి శివదత్ చెప్పారు. నక్కపల్లి పార్టీ కార్యాలయంలో గురువారం స్థానిక విలేకర్లతో మాట్లాడారు. 2019లో టిక్కెట్ ఇవ్వకపో యినా తానేమీ నిరాశపడలేదని, రాజకీయాలు వదలిపోలేదని, నియోజకవర్గాన్ని కనిపెట్టుకునే వున్నా నేనని చెప్పారు. ఎవరెన్ని అవమానాలు చేసినా, ఆరోపించినా తాను పాయకరావుపేట నియోజకవర్గాన్ని విడిచిపెట్టే ప్రసక్తే లేదని, వెనక్కి తగ్గేదేలేదని స్పష్టం చేశారు. రాజయ్యపేట మత్స్యకారుల అభివృద్ధి విషయంలో గ్రామాల అభివృద్ధి విషయంలో అందరి ఆలోచన మేరకే ముందడుగు వేసామే తప్ప స్వలాభం కోసం వేసింది ఏమీ కాదని ఏదో బురద జల్లాలని ఆలోచనతో ఇటువంటి తప్పుడు ప్రచారాలు చేస్తున్నారని అన్నారు. వేట నిషేధిత సమయంలో మత్స్యకారులకు ఆదుకుంటామని యాజమాన్యం చెప్పిందని ఏవైతే 15 డిమాండ్లతో యాజమాన్యం ముందు ఆ డిమాండ్లు సాధన జరగకపోతే మత్స్యకారుల తరఫున పోరాటం చేయడానికి ఎప్పుడైనా సిద్ధంగా ఉన్నానని చెప్పారు. రానున్న ఎన్నికల్లో కూటమి అభ్యర్థినిగా పోటీ చేయచున్న వంగలపూడి అనితను గెలిపించడమే జనసైనికుల లక్ష్యమన్నారు. ఆయన వెంట జనసేన నాయకులు కురందాసు అప్పలరాజు, గబ్బర్ సింగ్, గణేశ్, బంగారిరాజు యలమంచిలి చంద్రరావు తదితరులు పాల్గొన్నారు. జనసేన పార్టీ జిల్లా కార్యదర్శి ఆకేటి గోవిందరావు, సహాయ కార్యదర్శి కురందాసు అప్పలరాజు, పాము గణేష్, యలమంచిలి చందరావు, జోగారావు, గబ్బర్ సింగ్, యేసుబాబు, బాబురావు, బద్రి, రంగ బాబు, జగదీష్, కనకరాజు, జగన్, జగన్నాధరావు, మహేశ్, మంగరాజు, రాజు బంగారి, ఆనంద్, నాగరాజు, రాజు, తులసి నాలుగు మండలాల జనసైనికులు తదితరులు పాల్గొన్నారు.

# విషజ్వరాలు, పచ్చకామెర్ల ఉధృతితో నిండుతున్న ఆసుపత్రి



నక్కపల్లి, మార్చి21, ప్రభాతవార్త

నక్కపల్లి మండలంలోని పలు గ్రామాల్లో సీజనల్ వ్యాధులు వ్యాపిస్తున్నాయి. పిల్లల నుంచి పెద్దల వరకూ వైరల్ ఫీవర్స్, టైఫాయిడ్ జ్వరాలతో బాధ పడుతున్నారు. మరికొంతమంది పచ్చకామెర్లతో బాధ పడుతున్నారు. నక్కపల్లి 50 పడకల ఆస్పత్రికి సగటున రోజుకు 200 వరకూ రోగులు వస్తున్నారు. వీరిలో చాలా మంది జ్వరాలు, పచ్చకామెర్లతో బాధపడుతున్నవారేనని తెలిసింది. వ్యాధి తీవ్రత వున్నవారిని ఆసుపత్రి జనరల్ వార్డులో చేర్చి వైద్యసేవలందిస్తున్నారు. ఎక్కువగా ఈ వేద బారిన చిన్న పిల్లలు పడుతున్నారు. వైద్యులు త్రాగే నీటి వలన ఈ వ్యాధులు ప్రభుత్వం చెబుతున్నారు. మరికొందరు తుని సహా స్థానికంగా వున్న ప్రైవేట్ ఆస్పత్రులు, క్లినిక్లకు వెళుతున్నారు. పెదతీనార్ల, జానకయ్య పేట, సీహెచ్ఎల్ పురం, ఉపమాక, నక్కపల్లి, గొడిచెర్ల, ఉద్దండపురం, కాగిత, ఎన్.నర్సాపురం, రాజయ్యపేట, చందనాడ గ్రామాల్లో పలువురు సీజనల్ వ్యాధుల బారినపడుతున్నారని తెలిసింది.

# ప్రసాదం, మజ్జిగ పంపిణీ..

నక్కపల్లి, మార్చి 21, ప్రభాతవార్త



ఉపమాక కళ్యాణోత్సవంలో భాగంగా వచ్చే భక్తుల కోసం నక్కపల్లి సత్యసాయి భజ్జనమండలి ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున మజ్జిగ ప్రసాదం ఆలయ ప్రాంగణంలో భక్తులకు పంపిణీ చేశారు. ఈ పంపిణీ చేస్తున్న సమయంలో మాజీ జిల్లా గ్రంథాల సంస్థ చైర్మన్ తోట నగేష్, టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి లాలం కాసినాయుడు, కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు మేడేటి శంకర్‌లు పాల్గొని భక్తులకు పంపిణీ చేశారు. ఇది ఇలా ఉండగా హెట్రోరో ఉద్యోగులు కార్మికులు వేలాది మంది భక్తులకు అన్న సమారాధన మంచినీటి సౌకర్యాన్ని ఏర్పాటు చేశారు.

# ఉగాది పండుగకు ఆచార సంప్రదాయాలను ప్రతిబింబించు వస్త్ర ప్రదర్శన

విశాఖపట్నం, మార్చి 21, ప్రభాతవార్త



హ్యాండ్ టు హ్యాండ్ ఎగ్జిబిషన్, సేల్ వారు విశాఖ నగరం లోని హెూటల్ గ్రీన్ పార్కు, వాల్తేరు మెయిన్ రోడ్డు వద్ద మార్చి 21వ తేదీ నుంచి 25వ తేదీ వరకు ఉగాది పండుగ, వివాహ సీజన్ సందర్భంగా ఆచార వ్యవహారాలకు, సంస్కృతి సంప్రదాయాలకు అద్దం పట్టే విస్తృత శ్రేణి వస్త్రాల ప్రదర్శన, అమ్మకాలను నిర్వహిస్తున్నారు. ఎన్నో రకాల చీరలు, సల్వార్ లు, టాప్స్, లెనిన్ వస్త్రాలు ఈ ప్రదర్శనలో అందుబాటులో ఉంచారు. పోచంపల్లి, కలంకారి చీరలు నుండి సాంప్రదాయ కోల్‌కతా భాగల్ పురి ప్రింట్ చీరలు, లక్నో చికాన్ వర్క్ చీరలు, బనారస్ పట్టు చీరలు చేనేతలు, రంగులు అద్దినవి, ప్రింట్లు, ఎంబ్రాయిడరీ చేసిన అద్భుతమైన వస్త్రాలు మిమ్మల్ని మంత్ర ముగ్ధులను చేస్తాయి. ఈ హ్యాండ్ టు హ్యాండ్ ఎగ్జిబిషన్ నందు ప్రతి ఒక్కరిని ఆకర్షించే వస్తువు ఉంటుంది. దేశం నలుమూలల నుండి ప్రసిద్ధ డిజైనర్స్ తెచ్చిన వస్త్రాలు ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తాయి. రేషం పల్లుతో నేసిన మాటకా సిల్క్ చీరలు, బైలూమ్ చీరలుగా ప్రసిద్ధి చెందినవి. పశ్చిమ బెంగాల్ కళానైపుణ్యతను ప్రతిబింబిస్తాయి. విభిన్నమైన స్టయిల్ (శైలి) పట్ల ఆసక్తి కలవారికి పాటి పల్లు మల్బారి సిల్క్ లేదా చందేరి చీరలు, కలంకారి ప్రింట్లు మధ్యప్రదేశ్ నుండి సేకరించి తెచ్చినవి ఆకట్టుకుంటాయి. సంస్కృతి సాంప్రదాయాలకు విలువ నిచ్చే వారి కోసం పోచంపల్లి కాటన్, వెంకటగిరి, ఉప్పాడ పట్టు చీరలు అందుబాటులో ఉంటాయి. అలాగే కాంచీపురం నుండి బంగారం లేదా వెండి జరీచీరలు లభిస్తాయి. అంతేకాక అనేక రకాల దుపట్టాలు, సల్వార్ మెటీరియల్స్, జైపూర్ నుండి కుర్తీలు, రాజస్థాన్ నుండి కోటా డోరియా, బనారస్ జమ్దానీ, జమావర్, ఉత్తరప్రదేశ్ నుండి చికాన్. కాశ్మీర్ షాల్స్, బంధేజ్, బంధాని వస్త్రాలు అందుబాటులో ఉన్నాయి. ఈ ఎగ్జిబిషన్ నందు బెడ్ షీట్లు, రాజస్థాన్ నుండి చీరలు, తలపాగాలు పలు రంగులలో ప్రదర్శిస్తున్నారు. ఇంకనూ మగవారికి కావలసిన కాటన్ షర్టులు అందుబాటులో ఉంచారు. ఈ ప్రదర్శన్ కేవల 5 రోజులు మార్చి 21 నుంచి 25 వరకు ఉ.గం.11 నుంచి రా.గం.8.30 వరకు ఉంటుంది. అన్ని రకాల డెబిట్, క్రెడిట్ కార్డుల చెల్లింపులు స్వీకరిస్తారు.

# పోలింగ్ బూత్‌లకు 200 మీటర్ల దూరంలో పార్టీ కార్యాలయాలు ఉండాలి

(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)

పోలింగ్ బూత్‌లకు 200 మీటర్ల దూరంలో పార్టీ కార్యాలయాలను ఏర్పాటు చేసుకోవాలని పోలీస్ కమిషనర్ డా.రవిశంకర్ పేర్కొన్నారు. గురువారం పోలీస్ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ రౌడీ షీటర్‌ల నుండి ఓటర్లకు బెదిరింపులు వచ్చే అవకాశం ఉందని భావించి వారిని అదుపు చేస్తున్నామని ఆయన వెల్లడించారు. అలాగే సోషల్ మీడియాలో వచ్చే వార్తలపైనా పోలీస్ శాఖ పూర్తి స్థాయిలో వాచింగ్ చేస్తుందని వెల్లడించారు. ప్రచారాలకు అనుమతులను రిట్నింగ్ ఆఫీసర్ ఇస్తారని, ఎన్వోసీలు మాత్రమే పోలీసులు ఇస్తారనీ చెప్పారు. ఎగ్జిక్యూటివ్ మెజిస్ట్రేట్ హెూదాలో ఆర్వో అనుమతులు ఇస్తారన్న పోలీస్ కమిషనర్ డా.రవిశంకర్ అనుమతులు ఇవ్వడంలో ఫైనల్ అథారిటీ ఆర్వోదేనని వెల్లడించారు. ప్రచారాలకు సంబంధించి మరీ ముఖ్యంగా డోర్ టు డోర్ ప్రచారానికి కూడా అనుమతి పొందాలన్న ఆయన 'సువిధ' యాప్ ద్వారా మాత్రమే దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఎంసిసి టీమ్‌లు ప్రతి నియోజకవర్గంలో మూడు పని చేస్తాయనీ, జిల్లాలో మొత్తం 63 ఉంటాయన్నారు. సి విజిల్ యాప్ ద్వారా వచ్చే ఫిర్యాదులపై ఎంసిసి టీమ్‌లు స్పందిస్తాయన్నారు. డయల్ 100, 112కు ఫిర్యాదు చేస్తే దానిని ఎంసిసి టీమ్‌కు అనుసంధానించబడుతుందన్నారు. ఫిర్యాదు వచ్చిన వెంటనే ఎంపిడిఓ, వీడియో గ్రాఫర్, పోలీస్ వుంటారన్నారు. ఎంపిడిఓల ఆదేశాలను మాత్రమే పోలీసులు నడచుకోవాలన్నది నిబంధన ఉందన్నారు. కాగ్నిజబుల్ అఫెన్స్‌లపై పోలీసులు ఎప్పటిలాగే స్పందిస్తారనీ, పోలింగ్ బూత్‌లకు 200 మీటర్ల దూరంలో పార్టీ కార్యాలయాలు వుండాలనీ, జిల్లాలో 5 ఎస్ఎస్‌టి (స్టాటిక్ సర్వైలెన్స్ టీమ్స్) పని చేస్తున్నాయనీ తెలిపిన ఆయన డబ్బు పంపిణీపై సమాచారం వస్తే పోలీసులు నేరుగా వెళ్లడానికి లేదనీ, ఎంపిడిఓ నేతృత్వంలోనే వెళతామన్నారు. సీజర్ పంచనామా ఎంపిడీఓ హయాంలోనే జరుగుతుందన్నారు.ప్రీపోల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ వర్క్ జరుగుతుందనీ, ఎన్నికల కోసం పెట్టే ఖర్చుపై మోనటరింగ్ టీమ్ లు పూర్తి నిఘాతో వుంటాయన్నారు. ఎంసిఎంసి (మీడియా సెల్ మోనటరింగ్ సెంటర్) సోషల్ మీడియాలో వచ్చే వార్తలపై నిరంతరం వాచ్ ఉంటుందన్నారు. జిల్లాలో లైసెన్సడ్ వెపన్స్ 728 వున్నాయనీ, వాటిని స్వాధీనం చేసుకున్నామన్నారు. స్టీల్‌ప్లాంట్‌కు సమీపంలో కొంతమంది వద్ద నాటు తుపాకులు వున్నట్లు గుర్తించామనీ, వాటిపై దృష్టి పెట్టామనీ చెప్పారు. రౌడీషీటర్లు (ఇంటిమిడేటర్స్) నుంచి ఓటర్లకు బెదిరింపులు వచ్చే అవకాశం వుంది కనుక రౌడీషీటర్లు ఔట్ ఆఫ్ వ్యూలో వున్నవారు కూడా వున్నారనీ, వారి ఆచూకీ కనిపెట్టే పనిలో వున్నామని పేర్కొన్నారు. 635 రౌడీ షీటర్లలో 61 మంది ఆచూకీలో లేరనీ, కేడీలు 40 మంది, ఆచూకీలోలేని వారు 8మంది ఉన్నారని తెలిపారు. మొత్తం 2,092 నేర చరితులు వున్నారనీ, వారిలో 175 మంది ఆచూకీలో లేరనీ, వారిపై దృష్టిపెట్టామనీ పోలీస్ కమిషనర్ డా.రవిశంకర్ చెప్పారు.

# సార్వత్రిక ఎన్నికలు నేపథ్యంలో విస్తృతంగా వాహనాల తనిఖీలు

విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త



సార్వత్రిక ఎన్నికలు నేపథ్యంలో విశాఖ నగర పోలీస్ కమిషనర్ రవిశంకర్ అయ్యనార్, స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో జాయింట్ డైరెక్టర్ శ్రీనివాసరావు ఆదేశాల మేరకు విస్తృతంగా వాహనాలను తనిఖీ చేశారు. ఎస్ఈబి సూపరింటెండెంట్ విశాఖపట్నం సుబ్బారావు ఆధ్వర్యంలో గాజువాక సిఐ తన సిబ్బంది సౌత్ సబ్- డివిజన్ పోలీస్ సిబ్బందితో కలిసి అగనంపూడి వద్ద ఏర్పాటు చేసిన ఇంటిగ్రేటెడ్ చెక్ పోస్ట్ వద్ద గురువారం వాహనాలను తనిఖీ చేశారు. అక్రమ నగదు, మద్యం, బంగారం వెండి వస్తువులు ఉచిత తాయిలాలు అక్రమ రవాణాని హరికట్టాలని ఈ సందర్భంగా ఎస్ఈబి అసిస్టెంట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ సూపరింటెండెంట్ సుబ్బారావు సూచించారు.

# స్నిపర్ డాగ్‌తో తనిఖీలు.. అక్రమ మద్యం పట్టివేత



(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)

సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో విశాఖపట్నం స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో అధికారులు విస్తృత తనిఖీలు నిర్వహిస్తున్నారు. అసిస్టెంట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ సూపరింటెండెంట్ సుబ్బారావు నగరంలోని సిబ్బందితో నగరాన్ని జల్లెడ పడుతున్నారు. విశాఖపట్నంలో ఏర్పాటు చేసిన పోలీసులు చెకపోస్టులు అడవివరం, సరిపల్లి, అగనంపూడి, భీమిలి, చిన్నపురంలో స్థానిక ఎన్‌ఫోర్స్‌మెంట్ సీఐలతో కలిసి వాహనాల తనిఖీలు చేశారు. గంజాయి, అక్రమ మద్యం, మాదక ద్రవ్యాల, నగదు అక్రమ రవాణాను అరికట్టేందుకు నిరంతరంగా దాడులు చేస్తున్నామని సుబ్బారావు తెలిపారు. ఇందుకోసం స్నిపర్ డాగ్‌తో తనిఖీలు చేశారు. విశాఖపట్నం సబ్ స్టేషన్‌లో పరిధిలో గతవారం 50కేసులు నమోదు చేసి వందల లీటర్లు మద్యాన్ని స్వాధీనం చేసుకున్నామన్నారు. సెబ్ జాయింట్ డైరెక్టర్ ఆదేశాల ప్రకారం సెబ్ పోలీసులు బృందాలుగా ఏర్పడి విధులు నిర్వహిస్తున్నామని తెలిపారు.

# టిఫిన్ షాపులో భారీగా గంజాయి

## కొత్తపాలెంలో పోలీసుల దాడులు -110 కేజీల గంజాయి స్వాధీనం -పోలీసుల అదుపులో 5 గురు నిందితులు

విశాఖ క్రైమ్-ప్రభాతవార్త



విశాఖ కేంద్రంగా జరుగుతున్న గంజాయి రవాణా, విక్రయాలను నియంత్రించడానికి పోలీసులు నిఘా కట్టుదిట్టం చేశారు. ఈ మేరకు కొత్తపాలెంలో ఓ టిఫిన్ దుకాణంలో భారీ ఎత్తున గంజాయి ఉన్నట్టు సమాచారం రావడంతో టాస్క్‌ఫోర్స్, గోపాలపట్నం పోలీసులు సంయుక్తంగా దాడులు నిర్వహించారు. గురువారం డీసీపీ-2 సత్తిబాబు మీడియాకు వివరాలను తెలిపారు. కొత్తపాలెంలో ఒక షాప్‌లో భారీగా గంజాయి ఉందనే సమాచారంతో టాస్క్‌ఫోర్స్, గోపాలపట్నం పోలీసులు సంయుక్తంగా దాడులు జరిపి 110 కిలోల గంజాయిని గుర్తించినట్టు తెలిపారు. ఏజెన్సీ ప్రాంతం నుండి విశాఖకు గంజాయి రవాణా జరిపినట్టు దర్యాప్తులో తేలిందన్నారు. సుమారు రూ.55 లక్షల గంజాయి రవాణా జరిపిన వారిలో 5 గురిని అదుపులో తీసుకొని మూడు మోటర్ బైకులు, కారు, ఆటో సీజ్ చేశామన్నారు. ఇంకా 6 గురు వ్యక్తులు పరారీలో ఉన్నారని, వారికోసం ప్రత్యేక బృందాలతో గాలిస్తున్నామని డిసిపి సత్తిబాబు తెలిపారు.

# విశాఖలో ఆపరేషన్ గరుడ

(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)

విశాఖ నగరంలో ఆపరేషన్ గరుడ పేరిట ఇంటర్ పోల్ సహాయంతో సిబిఐ అండ్ కస్టమ్స్ అధికారులు దాడులు నిర్వహించి భారీ ఎత్తున డ్రగ్స్‌ను పట్టుకున్నారు. విశాఖ షిప్ యార్డులో జరిపిన దాడుల్లో ఇరవై ఐదు వేల కిలోల డ్రగ్స్‌ను అధికారులు స్వాధీనం చేసుకున్నారు. ఇంటర్ పోల్ సాయంతో ఈ డ్రగ్స్‌ను సీబీఐ దాడులు చేసి మరీ డ్రగ్స్ ను స్వాధీనం చేసుకుంది. ఇంత భారీ మొత్తంలో డ్రగ్స్ పట్టుబడటం ఇదే మొదటిసారి అని అధికారులు అంటున్నారు. వెయ్యి బ్యాగుల్లో డ్రగ్స్‌ను నింపి విశాఖ పోర్టుకు కన్సింగి కంపెనీ తీసుకు వచ్చినట్లు సీబీఐ అధికారులు ప్రాథమికంగా గుర్తించారు. ఇంటర్ పోల్ నుంచి వచ్చిన సమాచారంతో విశాఖ షిప్ యార్డులో సీబీఐ దాడులు నిర్వహించింది. ఈ డ్రగ్స్‌ను బ్రెజిల్ నుంచి తెచ్చినట్లు తెలుస్తోంది. అయితే ఎవరు? ఈ డ్రగ్స్‌ను ఎక్కడకు తీసుకెళ్ళడానికి విశాఖ పోర్టుకు తీసుకు వచ్చారన్న దానిపై అధికారులు విచారణ జరుపుతున్నారు. సీజ్ చేసిన డ్రగ్స్ విలువ వేల కోట్ల రూపాయల విలువ ఉంటుందని తెలిసింది. ఈ దాడుల్లో సీబీఐతో పాటు కస్టమ్స్ అధికారులు కూడా పాల్గొన్నారు.

# ఆర్యవైశ్యులకు రాజకీయ ప్రాతినిధ్యం కల్పిస్తా..

గాజువాక, మార్చి 21, ప్రభాతవార్త

గాజువాక నియోజకవర్గంలో ఆర్యవైశ్యులకు రాజకీయ ప్రాతినిధ్యం కల్పిస్తానని రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి, గాజువాక నియోజకవర్గం వైసీపీ అభ్యర్థి గుడివాడ అమర్నాథ్ హామీ ఇచ్చారు. ఆర్యవైశ్య సంఘం రాష్ట్ర కోఆర్డినేటర్ కులుకూరి మంగరాజు నేతృత్వంలో ఆర్యవైశ్య సంఘాల ప్రతినిధులతో గురువారం ఇక్కడ జరిగిన ఆత్మీయ సమావేశంలో ఆయన ప్రసంగించారు. తన చిన్ననాటి నుంచి ఈ ప్రాంతంలోని ఆర్యవైశ్యులతో సత్సంబంధాలు ఉండేవని, తన తండ్రి గురునాథరావుతో కలిసి పనిచేసిన వారు కూడా చాలామంది ఉన్నారని అన్నారు. తన తండ్రి ప్రాతినిధ్యం వహించిన నియోజకవర్గం నుంచి 35 సంవత్సరాల తర్వాత ఇక్కడి నుంచి పోటీ చేసే అవకాశం తనకు లభించిందని చెప్పారు. ఆర్యవైశ్యులు తనను ఎంతగానో ఆదరిస్తున్నారని వారికి కృతజ్ఞుడను అని అమర్నాథ్ చెప్పారు. ఆర్యవైశ్యులు కష్టపడి సంపాదించిన మొత్తంలో ఎంతో కొంత భాగం సమాజసేవకు వినియోగిస్తారని, దేశంలోని ఏ పుణ్యక్షేత్రానికి వెళ్లిన, ఆర్యవైశ్య భవనాలు దర్శనమిస్తాయని అన్నారు. గాజువాకలో ఆర్యవైశ్యుల బలం చాలా ఉందని ఆయన అన్నారు. ఏదైనా అవసరంపై తన వద్దకు వచ్చిన వారికి మేలు చేస్తాను తప్ప, అపకారం చేయనని అమర్నాథ్ చెప్పారు. అనకాపల్లిలో తాను పనిచేసిన కాలంలో వ్యాపారస్తులకు ఎటువంటి వేధింపులు లేకుండా ప్రశాంతమైన వాతావరణంలో కార్యకలాపాలు నిర్వహించుకునేలా చూసామని, అదే విధానాన్ని గాజువాకలో కూడా కొనసాగిస్తానని అమర్నాథ్ చెప్పుకొచ్చారు. గాజువాకలో ఆర్యవైశ్యులకు రాజకీయ ప్రాతినిధ్యంతోపాటు, ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డితో తనకున్న సత్సంబంధాలను ఉపయోగించి వీరిలో అర్హులైన వారికి పదవులు లభించేలా చూస్తానని ఆయన చెప్పారు. ఈ సందర్భంగా ఆర్యవైశ్య పెద్దలు మాట్లాడుతూ గుడివాడ అప్పన్న, గుడివాడ గురునాథరావు ఈ ప్రాంతానికి చేసిన సేవలు ప్రస్తావిస్తూ, గుడివాడ కుటుంబానికి తామంతా అండగా ఉంటామని, ఎన్నికల్లో విజయానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కారుమూరి మహేష్, కేశవరపు శ్రీను రమేష్, గుంపిన రఘునాథ గుప్తా, తాళ్లూరి మల్లేశ్వరరావు, మూర్తులు శైలజ వరద కృష్ణ, బొడ్డు కృష్ణారావు, కులుకూరి శ్రీనివాసరావు, కోరా రమేష్, చీమకుర్తి శ్రీనివాసరావు, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# వైకాపా నేత దాడి శెట్టి రాజా కార్లపై సిద్ధం స్టిక్కర్లు

## -గాజువాక ఫ్లయింగ్ స్క్వాడ్ అదుపులో వాహనాలతో పాటు ఇద్దరు వ్యక్తులు

గాజువాక, మార్చి 21, ప్రభాతవార్త

ఎన్నికల నియమ నిబంధనలు పాటించని వారిపై తనిఖీ అధికారులు కొరడా ఝులిపించారు. అందులో భాగంగా గురువారం అగనంపూడి టోల్ గేట్ సమీపంలో ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు తనిఖీలకు చేపట్టాయి. అదే సమయంలో వైసీపీ నేత దాడిశెట్టి రాజాకు చెందిన రెండు కార్లపై 'సిద్ధం' స్టిక్కర్లు కనిపించాయి. దీంతో అధికారులు ఆ కార్లతో పాటు ఇద్దరు వ్యక్తుల్ని అదుపులోకి తీసుకున్నారు. ఎలక్షన్ టీం ఫ్లైయింగ్ స్క్వాడ్, గాజువాక ఇన్‌చార్జి అధికారిణి రేవతి నెత్రుత్వంలో కేసు నమోదు చేసి విచారిస్తున్నామని అధికారులు తెలిపారు.

22-3pg 9.qxd:22-3pg 9.qxd 1/1/02 5:59 AM Page 1



# పరిమళంతో జ్ఞాపకం..



అమ్మకిస్తే జాగ్రత్తగా దాస్తుందని, పిల్లలు వస్తువులను మనకిస్తారు. తీరా తిరిగి వాళ్లడినప్పుడే చిక్కంతా. జాగ్రత్తగా దాచిపెట్టామని మాత్రమే గుర్తుంటుంది. అయితే.. ఎంతకూ జ్ఞాపకం రాదు. పని ఒత్తిడి, ఆందోళన, కుంగుబాటు వంటివి ఎదురైనప్పు జ్ఞాపకశక్తి దూరమవుతుంది. అలాగే మెనోపాజ్ సమయంలోనూ ఇది తగ్గుతుంటుంది. దీన్ని తిరిగి తీసుకురావడంలో పరిమళద్రవ్యాలు సహాయపడతాయని అధ్యయనాలు చెబుతున్నాయి. మెదడులో మరుగున పడే జ్ఞాపకాలను తిరిగి పరిమళద్రవ్యాల వాసనలతో బయటకి తేవొచ్చని పిట్స్ బర్గ్‌స్కూల్ ఆఫ్ మెడిసిన్ పరిశోధన బృందం తాజాగా ఓ అధ్యయనంలో తేల్చింది. జ్ఞాపకం తెచ్చుకోవడం కోసం తీవ్రంగా ఆలోచించేటప్పుడు మెదడు వెంటనే స్పందించాల్సి ఉంటుంది. అయితే తీవ్ర ఒత్తిడివల్ల మెదడులోని అక్కడి భాగం నియంత్రణకు గురవుతుంది. ఈ సమస్య ఉన్న కొందరికి కాఫీ గింజలు, లవంగ మొగ్గలు, నారింజ ఎసెన్షియల్ ఆయిల్ వంటివాటితో చేసిన కొన్నిరకాల పరిమళనద్రవ్యాల వాసనలను చూపించారు. దాంతో దూరమైన వారి జ్ఞాపకాలు క్రమేపీ తిరిగి రావడం మొదలయ్యాయి. అలాగే పలు రకాల సమస్యలవల్ల కుంగుబాటుకు గురయ్యేవారి. విషయంలో కూడా కౌన్సెలింగ్‌కన్నా పరిమళద్రవ్యాల ప్రభావం ఎక్కువగా ఉన్నట్లు తేల్చారు.

**.. ఎందుకంటే..** చిన్న చిన్న విషయాలను కూడా ఒత్తిడి మర్చిపోయేలా చేస్తోంది. అందుకే ఉదయం ఇంటిపని మొదలుపెట్టేటప్పుడు లేదా రాత్రి నిద్రపోయే ముందు గదిని సహజసిద్ధమైన పరిమళాలతో నింపితే చాలు. జ్ఞాపకశక్తిని కాపాడుకోవచ్చు. మరిగించిన ముప్పావుకప్పు నీటిలో నాలుగు టేబుల్‌స్పూన్ల తులసి ఆకులు వేసి రెండు నిమిషాలు మరగనిచ్చి చల్లార్చాలి. దీన్ని వడకట్టి స్ప్రే సీసాలో నింపాలి. ఇందులో ముప్పావు కప్పు డిస్టిల్డ్ వాటర్, అయిదు చుక్కల నిమ్మ ఎసెన్షియల్ ఆయిల్ వేసిబాగా కలపాలి. ఈ మిశ్రమాన్ని ఇల్లంతా స్ప్రే చేస్తే చాలు. అలాగే చిన్న గిన్నె లేదా మట్టికుండలో గుప్పెడు నారింజపండు ముక్కలు ఏడెనిమిది లవంగాలు, చిన్నచిన్నగా కట్ చేసిన అయిదారు దాల్చినచెక్క ముక్కలను వేయాలి. ఇవి మునిగేలా నీటిని పోసి బాగామరిగిస్తే చాలు. ఇల్లంతా సువాసనతో నిండుతుంది. కుండీలో విరిసిన గులాబీలు నాలుగింటిని వాజ్‌లో ఉంచి భోజనబల్ల లేదా టీపాయిపై సర్దాలి. గులాబీల పరిమళం జ్ఞాపకశక్తిని మెరుగుపరుస్తూనే ఉల్లాసంగానూ ఉంచుతుంది. ▫

# మురికివాడల పిల్లల కోసం..



విజయవాడకు చెందిన 50 ఏళ్ల జోన్స్ మానికొండ వెనుక ఏ ఆర్థిక అడాదండా లేదు. కాని ఆమె విజయవాడలో, కృష్ణాజిల్లాలో ఇంకా రాష్ట్రవ్యాప్తంగా మురికివాడల పిల్లల కోసం 60 ట్యూషన్ కేంద్రాలను వాలంటీర్లతో నడుపుతోంది. నిరక్షరాస్యులైన తల్లిదండ్రుల వల్ల స్కూల్ పాఠాల పట్ల భయం ఏర్పడకుండా, స్కూల్ మానేయకుండ ఈ ఈవెనింగ్ ట్యూషన్స్ సాయపడుతున్నాయి.

మొత్తం 6 వేల మంది పిల్లలు ఇప్పటికి జోన్స్ వల్ల మేలు పొందారు. మామూలు పిల్లల సాయంత్రాలు వేరు. తల్లి వారికి స్నానం చేయించి, తినడానికి ఏదైనా ఇచ్చి, కాసేపు ఆడుకోనిచ్చి, ఆ తర్వాత చదువుకు కూచోబెడుతుంది. చదివిస్తుంది. లేదంటే ట్యూషన్‌కు పంపుతుంది. మరి మురికివాడల్లోనో? ఆ పిల్లలు స్కూల్‌కు వెళ్లడమే కష్టం. ఇంటికొచ్చాక పాఠాలు చదివించాలంటే తల్లికి తీరిక ఉండదు. లేదా ఆమెకు చదువు రాదు. తండ్రికి అసలే పట్టదు. మరుసటి రోజు స్కూల్‌కు వెళితే హోమ్‌వర్క్ చేయలేదని టీచర్ తిడుతుందని భయం,దాని బదులు స్కూల్ ఎగ్గొట్టడమే నయం. ఇలా ఆ పిల్లలు డ్రాపవుట్స్‌గా మారితే? అందుకే జోన్స్ మానికొండ మురికివాడల్లో ట్యూషన్లు నడుపుతుంది. ఆదర్స్ ఎడ్యుకేషన్ సెంటర్స్ పేరుతో ఆమె నడుపుతున్న ట్యూషన్లు ఆంధ్రప్రదేశ్‌లో పిల్లల చదువుకు మేలు చేస్తున్నాయి.

**చదువే గౌరవం...**

విజయవాడలోని పుట్టి పెరిగిన జోన్స్ మానికొండ ఏడుగురు సంతానంలో రెండవది. సోషియాలజీలో పోస్ట్‌గ్రాడ్యుయేషన్ చేశాక ఎం.ఈడి, చేసి, సైకాలజీలో మరో పిజి చేసింది. మా అన్నదమ్ములు, అక్కచెల్లెళ్లు అందరం బాగా చదువుకున్నాం. చదువు మాత్రమే మనిషికి గౌరవం, ఉపాధి ఇవ్వగలదు. కాని నేటికీ చాలా పేదవాడల్లో పిల్లలకు చదువు అందడం లేదు. మురికివాడల్లోని పిల్లల కోసం ఏదైనా చేయాలని నిశ్చయించుకున్నాను. ప్రతి ఒక్కరూ చదువుకునేలా చూడాల్సిన బాధ్యత ప్రభుత్వం మీదనే కాదు సమాజం మీద కూడా ఉంది. అంటుందామె. సమాజసేవ కోసం అవివాహితగా ఉండాలని నిర్ణయించుకుంది జోన్స్.

**వెనుకబడ్డ సమూహాలు...**

మురికివాడల్లో ఎక్కువగా ఉంటున్నది వెనుకబడ్డ సమూహాలు అని గమనించి ఆ సమూహాల మీద దృష్టి పెట్టింది జోన్స్. యానాది, ఎరుకల, వడ్డెర, జంగం, సుగాలి, కోయ.. ఇలా 19 సమూహాలను గుర్తించి వారి నివాస ప్రాంతాల్లో ట్యూషన్ సెంటర్లను నిర్వహిస్తోంది. మొత్తం కృష్ణాజిల్లాలో 22, విజయవాడలో 13, వైజాగ్ 4, హైదరాబాద్‌లో 3 సెంటర్లు ఆమె అధ్వర్యంలో నడుస్తున్నాయి. 48 టీచర్లు, 13 మంది వాలంటీర్లు మురికివాడల్లో ట్యూషన్లు చెబుతూ పిల్లలు స్కూళ్లకెళ్లి బాగా చదువుకునేలా సహాయం చేస్తున్నారు.

**బంధుమిత్రుల సాయంతో...**

జోన్స్ నిర్వహిస్తున్న ఈవెనింగ్ ట్యూషన్లకు నెలకు దాదాపు 2 లక్షల ఖర్చు అవుతుంది. ఈ ఖర్చులో దాదాపు ఎక్కువ భాగం సౌత్ ఆఫ్రికాలోని ఒక సోదరుడు, సింగపూర్‌లో ఉన్న ఒక సోదరి ఇస్తారు. మరికొంత సాయం స్నేహితుల వల్ల దాతల వల్ల అందుతుంది. కేవలం చదువు మాత్రమే కాదు. ఈ పిల్లలకు పౌష్టికాహారం, పరిశుభ్రమైన బట్టలు కూడా కావాలి. ఆ దిశగా కూడా నా సేవ కొనసాగాలని కోరుకుంటున్నాను. పేదరికం వల్ల పిల్లల్ని పనుల్లో పెట్టే తల్లిదండ్రులను ఒప్పించి ఆ పిల్లలను బడికి పంపేలా చూడటం మాకున్న అతిపెద్ద సవాలు అంటుంది జోన్స్. ▫

# మీకూ మైగ్రెయిన్ ఉందా!



చిన్నా పెద్దా తేడా లేకుండా మనలో చాలామందిని వేధించే సమస్య మైగ్రెయిన్. అయితే దాంతోపాటు రాత్రుళ్ల చెమటలు పట్టే ఇబ్బందితోనూ బాధపడుతున్నారా? అయితే జాగ్రత్తగా ఉండాలంటున్నారు నిపుణులు. మైగ్రెయిన్, రాత్రుళ్ల విపరీతమైన చెమటలు పట్టడం.. ఈ రెండు సమస్యలు దీర్ఘకాలంగా ఉన్న మహిళల్లో గుండె సంబంధిత వ్యాధులు వచ్చే అవకాశం ఉందట. అంతేకాదు అమ్మాయిల్లో మైగ్రెయిన్ ఉంటే వారిలో మెనోపాజ్ లక్షణాలు త్వరగా కనిపిస్తాయని తాజా పరిశోధనల్లో తేలింది. అయితే అందరిలోనూ ఒకేలా జరగకపోయినా, మనవంతు జాగ్రత్తలు తీసుకోవాలి. కాబట్టి పోషకాహారం తీసుకుంటూ మంచి నిద్ర, వ్యాయామం ఉండేలా చూసుకోవాలి. నిరంతరం బిపి, బ్లడ్ షుగర్, అధిక బరువు, కొలెస్ట్రాల్ స్థాయిలను పరీక్షించుకోవాలి. ఇలా చేయటం వల్ల వాటి బారి నుంచి తప్పించుకునే అవకాశం పరిశోధకులు చెబుతున్నారు. ▫

# వంటకు ఏ నూనె మేలు..

ఆరోగ్యంగా ఉండాలని మార్కెట్‌లోకి వచ్చిన అన్ని రకాల నూనెలను వాడేస్తుంటారు. కాని ఏది మేలు చేస్తుంది అనేది తెలియదు. మరి ఏది మంచిదో తెలుసుకుందామా..



- **వేరు శెనగ..** దీంట్లో విటమిన్ ఇ, మోనో శాచురేటెడ్, ఒమేగా 6 యాసిడ్లు ఎక్కువగా ఉంటాయి. కంటిచూపునూ రక్త సరఫరాను మెరుగుపరుస్తుంది.
- **.నువ్వుల నూనె..** ఇతర వాటితో పోలిస్తే ఇది ఆహారం సులువుగా జీర్ణం కావడానికి సాయపడుతుంది. ఇందులో ఫ్యాటీయాసిడ్లు ఎక్కువ. దీనిలోని యాటీ ఇన్‌ఫ్లమేటరీ లక్షణాలు కీళ్ల, వంటి నొప్పులను తగ్గిస్తాయి.
- **సన్ ఫ్లవర్ నూనె ..** దీనిలో శాచురేటెడ్ ఫ్యాటీయాసిడ్లు తక్కువ. మోనోశాచ్చురేటెడ్, పాలీ అన్ శాచురేటెడ్ కొవ్వులు చాలా ఎక్కువ. కాబట్టి ఇది గుండె ఆరోగ్యానికి మేలు చేస్తుంది. దీంట్లో ఉండే యాసిడ్లు రక్తంలో కొవ్వు తగ్గేందుకు తోడ్పడతాయి.
- **ఆవ నూనె..** ఆరోగ్యకరమైన కొవ్వులు ఎక్కువగా ఉంటాయి. దీంట్లో ఒమేగా 3 ఫ్యాటీయాసిడ్లు ఉంటాయి. కాలేయం చుట్టూ కొవ్వు ఏర్పడకుండా చేస్తుంది. ఇది చర్మాన్ని కాంతిమంతంగా మారుస్తుంది. ▫

# జుట్టు మెరవాలంటే..



కేశాలు ఆరోగ్యంగా ఎదగాలంటే ఆహారం ద్వారా అందించే పోషకాలతో పాటు హెయిర్ మాస్క్‌ల ద్వారా కూడా బయట నుంచి పోషణ అందించాలి. ఇవి అలాంటివే..

**.. స్ట్రాబెర్రీలతో...**

**కావాల్సినవి :** స్ట్రాబెర్రీలు- (జుట్టు పొడవుని బట్టి సరిపడినన్ని) , కొబ్బరినూనె - ఒక చెంచా, తేనె-ఒక చెంచా .

**తయారీ :...** పైన చెప్పిన పదార్థాలన్నీ ఒక బౌల్‌లో తీసుకుని బాగా మిక్స్ చేయాలి. తర్వాత జుట్టుకి అప్లై చేసి కాసేపు అరనివ్వాలి. గోరువెచ్చగా ఉన్న నీళ్లతో శుభ్రం చేసుకుంటే సరి. నిగనిగలాడే కురులే కాదు. .చక్కటి సువాసన కూడా వస్తుంది.

**పెరుగుతో...**



**కావాల్సినవి :** తేనె-అరకప్పు, పెరుగు-అరకప్పు, బాదం నూనె- ఒక చెంచా.

**తయారీ :** ఇవన్నీ ఒక బౌల్‌లో తీసుకుని బాగా కలపాలి. ఈ మిశ్రమాన్ని జుట్టు కుదుళ్ల నుంచి చివర్ల వరకు రాసి ఇరవై నిమిషాలు ఆరనివ్వాలి. తర్వాత తక్కువ గాఢత ఉన్న షాంపూతో తలస్నానం చేయాలి.

**మందారతో...**



కప్పుకి సరిపడా మందార పూల రేకుల్ని తీసుకొని రాత్రంతా నానబెట్టాలి. ఉదయాన్నే ఆ మిశ్రమాన్ని మెత్తగా చేసి దానికి ఆలివ్‌నూనెని జత చేసి మాడుకి రాయాలి. గంట తర్వాత శుభ్రంగా నీటితో కడిగేయాలి. ఇలా చేస్తే కేశాలు మెత్తబడటమే కాక మెరుపును కూడా సంతరించుకుంటాయి. ఇవే కాకుండా ఇతరత్రా వివిధ రకాల హెయిర్‌మాస్క్‌లు ప్రయత్నించవచ్చు. అయితే మనకి ఏది నప్పుతుంది. అనేది సొంతంగా నిర్ణయించేసుకోకుండా సౌందర్య నిపుణుల సలహాలు తీసుకోవడం ఉత్తమం. ▫

# అరటిపండు ఎంత మంచిదో !



ఏడాది పొడవునా దొరికేదీ, అందరికీ అందుబాటులో ఉండేది, ఎంతగానో మేలు చేసేది ఏదంటే.. అది కచ్చితంగా అరటిపండే ఈ పండు తినడం వల్ల ఎన్నెన్ని ప్రయోనాలున్నాయో చూడండి. పొటాషియం, మెగ్నీషియం, మాంగనీస్, రిబోఫ్లేవిన్ ఫొలేట్, కాపర్, పీచు, బి 6, సి-విటమిన్లతో ఇది మంచి పోషకాహారం. తిన్న ఆహారాన్ని త్వరగా జీర్ణం చేస్తుంది రక్తపోటును అదుపులో ఉంచుతుంది. గుండె జబ్బులను రానివ్వదు. మనసుకు ఆహ్లాదం కలిగిస్తుంది. జ్ఞాపకశక్తిని పెంచుతుంది. ఇందులోని యంటీఆక్సిడెంట్స్ నొప్పి, వాపులను తగ్గించి.. మొత్తంగా శరీరాన్ని ఆరోగ్యంగా ఉంచుతాయి. హార్మోన్లను క్రమబద్ధం చేస్తుంది. అరటిపండు మూత్రపిండాల్లో సమస్యలను నివారిస్తుంది. వ్యాయామం చేసిన తర్వాత ఒక అరటిపండు తినడం అలవాటు చేసుకుంటే నీరసం తగ్గి, తక్షణ శక్తి వస్తుంది. ఇంత మేలు చేసే అరటిపండు ఎంతో రుచిగా కూడా ఉంటుంది. కనుక ఇష్టంగానే తినేయొచ్చు. దీన్ని ఓట్‌మీల్,మీల్క్‌షేక్, స్మూథీ, సలాడ్స్‌లోనూ వేసుకోవచ్చు. స్వీట్లు చేయొచ్చు. ఇన్ని లాభ్యాలున్నప్పటికెఈ అలుర్జీలు, ఉబ్బసం, సైనస్ లాంటి ఇబ్బందులేమైనా ఉండి బాధపడుతుంటే మాత్రం అరటిపండుకు దూరంగానే ఉండాలి. ▫

# ఎండలో మొక్కలు జాగ్రత్త..

**ఎండలు మొదలయ్యాయి అలా కాసేపు బయటికి వెళ్లొస్తే శరీరం తట్టుకోలేక పోతోంది కదూ. మనకే ఇలా ఉంటే పాపం.. రోజంతా ఎండలో ఉండే పెరటి మొక్కల పరిస్థితేంటి? వాటినీ జాగ్రత్తగా కాపాడుకోవాలి మరి!**



- మొక్కలకు ఈ కాలంలో సహజంగానే ఎక్కువ నీరు అవసరమవుతుంది. అలాగని పని అయిపోతుంది కదా అని ఒక్కసారే ఎక్కువ నీటిని పోసేయొద్దు. మొక్కలు చనిపోతాయి. మొక్కలు తీరును బట్టి నీటిని అందిస్తుండాలి. అలానే కుండీలు మార్చడం, మట్టిని వదులు చేయడం వంటివన్నీ ఇప్పుడు చేయకపోతేనే మేలు. అయితే ప్రూనింగ్ మాత్రం చేయొచ్చు. అంటే బాగా పెరిగిన, ఎండిన కొమ్మలను కత్తిరించడం అన్నమాట. ఇది మొక్క పెరుగుదలను ప్రోత్సహించడమే కాదు. ఎండ వేడిని తట్టుకునే శక్తినీ ఇస్తుంది.
- ఈ కాలంలో మొక్కలకు నీళ్లెన్ని పోసినా త్వరగా ఆవిరైపోతాయి. లేదా తొట్టెకు ఉండే రంధ్రాలు ద్వారా బయటకు వచ్చేస్తాయి. అందుకే ఉదయాన్నే, సూర్యుడి ప్రభావం తగ్గాక రెండు సార్లు నీటిని అందిస్తే మేలు. కుదరదు అనిపిస్తే.. కావాల్సినప్పుడల్లా నీటిని తీసుకునేలా మొక్కల కోసం కొన్ని పరికరాలు వస్తున్నాయి. వాటిని తెచ్చిపెట్టుకున్నా మంచిదే. లేదా చెక్క పొట్టును మొక్క మొదళ్లలో చల్లండి. అధిక వేడిమిని తట్టుకునేలా చేయడంలో ఇది చాలా బాగా సాయపడుతుంది.
- మొక్కలు ఆరోగ్యంగా ఎదగాలంటే తగిన పోషణ తప్పనిసరి. వీలున్నంత వరకూ ఇంటి వృథాని కంపోస్ట్‌గా మార్చి అందిస్తే మంచిది. ఏవైనా సమస్యలు ఎదురైనా ఈ కాలం రసాయన ఎరువుల జోలికి పోకపోవడమే మేలు. బదులుగా సహజ ఎరువులను

# జాజికాయ



జాజికాయ ఎక్కువ మోతాదులో తీసుకుంటే మత్తుమందులా హాని చేస్తుంది. చెవి, ముక్క నాలుకల ఘ్రాణ శక్తి తగ్గుతుంది. ఉద్వేగాలు పెరుగుతాయి. మానసిక అనారోగ్యం కలుగుతుంది. దానికి బానిసలవుతారు. ఇన్ని ఇబ్బందులున్నాయని తెలిశాక. జాజికాయ వీలైనంత తగ్గించడమో, అసలే మానేయడమో చేస్తే మేలు కదా! ▫

# కరుణించే దైవం వరుణుడు

**సకల జీవరాశికీ మేలు చేసేది భగవంతుడు ఒక్కడే. కరువు కాటకాలు సంభవిస్తే దేవుడికే మొర పెట్టుకుంటారు.** చెట్టుకో, పుట్టకో, రాయికో మొక్కుకుంటారు. పూజలు చేస్తారు. విరాటపర్వం చదువుతారు. కష్టాల నుంచి విముక్తి ప్రసాదించమని భక్తిశ్రద్ధలతో ప్రార్థిస్తారు. మన మొర ఆలకించేది, కరువు లేకుండా కరుణించేది వరుణుడే. ఈ లోకాన్ని సదా సంరక్షించే వరుణదేవుడి కరుణ అందరూ పొందాలి.



పడమటి దిక్కుకు పాలిస్తూ తెల్లని, చల్లనివాడైన వరుణుడి ప్రస్తావన భారత, విష్ణు ధర్మోత్తర పురాణాలోన కనిపిస్తుంది. ఈ జలాధిదేవత మనల్ని కరుణించాలంటే.. నీళ్లను జాగ్రత్తగా వినియోగిస్తూ జలసంపదను వృద్ధిచేయాలి. జలాన్ని పూజించాలి. మేఘాలు వరుణుడి అధీనంట ఉంటాయి. వరుణుడు వర్షాలు కురిపించంలో సిద్ధహస్తుడే కానీ, నీళ్లను నిర్లక్ష్యంచేస్తే ఆగ్రహిస్తాడని గ్రహించాలి. వరుణుడు శాంతస్వభావం గల దైవం. ఈ స్వామికి నక్షత్రాలు నేత్రాలని, వాటితో విశ్వాన్ని గమనిస్తూ.. ఎక్కడ కరువు సంభవించినా తక్షణం కరుణ చూపిస్తాడని పురాణ కథలు చెబుతున్నాయి. వరుణదేవుడు సముద్రగర్భంలో విశ్వకర్మ నిర్మించిన మణిమయ మందిరంలో కొలువుదీరి ఉంటాడు. ఓం జలబింబాయ విద్మ హే నీల పురుషాయ ధీమహి తన్నో వరుణః ప్రచోదయాత్ అనే మంత్రంతో ఈ జలాధిదేవతను స్మరించాలి. పుష్కరుడు, మనువు.. వరుణుడి సంతానం వరుణ దేవుడు చతుర్భుజాలతో దర్శనమిస్తాడు. భక్తితో ప్రార్థిస్తే ఇట్టే కరిగిపోయే దయామూర్తి. ఆ స్వామి కరుణిస్తే అకాల వర్షాలు రావు. అతివృష్టీ, అనావృష్టీ ఉండవు. సకల సౌభాగ్యాలూ చేకూరతాయి.

ఆధ్యాత్మికం

-ఎల్ ప్రఫుల్ల చంద్ర

# యుక్త వయసు నుంచీ..



కొంత మంది పిల్లలు కాలేజీ నుంచి వచ్చిన వేంటనేకనీసం ముఖం కడగరు. ఈ అలవాటు మానుకోమని చెప్పినా వినదు. కానీ యుక్త వయసులో చర్మసంరక్షణపై శ్రద్ధ వహిస్తేనే.. భవిష్యత్తులో అందంగా, ఆరోగ్యంగా ఉండొచ్చు. ఇందుకోసం వారికెలా అవగాహన కల్పించాలంటే..

- ఎదుగుతోన్న పిల్లల్లో హార్మోన్ల హెచ్చు తగ్గులు సహజం. ఈ మార్పునకు చదువుల ఒత్తిడి తోడైతే చర్మం ప్రభావితమవుతుంది. దీంతో మొటిమలు, బ్లాక్, వైట్ హెడ్స్ వంటివి మొదలవుతాయి. ప్రాథమిక దశలోనే వీటిని నిరోధించకపోతే అది శాశ్వత సమస్యగా మారొచ్చు. ఈ ఇబ్బందిని దాటేయాలంటే.. ఒత్తిడి తగ్గించుకోవడం, పరిశుభ్రత పాటించడం, ఆరోగ్యకరమైన ఆహారపుటవాట్లు చేసుకోవడం తప్పనిసరని వారికి వివరించండి. క్రమంగా దాన్ని పాటిస్తారు.
- స్కూల్, కాలేజీ నుంచి వచ్చిన వెంటనే స్నానం చేయమనాలి. లేదంటే ఉదయం నుంచీ ముఖంపై పేరుకున్న మురికీ, చెమట వల్ల చర్మం ఎలా ప్రభావితమవుతుందో చెప్పాలి. యుక్తవయసుకొచ్చేసరికి వారిది ఎలాంటి చర్మతత్త్వమో అర్థమవుతుంది. దానికి అనుగుణంగా సబ్బు లేదా ఫేస్‌వాష్‌ను ఎంపిక చేసిస్తే సరి. చర్మం ఆరోగ్యకరంగా ఉంటుంది.
- ఈ రోజుల్లో రసాయనాల్లేని, గాఢత తక్కువ క్లెన్సర్స్ లభ్యమవుతున్నాయినప్పుడు. ఉదయాన్నే ముఖం మైల్డ్ క్లెన్సర్‌తో శుభ్రపరుచుకోమనండి. ఇవి చర్మరంధ్రాల్లో మురికిని దూరం చేస్తుంది. ముఖం కడిగాక తడిగా ఉన్నప్పుడే మాయిశ్చరైజర్, ఆరాక సన్‌స్క్రీన్ రాయించాలి. ఎండ, దుమ్ము ప్రభావం పడకుండా ఇవి చర్మాన్ని సంరక్షిస్తాయి. రాత్రి నిద్రకు ముందు ముఖం కడిగి మాయిశ్చరైజర్ రాసే అలవాటు చేయాలి.
- టీనేజీ వయసులో అమ్మాయిలకు మేకప్‌పై మోజు ఉంటుంది. మితిమీరి ప్రయత్నిస్తే వాటిల్లో రసాయనాలు.. చర్మానికి హాని కలిగిస్తాయన్న విషయం వివరించండి. సేంద్రియ ఉత్పత్తులు ఎంపిక, సహజ పదార్థాల వినియోగం.. తెలిసేలా చేయండి. వారు దాన్ని కొనసాగిస్తారు.
- వారానికి రెండు లేదా మూడుసార్లు తలస్నానం చేస్తే చుండ్రు రాదని చెప్పాలి. రోజులో కనీసం రెండు లీటర్ల నీటిని తాగడం, పోషక విలువలున్న ఆహారాన్ని తీసుకోవడం అలవాటు చేస్తే చాలు. వారి ఆరోగ్యంతోపాటు యుక్తవయసులో ఎదురయ్యే చర్మ సమస్యలకూ.. చెక్ పెట్టొచ్చు. ▫

## చంద్రబాబు ముఖ్యమంత్రి కావాలి : మాజీ ఎమ్మెల్యే కోళ్ల

శృంగవరపుకోట, మార్చి 21 ప్రభాతవార్త



చంద్రబాబు ఎల్లప్పుడూ ఆరోగ్యంగా ఉండాలని ముఖ్యమంత్రి కావాలని కోరుతూ మండలంలోని కిల్తంపాలెం పంచాయతీ భర్తాపురం గ్రామంలో శ్రీ వెంకటేశ్వరస్వామి ఆలయంలో గురువారం మాజీ ఎమ్మెల్యే కోళ్ళ లలితకుమారి ప్రత్యేక పూజలు నిర్వహించారు. రానున్న ఎన్నికల్లో టీడీపీ, జనసేన, బిజెపి కూటమి విజయం సాధించాలని స్వామివారికి మొక్కుకున్నామని కోళ్ళ తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల టీడీపీ అధ్యఓడుడు జి.ఎస్.నాయుడు, క్లస్టర్ ఇన్‌చార్జి ఇందుకూరి శ్రీనువాసరాజు, యూనిట్ ఇన్‌చార్జి సూరప్పారావు, నాయకులు సత్తిబాబు రాజు, ఆడారి కృషరావు తదితరులు పాల్గొన్నారు.

## వైసీపీలో చేరికలు

విజయనగరం అర్బన్, మార్చి 21 ప్రభాతవార్త



నగరంలో డెప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి చేసిన అభివృద్ధి చూసి ఆయన నాయకత్వానికి ఆకర్షితులై పలువురు వైసిపిలో చేరుతున్నారని వైసిపి నగర అధ్యక్షుడు ఆశపు వేణు, ఫ్లోర్ లీడర్ ఎస్.వి.వి.రాజేష్ అన్నారు. గురువారం 50 డివిజన్ చెందిన తెలుగుదేశం, జనసేనకు చెందిన పలు కుటుంబాలు వైసిపి తీర్థం పుచ్చుకున్నాయి. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైఎస్సార్ నగర్ అభివృద్ధికి డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి కట్టుబడి ఉన్నారన్నారు. పట్టణంలో మూడు కోట్ల రూపాయల మేర వివిధ అభివృద్ధి పనులను డిప్యూటీ స్పీకర్ కోలగట్ల చేపట్టారన్నారు. కరోనా సమయంలో ప్రజలకు నమ్మకాన్ని, ధైర్యాన్ని ఇచ్చిన కోలగట్ల వీరభద్రస్వామి నాయకత్వాన్ని మెచ్చి ఈ పార్టీలో చేరామన్నారు. ఈ కార్యక్రమలో జోనల్ ఇన్‌చార్జిలు బొద్దాన అప్పారావు, మారం బాలబ్రహ్మరెడ్డి, వైసిపి నాయకులు తోణంగి జగన్నాథరెడ్డి పాల్గొన్నారు.

## ప్రజలంతా ఎన్డీఓ కూటమిని గెలిపించాలి బిజెపి నేత సుదీర్

విజయనగరం అర్బన్, మార్చి 21 ప్రభాతవార్త




రానున్న సార్వత్రిక ఎన్నికల్లో ఎన్డీఎ కూటమికే ఓటు వేయాలని బిజెపి అసెంబ్లీ కన్వీనర్ ఇమంది సుదీర్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. గురువారం బిజెపి అసెంబ్లీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన కేంద్రం ఇచ్చిన నిధులను సద్వినియోగం పరుచుకోలేదన్నారు. ముఖ్యమంత్రి బటన్ నొక్కి డబ్బులు పంచే కార్యక్రమం చేస్తున్నారే తప్ప అభివృద్ధి లేదన్నారు. ప్రజల ఎంతో బాధ్యతగా పన్నుల రూపంలో తమ కష్టాన్ని నగదు రూపంలో చెల్లిస్తుంటే ముఖ్యమంత్రి అందమైన మన రాష్ట్రాన్ని ఆర్థికంగా ఎంతో నష్టపెట్టారన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రదానమంత్రి అవాజ్‌యోజన పథకం కింద ప్రతీ పేదవారికి ఇళ్ల ఇమ్మని ప్రధాని ఆదేశిస్తే ప్రభుత్వం మాత్రం అందుకు వ్యతిరేకంగా పని చేస్తుందన్నారు. ఈ నెల 16వ తేదీన చిలకలూరిపేటలో ఎన్డీఎ కూటమి సమావేశంలో ప్రధాని నరేంద్రమోడీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని మరింత అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారన్నారు. ప్రజలంతా విజ్ఞతతో ఎన్డీఎ కూటమి అభ్యర్థిని గెలిపించాలన్నారు. ఈ సమావేశంలో బిజెపి జిల్లా కార్యదర్శి మజ్జి రమేష్, మూల అప్పారావు కూర్మారావు, జమ్ము రాంబాబు, పలువురు బిజెపి కార్యకర్తలు పాల్గొన్నారు.

## యువతీని మోసగించిన ముద్దాయికి 11 సంవత్సరాల జైలు ఐదు వేలు జరిమానా

రామభద్రపురం, మార్చి 21 ప్రభాతవార్త

మండల పరిధిలో గల రొంపిల్లి గ్రామం నందు ముదిలి కృష్ణ ఒక యువతీ మోసపు మాటలతో అత్యాచారం చేసినందు ఈ ముద్దాయికి 11 సంవత్సరాల జైలు శిక్ష ఐదు వేలు జరిమానా విజయనగరం జిల్లా స్పెషల్ జడ్జి కోర్టు ఆఫ్ ఉమెన్ జడ్జి ఎస్.పద్మావతి గురువారం శిక్ష విధించారు. బాదితురాలు తండ్రి కింతల సోములు ఫిర్యాదు మేరకు రామభద్రపురం మండల పోలీసులు కేసు నమోదు చేశారు. 2017 సంవత్సరంలో కృష్ణ ఈ అఘాయిత్యానికి పాల్పడ్డాన్నారు.

## అవగాహనతోనే క్షయవ్యాధి దూరం

రామభద్రపురం, మార్చి 21 ప్రభాతవార్త




క్షయవ్యాధిని దూరం చేసుకోవచ్చని మండల అభివృద్ధి అధికారి చుక్క ఈశ్వరమ్మ అన్నారు. ప్రపంచ క్షయవ్యాధి వారోత్సవాల్లో భాగంగా టీవీ సూపర్‌వైజర్ ఆర్.శ్రీదేవి ఆధ్వర్యంలో దుప్పలపూడి గ్రామం ర్యాలీ నిర్వహించి అనంతరం జరిగిన సభలో మాట్లాడారు. రెండు వారాలకు మించి దగ్గు, జ్వరం బరువు తగ్గడం వంటి లక్షణాలు ఉంటే దగ్గరలో ఉన్న పిహెచ్‌సిలో కఫం పరీక్షలు నిర్వహించుకోవాలని సూచించారు. ఈ ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జి కార్యదర్శి ఆడప ఈశ్వరరావు, హెల్త్ సూపర్‌వైజర్లు తదితరులు పాల్గొన్నారు.

## బిఎండబ్ల్యు మోటోరాడ్ ఇండియా సఫారీ 2024ఎడిషన్ ప్రారంభించింది

### బిఎండబ్ల్యూ మోటోరాడ్ ఓనర్లకోసం ప్రత్యేకంగా రిజిస్ట్రేషన్స్

విశాఖపట్నం, మార్చి 21, ప్రభాతవార్త

అందరూ ఆత్యంత ఆసక్తిగా వేచి చూస్తున్న రైడింగ్ ఎక్స్‌పీరియన్స్ బిఎండబ్ల్యూ మోటోరాడ్ మోటటార్ సైకిల్ యాజమానుల కోసం ప్రత్యేకంగా రూపొందించిన మోటోరాడ్ సఫారి ప్రపంచవ్యాప్తంగా అల్టిమేట్ రైడింగ్ ఎక్స్‌పీరియన్స్ లను అందిస్తుంది. విక్రమ్ పవాహ్ ప్రెసిడెంట్ మాట్లాడుతూ ప్రయాణానికి అతీతంగా ఉంటూ వ్యక్తిగత అభిరుచులను ఆవిష్కరించుకుని అన్వేషించుకునేందుకు ఎప్పుడూ చూడని భూభాగాలను గుర్తించి వెళ్ళేందుకు అసమానమైన మార్గాన్ని అందిస్తుంది. వీకెండ్ ఎస్కేప్‌లతో మోటార్ సైకిల్ ఔత్సాహికులకు రైడింగ్ అనుభవాన్ని అందించడానికి సిద్ధంగా ఉంది. ఈప్రత్యేకమైన సఫారి లు భారతదేశం వ్యాప్తంగా విస్తరించి ఉన్న బిఎండబ్ల్యూ డీలర్ నెట్‌వర్క్ ద్వారా నిర్వహిస్తుండగా ఇది బిఎండబ్ల్యూ మెటోరాడ్ మోటార్‌సైకిళ్ల యాజమానులకు సాహన యాత్రలలో అసమనామైన అవకాశాలను అందిసు_ంది. 5నుంచి 7 రోజుల ప్రయాణాన్ని ఏకబిగిన ప్రారంభించి ముగిస్తుంది. ప్రతి మలుపులో నిపుణుల మార్గదర్శకత్వాన్ని అందిస్తుందన్నారు. ఒక శక్తివంతమైన కమ్యూనిటీ వాతావరణాన్ని ప్రోత్సహిసు_ంది. మార్గంలో ఎదురయ్యే అద్భుతమైన లా ్యండ్‌స్కేప్‌లు ,విస్టాలను పూర్తిగా ఆస్వాదించి మరుపురాని అనుభవాలను సొంతం చేసుకోనేలా ప్రోత్సహిస్తే ఫ్లెక్సిబిలిటీని దృష్టిలో ఉంచుకుని ఈ కార్యక్రమాన్ని రూపొందించారు. మూడు గిరిజన పంచాయతీలో బాబుష్యూరిటీ భవిష్యత్ గ్యారంటీ.

## మండలంలో ఏజెన్సీ



పాచిపెంట, మార్చి 21 ప్రభాతవార్త

మండలంలో ఏజెన్సీ గిరిజన పంచాయతీలో అయిన సతాబి మూటకూడు, గరిసుగుడ్డి గిరిజన గ్రామాల్లో దేశం పార్టీ పోలిట్ బ్యూరో సభ్యురాలు, సాలూరు టీడీపీ అభ్యర్థి గుమ్మడి సంధ్యారాణి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఆమె గురువారం పలు గ్రామ పంచాయతీలు సందర్శించి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా దేశం పార్టీలోకి ఆయా పంచాయతీల నుంచి వంద కుటుంబాలు మండల పార్టీ అధ్యక్షులు పిన్నింటి ప్రసాద్ బాబు అధ్యక్షతన గ్రామ నాయకులు దోనేరు ఆనంద్, ముఖి రామస్వామి, వలసి అప్పలస్వామి, ముఖి సింహచలం ఆధ్వర్యంలో పార్టీలో చేరాయి. వారికి సంధ్యారాణి కండువాలు వేసి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దేశంపార్టీ హయాంలోనే రాష్ట్ర అభివృద్ధి చెందిందన్నారు. పార్టీ అధినేత చంద్రబాబునాయుడుకు అవకాశం ఇచ్చి టీడీపీ సైకిల్ గుర్తుపై ఓటు వేసి నన్ను ఎమ్మెల్యేగా గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు రాష్ట్ర సెక్రటరీ ముఖి సూర్యనారాయణ, సర్పంచ్‌లు గూడెపు యుగంధర్, కొత్తల పోలినాయుడు, ఎంపిటిసి ఉమ, జనసేన మండల అధ్యక్షుడు దండి మోహనరావు, కర్రివలస దేశం పార్టీ సీనియర్ నాయకులు బ్రహ్మన్న తదతరులు పాల్గొన్నారు.

## సమస్యాత్మక, అతి సమస్యాత్మక గ్రామాలు గుర్తింపు

బలిజిపేట, మార్చి 21 ప్రభాతవార్త



రానున్న సార్వత్రిక ఎన్నికలు 2024లో భాగంగా గురువారం జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ బలిజిపేట పోలీస్‌స్టేషన్ పరిధిలో గల సమస్యాత్మక అతిసమస్యాత్మక గ్రామాలైన బిలిజిపేట, పెదపెంకి, బర్లి, వంతరాం, చిలకలపల్లి, గంగాడ, నారంనాయుడు వలస, గలావిల్లి తదతర గ్రామాల్లోని పోలింగ్ స్టేషన్ భవనాలను సందర్శించి వాటి స్థితిగతులు, మౌళిక వసతులు భద్రతపరమైన ఏర్పాట్లుపై అడిగి తెలుసుకుని తగు సూచనలు, సలహాలు ఇచ్చారు. ఈ పోలింగ్ స్టేషన్స్ సందర్భనలో ఎస్పీతో పాటుగా పార్వతీపురం రూరల్ సిఐ కె.రవికుమార్, బలిజిపేట ఎస్.ఐ పాపారావు కూడా పాల్గొన్నారు.

## నాయకులకు దిశా నిర్దేశం చేసిన చిన్న శ్రీను

విజయనగరం, మార్చి 21 ప్రభాతవార్త ప్రతినిధి



ఉమ్మడి విజయనగరం జిల్లా పరిషత్ చైర్‌పర్సన్, వైసీపీ ఉత్తరాంధ్రా జిల్లాల రీజనల్ డిప్యూటీ కో–ఆర్డినేటర్ చిన్న శ్రీను గురువారం గరివిడి మండలంలోని పార్టీ ముఖ్య నాయకులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. పాలవలస గ్రామంలో జరిగిన ఈ సమీక్షా సమావేశంలో మండల పరిధిలోని అన్ని గ్రామాలకు చెందిన ముఖ్య నాయకులు పాల్గొన్నారు. బూత్ కమిటీ సభ్యులతో కలిసి ఎన్నికల్లో చేపట్టాల్సిన కార్యక్రమాలు, అనుసరించాల్సిన వ్యూహ ప్రతి వ్యూహాలకు సంబంధించి చిన్న శ్రీను ఈ సందర్భంగా వారికి దిశా నిర్దేశం చేశారు. పార్టీ నాయకులు మీసాల విశ్వేశ్వరరావు, జెడ్పీటీసీ వాకాడ శ్రీనివాసరావు, కొణిశ కృష్ణంనాయుడు, పొన్నాడ కుమార్ కూడా ఈ సమావేశంలో పాల్గొన్నారు.

## నలుగురు వలంటీర్ల తొలగింపు- కలెక్టర్ నాగలక్ష్మి

విజయనగరం, మార్చి 21 ప్రభాతవార్త ప్రతినిధి

ఎన్నికల ప్రవర్తనా నియమావళిని ఉల్లంఘిస్తూ రాజకీయ పార్టీల ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న ఇద్దరు వలంటీర్లను తొలగించినట్లు జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి వెల్లడించారు. ఎస్.కోట అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలోని ఎస్.కోట మండలం అలుగుబిల్లి గ్రామ సచివాలయం పరిధిలోని గ్రామ వలంటీర్లు బత్తుల కృష్ణ, బోనెల మనోజ్ కుమార్‌లను విధుల నుంచి తొలగిస్తూ ఉత్తర్వులు జారీ చేశామని ఆమె పేర్కొన్నారు. ఈ ఇద్దరు వలంటీర్లు స్థానిక శాసనసభ్యుడి ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నట్లు వచ్చిన ఫిర్యాదుపై అక్కడి రిటర్నింగ్ అధికారి విచారణ చేపట్టి వారిపై వచ్చిన ఆరోపణలు నిజమని నిర్ధారించారని కలెక్టర్ నాగలక్ష్మి వివరించారు. ఈమేరకు ఆ ఇద్దరు వలంటీర్లపై చర్యలు తీసుకున్నామని ఆమె స్పష్టం చేశారు. అలాగే, ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న గరివిడి మండలం చుక్కవలస గ్రామానికి చెందిన వలంటీర్లు కిల్లాన ప్రసాద్, రేవళ్ళ త్రినాథ్‌లను కూడా విధుల నుంచి తొలగించామని కలెక్టర్ నాగలక్ష్మి పేర్కొన్నారు.

## ఇక మాటల్లేవ్...చేతలే...!.

విజయనగరం, మార్చి 21 ప్రభాతవార్త ప్రతినిధి




క్షేత్ర స్థాయిలో ఎన్నికల ప్రవర్తనా నియమావళిని ఖచ్చితంగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి ఆదేశించారు. కోడ్ ఉల్లంఘనపై దృష్టి సారించి కేసులు నమోదు చేయాలని స్పష్టంగా సూచించారు. నిర్లిప్తతను వీడాలని విస్పష్టంగా అధికారులను ఆదేశించారు. ఎన్నికల విధుల్లో నిర్లక్ష్యం ప్రదర్శించే అధికారులు, సిబ్బందిపై చర్యలు తీసుకుంటామని, ఇక మాటలు ఉండవని, చేతలే ఉంటాయని ఆమె కరాఖండీగా చెప్పారు. ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చి ఇప్పటికే 72 గంటలు దాటిపోయిందని, నిబంధనలను అమలు చేయని వారిపై కఠిన చర్యలు తప్పవని ఆమె హెచ్చరించారు.

## ఏసీబీకి చిక్కిన రెవెన్యూ అధికారి...!.



విజయనగరం, మార్చి 21 ప్రభాతవార్త ప్రతినిధి

ఎన్నికల వేళ ఎవడి గోల వాడిదే అనుకున్నాడో...లేక మన గోల మనదే అనుకున్నాడో గానీ ఓ రెవెన్యూ అధికారి గురువారం ఏసీబీ అధికారులకు అడ్డంగా బుక్కయ్యాడు....జిల్లా కేంద్రమైన విజయనగరం తహశిల్దార్ కార్యాలయంలో డిప్యూటీ తహశిల్దార్‌గా పనిచేస్తున్న కొట్నాన శ్రీనివాస రావు పది వేల రూపాయలు లంచంగా తీసుకుం టూ రెడ్ హ్యాండెడ్‌గా దొరికిపోయాడు...స్థానికంగా సంచలనం రేకెత్తించిన ఈ సంఘటనకు సంబంధిం చిన వివరాలు ఇలా ఉన్నాయి... విజయనగరం నోబుల్ నగర్‌కు చెందిన మురళి అనే వ్యక్తి తన స్థలానికి సంబంధించి సర్వే నెంబర్ ఎండార్స్‌మెంట్ కోసం తహశీల్దార్ కార్యాలయానికి వెళ్ళాడు.. మురళి పని పూర్తి చేసేందుకు అక్కడ పని చేస్తున్న డిప్యూటీ తహశీల్దార్ పట్నాన శ్రీనివాసరావు లంచం గా పది వేలు ఇవ్వాలని ఆయన్ని డిమాండ్ చేశారు. లంచం ఇచ్చేందుకు అంగీకరిస్తూనే డిప్యూటీ తహశీల్దార్ శ్రీనివాసరావు వ్యవహారాన్ని మురళి విజయనగరం ఏసీబీ అధికారులకు చేరవేశాడు... ఈ మేరకు ఏసీబీ డిఎస్పీ రామచంద్రరావు నేతృత్వంలో అధికారులు పక్కా ప్రణాళికతో గురువారం దాడి చేశారు. తహశీల్దార్ కార్యాలయంలోనే మురళి నుంచి డిప్యూటీ తహశీల్దార్ శ్రీనివాసరావు లంచం తీసుకుంటుండగా ఏసీబీ అధికారులు దాడి చేసి పట్టుకున్నారు. అనంతరం అధికారులు కార్యాలయంలోని రికార్డులను పరిశీలించారు. కాగా లంచం తీసుకుంటూ పట్టుబడిన డిప్యూటీ తహశీల్దార్‌ను శుక్రవారం ఏసీబీ కోర్టులో హాజరు పరుస్తామని ఏసీబీ అధికారులు ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఈ దాడుల్లో సిఐ రమణతో పాటు ఇతర సిబ్బంది కూడా పాల్గొన్నారు.

## గజ దొంగల ముఠా మళ్ళీ వస్తోంది...!.

విజయనగరం, మార్చి 21 ప్రభాతవార్త ప్రతినిధి



గతంలో మాయ మాటలు చెప్పి మోసం చేసిన గజ దొంగల ముఠా మళ్ళీ వస్తోందని, అప్రమత్తంగా ఉండాలని ఉమ్మడి విజయనగరం జిల్లా చైర్‌పర్సన్, వైసీపీ ఉత్తరాంధ్రా జిల్లాల రీజనల్ డిప్యూటీ కో–ఆర్డినేటర్ మజ్జి శ్రీనివాస రావు(చిన్న శ్రీను) హెచ్చరించారు. గుర్ల మండలం ఎస్ఎస్ఆర్ పేట గ్రామంలో గురువారం జరిగిన ఎన్నికల ప్రచారంలో మంత్రి బొత్స సత్యనారాయణతో పాటు చిన్న శ్రీను కూడా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాయ మాటలు చెప్పే వాళ్ళని నమ్మవద్దని సూచించారు. సీఎం జగన్ నేతృత్వంలోని వైసీపీ ప్రభుత్వం అందించిన సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలే శ్రీరామ రక్ష అని ఆయన ఈ సందర్భంగా స్పష్టం చేశారు. పార్టీ యువ నాయకుడు బొత్స సందీప్, పులిరాజు, శిర అప్పల నాయుడు, జమ్ము స్వామి నాయు డుతో పాటు పార్టీకి చెందిన పలువురు నాయకులు, కార్యకర్తలు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## దిగొచ్చిన నెల్లిమర్ల తెలుగు తమ్ముళ్ళు, అన్నయ్యలు...!.

విజయనగరం, మార్చి 21 ప్రభాతవార్త ప్రతినిధి

ఎట్టకేలకు నెల్లిమర్ల తెలుగు తమ్ముళ్ళు, అన న్నయ్యలు దిగొచ్చారు...నియోజకవర్గ పార్టీ టిక్కెట్ తమలో ఎవరో ఒకరికి రాలేదనో....బాధ పడితే గానీ బోధ పడదని అనుకున్నారో...లేక తెగేదాకా లాగకూడదనుకున్నారో...వెరసి, వాళ్ళ అంతర్మథనం, అంతరార్థం ఏదైనా గానీ మొత్తం మీద నిర్ణయం మార్చుకున్నారు...జనసేన అభ్యర్థిని లోకం మాధవికి మద్దతు ఇచ్చేది లేదని, ఆమెతో కలిసి ఎన్నికల ప్రచారంలో పాల్గొనేది లేదని ఇప్పటి వరకూ దూరంగా తిరిగిన తమ్ముళ్ళు ఎట్టకేలకు ఆమెతో కలిసి పని చెయ్యాలని, ఆమెతో కలిసి ఎన్నికల ప్రచారంలో పాల్గొనాలని డిసైడ్ అయిపోయారు..ఈమేరకు టీడీపీ నేతలంతా ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసుకుని మరీ తమ నిర్ణయాన్ని వెల్లడించారు. దీంతో లోకం మాధవి ఒంటరి పోరుకు తెరపడినట్లయింది...ఆమె ఎన్నికల ప్రచారానికి లైన్ క్లియర్ అయినట్లయింది..!.

## బీజేపీ నాన్చుడు...టీడీపీ మూలుగుడు...!.

విజయనగరం, మార్చి 21 ప్రభాతవార్త ప్రతినిధి

విజయనగరం పార్లమెంటరీ నియోజకవర్గంలో కూటమి తరపున పోటీ చేసే అభ్యర్థి ఎవరనే దానిపై నెలకొన్న ప్రతిష్టంభన ఇంకా కొనసాగుతూనే ఉంది...నియోజకవర్గం నుంచి తమ పార్టీ అభ్యర్థి పోటీ చేస్తారా లేదా అనేదానిని తేల్చకుండా బీజేపీ నాన్చుతోంది...కాసేపు చేస్తామని, మరి కాసేపు విజయనగరం వద్దు...ఇంకో చోట ఇవ్వండని టీడీపీ అధినేత చంద్రబాబుతో బేర సారాలతో పాటు మారాం కూడా చేస్తోంది..ఈ నాన్చుడు ధోరణి పట్ల ఇటు టీడీపీ క్యాడర్‌తో పాటు జన సైనికులు కూడా మల్లగుల్లాలు పడుతున్నారు...బీజేపీ తీరు పట్ల బహిరంగంగానే విసుక్కుంటున్నారు...ఏదో ఒకటి తేల్చకుండా ఈ నసుగుడేమిటని అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. అయితే, బీజేపీ ప్రపోజల్ పట్ల చంద్రబాబు కూడా సుముఖంగా లేరని పార్టీ వర్గాల్లో ప్రచారం జరుగుతోంది..ముందు అనుకున్నట్లు విజయనగరం పార్లమెంటరీ నియోజకవర్గం నుంచి పోటీ చేస్తే చెయ్యండని, లేకపోతే మాకు వదిలెయ్యండని ఆయన బీజేపీ అగ్ర నేతలతో కరాఖండీగా చెప్పారని అంటున్నారు..ఈ నేపథ్యంలోనే ఏదీ తేల్చుకోలేక బీజేపీ మల్లగుల్లాలు పడుతోందని అంటున్నారు. ఇక బీజేపీ గనుక పోటీ చెయ్యని పక్షంలో టీడీపీ నుంచి అభ్యర్థి ఎవరవుతారనే దానిపై ఆసక్తికరమైన చర్చ జరుగుతోంది..కేంద్ర మాజీ మంత్రి అశోక్ గజపతి రాజు ఈసారి పోటీ చేసే అవకాశాలు దాదాపు లేవనేది స్పష్టమైపోయింది.. కూటమి జాబితా వెలువడక ముందు గేదెల శ్రీనివాస్, కంది చంద్రశేఖర్‌ల పేర్లు బాగా వినిపించింది.. ఇప్పుడు మళ్ళీ ఆ ఇద్దరి పేర్లే వినవస్తుండడంతో పాటు ఈ ఇద్దరిలో కంపేర్ చేస్తే కంది చంద్ర శేఖర్ ముందు వరుసలో ఉంటారని కూడా పార్టీ వర్గాలు అంచనా వేస్తున్నాయి..ఎందుకంటే..శేఖర్ కాపు సామాజిక వర్గానికి చెందిన వారే కాకుండా పార్లమెంటరీ నియోజకవర్గ పరిధిలోని నాలుగైదు నియోజక వర్గాల్లో ఎన్నో కుటుంబాలతో బంధుత్వం ఉంది...అంతేకాకుండా అశోక్ గజపతి రాజు ఆశీస్సులు కూడా పుష్కలంగా ఉన్నాయి...వీటన్నింటితో పాటు శేఖర్ కూడా నెలిమర్ల అసెంబ్లీ నియోజకవర్గానికే చెందిన వారు కాబట్టి జనసేన అభ్యర్థిని లోకం మాధవికి కూడా ప్లస్ పాయింట్ అవుతుందని పార్టీ వర్గాలు భావిస్తున్నాయి...ఎలాగూ బీజేపీ నేతలు ఢిల్లీ వెళ్ళారు కాబట్టి ఒకటి రెండు రోజుల్లో విజయనగరం నుంచి కూటమి అభ్యర్థి ఎవరనే దానిపై క్లారిటీ వస్తుందని చెబుతున్నారు...బీజేపీ తన అభ్యర్థిని బరిలో దింపుతుందా లేక టీడీపీకి వదులుతుందా అనేది వేచి చూడాలి..!


పార్వతీపురం మన్యం విజయనగరం
25 Glorious years
వార్త


## ఎన్నికలు నిభందనులు తప్పక పాటించాలి

బొబ్బిలి:మార్చి21ప్రభాతవార్త:



ఎన్నికల నిభందనులు తప్పకపాటించా లని బొబ్బిలి రెవిన్యూడివిజనల్‌అధికారిణి ఎ సాయిశ్రీ వెల్లడించారు. గురువారం స్థానిక ఆర్‌డిఓ కార్యాలయంలో విలేకర్లతో సమావేశం ఏర్పాటుచేసారు. ఈసందర్భం గా ఆమె మాట్లాడుతూ ఎన్నికల కమీషనర్ ఇచ్చిన ఆదేశాలను తప్పక పాటించాలని 19 నిభందలనులు తప్పక పాటించాలని అన్నారు. లౌడ్‌స్పీకర్లుపెట్టాలన్నా, తాత్కాలిక పార్టీఆఫీసు బూత్200 మీటరులో దూరం ఉండునట్లు తీసుకొవాలి, ఎన్నిలకు వాడవలసిన వాహాలనుకు, లౌడ్‌స్పీకర్లుకు, స్టీట్‌కెమారా, లౌడ్‌స్పీకర్లు, ఎన్నికలుసమావేశం స్టేజ్, మౌకులు బారీక్యాడ్లుతదితర ఆంశాలను తప్పకుండా అనుమతి తీసుకొవాలి, అంతర్‌జిల్లాపరిమిట్‌కు, లౌవుడ్‌స్పీకర్లుకు అనుమతి ,ర్యాలీలకు, అబ్యర్ధిసొంతవాహనకు. పార్టీనాయకులువాడుతున్నవాహానంలకు, లౌవుడ్‌స్పీకర్లుతోవాహానంకు ,కరపత్రాలకు, బ్యానర్లు, ఫ్లెక్సీలకు కూడా అనుమతులు తీసుకొవాలని అన్నారు. ర్యాలీలకు చిన్నపిల్లులను అనుమతి లేదని అన్నారు. వాలంటీర్లు, ఎప్పుడు ఎక్కడ ర్యాలీలు, పాల్గొనకూడదని అన్నారు. ప్రతీ ఉద్యోగి ఎన్నికల నిభందలను పాటింకపోత చర్యలుతప్పవన్నారు. మై క్రోఅబ్జర్వర్లు, ఫ్లైయింగ్ స్కాడ్లు ,ఎప్పటి కప్పుడు తమపనివారు చేసుకుపోతారని అన్నారు. ఎప్పటికప్పుడు సామాజకమాద్యమాలు లో నిభంద నలకు వెతిరేకంగా ఉంటే కటిన చర్యలు తప్పవని అన్నారు.

## సి.విజన్ యాప్ ఫిర్యాదులపై చర్యలు తీసుకోవాలి




పార్వతీపురం, మార్చి 21 ప్రభాతవార్త

సి–విజన్ యాప్ నందు వచ్చే ఫిర్యాదులపై వెంటనే చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి నిశాంత్‌కమార్ రిటర్నింగ్ అధికారులను ఆదేశించారు. ఎన్నికల ఏర్పాట్లపై రిటర్నింగ్ అధికారులతో జిల్లా కలెక్టర గురు వారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పౌరులు కోడ్ ఉల్లంఘన సంబంధించి చర్యలు గుర్తించినచో సి.విజల్‌యాప్ నందు తమ ఫిర్యాదులను నమోదు చేయవచ్చని నమోదు చేసిన 10 నిముషాల్లో స్పందించి ఫిర్యాదుదారునికి తీసుకున్న చర్యలపై తెలియజేయాలన్నారు. సి.–విజన్ యాప్‌లో వచ్చిన ఫిర్యాదుపలై పర్యవేక్షణ ఉండుందని కాబట్టి వాటి పరిష్కారంలో నిబద్ధతతో పని చేయాలని తెలిపారు. కంట్రోల్‌ఖ కేంద్రాలు నిరంతరం పని చేయాలని, రాత్రి సమయంలో మరింత అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. తనిఖీ బృందాలు ఫిర్యాదు అందిన వెంటనే సంఘటన స్థలానికి వెళ్లుటకు సిద్దంగా ఉండాలని తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో పాలకొండ రిటర్నింగ్ అధికారి, పార్వతీపురం ఐటిడిఎ ప్రాజెక్టు అధికారి సి.విష్ణుచరణ్, ఇన్‌చార్జి జిల్లా రెవెన్యూ అధికారి జి.కేశవనాయుడు, డిప్యూటీ కలెక్టర ఆర్.వి సూర్యనారాయణ, రిటర్నింగ్ అధికారి, పార్వతీపురం రెవెన్యూ డివిజనల్ అధికారి కె.హేమలత, కురుపాం రిటర్నింగ్ అధికారి, పాలకొండ రవెన్యూ డివిజన్ అధికారి ఎ.వి.రమణ పాల్గొన్నారు.

## వైసీపీలో పలు కుటుంబాలు చేరిక

దత్తిరాజేరు, మార్చి 21 ప్రభాతవార్త

మండలంలోని షికారుగంజి గ్రామ పంచాయతీ నుంచి టీడీపీ కార్యకర్త చెల్లూరి వెంకటరావు టీడీపీ పార్టీ వీడి వైఎస్సార్ పార్టీలో చేరారు. ఆయనతో పాటు ఎస్టీవలస గిరిజన మహిళలు 50 కుటుంబాలతో వైసీపీ తీర్థం పు చ్చుకున్నారు. శాసనసభ్యులు బొత్స అప్పలన రయ్య సమక్షంలో చేరారు. గురువారం గజపతి నగరం కల్యాణ మండపంలో కార్యకర్తల సమా వేశం నిర్వహించారు. పార్టీలో చేరిన వారికి పార్టీ కండువా వేసి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వెంకటరావు మాట్లాడుతూ మృదుస్వభావి విద్యావంతులు ప్రజల కష్టాలు తెలిసిన వ్యక్తి నియోజక వర్గాన్ని అభివృద్ధి పధంలో నడిపించిన ఎమ్మెల్యే బొత్స అప్పలనర్సయ్యకు ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి అఖండ విజయాన్ని చేకూరుస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెలీసి సురేష్, మార్కెట్ కమిటీ చైర్మన్ ముత్యాలనాయుడు, సింహద్రప్పలనాయుడు, జడ్పీటీసీ రౌతు రజేశ్వరి, సర్పంచ్ సుంకరి వెంకటరమణ, వ్యవసాయ సలహా మండలి చైర్మన్ దన్నాన త్రినాదరావు, వెంకటరావు పాల్గొన్నారు.

## పాంచాలిలో 11 మంది వాలంటీర్లపై వేటు

పాచిపెంట, మార్చి 21 ప్రభాతవార్త



ఎన్నికల కోడ్ అమలు చేసిన తరువాత మండలంలో పాంచాలి గ్రామంలో పని చేసిన సచివాలయం గ్రామ వాలంటీర్లను నిబంధనలకు విరుద్ధంగా రాజకీయ పార్టీలతో ప్రచారం చేశారన్న ఫిర్యాదులు మేరకు 11 మందిని తొలగించినట్లు ఎంపిడివో లక్ష్మీకాంత్, గురువారం విలేకర్లకు తెఇపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సాలూరు నియోజకవర్గం ఎన్నికల రిటర్నింగ్ అధికారి ఆదేశాల మేరకు వారిని విధుల నుంచి తొలగించినట్లు ఆయన తెలిపారు. వాలంటీర్లపై బుధవారం 20వ తేదీన ఫిర్యాదు మేరకు వారిపై గురువారం విచారణ చేసి తొలగించినట్లు తెలిపారు. ఎవరైనా ఎన్నికల కోడ్‌ను ఎవరైనా ఉల్లంఘిస్తే చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు.

## అంధవరపునకు అరుదైన గౌరవం



కురుపాం, మార్చి 21 ప్రభాతవార్త

నాలుగు దశాబ్దాలుగా సామాజిక సేవలు అందిస్తునన అందరి మన్ననలు పొందుతున్న కురుపాం గ్రామానికి చెందిన అంధవరపు కోటేశ్వరరావుకు అరుదైన గౌరవమైన డాక్టరేట్ బిరుదు దక్కింది. గురువారం విశాఖకు చెందిన సెయింట్ పాల్స్ డియాలజికల్ కాలేజీ వారు ప్రకటించిన డాక్టరేట్ బిరుదును ఆయన సేవలు గుర్తించి విశాఖ పబ్లిక్ లైబ్రరీలో అందించారు. సామాజిక, జిల్లా కళింగ వైశ్య సంఘం అధ్యక్షుడు, మాజీ జడ్పీటీసీ అంధవరపు కోటేశ్వరరావు ఈ ప్రాంతంలో అనేక సామాజిక సేవలను ప్రజలకు అందించారు. ముఖ్యంగా కరోనా సమయంలో తన ప్రాణాన్ని లెక్క చేయకుండా మాస్కులు, శానిటేషన్లులు ప్రతి ఇంటికి అందించారు. నాలుగు దశాబ్దాలుగా చేస్తున్న సేవ కార్యక్రమాలను గుర్తించి డాక్టరేట్‌ను ప్రకటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ అరుదైన గౌరవం తనకు దక్కడం ఆనందంగా ఉందన్నార. దీనికి సహకరాన్ని అందించిన పెద్దలకు కృతజ్ఞతలు తెలిపారు.

## బిజెపి అసెంబ్లీ కన్వీనర్ బూర్లె శ్రీధర్

భోగాపురం (పూసపాటిరేగ), మార్చి 21 ప్రభాతవార్త



బిజెపి అసెంబ్లీ కన్వీనర్ బూర్లె శ్రీధర్ ఆధ్వర్యంలో ఆధ్వర్యంలో బిజెపి, టీడీపీ ఉమ్మడి అభ్యర్థి లోకం మాధవి పూర్తిస్థాయిలో మద్దతిస్తూ సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా ఆమె పాల్గొని ప్రసంగించారు. మూడు పార్టీలు కలిసి పని చేసి ఈ దరా ్మర్గం పాలనను అంతం చేయాలన్నారు. తనకు సహకరించడానికి వచ్చిన బిజెపి నేతలు కార్యకర్తలకు మాధవి దన్యవాదాలు తెలియజేశారు. ఈ సమావేశంలో బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## డిప్యూటీ సీఎంను కలిసి ఎంపి అభ్యర్థి తనూజరాణి



సాలూరు, మార్చి 21 ప్రభాతవార్త

సాలూరు పట్టణంలో ఉప ముఖ్యమంత్రి పీడిక రాజన్నదొరను వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అరకు పార్లమంఎటు అభ్యర్థి డాక్టర్ గుమ్మ తనూజరాణి మర్యాదపూర్వకంగా కలిశారు. గురువారం ఉదయం డిప్యూటీ సీఎం క్యాంప్ కార్యాలయానికి చేరుకున్న తనూజరాణితో వైసిపి యువజన విభాగం రాష్ట్ర కార్యదర్శి చెట్టి వినయ్‌కూడా ఉన్నారు. ఈ సందర్భంగా వారు రాజన్నదొరకు పుష్పగుచ్చం అందించి ధుశ్శాలువతో సత్కరించి ఆయన ఆశీర్వాదం తీసుకున్నారు. అనంతరం జరగబోవు ఎన్నికలలో పార్టీ కార్యాచరణపై కొద్దిసేపు ముచ్చటించారు. వైఎస్సార్ సీపీ అరుకు పార్లమెంటు అభ్యర్థి డాక్టర్ గుమ్మ తనూజారాణి నియమితులైన తరువాత డిప్యూటీ సీఎం రాజన్నదొరను మొదటిసారిగా కలిశారు.

# మెగాస్టార్ 'విశ్వంభర' హైదరాబాద్ షెడ్యూల్ కంప్లీట్...

మెగాస్టార్ చిరంజీవి తాజా చిత్రం విశ్వంభర.. వశిష్ట దర్శకత్వం వహిస్తున్నఈచిత్రం టైటిల్ గ్లింప్స్ విడుదలయ్యాక అంచనాలు ఆకాశాన్ని తాకాయి.. తాజాగా హైదరాబాద్‌లో ఓ కీలక షెడ్యూల్‌ను యూనిట్ పూర్తిచేసింది.. చిరంజీవి, త్రిష కృష్ణన్ తదితరులు షూటింగ్‌లో పాల్గొన్నారు. ఈ షెడ్యూల్‌లో కొన్ని టాకీ పార్ట్స్, పాట, యాక్షన్ బ్లాక్‌ను చిత్రీకరించారు.. చిరంజీవి నివాసంలో సంగీత దర్శకుడు ఎంఎం కీరవాణితో సహా మొత్తం బృందంతో పాటు త్రిష కృష్ణన్ కొన్ని



ఫొటోలను సోషల్‌మీడియాలో షేర్ చేశారు. ఇదొక లెజెండరీ, అద్భుతమైన రోజు .విశ్వంభర.. అని ఆమె పోస్ట్‌చేశారు. చిరంజీవి, త్రిష, వశిష్ట, కీరవాణి, విక్రమ్, వంశీ, చోటా కె.నాయుడు, ఎఎస్ ప్రకాష్ కన్పిస్తున్న మరో పోస్టర్‌ను మేకర్స్ విడుదల చేశారు. నీ మెగా ఫాంటసీ అడ్వెంచర్‌ను ప్రముఖ నిర్మాణ సంస్థ యువి క్రియేషన్స్ నిర్మిస్తోంది.. విక్రమ్, వంశీ, ప్రమోద్ ఈ భారీ చిత్రాన్ని నిర్మిస్తున్నారు.. ఈచిత్రం 2025 సంక్రాంతికి జనవరి 10న విడుదల కానుందని మేకర్స్ తెలిపారు.

# 'నీ దారే నీ కథ' టీజర్

జెవి ప్రొడక్షన్స్ బ్యానర్‌పై వంశీ జొన్నలగడ్డ నిర్మాతగా, దర్శకుడిగా వ్యవహరిస్తూ తేజేష్ వీర, శైలజ సహనిర్మాతలుగా ప్రియతమ్ అంజన, విజయ్, అనంత్ వేబ్ ముఖ్యపాత్రల్లో నటించిన చిత్రం నీ దారే నీ కథ .. టీజర్ లాంచ్ ఈవెంట్‌ను తెలుగు ఫిలిం జర్నలిస్ట్స్ అసోసియేషన్ అధ్యక్షుడు లక్ష్మీనారాయణ, సీనియర్‌జర్నలిస్టు ప్రభు, క్రిటిక్స్ అసోసియేషన్ అధ్యక్షుడు సురేష్ కొండేటి చేతులమీదుగా ఘనంగా జరిగింది.. మొత్తం కొత్త టీంతోన ఈ ఈవెంట్‌ను నిర్వహించారు. మ్యూజిక్ బ్యాక్‌డ్రాప్‌తోమొత్తం కొత్తవాళ్లతో ఈసినిమా యువతను ఆకట్టుకునేలా ఉంటుంది.. నిర్మాత



తేజేష్ మాట్లాడుతూ, ఎలాంటి బ్యాగ్రౌండ్ లేకుండా కొత్తవాళ్లం అందరూ కొత్త టీంతోనే ఈసినిమాను నిర్మిస్తున్నామని తెలిపారు. ఇది మా మొదటి సినిమా అయినా ఎక్కడా కాంప్రమైజ్ అవ్వకుండా చాలా కొత్తగా ప్రేక్షకుల ముందుకు తీసుకొస్తున్నారని తెలిపారు.. నిరానమత శైలజ జొన్నలగడ్డ మాట్లాడుతూ, సినిమా మీద ఉన్న ప్యాషన్‌తో ఈసినిమాను నిర్మించామని తెలిపారు. మంచి టీం దొరికిందని తెలిపారు. కార్యక్రమంలో నిర్మాత, దర్శకుడు వంశీ మాట్లాడుతూ, మ్యూజిక్ ఒక మంచి ఫీల్‌అందిస్తుందని తెలిపారు.

# కారుణ్య శ్రేయాన్స్ కొత్త సినిమా ప్రారంభం

క్రిస్పి, సస్పెన్స్, థ్రిల్లర్ కథతోకారుణ్య శ్రేయాన్స్ ఫిలింస్ బ్యానర్‌పై పోతురాజు నర్సింహారావు, కందిమళ్ల సాయితేజ నిర్మాణంలో ఊర శ్రీనివాస్ దర్శకత్వంలో ప్రొడక్షన్‌నెం1 చిత్రం పూజా కార్యక్రమాలతోప్రారంభమైంది.. అమ్మ న్యూస్ ఛానల్ సిఇఒ కంది రామచంద్రారెడ్డి గౌరవ దర్శకత్వం వహించగా, నిర్మాత తుమ్మలపల్లి రామసత్యనారాయణ క్లాప్ ఇచ్చారు.. రచయిత బిక్కి కృష్ణ కెమెరా స్విచ్చాన్‌చేశారు.. ఈసందర్భంగా యూనిట్‌మీడియాతో మాట్లాడింది. కార్యక్రమంలో తుమ్మలపల్లి రామసత్యనారాయణ, లిరిక్ రైటర్‌కళారత్న బిక్కి కృష్ణ, చిత్ర నిర్మాత



పోతురాజునర్సింహారావు, దర్శకుడు ఊర శ్రీనివాస్, మ్యూజిక్ డైరెక్టర్ శ్రీధర్ ఆత్రేయ, హీరోలు యశ్వంత్, సాయితేజ, హీరోయిన్లు ఆరుషి, నిఖిల, మాటల రచయిత దాసరి వెంకట్, కథ రచయిత సుస్మా ప్రియదర్శిని తదితరులుమాట్లాడారు.




# కొత్త అనుభూతిని పంచేలా ఉంటుంది


తెలుగునాట యువతలో కల్ట్ ఫాలోయింగ్ ఉన్న సినిమాల్లో డిజె టిల్లు ఒకటి.. టిల్లుగా స్టార్ బాయ్ సిద్ధు జొన్నలగడ్డ పంచిన వినోదాన్ని ప్రేక్షకులుఅంత తేలికగా మర్చిపోలేరు.. ఇపుడు డిజె టిల్లు చిత్రానికి సీక్వెల్‌గా టిల్లు స్క్వేర్ రాబోతోంది.. మల్లిక్ రామ్ దర్శకత్వం వహిస్తున్నారు. సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ పతాకంపై సూర్యదేవర నాగవంశీ, సాయి సౌజన్య నిర్మిస్తున్నారు.. శ్రీకర స్టూడియోస్ సమర్పిస్తోంది.. మార్చి 29న ఈచిత్రం ప్రపంచ వ్యాప్తంగా థియేటర్లలో విడుదల కానుంది. ఈ నేపథ్యంలో దర్శకుడు మల్లిక్‌రామ్ మీడియాతో మాట్లాడారు. ఆయన మాటల్లోనే... సిద్ధుతో నాకు ఎప్పటి నుంచో పరిచయం ఉంది. దాదాపు ఇద్దరం ఒకేసారి సినీప్రయాణం స్టార్ట్‌చేశాం.. మేమిద్దరం కలిసి సినిమా చేయాలని ఎప్పటి నుంచో అనుకుంటున్నాం... నా మొదటి సినిమా నరుడా డోనరుడా.. ఆ తర్వాత అద్భుతం అనే సినిమా చేశాను.. మధ్యలోపెళ్లిగోల అనే వెబ్‌సిరీస్ చేశాను.. అది చాలా పెద్ద హిట్ అయ్యింది.. డిజే టిల్లు అద్భుతం సినిమాలు ఇంచుమించుగా ఒకే సమయంలో వచ్చాయచి..ఆ తర్వాత నేను,సిద్ధు కలిసి



ఒకసినిమా చేయాలని అనుకున్నాం.. అదే సమయంలోన నాగవంశీగారు టిల్లు స్క్వేర్.. చేస్తే బాగుంటుందని చెప్పటం, డిజె టిల్లు దర్శకుడు విమల్ కృష్ణ ఇతర కమిట్‌మెంట్స్‌తో బిజీగా ఉండటంతో నేను ఈ ప్రాజెక్టులోకి వచ్చాను.. మొదట కాస్త సంకోచించాను.. కానీ కథ, బాగా వచ్చేసరికి ఇక వెనుకడుగు వేయలేదు. డిజే టిల్లు, టిల్లు స్క్వేర్‌కు వత్యాసం ఒఉటుంది.. డిజె టిల్లు డెడ్ బాడీ నేపథ్యంలో సాగే బ్లాక్ కామెడీ.. కానీ టిల్లు స్క్వేర్ అలా ఉండదు.. ఒక కమర్షియల్ సినిమాగా ఉంటుంది. టిల్లు పాత్ర తీరు అలాగే ఉంటుంది.. రాధిక పాత్ర ప్రస్తావన ఉంటుంది.. మొదటి భాగాన్ని ముడిపెడుతూ,, కొన్ని సన్నివేశాలు ఉంటాయి.. డిజె టిల్లుని గుర్తుచేస్తూనే, టిల్లు స్క్వేర్ మీకోక కొత్త అనుభూతిని ఇస్తుంది. అనుపమ గొప్ప నటి,, ఈసినిమాలో లిల్లీ పాత్ర ఛాలెంజింగ్ రోల్ ఆ పాత్ర కోసం ఎందరో పేర్లను పరిశీలించాం.. కానీ అనుపమ పర్ఫెక్ట్ ఛాయిస్ అన్పించింది.. అనుపమను బోల్డ్‌గా చూపించాలనే ఉద్దేశ్యంతోతల్లి పాత్రు రాసుకోలేదు.. లిల్లీ పాత్ర తీరే అలా ఉంటుంది. ఆ పాత్రకు ఆమె న్యాయం చేయగలమని నమ్మాం.. ఆమె ఆ పాత్ర నూటికి నూరుశాతం న్యాయం చేసింది. సితార సంస్థ బడ్జెట్ గురించి ఎపుడూ మాట్లాడదు.. కంటెంట్ గురించి , క్వాలిటీ గురించి ఎక్కువ మాట్లాడుతుంది.. యువ ప్రతిభను ప్రోత్సహిం చటంలో ముందుంటుంది.. సితార బ్యానర్‌లోపనిచేయటం సంతోషంగా ఉంది.

# 'లైన్ మ్యాన్'.. ఎప్పటికీ ప్రత్యేకమే

హీరో త్రిగుణ్...తాజాగా లైన్‌మ్యాన్ చిత్రంతో కన్నడ సినీ ఇండ్రస్ట్రీలో గ్రాండ్‌గా ఎంట్రీ ఇవ్వటానికి సిద్ధమయ్యారు.. వి.రఘుశాస్త్రి దర్శకత్వం వహిస్తున్నారు. ఈచిత్రం కన్నడ, తెలుగు భాషల్లో విడుదలకానుంది.. రాక్ ఎంటర్‌టైనర్స్ పతాకంపై నిర్మితమవుతోంది.. ఈచిత్రానికి ప్రచూర.పి, కాద్రి మణికాంత్, జ్యోతి రఘుశాస్త్రి, భళా స్టూడియో సహనిర్మాతలుగా



వ్యవహరిస్తున్నారు.. మార్చి 22న ఈచిత్రం తెలుగు, కన్నడ భాషల్లో విడుదల కానుంది. ఈసందర్భంగా హీరోన త్రిగుణ్ మీడియాతో మాట్లాడారు.. లైన్ మ్యాన్ సినిమా కథతో పాటు మరో రెండు కథలను కూడ నిర్మాతలు నాకు పంపారని, అయితే ఈమూడింటిలో నాకు లైన్ మ్యాన్ కథ బాగా నచ్చిందన్నారు.ఫన్ ఎంటర్‌టైన్‌మెంట్ గా సినిమా ఉంటూనే మంచి మెసేజ్‌ను ఇస్తుందన్నారు.. అది కూడా మన ప్రకృతికి సంబంధించిన విషయం కావటంతో నాకు కనెక్ట్ అయ్యిందన్నారు. నటుడిగా 23 సినిమాలుచేశానని, లైన్‌మ్యాన్ సినిమా ప్రత్యేకమైన చిత్రంగా

# 'శశివదనే' పెద్ద హిట్ కావాలని కోరుకుంటున్నా: రక్షిత్ అట్లూరి

పలాస 1978 ఫేం రక్షిత్ అట్లూరి, కోమలీ ప్రసాద్ హీరో.హీరోయిన్లుగా నటించిన చిత్రం శశివధనే.. గౌరీనాయుడు సమర్పణలో ఏజీ ఫిల్మ్ కంపెనీ, ఎస్‌విఎస్ స్టూడియోస్ బ్యానర్లపై అహితేజ బెల్లంకొండ, అభిలాష్ రెడ్డి గోడల నిర్మించారు. గోదావరి నేపథ్యంలో లవ్ అండ్ యాక్షన్ డ్రామాగా తెరకెక్కిన ఈ సినిమాకు సాయి మోహన్ ఉబ్బర దర్శకత్వం వహించారు. ఏప్రిల్ 19 ఈచిత్రం రిలీజ్‌కానుంది.. ఈసందర్భంగా యూనిట్‌మీడియాతో మాట్లాడింది.. నిర్మాత మాట్లాడుతూ, అందరూ ఇచ్చిన సపోర్ట్‌తో మార్కెట్‌లో మా సినిమాకు ఓ మార్క్ వచ్చిందన్నారు. ఏప్రిల్ 5న విడుదల చేద్దామని అనుకున్నామని కానీ ఫస్ట్‌కాపీ చూసిన తర్వాత మా డిస్ట్రిబ్యూటర్స్



అందరూ సినిమాను ఏప్రిల్ 19న రిలీజ్ చేస్తే బాగుంటుందని అన్నారని తెలిపారు. వారి కోరిక మేరకు ఏప్రిల్ 19న ఈచిత్రాన్ని రిలీజ్ చేస్తున్నామని తెలిపారు.. సినిమాపై చాలా నమ్మకంతో ఉన్నామని అన్నారు. కార్యక్రమంలో కొరియోగ్రాఫర్ జెడి మాస్టర్, ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్ శ్రీపాల్, సినిమాటోగ్రాఫర్ శ్రీసాయికుమార్ దారా, చిత్ర సమర్పకురాలు గౌరీనాయుడు, చిత్ర దర్శకుడు సాయి మోహన్ ఉబ్బర, నిర్మాత అహితేజ్ బెల్లంకొండ, హీరోయిన్ కోమలీ ప్రసాద్, హీరో రక్షిత్ అట్లూరి తదితరులు మాట్లాడారు.

# 'పారిజాత పర్వం' టీజర్ రిలీజ్


చైతన్యరావు, సునీల్ , శ్రద్ధాదాస్, మాళవిక సతీశన్ ప్రధాన పాత్రల్లో వనమాలి క్రియేషన్స్ బ్యానర్‌పై సంతోష్ కంభంపాటి దర్శకత్వంలో మహీధర్‌రెడిన, దినేష్ నిర్మిస్తున్న చిత్రం పారిజాత పర్వం... ఇప్పటికే విడుదలైన ఈచిత్రం ప్రమోషనల్ కంటెంట్‌కు మంచి స్పందన వస్తోంది.. తాజాగా మేకర్స్ టీజర్‌ను విడుదలచేశారు.. చైతన్యరావు, సునీల్, శ్రద్ధాదాస్ ఇలా సినిమాలోని



ప్రధాన పాత్రలనుపరిచయం చేస్తూ ప్రారంభమైన టీజర్ ఆసక్తికరంగా ఉంది.. యాక్షన్, డ్రామా ఎలిమెంట్స్‌తో టీజర్ ప్రేక్షకులను అలరించింది.. దర్శకుడు సంతోష్ కంభంపాటి హిలేరియస్ క్రైమ్‌కామెడీని ప్రేక్షకులకు అందించబోతున్నారని టీజర్ తెలియజేస్తోంది.. ఏప్రిల్ 19న ఈ చిత్రం ప్రపంచ వ్యాపనతంగా విడుదల కానుంది.

# ధనుష్ ప్రధాన పాత్రలో 'ఇళయరాజా' బయోపిక్

మ్యాస్ట్రో ఇళయరాజా అభిమానులు ఎంతో సంబరపడిపోతున్నారు.. చాలా రోజుల తర్వాత వారు ఇళయరాజా బయోపిక్ ఎపుడు స్టార్ట్ అవుతుందా? అని వెయిట్ చేశారు.. ఎట్టకేలకు మ్యాస్ట్రో బయోపిక్ ఇళయరాజా. పేరుతో తాజాగా చెన్నైలో ప్రారంభమైంది.. ఈ వేడుకకు యూనివరల్స్ హీరో కమల్‌హాసన్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా పోస్టర్‌ను విడుదల చేశారు.. ఇళయరాజా మూర్తీభవించిన రెట్రోన లుక్‌లో ధనుష్ కన్పిస్తున్నారు. కెప్టెన్‌మిల్లర్‌సినిమా ప్రేక్షకులను మెప్పించిన దర్శకుడు అరుణ్ మాదేశ్వరన్ ఈ బయోపిక్‌కు దర్శకత్వం వహిస్తున్నారు. కనెక్ట్ మీడయా , పికె ప్రైమ్ ప్రొడక్షన్ , మెర్క్యూరీ మూవీస్ బానర్లపై శ్రీరామ్ భక్తి శరణ్, సికె పద్మకుమారి, వరుణ్ మాధుర్, ఇబంపరితి గజేంద్రన్, సౌరబ్ మిశ్రా



నిర్మిస్తునానసరు.. కె.నిరవ్‌షా సినిమాటోగ్రఫీ అందిస్తున్నారు. ఈ కార్యక్రమంలోన లెజెండ్రీ మ్యూజిక్ డైరెక్టర్ ఇళయరాజా కూడా పాల్గొన్నారు. ఇంకా డైరెక్టర్ వెట్రిమారన్ త్యాగరాజన్ కుమారరాజా, సహా పలువరు సినీ ప్రముఖులు పాల్గొన్నారు. ధనుష్ మాట్లాడుతూ, చిన్నతనం నుంచి ఇళయరాజాగారు అందించిన అద్భుతమైన మెలొడీ పాటలను విన మైమరుచిపోయేవాడిని అని అన్నారు. ఈ ప్రయాణంలో ప్రతి క్షణాన్ని ఆస్వాదించాలని కోరుకుంటున్నానని చెప్పారు. కార్యక్రమంలో యూనివరనసల్ హీరోకమల్‌హాసన్ మాట్లాడుతూ, సినిమాచరిత్రలో ఇదొక అద్భుత ఘట్టమని పేర్కొన్నారు.

## వైభవంగా దక్షిణ కాళీమాత ఆలయ వార్షికోత్సవం



ఇచ్ఛాపురం, మార్చి 21 ప్రభాతవార్త

స్థానిక డబ్బూరివీధి పాతబజారు జంక్షన్‌లో గత ఏడాది నూతనంగా నిర్మించిన దక్షిణ కాళీ మాత ఆలయ ప్రథమ వార్షికోత్సవం ఘన ంగా జరిగింది. అమ్మవారి మర్ధన, మహానై వేద్యం నిర్వహించారు. సామూహిక కుంకుమ పూజలు, 36 హారతులు ఇచ్చారు. వెంకటేశ్వర డాన్స్ అకాడమీ, కూచిపూడి జానపద నృత్యాలు ఆకట్టుకున్నాయి. ఘనంగా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

## ఘనంగా సన్యాసిపుట్టుగ వెంకటేశ్వరాలయ ప్రతిష్ట మహోత్సవాలు

ఇచ్ఛాపురం, మార్చి 21 ప్రభాతవార్త



మండలం కేశుపురంపంచాయతీ సన్యాసి పుట్టుగలో శ్రీదేవి, భూదేవి సమేత కళ్యాణ వెంకటేశ్వర ఆలయ ప్రతిష్ట మహోత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ పిరియా విజయ, ఎంపీపీ బోర పుష్ప, జెడ్పీటీసీ ఉప్పాడ నారాయణమ్మ తదితరులు పూజల్లో పాల్గొన్నారు. సన్యాసిపుట్టుగ గ్రామస్తులు ఈ నెల 24 వరకు నారాయణసేవ కార్యక్రమంలో భాగంగా అన్నదానం నిర్వహిస్తున్నారు.

## జిల్లాస్థాయి మేధా సమ్మాన్ ప్రతిభ పరీక్ష విజయవంతం చేయండి



కవిటి, మార్చి 21 ప్రభాతవార్త

జిల్లాలో ఒరియా మీడియం చదువుతున్న 5వ తరగతి విద్యార్థులకు ఏప్రిల్ 7న నిర్వహించనున్న జిల్లాస్థాయి మేధా సమ్మాన్ ప్రతిభ పరీక్షను విజయవంతం చేయాలని ఆంధ్రప్రదేశ్ ఒడియా టీచర్స్ అసోసియేసన్ ప్రధాన కార్యదర్శి బృందావన్ దొళాయి చెప్పారు. ఈ మేరకు మెళియాపుట్టుగలో సమావేశంలో మాట్లాడారు. ఇచ్ఛాపురం, కంచిలి, కవిటి, సోంపేట, మందస, పలాస, టెక్కలి, మెళియాపుట్టి, పాతపట్నం, భామిని మండలాల్లో పరీక్షలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో కేశవపురియా, మనోజ్‌కుమార్ మహర్ణ పాల్గొన్నారు.

## దివ్యాంగుల పునరావాస కేంద్ర నిర్మాణానికి ట్రాక్టర్ ఇటుక లోడు అందజేత

కంచిలి, మార్చి 21 ప్రభాతవార్త



సీతయ్య ఫౌండేషన్ వృద్ధాశ్రమం ప్రాంగణంలో నిర్మితమవుతున్న దివ్యాంగుల పునరావాస కేంద్రం నిర్మాణానికి కవిటి గ్రామానికి చెందిన పాండవ రామారావు, పాండవ శేఖర్‌లు గురువారం ఇటుకలు ట్రాక్టర్ లోడు సహాయంగా అందజేశారు. దివ్యాంగ చిన్నా రుల సహాయార్థం నూతన భవన నిర్మాణంలో భాగస్వామ్యం పంచుకున్న రామారావు, శేఖర్‌ల దాతృత్వానికి సీతయ్య ఫౌండేషన్ తరపున గుల్ల రమేష్, మోహనరావు సోదరులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## పొగిరి గ్రామంలో పౌష్టికాహార పక్షోత్సవం



రాజాం, మార్చి 21 ప్రభాతవార్త

రాజాం మండలం పొగిరి గ్రామంలో పౌష్టికాహార పక్షోత్సవం కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం గర్భిణీలు, బాలింతలు, పౌష్టికాహారం తీసుకోవాలని ఐసిడిఎస్ పిఓ కనకదుర్గ సూచించారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ పీఓ కనకదుర్గ, సూపర్‌వైజర్ ప్రసన్న, పొగిరి వైద్యాధికారి భార్గవి, అంగన్వాడీ సిబ్బంది, సచివాలయ సిబ్బంది, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## అంతర్ రాష్ట్ర చెక్‌పోస్టు పరిశీలిస్తున్న ఇరు రాష్ట్రాల ఎస్పీలు, డిఎస్పీలు

పాతపట్నం, మార్చి 21 ప్రభాతవార్త



ఆంధ్రా, ఒడిశా సరిహద్దు ప్రాంతమైన అంతర్రాష్ట్ర చెక్‌పోస్టులను శ్రీకాకుళం ఎస్పీ జి.ఆర్.రాధిక, ఒడిశా రాష్ట్రం గజపతి జిల్లా ఎస్పీ శ్వేతాకుమారి బుధవారం రాత్రి ఆకస్మికంగా పరిశీలించారు. రానున్న సార్వత్రిక ఎన్నికలనేపథ్యంలో ఆంధ్రా, ఒడిశా సరిహద్దు ప్రాంతమైన పాతపట్నం మరింత నిఘా పెంచాలని, రానున్న ఎన్నికల నేపథ్యంలో ప్రతి వాహనాన్ని తనిఖీ చేపట్టాలని ఆదేశించారు. ఒడిశా రాష్ట్రం పర్లాకిమిడి నుంచి అక్రమంగా తరలిస్తున్న మద్యం, పొగాకు, గుట్కా, గంజాయిదారులపై నిఘా ఉంచాలన్నారు. ఎన్నికల కోడ్ అమల్లో భాగంగా ఎవరైనా ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఆదేశించారు. ఆమెతో పాటు టెక్కలి డిఎస్పీ బాలచంద్రారెడ్డి, పాతపట్నం సిఐ సన్యాసి నాయుడు, ఎస్ఐ మహమ్మద్ యాసిన్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## టీడీపీ గెలుపుతోనే అభివృద్ధి సాధ్యం




**జిల్లా టీడీపీ పార్లమెంట్ అధ్యక్షుడు కూన**

ఆముదాలవలస, మార్చి 21 ప్రభాతవార్త

రాష్ట్రంలో టీడీపీ గెలుపుతోనే అభివృద్ధి సాధ్యమని జిల్లా టీడీపీ అధ్యక్షుడు కూన రవికుమార్ అన్నారు. గురువారం తొగర, అక్కివరం గ్రామాల్లో సూపర్‌సిక్స్ పథకాలపై ఇంటింటికి వెళ్లి ప్రజలకు అవగాహన కల్పించారు. అలాగే కరపత్రాలు పంపిణీ చేసి తెలుగుదేశం యొక్క మేనిఫెస్టో వివరాలను మహిళలకు వివరించారు. ఈ సందర్భంగా రవికుమార్ మాట్లాడుతూ రాష్ట్రంలో రాక్షసపాలన కొనసాగుతుందని, ఆపాలనను అంతమొందించడానికి ప్రజలు సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. రానున్న ఎన్నికల్లో చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రి అయితే నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కలుగుతాయని అన్నారు. రాష్ట్రంలో అనేక సంస్థలు వస్తే మరికొన్ని ఉద్యోగ అవకాశాలు కల్పిస్తారని ఈ సందర్భంగా అన్నారు. రానున్న ఎన్నికల్లో కూటమిదే విజయమన్నారు. రానున్న ఎన్నికల్లో ప్రతి కార్యకర్త సైనికుల్లా పని చేసి తెలుగుదేశం పార్టీ విజయానికి కృషి చేయాలని ఈ సందర్భంగా కార్యకర్తలకు సూచించారు. ఈ కార్యక్రమంలో తమ్మినేని చంద్రశేఖర్, హనుమంతు బాలకృష్ణ, జనసేన నాయకులు పేడాడ రామ్మోహనరావు కార్యక్రమంలో తమ్మినేని చంద్రశేఖర్, హనుమంతు బాలకృష్ణ, జనసేన నాయకులు పేడాడ రామ్మోహనరావు, పైడి మురళీమోహనరావు, వీరఘట్టం బాలమురళీ, బెండి రామ్మోహనరావు, నూకరాజు, కూన అమ్మాజీ, తాండ్ర హరి, కోట శ్రీను, గొండి రమణమూర్తి, తదితరులు పాల్గొన్నారు.

## పారదర్శకంగా ఎన్నికలు జరగాలి : ఎస్సై

వీరఘట్టం, మార్చి 21 ప్రభాతవార్త



మండలంలో నిష్పక్షపాతంగా, పారదర్శకంగా, ప్రశాంతంగా ఎన్నికలు జరగాలని ఎస్సై ఫక్రుద్దీన్ అన్నారు. గురువారం పోలీస్‌స్టేషన్ ఆవరణలో పోలీస్ సిబ్బందితో జరిపిన రోల్ కాల్ సందర్భంగా వారికి సూచించారు. ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నందున సిబ్బంది అంతా అప్రమత్తంగా ఉండాలని అన్నారు. అలాగే గ్రామాల్లో ఎటువంటి తగాదాలకు ఆస్కారం లేకుండా ఇప్పటి నుంచే గట్టి చర్యలు చేపట్టాలని అన్నారు. అదేవిధంగా ఎం.రాజపురం గ్రామంతో పాటు మండల కేంద్రం వీరఘట్టంలోని సిబిఎం వీధి, కురుకులవీధి, గాని వీధి మరికొన్ని వీధుల్లో సిఆర్‌పిఎఫ్ సెంట్రల్ పారా మిలటరీ సాయుధ బలగాలతో కవాతును నిర్వహించారు.

## కాకరాపల్లిలో బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ

సంతకవిటి, మార్చి 21 ప్రభాతవార్త



మండలంలో కాకరాపల్లి గ్రామంలో గురువారం బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమంలో భాగంగా బాబు సూపర్ సిక్స్ పథకాల క్యాలెండర్‌ను ఇంటింటికి వివరిస్తూ తెలుగుదేశం పార్టీతోనే రాష్ట్ర ప్రభుత్వ అభివృద్ధిని చెప్పడం జరిగింది. ఈ క్యాలెండర్లును వారికి అందజేస్తూ సూపర్ సిక్స్ పథకాల గురించి వివరించి చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల నాయకులు కాకరాపల్లి గ్రామస్తుల పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## మా అన్నయ్య్య మార్చి 25న ప్రారంభం

గార, మార్చి 21 ప్రభాతవార్త

అన్నాచెల్లెళ్ల అనుబంధం, కుటుంబ నేపథ్యంలో సాగే ఆసక్తికరమైన కథ, కథనంతో రూపొందుతున్న సీరియల మా అన్నయ్యజీ తెలుగులో మార్చి 25న సోమవారం నుంచి శనివారం వరకు ప్రతిరోజు సాయంత్రం 6.30 గంటలకు ప్రారంభం కానున్నదని, ఈ సీరియల్‌లో అన్నాచెల్లెళ్ల మధ్యనున్న అనుబంధం, ప్రేమ, బాధ్యతలు, అనురాగాలను కొత్తకోణంలో చూపించనున్నారని మీడియా ప్రతినిధి తెలిపారు. నటుడు గోకుల్ మీనన్ గంగాధర్ పాత్రలో కనించనున్నారని కుటుంబ నేపథ్యంలో సాగే కథతో రూపొందుతున్న ఈ సీరియల ప్రేక్షకుల అంచనాలను మించి వినోదం పంచేందుకు సిద్ధమవుతుందని ఈ షో గ్రాండ్ లాంచ్, దాని కథాంశం గురించి జీ తెలుగు చీఫ్ కంటెంట్ ఆఫీసర్ అనురాధ గూడూరు మాట్లాడుతూ జీ తెలుగు ప్రేక్షకులను అలరించే లక్ష్యంతో మరొక్క విలక్షణమైన కథను తీసుకు రావడం మాకు సంతోషంగా ఉందన్నారు.

## ప్రపంచ బెస్ట్ సెల్లర్ న్యూ పిజ్జా హట్ మెల్ట్స్ ఇప్పుడు భారతదేశంలోనికి...

టెక్కలి, మార్చి 21 ప్రభాతవార్త

భారతదేశంలో అత్యంత ఇష్టపడే విశ్వసనీయ పిజ్జా బ్రాండ్, పిజ్జా మట్ తమ ప్రపంచ బెస్ట్ సెల్లర్ మెల్ట్స్‌ను ప్రారంభించింది. ఇది భారతీయ క్యూఎస్ఆర్ మార్కెట్‌లోకి కొత్త విభాగాన్ని తీసుకొస్తుంది. మెల్ట్స్ అనేది ఒక భిన్నమైన, సౌకర్యవంతమైన, సంతృప్తికరమైన భోజన ఎంపిక. ఇది వినియోగదారుల బిజీ జీవనశైలికి అనుగుణంగా ఉంటూ, ఎప్పుడైనా ఎక్కడైనా తినడానికి అనువైనదిగా ఉంటుంది. క్రిస్పీ, చీజీ ఇంకా లోడెడ్, ఆల్ న్యూమెల్ట్స్, సన్నని మరియు క్రిస్పీ క్రస్ట్‌లో ఫ్లేవర్‌ఫుల్ ఫిల్లింగ్‌లతో నిండి, కరిగిన 100% మెజారెల్లా చీజ్, ఫ్లేవర్‌ఫుల్ సాస్ వేసి మడతపెట్టి బట్టరీ గ్లేజ్ పూసి మరియు ప్రత్యేకమైన మసాలా చల్లి పరిపూర్ణంగా బేక్ చేయబడుతుంది. మెల్ట్స్ ప్రపంచ వ్యాప్తంగా సంచలనం సృష్టించింది. ఇప్పుడు భారతీయ రుచి ప్రాధాన్యతలకు అనుగుణంగా ఆరు ఆనందకరమైన మెల్ట్స్ వేరియంట్‌లు అందిస్తోంది. వెజ్ బార్బెక్యూ, చికెన్ బార్బెక్యూ, చీజీ చీజ్క, చీజీ చీజ్ చికెన్, మ్యాజికల్ మఖ్నీ పనీర్ మరియు చికెన్ టిక్కా ఇంకా కీమా సుప్రీంతో తయారు చేయబడుతుంది.

## నడగాంలో అంగరంగ వైభవంగా కళ్యాణ మహోత్సవం



నరసన్నపేట/జలుమూరు, మార్చి 21 ప్రభాతవార్త

నరసన్నపేట మండలంలోని నడగాం గ్రామంలో కోదండ రామస్వామి, ఉమా నీలకంఠేశ్వరస్వామి 10వ, 62వ వార్షికోత్సవ కళ్యాణ మహోత్సవాలు ఘనంగా అంగరంగ వైభవంగా జరిగాయి. జిల్లాలో నడగాం గ్రామంలో వెలసియున్న శ్రీ శివ కేశవులకు ఒకే రోజున సీతారామ కళ్యాణం, పార్వతి పరమేశ్వరుల కళ్యాణం జరగడం చాలా అరుదుగా చెప్పవచ్చు. ఈ మమోత్సవములను మంగళవారం నుంచి ప్రారంభమై బుధవారం ఫాల్గుణ శుద్ధ ఏకాదశి రోజున కళ్యాణాలు జరిపారు. అనేక మంది దంపతులు కంకణాలు కట్టుకుని పూజలు చేశారు. అదేరోజున మహా అన్నప్రసాద వితరణ, నారాయణసేవ కార్యక్రమం సుమారు 2వేల జనాభాకు జరిపారు. ఈ కళ్యాణ మహోత్సవ కార్యక్రమంలో బ్రహ్మశ్రీ జోషుల కూర్మనాథ శర్మ (పాల కొండ) ఆధ్వర్యంలో రామాలయ అర్చకులు బ్రహ్మశ్రీ నేతేటి గోవిందరాజు శర్మ, శివాలయ అర్చకులు శివశ్రీ కొమ్మూరి లింగరాజు స్వామి పర్యవేక్షణలో గ్రామ పురోహితులు బ్రహ్మశ్రీ బంకుపల్లి ప్రసాద్ శర్మ బ్రాహ్మణోత్వమును నిర్వహించారు. కీర్తిశేషులు రాడ మోహనరావు, లుకలాపు వెంకటకృష్ణమనాయుడు దివ్య ఆశీస్సులతో నడగాం సర్పంచ్ ప్రతినిధి లుకలాపు రవికుమార్, గ్రామపెద్దలు, పురజనులు, యువకులు తోడ్పడ్డారు. మూడు రోజులు సాంస్కృత కార్యక్రమాలు నిర్వహించారు.

## జామియాత్రలో సిర్లపోతన్నకు ఎమ్మెల్యే రెడ్డి శాంతి ప్రత్యేకపూజలు

కొత్తూరు, మార్చి 21 ప్రభాతవార్త



కొత్తూరు మండలంలోని వంశధార నదీతీర గ్రామం నివగాంలో గడచిన నాలుగురోజులుగా సిర్ల పోతన్న (ఎల్లమ్మ జాతర) జరుగుతున్న సంగతి పాఠకులకు విధితమే. ఈ మేరకు స్థానిక ఎమ్మెల్యే రెడ్డి శాంతి యాత్ర ఆఖరి రోజు కావడంతో గురువారం సాయంత్రం స్థానిక వైకాపా నేతలతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె సిర్ల పోతన్నను తన అనుచర వర్గ నేతలు మరియు పలువురు స్వామివారికి ఆమె ప్రత్యేక పూజలు చేపట్టి తీర్థప్రసాదాలు స్థానిక ఎమ్మెల్యే రెడ్డి శాంతి వెంట కొత్తూరు పిఎసిఎస్ అధ్యక్షులు చింతాడ సూర్యనారాయణ మాతల సర్పంచ్ ప్రతినిధి గండి వలస ఆనందరావు, పారాపురం ఎంపీటీసీ వనుము లక్ష్మీనారాయణ, పిఎసిఎస్ డైరెక్టర్ రాజులు నాయుడు, స్థానిక నేత నివగాం మాజీ ఎంపీటీసీ ప్రముఖ న్యాయవాది రాడ రాజు, పంకజ్ కుమార్ దాస్ పాల్గొన్నారు.

## చేసిన సేవలు గుర్తింపునిస్తాయి : జూనియర్ సివిల్ జడ్జ్ ఎస్.మణి

ఆముదాలవలస, మార్చి 21 ప్రభాతవార్త



చేసిన సేవలు గుర్తింపునిస్తాయని ఆముదాలవలస జూనియర్ సివిల్ జడ్జి ఎస్.మణి అన్నారు. గురువారం కోర్టు ఆవరణలో మూడోసారి బార్ అసోసియేషన్ అధ్యక్షులుగా ఎంపికైన కణితి విజయలక్ష్మి భాయి, శ్రీకాకుళం జిల్లా స్పెషల్ కం మహి ళా కోర్టు అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గా ఎంపికైన ఆముదాలవలస బార్ అసోసి యేషన్ న్యాయవాది చింతాడ సత్యనారాయణకు, అధ్యక్షులైన కణితి విజయలక్ష్మికి సన్మానం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ న్యాయవాది వృత్తి సమాజంలో మంచి గుర్తింపుతో కూడిందని అన్నారు. ఈ పదవులు చేపట్టిన వారు రానున్న రోజుల్లో పెద్ద పదవులలో ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏజీపీ సీపాన గోవిందరావు, మున్సిపల్ స్టాండింగ్ కౌన్సిల్ కింతలి త్రినాధరావు, న్యాయవాదులు సాదు ధనుంజయరావు, పైడి వరహానరసింహులు, బూరెల్ల సీతారాం, తమ్మినేని అన్నమనాయుడు, కిల్లి మార్కండేశ్వరరావు, బొనిగి రమణారావు, తదితరులు పాల్గొన్నారు.

## అంతరజిల్లా సరిహద్దు చెక్‌పోస్టు వద్ద ముమ్మరంగా తనిఖీలు

కొత్తూరు, మార్చి 21 ప్రభాతవార్త



రానున్న సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఎస్సై ఎం.ఎ.అహమ్మద్ గురువారం శ్రీకాకుళం–మన్యం పార్వతీపురం జిల్లాల సరిహద్దు గ్రామం కర్లెమ్మ వద్ద నూతనంగా చెక్‌పోస్టును ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన చెక్‌పోస్టు ప్రారంభమే అదునుగా సిబ్బందితో కలిసి ముమ్మరంగా వాహన తనిఖీలు చేపడుతూ నిషేదిత సరుకుల అక్రమ రవాణా చేపట్టే వారిపై ప్రత్యేక నిఘా వేయడంతో వాహన చోదకులు బెంబేలెత్తిపోతున్నారు. ఎన్నికల నేపథ్యంలో ప్రతి ఒక్కరూ శాంతి భద్రతలకు విఘాతం కలిగించినా డబ్బు మద్యం వంటివి రవాణా చేసి పట్టుబడితే ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదని కఠినమైన కేసులు తప్పవని ఈ సందర్భంగా ఎస్సై అహమ్మద్ హెచ్చరించారు. చెక్‌పోస్టు వద్ద జరిపిన వాహన తనిఖీల్లో ఆయన వెంట సిబ్బంది కూడా ఉన్నారు.

## గ్రామగ్రామాన మహిళలకు ఓటుహక్కుపై అవగాహన ఏపీఎం కూర్మారావు

ఆముదాలవలస, మార్చి 21 ప్రభాతవార్త



ఈ ఏడాది జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో 18 సంవత్సరాలు పైబడిన వయోజనులందరూ తమ ఓటుహక్కును తప్పనిసరిగా వినియోగించుకోవాలని గ్రామగ్రామాన మహిళలకు ఓటుహక్కుపై అవగాహన కల్పిస్తున్నట్లు వైఎస్సార్ క్రాంతి పదం అసిస్టెంట్ ప్రాజెక్ట్ మేనేజర్ పైడి కూర్మారావు తెలిపారు. గురువారం మండల పరిధిలో గల నెల్లపర్తి, తురకపేట, కొరసాం, జీకే.వలస, మునగవలస, రామచంద్రాపురం గ్రామాల్లో ర్యాలీలు నిర్వహించి అవగాహన కల్పించారు. భారత రాజ్యాంగం ప్రకారం మన ధృడమైన ప్రజాస్వామ్యం పరిరక్షణకు ఓటే వజ్రాయుధమని తెలిపారు. మహిళలు శతశాతం తమ కుటుంబ సభ్యులతో పాటు స్వయంశక్తి సంఘాలు, గ్రామ సంఘాలలో అర్హత గల వారందరినీ ఓటర్లుగా చేర్పించుకుని పోలింగ్ రోజు క్రమశిక్షణగా ఓటు హక్కును వినియోగించుకోవాలని తెలిపారు. మండల మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో అన్ని గ్రామ సంఘాలలో కూడా జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ ఆధ్వర్యంలో జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ పథక సంచాలకుల వారి సూచనల మేరకు స్వీప్ యాక్టివిటీస్, సిస్టమాటిక్ ఓటర్స్ ఎడ్యుకేషన్ అండ్ ఎలక్ట్రోరల్ పార్టిసిపేషన్ కార్యక్రమాలు నిర్వహించి అవగాహన కల్పిస్తున్నట్లు వివరించారు. మండల పరిధిలో గల అన్ని ప్రభుత్వ రంగ కార్యాలయాలు, కళాశాలలు, బ్యాంకులు, పోస్టాఫీసులు, బస్‌స్టేషన్, రైల్వేస్టేషన్ తదితర చోట్ల ప్రజలు ఎక్కువగా సంచరిస్తున్న ప్రాంతాల్లో పోస్టర్లును అంటించి స్వయంశక్తి సంఘ మహిళలతో ర్యాలీలు నిర్వహించి ఓటర్లుకు అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వెలుగు సిబ్బందితో పాటు గ్రామ సంఘం లీడర్లు, మహిళా సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

# శ్రీకాకుళం వార్త



## అంబాజీపేటలో టీడీపీ తీర్థం పుచ్చుకున్న వందకు పైగా కుటుంబాలు



నరసన్నపేట, మార్చి 21 ప్రభాతవార్త

నరసన్నపేట మండలం ముసిడిగట్టు పంచాయతీ అంబాజీపేట తదితర గ్రామాల్లో మాజీ శాసనసభ్యులు, నరసన్నపేట ఇన్‌చార్జ్ బగ్గు రమణమూర్తి, ఎంపీ రామ్మోహన్‌నాయుడు పర్యటించారు. వీరిని సాదరంగా హర్షధ్వానాలతో గ్రామస్తులు ఆహ్వానించారు. ఈ సందర్భంగా సుమారు వందకు పైగా కుటుంబాలు టీడీపీ తీర్థం పుచ్చుకున్నాయి. వీరికి ఇన్‌చార్జ్ బగ్గు రమణమూర్తి టీడీపీ పార్టీ కండువా కప్పి పార్టీలోకి చేర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీ రామ్మోహన్‌నాయుడు గత ఎన్నికలలో ముఖ్యమంత్రి మామీ ఇచ్చిన వాగ్దానాలను తుంగలో తొక్కి ప్రజల్ని తప్పుదోవ పట్టించారని మండిపడ్డారు. ప్రజలంతా టీడీపీ జనసేన బిజెపి పార్టీ కూటమి వైపు మొగ్గు చూపిస్తున్నారని అన్నారు. హామీలు నెరవేర్చకుండా ప్రజలను భయభ్రాంతులకు గురి చేసే ప్రభుత్వాన్ని గద్దె దించడానికి ఇదే సరైన సమయం అని ఈ ఎన్నికల్లో మీ ఓటు ద్వారా దానికి సమాధానం చెప్పాలని మహాకూటమిని గెలిపించి రాష్ట్రాన్ని కాపాడుకోవాలని అన్నారు. ఈ పర్యటనలో మాజీ సర్పంచ్ దుల్ల ఆనంద్, టీడీపీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పెద్దఎత్తున పాల్గొన్నారు.



## అంతర్రాష్ట్ర సరిహద్దుల్లో నిఘా పటిష్టం

**జిల్లా ఎన్నికల అధికారి డాక్టర్ మనజీర్ జిలాని సమూన్**

పాతపట్నం/మెళియాపుట్టి, మార్చి 21 ప్రభాతవార్త



సాధారణ ఎన్నికల నేపథ్యంలో ఆంధ్ర రాష్ట్ర సరిహద్దుల్లో నిఘా పటిష్టం చేశామని, సరిహద్దుల్లో అవాంఛనీయ సంఘటన జరగకుండా అన్ని శాఖలు సమన్వయంతో పని చేయాలని జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి డాక్టర్ మనజీర్ జిలాని సమూన అన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికలు సజావుగా నిర్వహించేందుకు ప్రజలు స్వేచ్ఛగా, నిర్భయంగా తమ ఓటుహక్కు వినియోగించుకునేందుకు పటిష్టమైన భద్రతా చర్యలు తీసుకుంటున్నామన్నారు. జిల్లాలోని ఎనిమిది నియోజకవర్గాలకు సంబంధించి ఎన్నికల డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలు, ఈవీఎంలు, స్ట్రాంగ్ రూమ్‌ల కోసం ఏర్పాట్లను ఆయా అధికారులంతా వేగవంతంగా పూర్తి చేయాలన్నారు. ఎన్నికల కమిషన్ సూచనల ప్రకారం ఏర్పాట్లు విషయమై పకడ్బందీ చర్యలు తీసుకోవాలన్నారు. భద్రతపరంగా ఎలాంటి ఇబ్బంది లేకుండా పటిష్టమైన చర్యలు చేపట్టాలన్నారు. పోలింగ్ సిబ్బందికి సామాగ్రిని అందించడంలో ఎలాంటి లోటుపాట్లు ఎదురు కాకుండా ఏర్పాట్లు చేయాలన్నారు. ఈ పర్యటనలో సహాయ కలెక్టర్ రాఘవేంద్ర మీనా, ఆయా మండలాల తహశీల్దార్లు, ఎన్నికలు విధులకు సంబంధించిన అధికారులు పాల్గొన్నారు.

## వైసీపీ పాలనకు రోజులు దగ్గరపడ్డాయి

కోటబొమ్మాళి, మార్చి 21 ప్రభాతవార్త



వైసీపీ పాలనకు రోజులు దగ్గరపడ్డాయని 5 కోట్ల మంది ఆంధ్రులు చంద్రబాబు నాయుడు పాలనకు ఎదురు చూస్తున్నారని టెక్కలి శాసనసభ్యుడు, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు కింజరాపు అచ్చెన్నాయుడు అన్నారు. గురువారం సాయంకాలం మండలంలోని అక్కయ్యవలస గ్రామంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైసీపీలో అభివృద్ధి శూన్యమన్నారు. నిరుద్యోగ యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లేవన్నారు. టీడీపీ విజయం అనంతరం మన ప్రాంతాల్లోనే పరిశ్రమలు ఏర్పాటు చేసి ఉపాధి అవకాశాలు కల్పించడం జరుగుతుందన్నారు. సూపర్ సిక్స్ పథకాలు గురించి వివరించారు. టెక్కలి శాసనసభ్యునిగా నన్ను, శ్రీకాకుళం పార్లమెంట్ సభ్యునిగా రామ్మోహన్‌నాయుడులను సార్వత్రిక ఎన్నికల్లో గెలిపించాలని ఆయన కోరారు. గ్రామంలో ఇంటింటా తిరుగుతూ ప్రజలను ఆప్యాయంగా పలకరించారు. ప్రజలు పెద్దఎత్తున పాల్గొని స్వాగతం పలికారు. పూలదండలతో ముంచెత్తి మహిళలు హారతులు పట్టారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీలు వెలమల విజయలక్ష్మి కామేశ్వరరావు, తర్ర రామకృష్ణ, మాజీ పిఎసిఎస్ అధ్యక్షుడు కింజరాపు హరివరప్రసాదరావు, మండలపార్టీ అధ్యక్షులు బోయిన రమేష్, హరిశ్చంద్రపురం పంచాయతీ మాజీ సర్పంచ్, టెక్కలి నియోజకవర్గం తెలుగు మహిళ అధ్యక్షురాలు పూజారి శైలజసత్యనారాయణ, కర్రి అప్పారావు, సిమ్మ నారాయణరావు, దేవాది సింహాద్రి, మాజీ జెడ్పీటీసీ బాడాన రమణమ్మ, వీరాస్వామి, పల్లి రాంబాబు, టిఎన్‌టియుసి టెక్కలి నియోజకవర్గం అధ్యక్షులు జి.నర్సింగరావు, మెట్ట మోహన్, అచ్చయ్యరెడ్డి, పాగోటి ముత్తురాజు తదితరులు ఉన్నారు.

## ఓటింగ్ ప్రక్రియపై అధికారులకు శిక్షణ





శ్రీకాకుళం, మార్చి 21 ప్రభాతవార్త

సాధారణ ఎన్నికలు 2024లో భాగంగా ఎన్నికల అధికారులకు జిల్లాస్థాయి ముఖ్య శిక్షణ బృందం అధికారులు ఎం.కిరణ్‌కుమార్, బాలాజీ నాయక్, శేషగిరిలు కలిసి బేలట్ యూనిట్, కంట్రోల్ యూనిట్, వీవీ ప్యాట్స్ మిషన్ వినియోగంపై అవగాహన కల్పిం చారు. జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో గురువారం జరిగిన శిక్షణ సందర్భంగా వారు మాట్లాడుతూ పోలింగ్ ప్రారంభించడానికి ముందు, పోలింగ్ పూర్తయిన తర్వాత ఏం చేయాలి? ఏం చేయకూడదు? అనే అంశాలపై పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా అవగాహన కల్పించారు. పోలింగ్ ప్రారంభానికి ముందు తప్పనిసరిగా ఏజెంట్ల సమక్షంలో మాక్ పోలింగ్ నిర్వహించాలన్నారు. ఈవీఎంలు, వీవీ ప్యాట్స్ కనెక్షన్లు, బ్యాలెట్ యూనిట్లు పెట్టింగ్‌ను తనిఖీ చేసుకోవాలన్నారు. పోలింగ్ ప్రక్రియ, మాక్ పోలింగ్ ప్రక్రియను గూర్చి అందించిన బుక్‌లెట్‌లోని ప్రతి అంశాన్ని క్షుణ్ణంగా చదివి విధి నిర్వహణలో ఎలాంటి అవరోధాలు లేకుండా పని చేయాలని అధికారులకు సూచించారు. శిక్షణలో మొత్తం 130 మంది ప్రిసైడింగ్ పోలింగ్ హాజరయ్యా రు. వారికి పవర్ పాయింట్ ప్రజెంటేషన్, ఆడియో వీడియోల ద్వారా ఒక్కరోజు శిక్షణను పూర్తి చేశారు.

## మళ్లీ వైసీపీనే గెలిపించుకోవాలి

కోటబొమ్మాళి, మార్చి 21 ప్రభాతవార్త



సార్వత్రిక ఎన్నికల్లో మళ్లీ వైసీపీని గెలిపించుకుని జగన్మోహన్‌రెడ్డిని ముఖ్య మంత్రిని చేసుకోవాలని ఎంపీపీ రోణంకి ఉమామల్లేశ్వరరావు, జెడ్పీటీసీ దుబ్బ వెంకటరావు, మండల పార్టీ అధ్యక్షులు నూక సత్య రాజులు అన్నారు. గురువారం సాయంకాలం మేజర్‌పంచాయతీ కోటబొమ్మాళిలోని విద్యుత నగర్ కాలనీలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. వైసీపీ ప్రభుత్వంలో సంక్షేమం, అభివృద్ధి గణనీయంగా జరిగాయని అందుకు ప్రజలంతా వైసీపీని, ముఖ్యమంత్రిని ఆదరించాలని వారు కోరారు. సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాల్లో దేశంలోనే ఆంధ్రప్రదేశ్‌లో జరిగినంత మరే ఏ రాష్ట్రంలో జరగలేదన్నారు. రాజకీయాలకు అతీతంగా అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి సంక్షేమం అందించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో కళింగ కార్పోరేషన్ రాష్ట్ర డైరెక్టర్ సంపతిరావు హేమసుందరరాజు, మండల ఉపాధ్యక్షుడు బోయిన నాగేశ్వరరావు, స్థానిక సర్పంచ్ కాళ్ల సంజీవరావు జెసిఎస్ కన్వీనర్ గడ్డవలస నాగభూషణరావు, ఎంపీటీసీ హనుమంతు గోవిందరావు, పట్టుపురం ఎంపీటీసీ ప్రతినిధి బొడ్డు చెంచులు, సర్పంచ్ ప్రతినిధులు మెట్ట సింహాచలం, చిరంజీవి, బమ్మిడి గణపతి స్వామి, పేడాడ వెంకటరావు, నాయకులు బోయిన కృష్ణారావు, విశ్రాంత ఉపాధ్యాయులు, వివిధ పంచాయతీల నుంచి వచ్చిన ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.



# నేడే హైటెన్షన్ మ్యాచ్

## ఆర్సీబి-సిఎస్‌కె మధ్య తొలి ఉత్కంఠ పోరు

### ఐపిఎల్-2024కు ఏర్పాట్లు పూర్తి


**హైదరాబాద్, మార్చి 21, ప్రభాతవార్త:** విశ్వవ్యాప్తంగా ఎప్పుడెప్పుడా అని ఎదురు చూస్తున్న ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపిఎల్)-2024 సీజను 17 మ్యాచ్‌లో నేడు ప్రారంభం కానున్నాయి. దీనికి సంబంధించి ఇండియన్ ప్రీమియర్ లీగ్ బోర్డు, భారత్ క్రికెట్ కంట్రోల్ బోర్డు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశాయి. ప్రపంచంలోనే అతి పెద్ద క్రికెట్ లీగ్ పోటీలుగా గుర్తింపు పొందిన ఐపిఎల్‌కు సంబంధించి ఈ నెల 22వ తేదీ నుండి ఏప్రిల్ 7వ తేదీ వరకూ జరుగుతున్నాయి. తొలి నాలుగు రోజుల్లోనే 10 జట్లు ఒక్కో మ్యాచ్ ఆడనున్నాయి. మొత్తంగా తొలి విడతకు సంబంధించి ఈ 15 రోజుల్లో 21 మ్యాచ్‌లు జరగనున్నాయి. నాలుగు రోజులు మాత్రం డబుల్ హెడర్స్ అంటే ఒక రోజే రెండు మ్యాచ్‌లు ఉండనున్నాయి. డబుల్ హెడర్ ఉన్న రోజుల్లో మధ్యాహ్నం 3.30 గంటలకు మ్యాచ్ ప్రారంభం అవుతుంది. మిగిలిన రోజుల్లో జరిగే మ్యాచ్‌లు రాత్రి 7.30 గంటలకు మొదలవుతాయి. ఈ లీగ్‌లో 10 జట్లు ఒకదానితో ఒకటి రెండు సార్లు తలపడతాయి. ఇందులో మొదటి 4 జట్లు ప్లేఆఫ్‌కు అర్హత సాధిస్తాయి. సీజన్ ప్రారంభం రోజు ఈ నెల 22వ తేదీన చెన్నై చిదంబరం స్టేడియంలో గ్రాండ్ ఓపెనింగ్ సిర్మనీ నిర్వహిస్తోంది. మ్యాచ్ ప్రారంభానికి ముందు అంటే మార్చి 22వ తేదీ సాయంత్రం 6.30 గంటలకు ఈ వెంట్ ప్రారంభం కానుంది. ఈ ఈవెంట్‌లో భారీ లైటింగ్ ప్రత్యేక ఆకర్షణగా నిలవనుంది. అలాగే ఈ ఐపీఎల్ ప్రారంభ కార్యక్రమంలో ప్రముఖ సింగర్, ఆస్కార్ అవార్డు విజేత ఏఆర్ రెహమాన్, సింగర్ సోనూ నిగమ్ పాల్గొననున్నారు. వీరితో పాటు, బాలీవుడ్ స్టార్స్ అక్షయ్ కుమార్, టైగర్ జాకీ ష్రాఫ్ కూడా ఓపెనింగ్ ఈవెంట్‌లో పాల్గొని సందడి చేయనున్నారు. ఈవెంట్ అనంతరం సిఎస్‌కెకు, ఆర్సీబీకి మధ్య మ్యాచ్‌తో ఐపీఎల్ 17వ సీజన్ ప్రారంభం కానుంది. అసలే హై వోల్టేజ్‌గా భావిస్తున్న చెన్నై సూపర్ కింగ్స్ (సిఎస్‌కె)కు రాయల్ చాలెంజర్స్ బెంగుళూరు (ఆర్సీబీ) మధ్య మ్యాచ్, మామూలుగానే చెన్నై సూపర్ కింగ్స్‌కు రాయల్ చాలెంజర్స్ బెంగుళూరు (ఆర్సీబీ) మ్యాచ్‌కు ఫ్యాన్స్ ఫీవర్ ఎక్కువ. ఈ నేపథ్యంలో ఇప్పుడు అందరి దృష్టి తొలి మ్యాచ్‌పై పడింది.

# ఐపిఎల్‌లో ఛీర్ లీడర్సే స్పెషల్ అట్రాక్షన్

## వీరి సెలక్షన్ అంత ఈజీ కాదు



**హైదరాబాద్, మార్చి 21, ప్రభాతవార్త:** ప్రపంచ మంతా ఎప్పుడా ఎప్పుడా అని ఆసక్తికరంగా ఎదురు చూస్తున్న ఇండియన్ ప్రీమియర్ లీగ్ 17వ సీజన్ మ్యాచ్‌లు నేడు ప్రారంభం కాబోతున్నాయి. ఈ నెల 22 నుండి మొదలయ్యే ఈ మ్యాచ్‌ల్లో ఆడే జట్లు తరపున ఛీర్ లీడర్స్ కూడా అందమైన విన్యాసాలతే అలరించేందుకు సిద్ధమవుతున్నారు. ఇక ప్రపంచంలోనే రిచెస్ట్ స్పోర్ట్స్ లీగ్‌లో (ఐపీఎల్) ఇండియన్ ప్రీమియర్ లీగ్ ఒకటి. ఐపీఎల్ అనగానే స్టేడియం దాటే సిక్సులు, గాల్లో ఎగిరే వికెట్లు, కళ్ల చెదిరే క్యాచ్‌లే కాకుండా బౌండరీ లైన్ వద్ద అందంగా డ్యాన్స్ చేసి ప్రేక్షకులను ఉత్సాహపరిచే ఛీర్ లీడర్స్ కూడా ఒక భాగమే. ప్రతీ ఐపీఎల్ సీజనులో ఛీర్ లీడర్స్ ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తుంటారు. తమ జట్టు సాధించిన ప్రతీ బౌండరీ, వికెట్‌ను అదిరిపోయే స్టెప్పులతో సెలబ్రేట్ చేస్తారు. అంతేకాకుండా ఈ అందమైన భామల ఎంపిక, వారికి ఇచ్చే రెమ్యూనరేషన్, ఇతర సౌకర్యాలను గూర్చి తెలుసుకుంటే ఆసక్తికరంగా ఉంటాయి. సాధారణంగా ప్రతీ మ్యాచ్‌లోనూ ప్రేక్షకులను ఉత్సాహపరిచే ఛీర్ లీడర్స్‌గా మారడం అంత సులభం కాదు. వీరి ఎంపిక కూడా మామూలుగా ఉండదు. డ్యాన్సు, మోడలింగ్, ప్రేక్షకుల ముందు పర్ఫార్మ్ చేయడంలో అనుభవం ఆధారంగా వీరిని ఎంపిక చేస్తారు. ఇండియన్ ప్రీమియర్ లీగ్‌లో పాల్గొనే ఛీర్ లీడర్ రోల్‌కి ఆడిషన్ చేస్తున్నప్పుడు అభ్యర్థులు ప్రిపేర్డ్ పర్ఫార్మెన్స్‌తో సిద్ధంగా ఉండాలి. ఆడిషన్‌లో సెలక్ట్ అయిన తర్వాతనే ఇండియన్ ప్రీమియర్ లీగ్‌లో ప్రేక్షకులను అలరించే రోల్ లభిస్తుంది. సాధారణంగా ప్రతీ మ్యాచ్‌లో ఛీర్ లీడర్స్‌కు మంచి రెమ్యూనరేషన్ లభిస్తుంది. ఛీర్ లీడర్‌లు ఒక్కో మ్యాచ్‌కి దాదాపు 14 వేల రూపాయల నుండి 25 వేల రూపాయల వరకూ అందుకుంటారు. అయితే ఈ మొత్తం ఆయా ఫ్రాంచైజీలను బట్టి మారుతూ ఉంటుందని తెలుస్తోంది. అందరూ ఒకే మొత్తాన్ని ఆఫర్ చేయకపోవచ్చని కూడా చెబుతున్నారు. ఇక చెన్నై సూపర్ కింగ్స్, పంజాబ్ కింగ్స్, సన్‌రైజర్స్ హైదరాబాద్, ఢిల్లీ క్యాపిటల్స్ వంటి జట్లు తమ ఛీర్ లీడర్‌లకు ఒక్కో మ్యాచ్‌కు 12 వేల రూపాయలకు పైగా చెల్లిస్తాయి. ముంబాయి ఇండియన్స్, రాయల్ చాలెంజర్స్ బెంగుళూరు జట్టు దాదాపు 20 వేల రూపాయలు చొప్పున ఇస్తాయని సమాచారం. అత్యధికంగా కోల్‌కతా నైట్ రైడర్స్ ఫ్రాంచైజీ తమ ఛీర్ లీడర్‌లకు ఒక్కో మ్యాచ్‌కు 24 వేల రూపాయల నుండి 25 వేల రూపాయల మధ్య చెల్లిస్తుంది. చాలా మంది ఛీర్ లీడర్‌లు విదేశాల నుంచే వస్తుంటారు. దీంతో వీరికి రెమ్యూనరేషన్‌తో పాటు, భారత్‌లో ఉన్న సమయంలో విలాసవంతమైన వసతి, రోజువారీ ఆహారం, ఇతర సౌకర్యాలు వంటి ప్రయోజనాలు లభిస్తాయి. ఈ ఖర్చులను ఆయా ఫ్రాంచైజీలే భరిస్తాయి. తమ క్రికెట్ జట్టు బాగా రాణిస్తే ఈ ఆదాయంతో పాటు, ఛీర్ లీడర్‌లకు ప్రత్యేకంగా కొంత బోనస్ అమౌంట్ అందచేస్తారని తెలుస్తోంది. అంతే కాకుండా టోరీన గెలిచిన తర్వాత కూడా కొంత డబ్బు ఇచ్చే అవకాశాలు ఉన్నాయని ఫ్రాంచైజీలు చెబుతున్నాయి.




# ఐపిఎల్‌లో కొత్త రూల్స్

## జట్ల మధ్య పోరు రసవత్తరంగా మార్చే యత్నం

**హైదరాబాద్, మార్చి 21, ప్రభాతవార్త:** యావత్ క్రికెట్ ప్రేమికులు ఎప్పుడెప్పుడా అని కళ్లు కాయలు కాచేలా ఎదురు చూస్తున్న ఇండియన్ ప్రీమియరల్ లీగ్ (ఐపీఎల్) సీజను 17 నేటి నుండి ప్రారంభం కానున్నాయి. అయితే ఈ మ్యాచ్‌లను రసవత్తరంగా మార్చేందుకు భారత్ క్రికెట్ కంట్రోల్ ఇండియా (బిసిసిఐ) ప్రయత్నం చేస్తోంది. తొలి మ్యాచ్‌లోనే రెండు జట్ల మధ్య జరిగే భీకర పోరుతో హైటెన్షన్ నెలకొననుంది. ఈ నెల 22న తొలి మ్యాచ్ చెన్నై సూపర్ కింగ్స్ (సిఎస్‌కె), రాయల్ చాలెంజర్స్ బెంగుళూరు (ఆర్సీబీ) జట్లు తలపడడంతో ఈ మ్యాచ్‌పై భారీ హైప్ నెలకొంది. ఇప్పటికే ఈ మ్యాచ్ కోసం బెంగుళూరు జట్టు చెన్నై చేరుకుంది. మరోవైపు సొంతగడ్డపై చెన్నై చెలరేగడానికి సిద్ధంగా ఉంది. ఈ విధంగా ఐపీఎల్ సీజన్ మొత్తం వివిధ జట్ల మధ్య హాట్ హాట్‌గా పోటీ నెలకొంది. వీటన్నింటినీ దృష్టిలో ఉంచుకుని భారత్ క్రికెట్ కంట్రోల్ బోర్డు ఈ సారి ఐపీఎల్ మ్యాచ్‌ల్లో కొత్త నిబంధనలు తెరముందుకు తెచ్చింది. ఈ ఐపీఎల్‌లో బ్యాట్, బాల్ మధ్య పోరు రసవత్తరంగా మార్చే ప్రయత్నం చేసేందుకు ఈ కొత్త రూల్స్‌ను ప్రవేశపెట్టింది. ఒక ఓవర్లో ఫాస్ట్ బౌలర్లకు రెండు బౌన్సర్లు సంధించేందుకు అనుమతించింది. ఇప్పటి వరకూ ఫాస్ట్ బౌలర్లు క్రికెట్‌లో ఒక ఓవర్లో ఒక్క బౌన్సర్ మాత్రమే వేసే రూల్ ఉంది. ఈ ఏడాది జరిగిన సయ్యద్ ముస్తాక్ అలీ ట్రోఫీలో ప్రయోగాత్మకంగా ప్రతీ ఓవర్‌లో రెండు బౌన్సర్లకు ఛాన్స్ వర్తింప చేసే అవకాశాన్ని ఇచ్చారు. ఈ రూల్ విజయవంతం కావడంతో ఇండియన్ ప్రీమియర్ లీగ్-2024, సీజన్ 17 నుండి కొనసాగనుందని భారత్ క్రికెట్ కంట్రోల్ ఆఫ్ ఇండియా స్పష్టం చేసింది. అలాగే ఐపీఎల్ 2024 మ్యాచ్‌ల సమయంలో స్టంపింగ్ కోసం రిఫరల్ అభ్యర్థించబడినప్పుడు క్యాచ్‌ను చెక్ చేసే నియమాన్ని కొనసాగించాలని భారత్ క్రికెట్ కంట్రోల్ ఆఫ్ ఇండియా ఎంచుకుంది. ఈ నిర్ణయం అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్ (ఐసిసి) నిబంధనలకు లోబడి లేదు. స్టంపింగ్ నిర్ణయాలను ఖరారు చేసే ముందు క్యాచ్‌ల కోసం చెక్‌లను చేర్చడం ద్వారా బిసిసిఐ ఫీల్డింగ్ వైపు నిష్పక్షపాతంగా ఉండేలా చూస్తుంది. ఇక జూన్ నెలలో జరగబోయే టీ20 వరల్డ్ కప్‌కు ఐసిసి మరోసారి స్టాప్ క్లాక్ రూల్‌ను తీసువచ్చింది. అయితే ఈ రూల్ ఇండియన్ ప్రీమియర్ లీగ్‌కు వర్తించదు. ఓవర్‌కు ఓవర్‌కు మధ్య 60 సెకండ్ల కంటే ఎక్కువ గ్యాప్ ఉండకూడదన్న రూల్ తెచ్చింది. బౌలింగ్ టీమ్ ఒక ఓవర్ వేసిన తర్వాత నిముషం లోపు తర్వాతి ఓవర్ స్టార్ట్ చేయాల్సి ఉంటుంది. ఇందుకోసం స్టాప్ క్లాక్‌ను ఉపయోగిస్తారు. ఒక వేళ ఇన్నింగ్స్‌లో మూడు సార్లు 60 సెకండ్ల రూల్‌ను బ్రేక్ చేస్తే బౌలింగ్ టీమ్‌కు ఐదు రన్స్ పెనాల్టీ విధించి వాటిని బ్యాటింగ్ టీమ్ స్కోరులో జత చేరుస్తారు. వీటితో పాటు, ఇండియన్ ప్రీమియర్ లీగ్ 17వ సీజన్‌లో మరో కొత్త టెక్నాలజీని అమలు చేయనున్నారు. ఎంపైర్లు తీసుకునే నిర్ణయాల్లో మరింత కచ్చితత్వాన్ని, వేగాన్ని పెంచడానికి స్మార్ట్ రీప్లే సిస్టమ్‌ను అమలు చేయనున్నారు.

# వరల్డ్ హాకీ ఫెడరేషన్ ర్యాంకింగ్స్‌లో భారత్‌కు రెండో స్థానం

**హైదరాబాద్, మార్చి 21, ప్రభాతవార్త:** ప్రపంచ హాకీ సమాఖ్య విడుదల చేసిన ర్యాంకింగ్స్‌లో భారత పురుషుల, మహిళల జట్లు రెండో స్థానంలో నిలిచాయి. భారత్ పురుషుల జట్టు ఒమన్, మలేషియాతో పాటు, రెండో స్థానంలో నిలిచింది. మూడు జట్లు 1400 పాయింట్లతో సంయుక్తంగా రెండో స్థానంలో నిలిచాయి. ఇటీవలే ఆసియా చాంపియన్ షిప్‌ని గెలుచుకున్న భారత్ మస్కట్‌లో జరిగిన ప్రపంచ కప్‌లో ఐదో స్థానానికే పరిమితమైంది. మరోవైపు ఒమన్ తొలి ప్రపంచకప్‌లోనే కాంస్య పతాన్ని గెలుచుకుంది. వరల్డ్ కప్‌లో రన్నరప్‌గా నిలిచిన మలేషియా ఆసియా చాంపియన్ షిప్‌లో నాలుగో స్థానానికి పరిమితమైంది. ఇక వరల్డ్ కప్ చాంపియన్ షిప్‌లో విజయం సాధించడమే కాకుండా, యూరోపియన్ చాంపియన్ షిప్ గెలుచుకున్న నెదర్లాండ్స్ తొలి స్థానంలో నిలిచింది. 1750 పాయింట్లతో ర్యాంగింగ్స్‌లో తొలిస్థానానికి ఎగబాకింది. మరోవైపు తలో 1350 పాయింట్లతో పోలాండ్, ఈజిప్ట్ ఐదో స్థానంలో నిలిచాయి. వరల్డ్ చాంపియన్ షిప్‌లో పోలాండ్ కాంస్య పతకాన్ని కోల్పోగా, ఈజిప్ట్ ఆరో స్థానంతో సరిపెట్టుకుంది. 1200 పాయింట్లతో ట్రినిడాడ్, కెన్యా ఏడో స్థానంలో ఉన్నాయి. ప్రపంచ కప్ ఛాలెంజర్ ట్రోఫీని గెలుచుకున్న పాక్ 1150 పాయింట్లతో తొమ్మిదో స్థానంలో, 1100 పాయింట్లతో ఆస్ట్రేలియా టాప్ 10లో చోటు దక్కించుకుంది. మరోవైపు వరల్డ్ కప్, యూరోపియన్ చాంపియన్ షిప్ టైటిల్స్ గెలుచుకున్న నెదర్లాండ్స్ మహిళల జట్టు ర్యాంకింగ్స్‌లో అగ్రస్థానంలో నిలిచింది. 1750 పాయింట్లతో ఉరుగ్వే, సౌతాఫ్రికా నాలుగో స్థానంలో నిలిచాయి. 1250 పాయింట్లతో మలేషియా ఆరో స్థానంలో ఉంది. చెరో 1200 పాయింట్లతో ఉక్రెయిన్, న్యూజిలాండ్, యూఎస్ ఏడో స్థానంలో ఉన్నాయి. 1150 పాయింట్లతో నమీబియా పదో స్థానానికి పరిమితమైంది.



# దమానీ కంపెనీల్లో బుల్లిష్ రేటింగ్

**ముంబై, మార్చి 21:** రాధాకిషన్ దమానీ దేశంలో అవెన్యూ సూపర్ మార్ట్స్ కింద డీమార్ట్ పేరుతో రిటైల్ స్టోర్లను దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్నారు. గురువారం మార్కెట్లో పెట్టుబడి దారుల ఫోకస్ ఈ కంపెనీ షేర్ల పై ఉంది. ప్రారంభ ట్రేడింగ్‌లో కంపెనీషేర్లు 3శాతం పడిపోయి రూ.4,175.05 వద్ద ట్రేడవుతున్నాయి. రానున్న రోజుల్లో ఈ స్టాక్ మరింత పెరగవచ్చని మార్కెట్ నిపుణులు అంచనా వేస్తున్నారు. బ్రోకరేజ్ సంస్థ సిఎల్ఎస్ఇ అవెన్యూ సూపర్ మార్ట్స్ లిమిటెడ్ షేర్లపై 'బై' ఇచ్చింది. ఈ క్రమంలో షేర్ టార్గెట్ ధరను రూ.5,107గా నిర్ణయించింది. ఇది ప్రస్తుత మార్కెట్ ధర కంటే దాదాపు 22 శాతం అధికం. రానున్న కాలంలో దేశంలో డీమార్ట్ స్టోర్ల సంఖ్య ప్రస్తుతం ఉన్న 341 నుంచి మూడు రెట్లు పెరుగుతాయని సిఎల్ఎస్ఎ అంచనా వేసింది. కంపెనీ చైన్‌లు కొత్త రాష్ట్రాలతో పాటు ఇప్పటికే ఉన్న రాష్ట్రాల్లోనూ తమ ఉనికిని విస్తరిస్తున్నాయి. అవెన్యూ సూపర్‌మార్ట్స్ స్టాక్‌లో తదుపరి దశ వృద్ధిని ప్రైవేట్ లేబుల్‌లు ముందుకు తీసుకువెళతాయని కూడా సిఎల్ఎస్ఇ ఆశిస్తోంది. స్టాక్‌ను ట్రాక్ చేస్తున్న 26 మంది నిపుణుల్లో, 11 మంది స్టాక్‌పై 'బై' రేటింగ్ అందించారు. ఆరుగురు హోల్డ్ రేటింగ్ ఇవ్వగా మిగిలిన 9మంది షేర్లను విక్రయించాలని సూచిస్తున్నారు. గడచిన యేడాది కాలంలో డీమార్ట్ స్టాక్ దాదాపు 22శాతం ర్యాలీని నమోదు చేసింది. కంపెనీ వ్యాపారం విషయానికి వస్తే, రాధాకిషన్ దమానీ, అతని కుటుం బం మద్దతుతో నడుస్తున్న డీమార్ట్ రిటైల్ స్టోర్స్ ప్రాథమిక గృహ, పర్సనల్ కేర్ ఉత్పత్తులను రిటైల్ చేస్తోంది. కంపెనీ తన స్టోర్లను దేశవ్యాప్తం గా మహారాష్ట్ర, గుజరాత్, ఆంధ్రప్రదేశ్, మధ్యప్రదేశ్, కర్ణాటక, తెలంగాణ, ఛత్తీస్‌గఢ్, ఎన్‌సిఆర్, తమిళనాడు, పంజాబ్, రాజస్థాన్‌లలో కలిగి ఉంది.




# 'ఫెడ్' జోష్..సూచీల ర్యాలీ

**ముంబై, మార్చి 21:** దేశీయ స్టాక్ మార్కెట్లు గురువారం భారీ లాభాల్లో ముగిసాయి. అంతర్జాతీయ మార్కెట్ల నుంచి సానుకూల సంకేతాలతో సూచీలు రాణించాయి. కీలక వడ్డీరేట్లను స్థిరంగా కొనసాగిస్తూనే, ఈ యేడాది మూడుసార్లు వడ్డీ రేట్ల తగ్గింపు ఉంటుందని ఫెడ్ చీఫ్ సంకేతాలు ఇవ్వడం సెంటిమెంట్‌ను బలపరించింది. ఉదయం సెన్సెక్స్ 72,507.36 పాయింట్ల వద్ద లాభాల్లో ప్రారంభమై చివరికి లాభాల్లో ముగిసింది. ఇంట్రాడేలో 72,416.03-72,882.46 పాయింట్ల వద్ద చలించిన సూచి చివరికి సెన్సెక్స్ 539.50 పాయింట్లు పెరిగి 72,641.19 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 175.70 పాయింట్లు పెరిగి 22,014.80 పాయింట్ల వద్ద నిలిచింది. డాలరుతో మారకంలో రూపాయి విలువ రూ.83.15గా ఉంది. భారతీ ఎయిర్‌టెల్, మారుతి సుజుకీ, ఐసిఐసిఐ బ్యాంకు, ఏసియన్ పెయింట్స్ వంటి షేర్లు మినహా అన్ని షేర్లూ పుంజుకున్నాయి. ఎన్‌టిపిసి, పవర్‌గ్రిడ్ కార్పొరేషన్, టాటా స్టీల్, ఇండస్ ఇండ్ బ్యాంకు, టాటా మోటార్స్ వంటి షేర్లు లాభపడ్డాయి. అంతర్జాతీయ మార్కెట్లో బ్రెంట్ క్రూడాయిల్ బ్యారెల్ ధర 85.73 డాలర్ల ఎగువన ట్రేడవు తుండగా, బంగారం గరిష్టస్థాయికి చేరింది. అమెరికా కేంద్ర బ్యాంకు తన ప్రామాణిక వడ్డీరేట్లలో ఎలాం టి మార్పు చేయలేదు. 23యేళ్ల గరిష్టస్థాయి అయిన 5.25- 5.50శాతంగానే కొనసాగించింది. అయితే ప్రతికూల పరిస్థితులేవీ లేకపోతే జూన్ నుంచి వడ్డీరేట్లలో కోత ఉంటుందని ఫెడ్ చీఫ్ సంకే తం ఇచ్చారు. దీంతో ఈ యేడాది మూడుసార్లు వడ్డీరేట్లలో కోత ఉం డొచ్చని విశ్లేషకులు అంచనా వేస్తు న్నారు.



# దేశంలో ఇళ్ల డిమాండ్ పెంచుతున్న ఎన్నికలు : అనరాక్



**న్యూఢిల్లీ, మార్చి 21:** 2024 లోక్‌సభ ఎన్నికలు దేశంలో ఇళ్ల డిమాండ్‌ను పెంచుతాయని ప్రముఖ రియల్ ఎస్టేట్ కన్సల్టెన్సీ సంస్థ అనరాక్ నివేదిక తెలిపింది. ప్రస్తుతం ఉన్నటువంటి సంస్కరణలు కూడా తర్వాత కొనసాగే అవకాశం ఉండడం, ప్రపంచ వ్యాప్తంగా అనేక సంస్థలు ఇండియా ఆర్థిక వ్యవస్థ బలంగా ఉంటుందని, జిడిపి వృద్ధి సానుకూలంగా ఉంటుందని పేర్కొనడంతో దేశంలో ఇళ్ల విక్రయాలు పుంజుకుంటాయని నివేదిక అంచనా వేసింది. గతంలోల 2014, 2019 ఎన్నికల సమయాల్లో ఇళ్ల విక్రయాలు గణనీయంగా పెరిగాయని నివేదిక పేర్కొంది. 2014లో మొదటి ఏడు నగరాలో అమ్మకాలు దాదాపు 3.45లక్షల యూనిట్లకు చేరుకోగా, కొత్త లాంచ్‌లు దాదాపు 5.45 లక్షల యూనిట్లకు చేరుకున్నాయి. అదేవిధంగా 2019లో ఇళ్ల విక్రయాలు దాదాపు 2.61 లక్షల యూనిట్లకు పెరగ్గా, కొత్త లాంచ్‌లు 2.37 లక్షల యూనిట్లకు పెరిగాయి. అలాగే 2024 లోక్‌సభ ఎన్నికల సమయంలో ఇళ్ల విక్రయాలు పెరుగుతాయని అనరాక్ పేర్కొంది. ప్రస్తుతం ఐఎంఎఫ్ వంటి అంతర్జాతీయ సంస్థలు రాబోయే కొన్ని సంవత్సరాల్లో భారత్ బలమైన జిడిపి వృద్ధిని సాధిస్తుందని పేర్కొనడం, ద్రవ్యోల్బణం కూడా బాగా నియంత్రణలో ఉండడంతో ఇళ్ల కొనుగోలుదారుల్లో ఆర్థిక ఆశావాదం, విశ్వాసాన్ని పెంచిందని నివేదిక తెలిపింది. ప్రస్తుతం ఉన్న పరిస్థితుల ప్రకారం, 2024లో అన్ని సంకేతాలు రెసిడెన్షియల్ మార్కెట్‌కు అనుకూలంగా ఉన్నాయని, ఈ సంవత్సరం ఇళ్ల విక్రయాలు, కొత్త లాంచ్‌లలో మరో గరిష్టస్థాయిని సృష్టించగలదని అనరాక్ గ్రూప్ తెలిపింది.

# 8 నెలల గరిష్టానికి తయారీ రంగం

**న్యూఢిల్లీ, మార్చి 21:** ప్రస్తుత ఆర్థిక సంవత్సరం మార్చిలో భారత వ్యాపార కార్యకలాపాలు ఎనిమిది నెలల గరిష్టానికి చేరాయి. ఆర్థికవ్యవస్థ వృద్ధి అత్యంత వేగంగా ఉండడమే దీనికి కారణం. ఎస్అండ్‌పి గ్లోబల్ ఆధ్వర్యంలో రూపొందించిన హెచ్ఎస్‌బిసి ఫ్లాష్ ఇండియా కాంపోజిట్ పర్చేజింగ్ మేనేజర్స్ ఇండెక్స్ (పిఎంఐ) ఫిబ్రవరిలో 60.6 పాయింట్ల నుంచి ప్రస్తుతం 61.3 పాయింట్లకు పెరిగింది. దేశంలో దాదాపు మూడున్నరేళ్లలోనే బలమైన తయారీ కారణంగా పిఎంఐ సూచి అత్యంత సానుకూలంగా ఉందని హెచ్ఎస్‌బిసి చీఫ్ ఇండియా ఎకనమిస్ట్ ప్రంజూల్ భండారి చెప్పారు. సంస్థలకు కొత్త ఆర్డర్లు మునుపటి నెలల కంటే చాలా ఎక్కువగా ఉన్నాయి. దేశీయంగానే కాకుండా ఎగుమతి ఆర్డర్ల రెండూ అధికంగానే ఉన్నాయని ప్రంజూల్ తెలిపారు. కొత్త ఆర్డర్లలో ప్రధానంగా ఫ్యాక్టరీ వస్తువులకు డిమాండ్ ఎక్కువగా ఉంది.



# 5జి డేటా వినియోగం ఎక్కువే..

**ముంబై, మార్చి 21:** భారత్‌లో5జి వినియోగదారులు భారీగా డేటాను వాడేస్తున్నారని ప్రముఖ టెలికం గేర్ తయారీ కంపెనీ నోకియా తన నివేదికలో వెల్లడించింది. 2022 అక్టోబర్‌లో దేశీయంగా 5జి నెట్‌వర్క్ సేవలు ప్రారంభమయ్యాయి. అప్పటి నుంచి 4జి వినియోగదారులతో పోలిస్తే 5జి సబ్‌స్క్రైబర్లు 3.6 రెట్లు ఎక్కువ మొబైల్‌డేటాను వినియోగిస్తున్నారు. 'మొబైల్ బ్రాడ్‌బ్యాండ్ ఇండెక్స్' పేరుతో నోకియా విడుదల చేసిన నివేదికప్రకారం, 2023లో మొత్తండేటా ట్రాఫిక్‌లో 15శాతం 5జిదే కావడం విశేషం. 'గడచిన ఐదేళ్ల కాలంలో వినియోగదారులు యేడాదికి 26శాతం వృద్ధితో నెలకు 17.4 ఎక్సాబైట్‌ల డేటాను వినియోగిస్తున్నారు. ఇది ప్రపంచంలోనే అత్యధిక డేటా వినియోగంలో ఒకటి. సగటున ఒక వ్యక్తి నెలకు 24జిబిల డేటాను వాడుతున్నాడు. ఇది భారత్‌లో డేటా వినియోగం అత్యధికంగా ఉందని సూచిస్తోందని' నోకియా ఇండియా, మార్కెటింగ్, కార్పొరేట్ వ్యవహారాలశాఖ వెల్లడించింది. దేశంలో 5జి ట్రాఫిక్ ఉన్న టెలికం సర్కిళ్లలో అధిక భాగం మెట్రో నగరాలదే. మొత్తం మొబైల్‌డేటా ట్రాఫిక్‌లో 20శాతం వీటిదేనని నివేదిక తెలిపింది. భవిష్యత్తులో 5జిలభ్యత, పనితీరు, పరికరాల ధరలుతగ్గడం, కొత్త డేటాఆధారిత యాప్‌లు, సేవలతో 5జివృద్ధి మరింతవేగవంతం కానుంది.

# ఆదివారం కూడా పనిచేయనున్న బ్యాంకులు!


**న్యూఢిల్లీ, మార్చి 21:** బ్యాంకు ఖాతాదారులకు గుడ్‌న్యూస్. బ్యాంకులకు ఆదివారం సెలవు అని అందరికీ తెలుసు. ప్రతి నెల ఆదివారం, రెండో శనివారం బ్యాంకులకు సెలవు దినాలు. అందువల్ల ఏవైనా ముఖ్యమైన పనులు ఉంటే వర్కింగ్ డేస్‌లో కంప్లీట్ చేసుకుంటారు. కానీ ఈ నెలలో ఆదివారం కూడా బ్యాంకులు పనిచేయనున్నాయి. ఈ యేడాది మార్చి 31 ఆదివారం కానుంది. దీంతో ఈ మేరకు రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా ప్రకటన విడుదల చేసింది. మార్చి 31 ఆదివారం ప్రభుత్వం రంగ బ్యాంకులన్నీ యధావిధిగా సేవలు అందిస్తాయని ప్రకటించింది. అయితే ఈ యేడాది ఫైనాన్షియల్ ఇయర్ ముగింపు రోజు ఆదివారం కావడంతో ఆర్‌బిఐ ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. సాధారణంగా మార్చి 31న ఫైనాన్షియల్ ఇయర్ ముగిసిన తర్వాత ఏప్రిల్ 1న బ్యాంకులకు సెలవుగా పరిగణిస్తారు. బ్యాంకు దస్త్రాల ఆడిటింగ్ కోసం ఏప్రిల్ 1న లావాదేవీలు నిర్వహించరు. కాబట్టి సెలవు దినమైనా ఆదివారం రోజున దేశవ్యాప్తంగా ప్రభుత్వ లావాదేవీలు నిర్వహించే బ్యాంకుల శాఖలు యధావిధిగా పనిచేయాలని ఆర్‌బిఐ సూచించింది. 2023-24 ఆర్థిక సంవత్సరం ముగింపు సందర్భంగా ప్రభుత్వ లావాదేవీలను, ఖాతాల్లోకి నగదు చెల్లింపులు, జమలను యధావిధిగా కొనసాగించాలని తెలిపింది. ఆర్‌బిఐ ఆదేశాలతో తెలుగు రాష్ట్రాల్లోని ప్రభుత్వ, ప్రైవేట్ బ్యాంకులు ఆదివారం యధావిధిగా పనిచేయనున్నాయి.




# వాణిజ్యం

## క్రెడిట్ కార్డులకు కొత్త రూల్స్

**ముంబై, మార్చి 21:** కొత్త ఆర్థిక సంవత్సరంలో క్రెడిట్ కార్డు విషయంలో కొన్ని మార్పులు రాబోతున్నాయి. ఎస్‌బిఐ, ఐసిఐసిఐ బ్యాంకు, యాక్సిస్ బ్యాంకు, ఎస్ బ్యాంకు వంటి ప్రధాన బ్యాంకులు లాంజ్ యాక్సెస్, రివార్డ్ పాయింట్ల విషయంలో కీలక మార్పులు తీసుకొస్తున్నాయి. ప్రముఖ ప్రభుత్వ రంగ బ్యాంకు ఎస్‌బిఐ క్రెడిట్‌కార్డు రివార్డ్‌పాయింట్ల విధానాల్లో మార్పు చేసింది. ఇప్పటివరకు అద్దె చెల్లింపులపై రివార్డ్ పాయింట్లను అందిస్తున్న బ్యాంకు, ఇకపై ఆ తరహా రివార్డులను నిలిపివేయనుంది. ఏప్రిల్ 1 నుంచి ఈ నిబంధనలు వర్తించనున్నాయి. ఎస్‌బిఐ అందిస్తున్న ఎస్‌బిఐ కార్డ్ ఎలైట్, సింప్లీ క్లిక్ ఎస్‌బిఐ కార్డులు వినియోగిస్తున్న వారిపై ఈ ప్రభావం ఉండనుంది. కాంప్లిమెంటరీ ఎయిర్‌పోర్ట్ లాంజ్ యాక్సెస్ విషయంలో నిబంధనల్ని ఐసిఐసిఐ బ్యాంకు సవరించింది. రానున్న త్రైమాసికంలో ఈ సదుపాయం పొందాలంటే మునుపటి త్రైమాసికంలో కార్డ్ ద్వారా కనీసం రూ.35వేలు ఖర్చు చేయాల్సి ఉంటుంది. కోరల్ క్రెడిట్ కార్డు, మేక్ మై ట్రిప్ ఐసిఐసిఐ బ్యాంకు ప్లాటినం క్రెడిట్ కార్డు సహా వివిధ రకాల కార్డులకు ఈ నిబంధనలు వర్తిస్తాయి. ఐసిఐసిఐబ్యాంకు తరహానే ఎస్‌బ్యాంకు కూడా లాంచ్ యాక్సెస్‌లో నిబంధనల్ని సవరిం చింది. ఏప్రిల్1 నుంచి ఏ త్రైమాసింలో లాంజ్ సదుపాయం పొందాలన్నా అంతకు మునుపటి త్రైమాసికంలో కార్డ్ ద్వారా కనీసం రూ.10వేలు వెచ్చించాల్సి ఉంటుందని పేర్కొంది. ప్రైవేట్ రంగ యాక్సిస్ బ్యాంకు అందిస్తున్న మాగ్నస్ క్రెడిట్‌కార్డ్‌పై రివార్డ్‌పాయింట్లు, లాంజ్‌యాక్సెస్ తో పాటు వార్షిక రుసుముల్లో కీలక మార్పుల్ని తీసుకొచ్చింది. బీమా, గోల్డ్, ఇంధనం కోసం క్రెడిట్ కార్డ్ ద్వారా జరిపే చెల్లింపులపై ఇక నుంచి ఎలాంటి రివార్డ్ పాయింట్లూ ఇవ్వబోమని స్పష్టంచేసింది. ఎయిర్‌పోర్ట్ లాంజ్ యాక్సెస్ పొందాలంటే మూడు నెలల్లో కనీసం రూ.50 వేలు ఖర్చు చేయాల్సి ఉంటుంది. ఒక కేలండర్ ఇయర్ దేశీయ, అంతర్జాతీయలాంజ్‌ల్లోకి కాంప్లిమెంటరీ గెస్ట్ సందర్శనల సంఖ్యను కూడా యేడాదికి 8 నుంచి 4కు తగ్గించనుంది. ఏప్రిల్ 20నుంచి ఈకొత్త మార్పులుఅమల్లోకి వస్తాయి.




Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Flat.No. 22, G Block ,Industrial park Auto Nagar , Gajuwaka, Visakhapatnam-530 012, Phones:2706784,2706785,2706786,2706787,2706622, Fax: 2706522, RNI No.64864/96, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.No. H/SD/337/12-14.